శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

పసగాడసన్యాసిచేరచియింపఁబడిన

శతకంఠరామాయణము.

ఈ గ్రంథము,

గ్రంథకర్తకుమారులవలన,

అధికారముపొందిన, 22-

విశాఖపట్టణములో

పుస్తకవ్యాపారస్థులగు

కలగర్ల-సరయ్యాగారివలన

చెన్నపురి,

పెసల-నమ్మాళ్వారుశెట్టిగారి

శ్రీరామవిలాసముద్రాక్షరశాలయందు

ముద్రించిప్రచురింపబడియె.

(మొదటికూర్పు.)

వెల- 8 అణాలు- పోస్టేజి 1 అణా.

1899.

Registered- CopyRight.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శతకంఠరామాయణము.



శ్రీమహాదేవుండుజగదేకవీరుండు। గణనాయకునితండ్రిగరళకంధరుడు॥ ఐదుమోములసామిఅమరేంద్రవందితుడు। పాపసంహారుండుపరమేశ్వరుండు। ముల్లోకములకెల్లమూలమగుదేవుండు। శివనామదేవుండుజగతిరక్షకుడు॥ ముక్కోటిదేవతలుమునిగణంబులుగొల్వ। శైలజతోదివ్యకైలాసమునను ॥ స్థిరపదంబునరత్నసింహాసనమునందు । సరణిగాగూర్చున్నసమయంబునందు॥ అలపార్వతీదేవిహస్తములుజోడించి। పతినిశంభోయనుచుప్రార్థించిమిగుల॥ ప్రాణనాయకమీరుపరమహర్షమునొక్క। కథయానతీయవలెకరుణారంజిల్ల ॥ మీరెరుంగనిధర్మమీరేదు

లోకముల । లేదుకోరికమిమ్ములీలతోనొకటి॥ శతకంఠుడనునిశాచరుడు
శ్రీరాములతో। నేరీతిపగబూనెనెట్లుపోరాడె॥ జానకీదేవిచేశతకంఠుడేరీ
తి। మడసెనాతనిగర్వమహియందుదూలగ॥ సాకల్యముగనుయాచందం
బుయావత్తు। పరిపూర్ణకరుణతోప్రాణేశయిపుడు ॥ యానతిమ్మనిపలుక
యాపార్వతినిగాంచి। చిరునవ్వునవ్వుచునుశివుడిట్లుబలికె॥ పార్వతీగుణ
వతీపరమపుణ్యవతీ। కళ్యాణవతివినవెఘనరామచరితా ॥ శృంగారమైన
ట్టిశ్రీరాముచరితంబు। గోరువారలకొసగుగొప్పఫలియములు ॥ ఆయురా
రోగ్యంబులతిశయిల్లుచునెపుడు। తాండవంబాడునేతసయింటలక్ష్మి॥ పు
ణ్యముల్చేకూరిపుణ్యలోకముగల్గు। ఆపదలుదూలగునేయదికారణమున॥

* శివుడు పార్వతికి రాముకథచెప్పుట. *

ఘనమైనరాముకథవినగోరితివినీవు । చెప్పెదనువినుమ నీచెవుల
పండువుగా॥ పూర్వకాలమునందుభువనములునిర్మింప। వెలయులోకము
లన్నివిఖ్యాతిపరుప॥ నారాయణుదివ్యనాభికమలమునందు। పరగచాతు
ర్ముఖబ్రహ్మబుట్టెనుగా॥ పరగచాతుర్ముఖబ్రహ్మగర్భమునందు। పౌలస్త్య
బ్రహ్మయింపారపుట్టెనుగా॥ ఆపులస్త్యబ్రహ్మకతిముద్దుపుత్రులై। విశ్రవ

సునాశ్రవసువీరలిద్దరును॥ కలిగిరివారిలోఘనుడువిశ్వావసుకు। కేకసియ
నునామెగర్భంబునందు॥ రావణకుంభకర్ణవిభీషణాదులు। జగదేకవీరా
లుజననమొందిరిగా॥ వారిలోఘనుడురావణుడులంకారాజ్య। పట్టణాధీ
శుడైప్రబలుచుండెన్నగా॥ అన్నకొడుకులజూచిఆశ్రవసుడనువాడు। తన
కుసంతానంబుతగలేదుయనుచు॥ సుతులుగలుగనితనువుపతిలేనిరాజ్యం
బు। వినయమెరుగనివిద్యవెర్రివైద్యంబు ॥ పతిలేనిమానవతిగతిలేనిజీవ
నము। మతిలేనిమంత్రిసమ్మతిలేనిభార్య॥ అన్నంబులేనొడలుసున్నమెయ్య
నివిడెము। వ్యర్థకార్యములనుచువడిమీరలేచి॥ ఘోరవిపినముకేగినీరం
బులోమునిగి। పంచాగ్నిమధ్యమునభక్తిమీరగను ॥ బొటవ్రేలుమొన
నూతపొందుగానిలువుకొని। తపమునిష్టనుజేసెదానవేశ్వరుడు ॥ వానిత
పముకుమెచ్చిభానుడొయ్యనవచ్చి। కరుణించియాదనుజవరునకిట్లనియె॥
కొడుకుగోరితపంబుఘోరముగజేసితివి। ఆత్రేయమునిసుతుండరయనీస
తికి॥ చిత్రగంధికినివిచిత్రంబుగానేడు। జననమొందునటంచుజనియెసూ
ర్యుండు॥ ఇనుడుచెప్పినరీతితనగర్భవాసమున। జనియించెశతకంఠుడనుని
శాచరుడు॥ నూరుశిరములునుయిన్నూరుచేతులుగలిగి। యినకోటితేజు
డైతనయుడుదయించె॥ అంతింతయనరానిసంతోషభరితుడై। తండ్రిఆ
శ్రవసుండుతనివిమీరుచును॥ తనయునకుసర్వవిద్యలుతానుజెప్పించి। లం
కకట్టిసహస్రలావణ్యమైన॥ అతులప్రతాపలంకయనుపట్టణముతా। విశ్వ
కర్మనిచేతవెలయనిర్మించె॥ కొమరొప్పబంగారుకోటలునుతొమ్మిది। పరి
ఘావిశేషముల్పరగతొమ్మిదియు ॥ తగుబలస్తోమంబుదనరంగజేయించి।
యెడతెగకలోకంబుయేలుకొమ్మనుచు॥ సురసముద్రముమధ్యసురలుభీతి
ల్లంగ। పరగశతకంఠునికిపట్నంబుగట్టి॥ ఎలమిమీరగసుతునకిట్లుపట్న
ముగట్టి। నాశ్రవసుడేగెతపమాచరించుటకు॥ శతకంఠుడవలీలజగముయే
లుచునుండె। సంతసంబుననున్నకొంతకాలముకు॥ ౨౩॥

రామాయణకథ.

ఆదినారాయణుండవతారమూర్తియై దశరథమహారాజతనయుడై పుట్టి శ్రీరామచంద్రుడై శ్రితజనులరక్షింప । అయోధ్యపురమందు ఆవందువెలసె॥ అఖిలవిద్యావిధులనభ్యాసమొనరించి। కౌశికునియాగంబుకాచిరక్షించి॥ తాటకినిబరిమార్చిదనుజకోట్లనుగూల్చి । అవలీలగా బట్టిహరువిల్లువిరచి॥ జనకరాజుకొమార్తెజానకినిబెండ్లాడి। పరశురాముని భంగపరచివేగమున ॥ తండ్రిశలవునజనకతనయలక్ష్మణుతోడ । దండకారణ్యముకుదర్లియుద్ధతిని॥ అలవిరాధఖరాదులనుబట్టివధియించి। చుప్పనాతికిముక్కుచోద్యముగగోసి॥ మాయావియతిసీచుమారీచుబరిమార్చి। చనటిరకసుకబంధునిబట్టిచంపి॥ కపిరాజుసుగ్రీవుకభయంబుదయచేసి। ఏకశరమునవాలినిలగూలవేసి॥ వెలయుడెబ్బదిరెండువేలకపులును గొల్వ। సుగ్రీవుతోగూడిచోద్యమొప్పగను ॥ జానకినిచెరగొనుచుచనిన రావణుద్రుంప। దలచిసముద్రబంధనముగావించి ॥ కడువేగలంకముట్టడి వేసిశరణన్న। నావిభీషణుదనుజకభయంబొసంగి ॥ దేవతాద్రోహులైన ట్టిరావణకుంభ। కర్ణదైత్యులనెల్లకయ్యమునజంపి॥ శరణుజొచ్చినవిభీ

ణునకభయంబిచ్చి। సత్యంబువెలయనాచంద్రార్కముగను ॥ సకలజను
లునుబాగడసత్కృపావంతుడై। పరమవేడ్కనులంకపట్నంబుగట్టి॥ జన
కాత్మజై నట్టిజానకిచెరబాపి। సన్మునులుదీవింపజగములునుతింప ॥ అఖిల
బలములుగొల్వనయోధ్యపురికేగి। తనరాకగోరున్నతల్లులకుమ్రొక్కి॥
తనగురువశిష్ఠునకుదండప్రణామంబు। గావించివిప్రవర్గములుగొల్వగను॥
మంగళహారతులుసంగీతములువెలయ । పంచమహావాద్యములుమించి
మ్రోయగను॥ అత్యనర్గళసంభ్రమాయత్తచిత్తుడై। హితమానిజనపురో
హితులుబాగడగను॥ సీతాసమేతుడైశ్రీరామచంద్రుండు । కరుణాసము
ద్రుండుకనకాంబరుండు ॥ రభసమొందగమంచిశుభముహూర్తమునం
దు । పట్టాభిషిక్తుడైప్రబలుచూనుండె ॥ రాజ్యమేలుచునుండెరామచం
ద్రుండంత । దివ్యకీర్తిప్రభలుతేజరిల్లగను ॥ రాజపరమేశ్వరుడురాజసిం
హుడుదేవ। రాజసన్నుతుడుశ్రీరాఘవేశ్వరుడు ॥ తల్లిదండ్రులనుతాదై
వముగభావించి। ఘనతతోపాలించుకాలంబునందు॥ ధర్మంబునాల్గుపా
దములవర్తిల్లెను। వలసినప్పుడుగురియువానమేఘములు॥ పొంగిపారుచు
నుండుగంగపడమటదిక్కు। పాపముండకవలసపారిపోయెనుగ ॥ గోవువే
వేళనుగురియుచుండునుపాలు। వెతకినగనరాదువిరసమేమూల॥ బాలమ
రణములేదుభాగ్యహీనులులేరు। ఇలనవగ్రహదోషమెచ్చోటలేదు॥ ప
లుమారుదున్నకనెఫలియించుసస్యములు। కామధేనువులాగుభూమిరా
ణించు॥ నీలవర్ణుడురామునేర్పుగావిధియించె। వలనొప్పగాపుట్టికొకరూ
కపన్ను॥ పదిపాళ్లకొకపాలుపార్థివేంద్రునకిచ్చి । పరగతొమ్మిదిపాళ్లుపం
టకాపునకు ॥ ఏవీథిజూచినాయేవంకజూచినా । మహాలక్ష్మితాండవము
మహిమీదనుండు॥ కనకశోభితముగాకళలుదీపించుచును। పన్నెండుఆమ
డాపట్నమంతటను ॥ రాఘవుండీరీతిరాజ్యమేలుచునుండె । ప్రజలంతదే
వేంద్రపదవినుండిరిగా॥ సత్యలోకముకన్నసాంబశివుపురికన్న। దేవేంద్రు

పురికన్నదేజరిల్లునుగా॥ భూలోకమై కుంతపురముచందంబున । అయోధ్యాపట్నంబులతివిచిత్రముగ ॥ పొంకమొప్పప్రతాపలంకానివాసుడౌ । శాల్యానలాభీలశతకంధరుండు ॥ రాముచేతనుమున్న రావణాసురుగూలు । రణమెల్లవిన్నాడురాక్షసేశ్వరుడు ॥ కుంభకర్ణుడుమొదలు ఘోరదనుజావళులు। మడసినారన్నట్టిమాటవిన్నాడు॥ శరణన్నరఘురాముకరుణవిభీషణుడు । లంకాధిపతియైనలావువిన్నాడు ॥ ఇంద్రజిత్తుడుమొదలు యెల్లరాక్షసకులము। ఇలనుగూలినవార్తలెల్లవిన్నాడు॥ ఘృతముపేల్చి

* శతకంఠుడు రామునిపై కోపించుట. *

నయగ్నిగతిమంటలొల్కుచును। పదిపదులునోళ్లతోపళ్లుగొరుకుచును॥ కన్నులెఱ్ఱగజేసికలహించిచూచుచును। మెరసిబ్రహ్మాండంబుభ్రమింగుసట్లుగను॥ ఉరువడిసివక్త్రగహ్వరములన్నియుదెరువ। తరుణిభయపడిమేఘమరువుకేగెనుగ॥ కలగెసప్తాంబుధులుయిలరాలెతారకలు। జగముకంపమునొందెశైలముల్గదలె॥ తరుచుగానటునయోధ్యాపట్టణములోన। ఉత్పాతములుబుట్టెఉలికిపడినట్లు॥ శతకంధరుండప్పుడతివెలయుకాలాగ్ని। పగిదిమండుచుబల్కెపటురోషమునను॥ నరుడునిష్కారణమునావారలనుజంపె । వింటిరాలంకలోవృత్తాంతమిపుడు॥ మానవుడుదానవునిమదమణచిపోయెనట। వానిజంపగమానవచ్చునామనకు॥ మానవునిబలమెంతదానవునిబలమెంత। యేరీతిగూల్చెనోవారినందఱిని ॥ నెన్నశక్యముగాదుయేమిటికియీవింత। ఆశ్చర్యకరమాయెనంతరంగమున॥ ఇంచుకింతైననేనెఱుగనైతినిగదా । కబురులేదాయెగాకటాకటాయపుడు॥ ఈవర్తమానంబుయిటుముందుదెలసితే। నరునిదునుముదునెదిరిదురుముసేయుదును॥ అతిసూక్ష్మరూపముననగుపించునానరుని। ఘోరశరమునబట్టికూల్చివేయుదును॥ బ్రహ్మదేవునిగోరిబలుతపంబానరించి। ఘోరవరములుబడసిధీరతనువత్తు॥ నెరయువరములుబడసినేవచ్చునందాక। యేకచక్రం

బుగానేలమిమీరుచును ॥ మహాదరణ్యముకేగిమనసునేకముజేసి। పరమే

శతకంఠుండు బ్రహ్మనుగూర్చి తపముసేయుట.

ష్ఠీమదిగోరిపంచాగ్నినడుమ ॥ వెలయంగతనబొటనవ్రేలునేలనుమోపి।
తనువెల్లనిక్కహస్తములుపైకెత్తి॥ మధ్యాహ్నమార్తాండమండలంబును
బోలి। నిరహారుండగుచుదానెరిదప్పకుండ॥ ఇదివానయిదియెండయిదిమం
చుయనకుండ। దనుజుండుయేవేళతపముజేయుచును॥ ఘనుడుజేసెటియు
గ్రతపమహాత్మ్యమునను। నెరిదప్పిజగములన్నియుతల్లటించె ॥ రవిచం
ద్రులెల్లమార్గముదప్పిభయపడిరి। దిశలుమ్రొగ్గెనుభూమిదిరగదొడగ
నుగా॥ వెరచెదేవేంద్రుండుపీరదిక్పాలకులు। బ్రహ్మదేవుడుచాలభయప
డుచులేచె॥ భయపడుచులేచియాభయకరమంతయును। శతకంఠుసేయు
విశ్రుతతపోమహిమ॥ అనుచువేగమువచ్చిఅసురముందరనిలచి।శతముఖా
నీతపముచాలులెమ్మనెను॥ నీభక్తియుక్తికినీతపంబుకుమెచ్చి। వరములి
చ్చెదగోరుమరిజాలమేల॥ అనిధాతపలుకంగనసురుడంతటలేచి। శతనమ
స్కారములుసంపూర్తిజేసి॥ కరమర్థినిన్నూరుకరములనుజోడించి। కై
వారమొనరించిఘనుడుతాబల్కె॥ కమలసంభవనన్నుకరుణజూచితివిపు
డు। ఏనుకోరినవరములేర్పరించెదను ॥ యక్షకిన్నరగరుడరాక్షసకింపురు
ష। గణములచేచావుగానరాకుండ॥ భూమిలోగలయెట్టిపురుషవర్గమువ
ల్ల। జగతినెన్నాళ్లకునుచావులేకుండ ॥ వరములిమ్మనిపల్కకరుణించిపర
మేష్టి। అట్లుగావరమిచ్చియసురతోననియె ॥ మరికోరుమనియింకవరమి
త్తుననిపల్క। మదిగోరెదనుజుండుమరియొక్కవరము ॥ తనశరీరమురక్త
మునునేలబడువేళ। తనుబోలువకనూరుదనుజనాయకులు॥ ధరబుట్టుట
కుతనకువరములిమ్మనిబలుక। దనుజుగోరినవరముతప్పకనుయిచ్చె॥ రెండు
వరములనిచ్చెపుండరీకభవుండు। ఆడుగుమూడవవరంబసురుడాయనెను॥
పరితాపదైన్యంబుపరగశ్రమమెడల। అంటకుండగవరమునసురుండుగో

రె॥ ముధిమితనకెన్నటికిమొదలంటకుండంగ। ప్రాయమిమ్మనిపలికెపాపద
నుజుండు॥ న్యాయమార్గసుబుద్ధియేయెడలలేకుండ। వరమడిగెదైత్యుం
డుపరమమూర్ఖతను॥ *

శతకంఠుండు బ్రహ్మచే వరములుబడసి
ఆస్థానమున కరుగుట.

కోరినట్లుగనిచ్చికొదువలేదికనీవు। మూడువరములుబడసిమో
దించినావు॥ అనిబ్రహ్మబలుకఆస్థానమునకరుదెంచి। శతకంధరుడుచాల
సంతోషమొదవె॥ ఆవర్తమానంబుఅమరాధిపతివిని। గుండెలుఝల్లు
మనికులిశమటువైచె॥ ఘోరవరములుగొనియెక్రూరరాక్షసుడనుచు। ధ
రణిమండలమెల్లతల్లటించెనుగ॥ మిగులమూడువరాలుతగనిచ్చెనిసను
-చు। ధాతతనలోతానుతల్లటిస్తుండె॥ ఆదురాత్ముండుముందేమికథజరుపు
నో। యనుచుకంపమునొందెయాకాశవాణి॥ శతకంఠరుడుచాలాసంతో
షచిత్తుడై। తనపురంబునకేగితనివిజెందుచును॥ బ్రహ్మతనకిచ్చినబలువ
రంబులమహిమ। తనవారితోజెప్పెదనుజనాయకుడు॥ తనవారితోజెప్పి
తగకినుకబెంచుచును। వారితోతాననియెక్రూరరాక్షసుడు॥ వింటిరాదశ
రథునికుమారుండు। మనుజమర్కటసేనతనుగూర్చుకొనుచు॥ లంకమీ
దికిబోయిపాంకమంతయుజూపె। మనవిభీషణుగుట్టుతనకుజెప్పగను॥ మ
నజ్ఞాతులైనరావణకుంభకర్ణాది। దనుజహరణమునలిపెతన్నుగానకను॥
వెరపేమిలేకుండనరుడుదనుజులజంపె। నాభిపుదుతలపకనుసన్నదుంగిక
ను॥ వానిగర్వంబణచివసుధగూల్పకపోతె। అఖిలలోకములనాకపకీర్తి
గాద॥ వానికొరకైనేనువనజసంభవుగోరి। తపముజేసివరాలుతగమూ
డుగొంటి॥ ఆమానవునిదునుముసదియెంతపనినాకు। తృణమురీతిగవానిదు
నుమాడివేతు॥ పరమపావనులయందుబ్రాహ్మణోత్తములందు। కినికరి
మురంజిల్లుమనుజుడటవాడు॥ సాధుమనుజులయందుశతవృద్ధజనులంద।

కనికరముఱంజల్లుమనుజుఁడటవాఁడు॥ మనుజులయెడనట్టికనికరంబుండునో।
పర్వగవారినిబట్టిబాధింపవలెను ॥ బాధించినంతటనుబలుమ్రొగ్రబెట్టుచు
ను। వానితోఁజెప్పెదరువారంతబోయి ॥ కనికరంబునవారికరుణించిమా
నవుఁడు। మనతోటికయ్యముకుఁజనుదెంచువడిని॥ ఆడఁబోయినతీర్థమగయ
నెదురైనట్లు। మ్రొక్కఁబోయినవేల్పుముందరున్నట్లు ॥ మనలావెరుంగ
కమర్మములుదెలియక। మననగరికేవాఁడుజనుదెంచునిజము ॥ వచ్చినంత
టవానిబట్టిచంపఁగవచ్చు। కడుఘోరపలచల్లగదలకుండఁగను॥ ఆయూనప
డిమనముఅయోధ్యపట్నముకుఁ। వెళ్లవలెననిచాలవేడ్కఁపుదయించె॥ వే
గమనమందరమువెళ్లిసకలశోభ। గావించివత్తాముఘనులారరండి॥ అని
పలికిదండనాయకులప్రధానులను। తనవెంటగూర్చుకొనిదండువెడలెను

శతకంఠుండు రాక్షసవీరులతో సాధుల బాధించుటకరుగుట.

గ॥ మునియాశ్రమంబులకుముందుగాఁజొరబారి। బలుహోమకుండములు
పాడుచేసెనుగ॥ ధేనువులబరిమార్చిమౌనీంద్రులనుబట్టి। కఠినత్రాళ్లను
దండగట్టివేసిరిగ ॥ కాసారములలోనగంగలేకుండంగ । పారగాజల్లించె
పాపచిత్తుండు॥ ఒకమునీంద్రునిబట్టిఊర్ధ్వపుండ్రముదుడచి। యొకవిప్రు
జంధ్యములువొడిసివడితెంచు॥ నొకమౌనిపైజల్లునుర్వీపరాగంబు। నొక
తాపసునినోరునొగిబట్టిమూయు॥ నొకమునీంద్రునిపిల్లశిగబట్టిదిగనాడు।
మొగసియొకతాపసునిముక్కుఁబట్టీడ్చు॥ ఒకతాపసునినోరువికసించియు
మివేయు। నొకమునీంద్రునిచెవిలోహోయంచునూదు ॥ తపసుజేయుచు
నున్నతాపసులకొందరిని। మెడలబట్టలుజుట్టిబడద్రోచినవ్వు॥ ఇట్టిమౌనీం
ద్రులాహింసకోర్వగలేక। పాహియనిదానవునిపాదములబడిరి॥ ఏమిగావ
లెనంచుయతివరులబట్టుకొని। పూనివెంపలుగొట్టిపోబ్రతుకుఁడనుచు॥ ప
రమపాతివ్రతలపైటచెంగులుబట్టి। చెరలుబట్టిరిచెప్పతరముగాకుండ॥ నిం

డుచెరువునీరుఖండించి తెగటార్చి। పంటపైరులు నేలపాలు జేసిరిగ॥తనబాహుకండూతిదప్పిగిరిశృంగముల।నుంకించిపడద్రోయునొకొక్కనాడు॥ ఉగ్రుడై యొకనాడునాగ్రంబునదోలు। ఉదరిమనుజులమ్రింగునొకొక్కనాడు॥ బ్రహ్మదేవుండిచ్చుబలువరంబులదలచి। శపియించలేరైరితపసిబృందములు॥ ఈవిధిభయంకరముగావించచిత్తములు। కళకలపడిదేవతులుమునీంద్రులును॥ ఒకరహస్యస్థలమునొప్పగాగూడుకొని। కడుదానవునిహింసపడలేముయనుచు॥

రాక్షసబాధలు సహించలేక దేవతాము నీంద్రులయోధ్యకరుగుట.

తలపోసితమలోనతమవెతలనుబొంది। సురలుపలికిరిమానివరులతోడుతను। దైత్యబాధలనొందితల్లడించుటకంటె। ఆరాముకడకేగుటది క్షేమకరము॥ దనుజకోటులదృంపతాపసులరక్షింప। అవతారమెత్తినయాదివిష్ణుండు॥ తనకుశత్రుండనకదశకంఠుతమ్ముడిని। రక్షింపడామున్నరాఘవేశ్వరుడు॥ తాటకినిదునుమాడిదనుజకోటులగూల్చి। కౌశికునియాగంబుకాయడానాడు॥ కులహీనురాలనకగుణమెంచిమదిమెచ్చి। శ

బరినిబ్రోవఁడాజానకీవరుఁడు ॥ మర్కటుండనక నాయర్కజునికిష్కింధ । పట్టభద్రునిఁజేసెప్రజలుబాగడఁగను ॥ దుష్టులనుశిక్షింపశిష్టులనురక్షింప। నాలాయమైయుండెనార్తరక్షకుఁడు॥ శరణన్నరక్షించబిరుదునిర్వర్తించ దీక్షగైకొనియుండెదేవదేవుండు ॥ అతఁడెచిద్రూపకుండవుతారపురుషుం డు॥ అతఁడెసమస్తలోకాధారవర్తి ॥ రాజాధిరాజుగోరాజుగమనునిసఖు డు । రాజవంశజుఁడుశ్రీరాఘవేశ్వరుఁడు ॥ మూఁడుమూర్తులకెల్లమూలమ గుదేవుండు। బ్రహ్మాండనాయకుఁడుభక్తపోషకుఁడు ॥ దేవాధిదేవుండుదివ్య పురుషుండతఁడు । పాపపుణ్యంబులుపాలించుకర్త ॥ జానకీనాయకుఁడుజ గదేకపాలకుఁడు । పంకజాక్షుఁడుపరబ్రహ్మస్వరూపి॥ లోకాలోకములన్ని లోలతనురక్షించు।ఘనుఁడుమనలనుబ్రోవగణ్యమాతనకు ॥ ఘనులారము నులారకఁడువేగమీరేగి।శతకకంఠుండొనరించుచందమంతయును ॥ సాంగం బుగాఁజెప్పిజగమురక్షించుమని। వినుతించుఁడీమనమువినుపీథినుండి॥ పొడ చూపెదము మీకుపూర్ణకరుణారసము । మనపైనిపుట్టుటకుమునులార పొండి॥ అనిచెప్పియాకాశమునకుసిర్జనువేగ। మానిపుంగవులపుడుపైనం బులైరి॥ శాండిల్యఋషిపరుఁడుజహ్నుమహారుషీ । కాలయుఁడుజాబాలిగా ర్గేయమౌని॥ కౌండిన్యుఁడునుమహాకణ్వుండుమైత్రేయ। మాండవ్యుఁడును యత్రిమందపాలుఁడును॥ కపిలభరద్వాజగౌతమజమదగ్ని । మార్కండే యాదిమౌనివరులపుడు ॥ దానవులకెవ్వరికితమరునడచినదారి । గానరా కుండంగగదలిరందరును॥ పరమరహస్యముగ అరణ్యములుగడచి। దిశలు భూములుగడచిదేశములుగడచి ॥ కృష్ణవిష్ణోహరేకేశవాచ్యుతయంచు। జనిరిరయమునపుణ్యసాకేతపురికి॥ లక్ష్మీకటాక్షమైలావణ్యమైపుణ్య। సము దాయమైవెలుగుసాకేతపురము ॥ ద్వాదశామడపొడవుద్వాదశాడనిడు వు। అందముగవిలశిల్లుఅయోధ్యపురము॥ కనిరిమౌనులుకనులకరువుదీ రగనపుడు । కాంచనగ్రహములుఘనరత్నతతులు॥ గంధగజాశ్వములు

ఘనరథోష్ట్రింబులు। భవ్యమాకోటలునుదివ్యభామినులు॥ మిన్నుముట్టి
పదారువన్నె బంగరుకోట। లాలోననవరత్నజాలమైబరగు॥ మహనీయ్యక
రమైనమందిరంబులుదివ్య। కనకమయశోభితంబునదేజరిల్లు॥ సింహాసన
మునందుశ్రీరామచంద్రుండు। నిండుపున్నమచంద్రుడనపోలివెలిగె॥ కలి
తపుణ్యచరిత్రకంజాతదళనేత్ర। నీలనీలదగాత్రఫాలాక్షమిత్ర॥ కాకుత్థ్స
కులసోమఘనపుణ్యగుణధామ। జగదేకనుతనామజానకీరామ॥ కనిమునీం
ద్రులుచాలకరుణశోభిల్లంగ। మందారపుష్పములుమంత్రాక్షతలు॥
హస్తంబులనుబట్టిఆశీర్వదించిరి। భక్తిమీరగరామభద్రుసందరను॥
శ్రీరస్తుసంకల్పసిద్ధిరస్తుయశోస్తు। విజయోస్తుమ్ముల్లోకవిఖ్యాతచరిత॥ ఆ
రోగ్యమస్తుదీర్ఘాయురస్తుజయోస్తు। భయరోగసంహారభాగ్యప్రచార॥
ధనకనకవస్తువాహననిత్యలాభోస్తు। దీనకల్పద్రుమాభానుకులసోమ॥ ల
నియిట్లుమునులెల్లఆశీర్వదింపుచును। వెలయమంత్రాక్షతలువేసిరందరు
ను॥ రయముప్రియమునుజయమునయముభయముబెనంగ। చెలగిముని
వరులంతశ్రీరాముగనిరి॥ ఘనరాఘవేంద్రుండుమునులకునువేశ్వర। వం
దనంబులుజేసివరుసతోనపుడు॥ అర్ఘ్యపాద్యాదివిధులనుపూజగావిం
చి। యుండంగనియమించెనుచితాసనముల॥ మందస్మితముఖారవిందు
డై యానంద। మాత్మలోనూహింపననియెవారలతో॥ మీవనంబునగల్గి
మెలగుసమస్తంబు। క్షేమమాయోమౌనిశేఖరులార॥మీరున్నటావునే
మీమహాత్మ్యమువలన। నిత్యోత్సవక్రీడనిలచునెల్లపుడు॥ఫలియించునేవే
ళపళ్లతోతరువులు। వికసించియుండునేవిరులవనములును॥ మావంటివా
రలకునావనంబునగల్గు। మేలునమకూరునుమీదర్శనమున॥ పనిబూనిమీ
రువచ్చినరాకనాతోడ। వేగచెప్పుడివినుటవేడుకైయుండె॥ దాపేలమీ
కునేదాసుడనుశలవియుడి। సెలవుప్రకారంబునలుపుదునుపనులు॥ మీ
పాదములసాక్షిమీరుచెప్పినపనులు।తప్పకుండగజేతుతపసివరులార॥ అ

నిరాఘవులుబలుకవినిమానివరులెల్ల। పలుమారుదీవించివలికిరిగతిని॥ శ్రీ
రామరఘురామశ్రీజానకీరామ। రణరంగభీమశ్రీరమ్యగుణధామ॥ రవికు
లాంబుధిసోమరంజితగుణస్తోమ। పరమపావననామపాహిశ్రీరామ॥ మీక
టాక్షముచేతలోకములకన్నిటికి। క్షేమమేవర్తిల్లుచెలువుమీరగను॥ జ
యమెసమస్తంబుజయమెప్రపంచంబు। జయమెప్రకాశించుజగముకంత
టికి॥ నీచల్లదనమునానిఖిలలోకములెల్ల। శేమంబుకాదేమిశ్రీరామచం
ద్ర॥ జగములకపకారియగురావణాసురుని। పుత్రమిత్రాదులతోపుడమి
గూల్చితిరి॥ ఘనవీరులగుకుంభకర్ణాదిదైత్యులను। తృణముగరణములో
త్రుంచివేసితివి॥ శరణన్ననావిభీషణునిలంకారాజ్య।పట్టణాధిపుజేసిపాలిం
చినావు॥ లోకకంటకద్రుంచిలోకములురక్షించి। కాపాడిబ్రోచితివితా
పసోత్తముల॥ అఖిలాండనాయకుండవుపుణ్యపురుషుడవు। పరమాత్ముడవు
లోకపాలకుండవుగ॥ సృష్టింపరక్షింపశ్వజనంబులణగింప। పరగునిత్యా
నందబ్రహ్మంబునీవె॥ నీమూర్తిచంద్రుండునీమూర్తిసూర్యుండు। నీమూ
ర్తిసర్వంబునీలవర్ణుండ॥ పార్వతీశుడవీవెభారతీశుడవీవె।నిగమార్థములు
నీవెనిఖిలంబునీవె॥ నీవుగానిదిలేదుభావించిచూచితే। మూలకుండుడవు
నీమూర్తిసర్వంబు॥ భారతీశుడుశంభుఫణిరాజుమొదలైన। వారలేనీమ
హిమవర్ణింపలేరు॥ మిమ్మువర్ణింపంగమేమెంతవారము। భువనరక్షకపుణ్య
పురుషశ్రీరామ॥ ధర్మంబునాల్గుపాదములుదప్పకయుండు। నీవుజగమేలే
టికాలంబునందు॥ సకలలోకంబులకుసౌఖ్యంబుగాకేమి। శేమంబుగాకే
మిజయముగాకేమి॥ గలుగుసౌఖ్యంబులుగలుగుభాగ్యంబులు। గలుగు
కామ్యములునీకరుణారసమున॥ దశముఖుండునుమొదలుదైత్యులంద
రుగూలె। యికదైత్యబాధమీకెందులేదనుచు॥ సకలజగములసురలుస
న్మునిసత్తములు। ఆనందమయులైయెలమిబొందితిమి॥ రావణునికంటె
దుర్మార్గవంతుండగుచు। శతకంఠుడనునిశాచరుడుఉగ్రతను॥ కాలక్రు

నిఖోలిగర్వాంధతనుమీరి। పనిబూనివాడుమాపట్లముందుగను ॥ మహి
నిదశకంఠుడేమంచివాడనితోచె । యీదైత్యుజేసేటిహింసదలచగను ॥
వాడుదశకంధరుడువీడుశతకంధరుడు। పదివంతులెక్కువాబలపరాక్రమ
ము॥ లంకితనిదిప్రతాపలంకాతనిదివాని। పొంకమీరీతిగాభువినొప్పియుం
డు॥ అతనికితనికివేయుహింసలెక్కువయుండు। ఘనబలిమిజూచినాధనము
జూచినను॥ ఏవిధినిజూచినాయేనూరువంతులు । రావణాసురుకన్నలావై
నవాడు॥ కఠినదైత్యుడుజేయుకడుబాధకెవ్వరము। భరియింపగాలేముప
లుమాటలేల॥ ఘనుడురావణుడుగూలినమాటవిన్నాడు। తనజ్ఞాతులను
జంపతానెంతవాడు॥ తనవారిగూల్చినావినికోపమునగుంది । మీపైనిప
గబూనిమీరిరాక్షసుడు॥ మీపైనికోపంబుమాపైనిజూపుచును। బాధబె
ట్టదొణంగెపాపఖర్ముండు ॥ పూనిజేయుచున్నవానికోపంబెల్ల । పట్టశ
క్యముగాదుబ్రహ్మాండమెల్ల ॥ బడుగుదైత్యుడుజేయుబాధపడగాలేక।దో
లగిసురలునుమేముదూరముగబోయి ॥ అతడుజేసినబడలికంతకంతకుదే
లి। రాక్షసుడుజేయుదుర్మార్గసంగతులు॥ తమసముఖమునవిన్నపముసేయ
వచ్చితిమి। బలుదైత్యుబాధలకునిలువజాలకను ॥ శరణుశరణనుచునంబ
రవీధినున్నారు। ముక్కోటిదేవతులుమోదాత్ములగుచు ॥ ఆనిమునులుబ
లుకంగఅంబరముపైవైపు । శ్రీరాఘవులుజూచెచిత్రమొందుచును॥ పా
రిజాతవువిరులుశ్రీరాఘవులపైని। గురిపించిరపుడు ర్జరులువేడుకను॥ నిర్జ
రులువిరివాననిండారగురిపించి । తమనివాసంబులకుదర్లిపోయిరిగ॥ ఇది
యేమివింతరాయనుచురఘునాయకులు । మదికొంతశంకించిమనమునని
ట్లనిరి॥ పదితలలరక్కసునిబరిమార్చగాలేక। కానలోజానకీపోయెమా
ర్గమున॥ నిష్కారణమునవాలినిజంపికోతుల! మనుగుజొరవలసెననుమా
నంబులేక॥ అతిప్రయాసముచేతనారావణునిజంపి । లోకమేలుచునుంటి
శ్రీకరముగాను॥ నూరుతలలునుగలుగుఘోరరాక్షసునెట్లు। దునుమాడు

టకునాకుదుర్ఘటముగాద॥ అనిమనంబునగుందిఅమ్మునీంద్రులజూచి। ఘ
నులారఅతడుమెవ్వరికొమారుండు॥ యేరీతిజన్మించెయేమికోరికపైని। వ
రములన్నియుగొనెనువనజభవుచేత॥ తెల్లంబుగానాకుతెలుపుడీమునులా
ర। బరిమార్తువానిసంగరములోపలను ॥ భయరాక్షసునిజంపిజయము
బొందెదనింక। భయమునొందకుడినిర్భయులగుచునిలుడి ॥ ఎన్నితలలుం
డినామెంతబలుడాయినా। పాపబుద్ధులుయుంటెబరిమార్చవచ్చు॥అనిరా
ముపలుకంగఅపుడుఋషివరులెల్ల। హర్షించిమధురోక్తులనుయిట్లులనిరి॥
శ్రీరామజయరామశ్రీజానకీరామ। కాకుత్స్థకులసోమఘనసార్వభౌమ॥బ్ర
హ్మసుతుడుపులస్త్యబ్రహ్మగర్భమునందు।పుట్టిరిద్దరుసుతులుపాలుపుమీ
రగను॥ విశ్రవసునాశ్రవసువీరులిద్దరుబుట్టి। రందులోవిశ్రవసుయనుమహా
త్మునకు॥ కుపితుండురావణుడుకుంభకర్ణుడువిభీ। షణుడుబుట్టిరటంచునా
శ్రవసుడపుడు ॥ ఇనునిగోరితపంబుగొసిభుజాదండుడౌ। శతకంఠుగనియె
భూజగముకంపింప॥ అతనికిప్రతాపలంకాపట్టణముగట్టి। సురసముద్రము
సడుమసురలుభీతిలగ॥ తనభార్యచిత్రగంధినిశమారునివిడచి। తపమాచ
రించనంతర్వేదికరిగె॥ రావణకుంభకర్ణాదిదైత్యులమీరు। హతముగా
వించినారనుమాటదెలసి॥ శతకంధరుడుమిమ్ముసాధింపగాగోరి। బ్రహ్మగో
రితపంబుప్రళయముగజేసి ॥ బ్రహ్మదైత్యునిమెచ్చిపరగమూడువరాలు।
గోరినట్లుగనిచ్చెనేరీతివనిన॥ పురుషవర్గముచేతమరణంబులేకుండ। తన
వంటిరక్తంబుధరబడుటవేళ॥ నూరుగురుతనవంటివారులుదయించుట
కు। జరయుశ్రమదైన్యపరితాపసంచయము॥తనుబొందకుండంగతగవరం
బులుబొందె। తననగరికేతెంచెదనుజనాయకుడు ॥ నిస్సారబుద్ధిచేనెలతల
చేచావు। తనుబొందకుండంగతానడుగడాయె॥ గర్వాంధుడైకళ్లగానక
నుయీరీతి। సాధుహింసలుబెట్టసాగినాడయ్యా ॥ మాయాపదలుబాపుమ
మ్మురక్షింపంగ। దిక్కునీవేగాకదిక్కుమాకెవరు॥మీశరణుకేగుమనిమిం

టసురలంపంగ। వచ్చినారముఅభయమిచ్చిరక్షించు ॥ అనిమౌనులంద రునుఅశ్రులొలుకగచాల। కంపముననిలువగాకమలనాభుండు ॥ మధుర వాక్యంబులనుమౌనీంద్రులనుబిలచి । మెలగినేనుండగా మీ కేమిభయ ము॥ తెగువనీగతిజేయుదేవతాద్రోహిని । సంహరింతునుబ్రోతుజగము లన్నియును॥ సందేహములుమానిసంతోషమునమీరు। జనుడుమీయా శ్రమంబులకుమునులార ॥ నమ్మునమ్ముండనుచుమమ్మారుశ్రీరాము । లభ యహస్తంబువారందరికినిచ్చె ॥ అభయకరమిడివారినందరినివీడ్కొల్ప। మౌనీంద్రులేగెతమయాశ్రమంబులకు॥ *

రామాదులు శతకంఠునికై యోచించుట.

అంతరఘునాయకుండనుజులక్ష్మణుజూచి। శతముఖునిమహిమలు నుజన్మసంగతులు॥ వారిధైర్యస్థైర్యవరతపోమహిమంబు। బ్రహ్మచేవర ములుబడయుచందములు॥ మదినిదలపుచుదీనమానసుండై తాను। చిన్న తనమునుబొందిఖిన్నుడై యుండె ॥ తనమహిమదెలియకనుతానుమాన వురీతి। శంకాతురుండగుచుసంశయిస్తుండె ॥ పలుమారురాక్షసునిబలప రాక్రమమెల్ల। దలపోయుచునుమహోద్ధైర్యమునసుండె॥ నలసుమంతాది మంత్రులనెల్లబిలిపించి। తనలోనుమహిమంబుతానెరుంగకను॥ వారలం దరువినగశ్రీరామచంద్రుండు। అనుజులక్ష్మణునితోనపుడిట్లులనియె ॥ ఒక శరధిదాటుటకునుర్విలోగలయట్టి । నగములన్నియుశరధినడుమవైచితి మి॥ కెరలుచునుదధిఘృతక్షీరసురార్ణవము। లేవిధంబునదాటగావచ్చు మనము॥ దాటిదనుజునికున్నకోటలన్నియుదాటి । పట్టణంబెటులగ్గపట్ట గాగలము॥ పట్టియనిలోచాలబలుకోట్లతోనున్న। దనుజవల్లభునెట్లుదు నుమాడవచ్చు॥ ఏలవచ్చిరిమునులుఏలచెప్పిరిప్రతిన। వేలపలికితినియిది యేలసమకూడె॥ ఏలతమకించితినిఏలపగబూనితిని।ఏలమునులకు నభయ మేలయిచ్చితిని॥ దనుజవల్లభుడెట్లుధరగూలునాచేత । తమకమెవ్వరికీని

తగదుమొంతైన॥ ఇదియెంతపనియనుచుయతివరులతోడనే। నెందుకు
ప్రతిజ్ఞలుపలబలికితివి॥ తగినబలసాముగ్రిదనుజుగూల్చుటకేది। యనిఖి
న్నుడై యుండెనంతలోపలను॥ ఘనుడుసౌమిత్రిగొబ్బునలేచియన్నకును।
ప్రణమిల్లిలేచియిట్లనియెధైర్యమున॥ అఖిలాండకోటిబ్రహ్మాండనాయక
నీవు। నరునివలెనౌరవొందన్యాయమాతమకు॥ నీయొక్కమహిమంబునీ
వెరుగంగలేక। మదివిచారించెదవుమానవేశ్వరుడ॥ తృణమాత్రుడైన
దుర్జనరాక్షసునియట్లు। బరిమార్తుననుచుమరిమరియుబల్కెదవు॥ తగు
ననీకిటువంటిదైన్యంపుమాటలు। అఖిలలోకాధీశఆపన్నపోష॥ ఎలమి
గామాదికొండెంతపొడవుండిన। నిప్పుబడవేసితేనిలుచునాక్షణము॥ కుల
గిరీంద్రముబోలికుంజరంబుండినా। సింహముననెదిరించిక్షణమోర్వగల
డా॥ వాడిబలమననెంతవాడిగర్వంబెంత।వాడిసాహసమెంతవాడనగనెం
త॥ ఒక్కబ్రహ్మాస్త్రమునవసుధపైగూలడా। నిముషంబునీయెదుటనిలు
వంగగలడ॥ చెలగినేనొక్కడినెబలురక్కసునిబట్టి। గండణచిపంపెదను
దండధరుపురికి॥ కబళింతునాదివాకరచంద్రులనుబట్టి। నేలనింగియుబట్టి
ధూళిసేయుదును॥ సప్తసముద్రములజలమంతయునుబట్టి। పుక్కిలించే
తునాపుడిశటనుబట్టి॥ తృణమాత్రుడగునశతాంశునిజంపనేమిటికి। ఘన
పరాక్రమధాముకాకుత్స్థసోమ॥ చిత్రతపమొనరించిచిత్రరూపముదాల్చి।
దేవేంద్రదేవతులుదివినుండిచూడ॥ లవణాసురునిజంపిలావుమీరినయట్టి।
శత్రుఘ్నుడుండగాసందేహమేల॥ రణమందువైరిఖండనమంత్రమొనరిం
చి। భరతుడుండగవైరిబలమెన్నదగునా॥ రసికులువిద్యలకొ రాజభయం
కరులు। కౌశలవులుగలుగగాకొదువేలమనకు॥ ఉగ్రరణకోవిదులుయురు
భుజపరాక్రములు। జయవిజయులుండంగజంకేలమనకు॥ ఇట్లుస్వంతంబు
మనకిట్లుండెడెబ్బది। రెండువేల్వాలుగొల్వరౌద్రముఖుడగుచు॥ కథనమం
దునరిపులమదమణచువిక్రముడు। ఉగ్రుడగుసుగ్రీవుడుండశంకేల॥ దనుజ

బృందంబడరతరుణిమందోదరిని। కొప్పుచేబట్టీడ్చుకొనుచురావణుని॥ మ
దివికలపరచిహోమముభంగపరపించు। అంగదుండుండగాయనుమాన
మేల॥ తల్లిదండ్రివిదాతదైవంబునీవనుచు। జాంబవంతుడుగలుగజడియ
నేమిటికి॥ చండదోర్దండులాశతబలిగవాక్షులును। వాలరాదైత్యనీసం
హారించుటకు॥ గజగవయగోముఖగంధమాదనరుషభ। మైందద్వివిధప
నసమహాలుమొదలైన॥ వనచరోత్తములంతకినుకతోదాకిన। పదునా
ల్గులోకములబరిమార్చగలరు॥ మీరువేసినచెట్టుమీయక్షదప్పదు। ఘ
నవిభీషణుడులంకాపట్టణమున॥ తనబలంబులతోడదర్లివచ్చినశైల।ము
లుసకలబ్రహ్మాండములుజారలాడు॥ చప్పన్నదేశాధిజనవరులీమీయా
జ్ఞ। అడుగుదాటకవత్తురనికిధైర్యమున॥ ఇంతబలసామగ్రిస్వంతముండ
గమీరు। అసురుడనుముట్టమనకనుమానమేల॥ అంతియేకాకండఅస
మానబలశాలి। గుణవంతుహనుమంతుగలుగ॥ శంకమనకేమిటికిసామా
న్యుడాఅతడు। వాయుదేవునిసుతుడువరపుణ్యశాలి॥ ఘట్టినప్పుడెచాలబె
ట్టిదంబుననెగసి। పట్టిమ్రింగెనుపూర్ణఫలమనుచునినుని॥ ఆసమానబల
ముచేనెల్లకాలువరీతి। దాటజేయలసముద్రంబుకేల్మిడిని॥ శంకయేమి
యులేకలంకాపురముజొచ్చి। హతముగావించడాఅక్షయకుమారు॥ కో
పానలాటోపదీపితశిఖాతతుల। గాల్పడేమున్నులంకాపురంబంత॥ లంకి
ణినిబట్టుకొనిలావెల్లదూలింప। పుడమిపైగూల్పడాపొట్టఖండించి॥ అట్టిజ
గజట్టిఆగాలిపట్టికి। శతకంఠుడననెంతజగదాభిరామ॥ అతడుగలుగగవగు
వనాత్మలోనికేల। మరచినారాయతనిమహిమలన్నియును॥ మనలనిద్దరి
బట్టిమైరావణాసురుడు। అలనాడుపాతాళమునకుగొనిపోయి॥ భద్రకాళి
కిమనలబలివేయుటకుదీక్ష। బూనుకాలమునందుగానరాకుండ॥ సూక్ష్మ
రూపునవచ్చిసురలుబెగడొందగా। మత్స్యనాథునితోడమారుకొనితిరి
గి॥ పాతాళలంకానివాసులనుదెగటార్చి।పిదపమైరావణుతోపోరుగావిం

చి॥ బలుకోపమునవానిబ్రాణములుపుచ్చుకొని। మనలబ్రతికించినామాటమరచితిరా॥ రణములోపలనేనురావణునిశరముచే। మూర్ఛాగతుండనై మ్రొగ్గుకాలమున॥ సంజీవిదెచ్చియాచంద్రార్కముగనాదు। ప్రాణములురక్షించెపరమాప్తుడగుచు॥ అట్టిప్రాణసఖుండుఅతిపరాక్రమశాలి। శౌర్యధురంధరుడు సైదోడుగలుగ॥ వేరెవ్వైవర్తింపనేరడెంతైనను। మనకువశ్యుడతండుమారుతసుతుండు॥ అదిగాకసకలదేశాధీశులందరును। మనతోటివారలేవెనకతీయరుగ॥ సంశయంబికమానిసంగరంబునకరిగి। శతముఖునిబరిమార్చిజగమురక్షించు॥ నీలోననీలావునీవెరుంగవదేమి। చెలగిరణముననీవునిలచినంతటను॥ బ్రహ్మాండభాండంబుపరియలైపోవగా। నిలచినంతటలోననిముషమాత్రమున॥ కపవుపుడకనుకొండగాజేసుకొనిమీరు। మదిబెగ్గలించేవుమానవేశ్వరుడ॥ అనుచుతమ్ముండిట్లుతనకుబోధించగా। నరనాయకుడుపిదపలక్ష్మణునికనియె॥ ఇదియెంతపనియనుచునేకార్యమైనను। నిస్సారమొనరింపనెరవేరదెపుడు॥ ఘనకార్యమిదియనుచుమనముభీతిలరాదు। ఇదియెంతపనియనుచుమదినినదగున॥ పదితలలరక్కసునిబరిమార్చుటకుముందు। యంతదుర్ఘటమాయెనెరుగవానీవు॥ అలనాడుబ్రతికితివియిలజన్మమగురీతి। పొలుపొందవాయుసుతుపుణ్యంబువలన॥ అంతకంటెప్రళయమైనదనుజుడువీడు। నాలుగుసముద్రములనడుమనున్నాడు॥ బ్రహ్మవరములుబడసిబలువిర్రవీగుచును। మత్తుచేదేహంబుమరచియున్నాడు॥ తృణమాత్రుడనిచులకదనముచేయగనేమి। ఘనముదూరమువానిబలమెన్నవలెను॥ చాలయాలోచించిజరుపవలెకార్యంబు। పట్టినకార్యంబుతుదముట్టవలెను॥ కానితొందరపడుటకార్యహానికరంబు। కనుగొనవలెమర్మకర్మంబులన్ని॥ గుట్టుతెలియకగానిగిట్టణంచగలేము। యెన్నిబాణములున్నయెంతబలమున్న॥ పనిబూనియవ్విభీషణునిటకురప్పించి। అతనిచేదెలియవలెనసురమర్మంబు॥ అతడుచెప్పినత్రోవనాకా

ర్యాఘటనంబు। జరుపవలెగాని తొందరపడుట తగదు ॥ శాంతపడుమని రా
మచంద్రుండు లంకలోనా విభీషణుదలచెనంతరంగమున॥ తనమదిని శ్రీరా
ముతలఁపుగొబ్బున నాటి। ఉలికిపాటున లేచి యలవిభీషణుడు ॥ అనిలుండును
నరుండు వారుజాదిగాఁగల్గు। మంత్రికోవిదులెల్లమరితన్నుఁగొల్వ॥

విభీషణుఁడయోధ్యకు వచ్చుట.

లంకాపురముదాటి లవణసముద్రముదాటి । ఆకాశమార్గమునన
యోధ్యకొచ్చె॥ వచ్చి శ్రీరాములకు వరుసతోడుత నూరు । సాష్టాంగదం
డములు సమకొల్పియపుడు॥ సరసగూర్చున్నట్టిసౌమిత్రికిని మ్రొక్కె। బలు
రాఘవుని మహీపాలునిం బొగడె॥ శ్రీజానకీలోల శ్రితలోకపరిపాల। కరుణిం
చు గుణశీల కరుణాలవాల ॥ శరణు రవికులసోమ శరణు దనుజవిరామ । శర
ణు సన్నుతనామ శరణు రఘురామ ॥ శరణు పరమానంద శరణు మూలము
కుంద। శరణు పాపవినాశ శరణు లోకేశ ॥ నాతపంబులు పండె నాకోరికలు
పండె। నీపదంబులు గంటి నేడు మాతండ్రి ॥ బహుదినంబులకు నాపై జ్ఞాపక
ము వచ్చి। తలఁపుజేసితివి మాతండ్రి శ్రీరామ ॥ నరుదలంచను మెట్టిపని యే
మి చందమో। కరుణతో శలవిమ్ము కమలలోచనుడా॥ అనియిట్లు వినుతింప
నపుడు రఘునాయకుడు। ఘనవిభీషణుని కౌఁగిలినట్టె జేర్చె ॥ మధురవా
క్యంబులు మన్నించితనవద్ద। సుచితాసనంబున నుండనియమించె॥ భక్త
పరాయణుడు పరమాత్ముడాతడు। తమతలఁపు యాతనికి క్రమముతో డెలిపె॥
మీయన్న రావణుడు నేను రణభూమిలో। భూమి నిర్భయముగా పోరాడ లే
ద॥ అతనిబాణాతతులమదిగుందియుండంగ। మరినీవు యాతనిమర్మక
ర్మములు। తెల్లంబుగా నీవు తెలుపగాదు నిమితిని। రణరంగమున బట్టి రావ
ణాసురుని॥ అన్న రావణుడనియభిమానముంచక । యతనిమర్మములెల్ల
యేర్పరంచితివి॥ నీవంటిమిత్రుండు నీవంటిభక్తుండు। గలడెలోకమునందు
ఘనపుణ్యచరిత॥ ఓవిభీషణ నిన్ను నావగా జేసుకొని। సంగరాంబుధి మీద

జూడగంటినిగా ॥ నీమిత్రతనుకార్యనెర వేరితిమినాడు । గడచితిమినాకా ర్యఘటననీవలన॥ అంతకంటెనుప్రళయమైవార్తొకటినేడు। సంభవించిన దియావృత్తాంతమెల్ల॥ నీకెఱింగించుటకునిన్నురప్పించితిమి। వినుసీవుదా నిసాధనముయోచించు॥ నూరుశిరములునుయిన్నూరుచేతులుగలిగి। పే రుశతకంఠుడటక్రూరుడటమిగుల॥ తాపసులదేవతులయెప్పుడాలసించున ట। గోబ్రాహ్మణులనుగగ్గోలుపెట్టునట ॥ నిఖిలజీవక్షోభనిత్యంబుజేయున ట । పాపసంచయములకుపరగబట్టునట ॥ దేవతాస్త్రీలచందచ్చితా నుంచెనట । గర్వాంధుడైకళ్లుగానకుండెనట ॥ అతనిబాధలకోర్వకరు దెంచిమునులెల్ల। వచ్చినాతోజెప్పివగచిరందరును॥ శరణుజొచ్చినమ నులకరుణించిదానవుని। హతమార్తునని వారికభయంబులిస్తి॥ మునుల వీడ్కొల్పి నేనునుయేమిదోచకను। నీచేనెఱుంగుటకునిన్నురావిస్తి॥ దా నవునిసద్వర్తమానంబుమీావత్తు। సాకల్యముగజెప్పునాకుదనుజేశ॥ అని రాముపలుకంగహస్తములుజోడించి। వినుతించిశ్రీరామవిభునకిట్లనియె॥ అమరేంద్రుచేతివజ్రాయుధముతోడను। పర్వతంబొకటెదుర్పడనిలువగ లద॥ కఠినవాలాభీలకంఠీరవముతోడ। యెనయిచ్చిపోరుటకునేనుగకువ శమ॥ ప్రళయవాయువకెదుటబలమెంతగలిగున్న। కొంచెపుమబ్బుమా ర్గానినిలువగలద॥ భూరిప్రచండమాఘోరానలముతోడ। నెఱిశుష్క దహనంబునిలువంగగలద॥ వరమునెన్నియుగొనినవాడెంతవాడైన। ని తోనునెదిరించినిలువంగగలడ॥ పరమాత్మనిఘోరబాణాగ్నిలోపలను। పొలచిపటుచూర్ణమైపోకనిలవగలడా॥ కానిదైత్యునిపరాక్రమముధైర్య ముజయము। ఘనసాహసమువిక్రమమునెన్నగాను॥ బ్రహ్మదేవునికైనసా టిగాకుండును। పగవానినీయెదుటపొగడంగదగదు॥ అడిగినందుకురా

విభీషణుడు శతకంఠునివృత్తాంతము జెప్పుట.

ఘుసాధీశవృత్తాంతి। మెఱిగింతుమీకునేనెరుగున్నరీతి॥ క్రూరరాక్షసుడు

స్నపూరుప్రతాపలం। కాపురంబదియలకాపురముబోలి॥ నేమైనతొమ్మి
దికోటలునుగలిగ్గుండు। జలపూర్ణమగునగడ్తలుతొమ్మిదుండు॥ బ్రహ్మరు
ద్రాదులకభేద్యమైవర్తిల్లు। అదిగాకమంత్రికోవిదులుపదిమంది॥ స్థూలగ
శదుర్ముఖాసూర్పకర్ణగజాశ్వ। ముఖసింగళాక్షధూమ్రాక్షరక్తాక్ష॥ యో
జనహస్తుండుయొగిదీర్ఘజిహ్వుండు। మొదలైనమంత్రులుపదిమందిగల
రు॥ అందునొక్కొక్కప్రధానికియేనూరు। కోట్లదైత్యావళులుగొలిచి
యుండెదరు॥ కాలమృత్యువునైనకదలిపోనీవకుండ। బరిమార్పజాలుస
రుభండనంబునను॥ ఘనభుజులుమొక్కపెట్టునకదలివచ్చిన। పదునాల్గు
లోకములుబరిమార్చగలరు॥ వారికధిపతియగుచువరములన్నియుబడ
సి। హరిహరాదులతృణీకరముజేయుచును॥ చండదోర్దండుడైశతముఖ
నాముడై। అభేద్యుడైయుండునఖిలజగములకు॥ నేనుమిమ్ములగలసినెరి
రావణాదులను। దునిమించినాననుచుదాడరికోపమున॥ ననుజంపవలెన
నుచుమనసునుద్దేశించి। వైరంబుచేనుండువాడునామీద॥ ఎపుడుజను
దెంచునోయెత్రోవవచ్చునో।యనిదిశలపైజూతునన్నివేళలను॥ మదిగుం
డెబెగడుచునుమారొక్కనగజాలకను। తారకాచలగుహలదాగినేనుం
డు॥ ఏవిధినిజూచినారావణుకువానికీ। మదినిదలపగహస్తిమశకాంతరం
బు॥ గానశతకంఠునిగడతేర్పలేరెవరు। నీవుదునుమాడవలెదేవాధిదేవ॥
హనుమంతుమొదలైనవనచరానీకములు। రక్షించువేగమునరఘుకులో
త్తముడ॥ నిక్కముగదానవుడునీచేతగడతేరు। సమరయత్నమువేగజరి
గించుస్వామి॥ అనివిభీషణుపలుకునపుడుశ్రీరాఘవులు। మదికొంతదల
పోసిమరియిట్లుబలికె॥ పూనిదనుజునిద్రుంపపూనితినినేనిపుడు। ఏవిధంబు
నగూల్తునిలపైనివాని॥ ఈసైన్యములనెల్లనేరీతినడిపింతు। నేవిధిగదా
టింతునీవార్ధులెల్ల॥ ఏలాగురక్షింతునెల్లయోగీంద్రులను। ఇకదేవతా
భయంబెట్లువారింతు॥ అనియాత్మదలపోసియాలక్ష్మణునిజూచి। మనము

శంకింపంగపనిలేదుయికను ॥ అనుచుధైర్యముదెచ్చుకొనిరామచంద్రుండు। ఆంజనేయునిదలచెనాత్మలోపలను ॥ తలచినంతటిలోనతలపుమదిలోనాటి। హనుమంతుగుణవంతుడధికబలవంతు ॥ గంధమాదననగముకదువేగమునడిగ్గి। పరుగునశ్రీరామభద్రుదరిజేరి॥

హనుమంతుడు రామునికడకు వచ్చుట.

పరుగునశ్రీరామభద్రుసన్నిధిజేరి। పాదారవిందములబడిమ్రొక్కి-నిలచె॥ కరయుగంబులుమోడ్చిశిరముపైబెట్టుకొని। భజనచేయదొణంగెపవననందనుడు॥ ఆదినారాయణాఆపన్నపోషణా। కౌసల్యానందనాకలుషసంహరణా॥ పరమాత్మబ్రహ్మాదికరుణాపయోనిధీ । దానవసంహారదశరథకొమార॥ ఏమిపనికైనన్నుయిటుతలపుజేస్తిరో। శలవిమ్మునాకిపుడుజానకీరమణ॥ కాలమృత్యువునైనకదసిముక్కలుగోసి। చిడిముడిపాటుతోజదిమివేసెదను ॥ ఏడువారాశులనుయేకముగదాటెదను । కోటిబ్రహ్మాండములుజారలాడెదను॥సకలబలములనెల్లసప్తసముద్రములన్ని। దాటింతునాభుజాదర్పబలమునను॥ ధాతజంధ్యముబట్టితగదెంచివేతును।కులపర్వతములన్నిగూల్చివేయుదును ॥ పనియేమిననుబిల్వపరమాత్మశలవిమ్ము। సలుపుదేకార్యంబుసందేహమేల ॥ అనుచుహనుమంతుండుఅసమానవిక్రముడు। పలుకులవలోకించిపరమాత్ముడపుడు ॥ ఆలింగనముజేసిఅతనికుశలంబడిగి। మన్నించివోయిహనుమంతుడానీవు॥ పలుమారునీపరాక్రమమునేనెరుగనా। నీవుజెప్పగవలదునీప్రభావములు॥ ఆత్మబంధుడవుమాకన్నికార్యములందు। నీవుమాకార్యములునిర్వాహకుడవు॥ అలసివచ్చితివినీయలసటంతయుదీర। విడదికరిగినుఖించువిఖ్యాతచరిత॥ అనిచెప్పిబహురత్నకనకగృహములలోకి। హనుమదాహ్వయునని పెఘనుడుశ్రీరామ॥ ఆవిభీషణుగాంచిహనుమంతుచేమనకు। సర్వకార్యములిపుడుసమకూడవలెను॥ మనకునాతనిసాటిమరియెవ్వరునుగారు।కార్యనిర్వా

హాకుడుఘనుడుహనుమంతు॥ అనుచునిష్టాలాపములవిభీషణుగూడి। ఆ
రాత్రిప్రొద్దుచ్చియవనినాయకుడు॥ మరునాటియుదయమునమహిమతో
సంధ్యాది। క్రియలునిర్వర్తించిరయముమీరగను॥ గురుతుమీరగనగ్ని
హోత్రకృత్యమునెరపి। గురుపిత్రుపూజలుకొమరొప్పజేసి॥ ధరణీసురుల
కెల్లతాంబూలములునిచ్చి। ఆశీర్వాదాక్షతలుఅతిభక్తిగొనుచు॥హితమం
త్రితనపురోహితబంధువుగొల్వ। ననుజాపరివేష్టితుండగుచుశ్రీరాము ॥ న
వరత్నసింహాసనంబుపైగూర్చుండి। హనుమంతుబిలిపించియతిగౌరవిం
చి॥ తానువిభీషణుడుతగముగ్గురునుగూడి। గతకార్యములుకొన్నికలియ
బలుకుచును॥ రావణకుంభకర్ణాదిదానవమహా।భండనగతులన్నిపలుమా
రుదలచి॥ మారుతిగొనియాడిమరికొంతప్రొద్దుచ్చి। శతకంఠుసంగతులు
సాకల్యముగను॥ హనుమంతుకెరిగింపుమనివిభీషణుతోడ। కనుసౌంజ్ఞగా
వించెకమలలోచనుడు॥ శతకంఠుజన్మంబుఅతనితపోమహిమ। బ్రహ్మచేవ
రములునుబడయుచందంబు॥ దేవతామునిబాధగావించుచందంబు। అత
నికోటలుపరిఘావిశేషములు॥ద్వారరక్షకగొప్పదానవప్రముఖంబు।బలు
రాక్షసేంద్రుమంత్రులప్రభావములు ॥ కరతలామలకముగఘనుడుతాన
రిగింప। వినిపవననందనుడువినువీధిముట్టె ॥ పెన్నిధానముగన్నపేదచం
దముబోలి। కుప్పిగంతులువేసికొనియాడుకొనుచు ॥ బలుడుశ్రీరాఘవుని
పాదారవిందముల। బడిమ్రొక్కిపలుమారుప్రస్తుతులుజేసె॥అన్నరాఘ
వనీమహాత్మ్యంబుచేబంట। నున్నవాడనుదైత్యునెన్నబనిలేదు ॥ శతకం
ఠుడననెంతగతజీవునిగజేసి। పడవేతుమీయెదుటఘడియలోపలను॥ అది
యటన్నవినుండియనలాక్షుడగుశివుని। శక్తినాయందుననుచెలగుచుండ
గను॥ పాయకనునాతండ్రివాయుదేవునివల్ల। జవసత్వబలములునుచాల
గాగలవు॥ అసురుడననెంతమీయాజ్ఞనాతలనుంచి। వానినిముషములో
నప్రాణములుగొందు ॥ శరనిధులుదాటుటకుశక్తిచాలదటంచు। తడఖ

గానేమిటికిదనుజసంహారుడ॥ వాలంబుపై సేనవొక్కనిమిషములోన।దాటింతువారధులుతప్పకుండగను॥ నిజమునామాటలునీపాదములుసాక్షి। యికమీరుమదిసంశయింపబనిలేదు॥ నారూపమంతయునుమీరుకన్నులజూచి। నమ్ముడటుమీఁదైననారాయణుండ ॥ నారాయణుడమిమ్మునమ్మజాలకముందు । కపిరాజసుగ్రీవుతపననందనుడు ॥ దాఖలాజూచుకోదలచిమీతోనతడు। విన్నపముగావింపవేవేగతమరు॥ సప్తతాళములొక్కసరసగాదునిమితిరి। దుందుభికళేబరముదూలమీటితిరి ॥ ఘనశరంబునవాలిదునుమాడగలవంచు। నటమీదమిమ్ములనునాశ్రయించెనుగా॥ ఘనుడమీవంటివారినినమ్మగాలేక । దాఖలాజూచుకొనెతపననందనుడు ॥ రూపబలవిక్రమముయేపాతగనుగొనగ । ననునమ్ముటకుమీకుమవసెట్లుగలుగు॥ అగపరతునాయందుతగినరూపంబుతా। శలవొసగుమనిరామచంద్రుతోననియె॥ రామచంద్రుండంతప్రేమతోశలవొసగి। అంజనీతనయుడినిఅతిగారవించె॥ మనసేకముగజేర్చిఅనలనేత్రునిగూర్చి । బలుతపంబొనరించెపవననందనుడు॥ ఘటికాదశకమొక్కకరణిశంభోయనుచు। ప్రార్థనలుగావించెపవననందనుడు॥ తనపుత్రునిపైనిదయబుట్టిశంభుండు। ప్రత్యక్షమైనిలచెభళిభళీయనుచు॥ ప్రమథగణములతోడప్రత్యక్షమైనిలచె। పవనునందనునెదుటపార్వతీశ్వరుడు ॥ ప్రత్యక్షమైయున్నపార్వతీవిభుగాంచి। ప్రస్తుతులుగావించెపవననందనుడు॥ శ్రీరాముకార్యంబుజయముగావించుటకు। నేనెచాలుదునసుచునిర్వహించితిని ॥ విలయకాలమునాటివిశ్వరూపమునాకు। తక్షణంబునమీరుదయసేయవలెను॥ అనిపవనజుడుబలుకనారీతివరమిచ్చి। జనియెకరకంఠుండుతనగిరీంద్రమునకు॥ వర

హనుమంతుడు విశ్వరూపముజూపుట.

మిట్లుగొనిశుభాకరుడగుచుహనుమంతు। వచ్చినిలచెను వేగవసుధీశునెదుట॥ తనదీర్ఘవాలంబునిసరథంబునకొక్క । కేతనంబుగబెంచెఖ్యాతిమీ

రగను॥ తనమోముసత్యలోకనివాసుడగుబ్రహ్మ । దరిశేరిముద్దాడుకరణి
నుండెనుగా॥ తనదుపటుదీర్ఘదోర్దండప్రభావంబు । దిగ్గజంబులకెల్లద్రెబ్బు
గ్గతిలజేయు॥ తనమహాకాయంబుధరణియాకాశంబు । బ్రహ్మాండములు
నిండిపరితపించెనుగ॥ తనమహాప్రఖ్యాతిదనరుముల్లోకములు । తనభార
మునకుభూతలమెల్లవణకె॥ మొలవ్రాసలుగనుచుక్కలుచుట్టునిలువంగ।
నిలచెహనుమంతుండునింగిపొడవునను॥ పెరిగెలోకములెల్లవిరిగెభీతిగొ
నంగ । ప్రళయకాలమురుద్రువగిదిబోలుచును ॥ మఱియుపత్తులందు
మాధవుడుముఖమందు। అనలదేవుడుశిరమునమరనాయకుఁడు ॥ చెక్క
లనుఅశ్వినులుచరణూరుమధ్యమున। సర్వనివింపులుసాధ్యకిన్నరులు॥ గ
రుడగంధర్వులునఘనసిద్ధగణములును। గనుపించిరొక్కపెట్టుననుజ్వాల
ముగ॥ అతియపారావారవిస్తారగంభీర। దివ్యదేహుండిట్లుతేజరిల్లెనుగ॥
ఆమహామహారూపముపుడుజూడగలేక । యెల్లజగములుచాలతల్లడిల్లిరి
గ॥ మదివికలపడుచుసుమంత్రాదిమంత్రులును। నిలువుసీరైపోయినిర్ఘాం
తులైరి॥ తక్కయుండినదొరలుతలవెత్తగావెరచి। కంపమునుబొందుచు
నుకడుభీతిపడిరి॥ భరతశత్రుఘ్నులుబలులక్ష్మణుండును। యుగ్రరూపము
జూడనోపలేరైరి ॥ రాఘవేంద్రుండతనిరౌద్రరూపముజూచి । ఆశ్చర్య
హృదయుడై ఆత్మనిట్లనియె॥ ఇతనిసహాయమునశతముఖునిబరిమార్చి। జ
యమునొందుదునింకసంశయములేదు॥ సంశయంబులుబాసెశతకంఠుదు
నుముటకు। తపనునందనుమహాధైర్యంబువలన॥ ఆకపీంద్రునిజూచిహను
మదానీరూపు। గనిచూడనెవ్వరికిదగశక్యమగునా॥ నీమహోన్నతరూపు
నేనుజూడగలేను। మరియువరునిలగలరుమర్కటేశ్వరుడ॥ నీదిప్పట్టినరూ
పునిజముగాగైకొనుము। కార్యనిర్వాహకముకలదునీవలన॥ ఇంతవాడ
వటంచునెరుగనెప్పుడుమదిని॥ కంటినిప్పుడునీదుఘనపరాక్రమము ॥ అని
రామచంద్రుండునతనితోబలుకంగ । తనదుమెప్పటిరూపుదాల్చెహను

మంతు॥ తనదుమెప్పటిరూపుదాల్చిశ్రీరాములకు। దండప్రణామంబునిం
డారజేసె॥ జనులంతతనుబొగడహనుమంతుగుణవంతు। ఆవిభీషణుచెం
తనప్పుడుగూర్చుండె॥ మానవాధీశుండుమరిమరియుహనుమంతు। మహి
మదెలుపుచునుండెమరియంతలోన॥పవనజుడుతననుమునుపటివలెనుబ్రిం
గునో। యనుచుమహాస్త్రాద్రికీనినుడుగ్రుంకెనుగా ॥ మరికొంతసేపటికిమాన
వాధీశుండు। కొలువుచాలించిదిగ్గునలేచియపుడు॥ అలరుసంధ్యానుష్ఠఆ
హ్నికంబులుదీర్చి। అనిలజవిభీషణులనపుడుగూడుకొని॥ తానుసహోద
రత్రయముగానవ్వేళ। పఙ్క్తినిపంచభక్ష్యాన్నములుమెసగి ॥ అతిగౌర
వంబుతోసందరుకర్పూర। తాంబూలములుజేసితదనంతరమున॥ సత్కా
రుణతోవిభీషణునిసరగునజూచి। నీవుయీకార్యంబునెరవేర్చవలెను॥ ప
నిబూనిచతురంగబలసమేతుండవై। మార్తాండువలెనీవుమరివేగరమ్ము ॥
నీవురావలెనంచునిర్ణయించియుతాను। దివ్యాంబరంబులనుదెప్పించియి
చ్చె॥ మహనీయతడకనకమణిభూషణంబులును। సమ్మదమ్మునిచ్చిపొమ్మ
నుచుబలికె॥ శలవుగైకొనివిభీషణుడులంకాపురం। బునకుయతిత్వరగతి
నిజనియెనవ్వేళ ॥ హనుమంతుగనిమానవాధీశుడావేళ। మేల్మితనకంఠ
మునమెరయుచున్నట్టి॥ దివ్యమణిహారంబుదీసికపినాయకుని। గళమునం
దునువైచెకరుణారంజిలగ॥ నీవుసౌమిత్రియునునేర్పుతోకిష్కింధ। కరిగి
యీచందంబుక్రమముగాజెప్పి॥ అఖిలవానరసమేతంబుగాసుగ్రీవు। నిట
కుదోడ్కొనిరందుయిపుడుజనుదెంచి ॥ ఆమాటలకుమోదమందిలక్ష్మణ
మూర్తి। అన్నపాదంబులకునతిభక్తిమ్రొక్కి ॥ శలవుగైకొనిహనుమప
హితుడైకిష్కింధ। కరిగిసమస్తరాజ్యములన్నిగడచె॥ తక్కినభరతశత్రు
ఘ్నులబాడగాంచి। మీరిద్దరునువేగవీరాత్ములగుచు॥ కాంభోజమళయా
ళకర్ణాటకోసల। కుకురకేయూరాదికురుదేశములును॥ అంగవంగకళిం
గయవనాదిచప్పన్న। దేశాధిపతులకీతెరగెల్లజెప్పి॥ వారిబలములతోడ

వారిదోడ్కొనివేగ। రమ్మనుచుశలవిచ్చెరవికులాధిపుడు॥ అన్నకు బ్రణ
మిల్లి అభరతశత్రుఘ్ను। లెల్లరాజులబిల్వనేగిరావేళ॥ అంతఃపురముకేగి
అపుడుశ్రీరాఘవులు। హంసతూలికతల్పమందువేడుకను॥ తత్ప్రికారము
లుసీతకుదెలియజెప్పుచును। వయమొప్పనారాత్రినాల్గుయామములు॥ సీ
తాసమేతుడై శ్రీరామునిద్రించె। అతిచీకటులుబర్వెనంతరిక్షమున॥ కలు
వలువికసించెకమలములుముకుళించె। జారచోరాదులకుసంతోషమయ్యె॥
వెలసెచుక్కలుమింటబలుక్రూరజంతువులు। భూతభేతాళములుభూమి
పై వెలసె॥ మరికొంతసేపటికిమలయగాడుపువీచె। కోమరుమీరంగవేకు
వచుక్కబొడచె॥ కోడిపుంజులుగూసెకుక్కురోకోయంచు। కావుకావని
గూసెకాకసంఘములు॥ బరువడినిమేతలకుపక్షిగణములుచెదరె। తపను
డునుదూరెతూరుపుతెల్లవారె॥అంతకంటెముందుఆరాఘువుడులేచి। కూ
ర్మివెలయగనుదయకృత్యములుదీర్చి॥ గురుమంత్రులకుమ్రొక్కికోటిబ్రా
హ్మణులకును। వెలయంగకర్పూరవిడియంబులిచ్చె॥ భూషణాంబరము
లింపొందుగాధరియించి। మంత్రివర్గముగొలువమనుజనాయకుడు॥రత్నా
లగద్దెపైరాణింపగూర్చుండె। దనుజబలములుగొలువగవిభీషణుడు॥ స
కలవానరసైన్యచయముతోసుగ్రీవు। ధీరబలములుగొలువదేశాధిపతు
లు॥ ఎవ్వడరుదెంతురోయెపుడుగనుగొందునో। యెపుడుశతముఖుబట్టి
యేపుమాపుదును॥ అనిపలువిధంబులనుగొనిసిరీక్షించుచును। దీక్షగైకొ
నియుండెదేవదేవుంతు॥ తనగురువశిష్టుచెప్పినరీతివాక్యములు। వినుచుపే
రోలగమునసుండిరంత॥

విభీషణుడు సైన్యములతో నయోధ్యకరుగుట,

అలవిభీషణుడు లంకాపురంబునకేగి। తనబంధుమంత్రులనుతగ
బిలిచియపుడు। ఇచటివృత్తాంతంబుయింపుగావారితో। నెరిగించిమరి
యుతానిట్లనుచుబలికె॥ ఈసమయమునమనముయునకులాధీశునకు। వొ

డుగ యుద్ధముకు దోపగా వలెను॥ ద్వాదశాక్షౌహిణీదనుజబలములతోడ॥
మీఱుపన్నిద్దరును ధీరతను వెలయ॥ మంత్రికోవిదులార మానసముదీపింప॥
ధంధణాలు వెలయంగ దళ్లుడీ వేళ ॥ దారపుత్రభ్రాంతి దనరియుండినవారు।
రాదగదు నా వెంట రాకుండ నిలుడీ ॥ తనయాయుధంబులే తనప్రాణముగ
జూచి॥ నడువజొచ్చినవారు నడువంగవలెను॥ బ్రతుకుపై యాసలుబడియు
న్నవారెల్ల। భండనంబునకు రాకుండుటే మంచి ॥ వచ్చిమరిపోవుటవలదు
యపకీర్తిదియు॥ మొదటనేరాకుండుటదియమహామంచి॥ అనివిభీషణుడ
పుడు తనమంత్రులతో బలుక। మహిమదీపింపంగ మంత్రులిట్లనిరి॥ తగునవి
భీషణా తమరిట్లు బలుకంగ। మానసము భుజబలిమి మమ్ము నెరుగుదురు ॥ ఝం
ఝానిలమునైనను సమయింపజేసెదము॥ మృత్యుదేవతనైన మ్రింగివచ్చెద
ము॥ ఆదిశేషువుకోరలటు బెరికివేసెదము। నేలనింగియుబట్టి ధూళిజేయు
దుము॥ అసమానబలశాలులము మాకు నెదురెవరు। దాటుమమె మీయా
జ్ఞదానవేంద్రుండ ॥ అనివారు యుద్ధప్రయత్నసన్నాహులై । డంబుగా
ఘోరకాండంబులేర్చుచును ॥ ముసలములు ప్రాసములు ముదమొప్పబ
ట్టుకొని। వడివడిని పయనమైగడు ముదంబునను॥ కరిరథభటతురగకరవా
లములుతోడ। పోరివచ్చెదమనుచుపొంగుచుండిరిగ॥ భేరీమృదంగగంభీ
రభాంకారములు। జగతీతలంబంత చెలగియుండగను ॥ తమతమధీరతలు
తగచాలజూపుచును। నీలుడును హరుడును నెరయసంపాతి॥ వజ్రజిహ్వుం
డును వరశూలముఖుడును। కపిలకేశుండును కపిలవక్త్రుండు ॥ మొదలు
గాగలయట్టి పదియిద్దగును మంత్రి । వరులాయుధములతో వరుసతో దుత
ను॥ ద్వాదశాక్షౌహిణీదనుజబలములతోడ। వచ్చినిలచిరి దనుజవల్లభుని
యెదుట॥ వారినందరిజూచి ధీరుడు విభీషణుడు । మదిదయారసమొప్పమ
న్నించిచాల॥ మన్నించి ధనకనకమణిభూషణంబులు। దానవులందరికి తగి
నట్టులిచ్చె॥ అంతఃపురము కేగి ఆలోన తనతల్లి। కైకసికి సమ్రొక్కి ఘనుడు

దనుజేంద్రుఁడు॥ రణప్రయాణం బెల్లవినుపింపకై కేసి। కొమరునక్కనజేర్చికొ
మ్మతానని యె॥ శ్రీరాముకార్యంబుజయముబొందగ జేసి। విజయుండవై నీ
వు వేగ రా కొమరా॥ కడుజయములొందవంగ కాంతతాపలుమూరు। దీవిం
చియక్షతలుదేవితానిచ్చె॥ దీవనాక్షతలందిదీరుడచ్చటవెడలి। పరమప
తివ్రతసరమతనదేవి॥ గనియుద్ధగమనంబుకాంతకును జెప్పంగ। వినిసరమ
మహాదేవివిభునికమ్ర్యొడను॥ వేవేగదూర్వాక్షతాపిడియములిచ్చి। కద
నమందునజయముగలిగిరమ్మనుచు॥ విజయుఁడై తామిటకు వేగ మేరమ్మను
చు। దండప్రణామములు తానుగావించె॥ సతినిపీడ్కొనిరత్నసహితమౌ
షోడశ। చక్రశోభితమగుచు చెలువొందురథము॥ అలకుబేరరథంబునను
తానుగూర్చుండి। వందిమాగధులు కైవారంబుసేయ॥ పణవఢక్కావా
ద్యధ్వనులుచెలగగవెడలె। లంకాపురంబునిశ్శంకతోనపుడు॥ పదియు
రెండక్షోణిబలములొప్పుగనడువ। దినదినక్రమమునాదేశములునడచె॥
ఘుహాదరణ్యంబులుమరితటాకంబులు। పర్వతంబులుగడచెప్రౌఢిమీరగ
ను॥ నదులునిధులునుగడచినగరభూములుగడచి। దరిజేరిసాకేతపురిప్రాం
తమునకు॥ తనరాకరామచంద్రునికెరింగించుమని। తనప్రధానులబంపెఘ
నవిభీషణుడు॥ దనుజవల్లభునాజ్ఞగొనిమంత్రిపుంగవుడు। జానకీనాయకుని
జేరంగనరిగె॥ గద్దెపైగూర్చున్నకమలనాభునిగాంచి। సాష్టాంగదండము
లుసమకొల్పియపుడు॥ కరుణాపయోనిధికౌసల్యనందనుడ। కాకుత్థ్సకు
లవంశకమలాయతాక్ష॥ భవదాజ్ఞదప్పకనుబలుడువిభీషణుడు। చతురం
గబలముయుద్ధతివెంటగొల్వ॥ ద్వాదశాక్షోహిణీదనుజబలములుగొల్వ।
వచ్చినిల్చెనయోధ్యపశ్చిమంబునను॥ అనుచుదైత్యుడుదెలుపనంభోజ
నాభుండు। కనకమణిహారంబుకంఠంబుపై వేసి॥ అతనికుశలంబడిగిఆద
రించెనుగ॥బలములుండుటకొక్కబాహ్యస్థలముచెప్పి। నిఖిలబలముల
యందుమనియమింపజేసె॥ ఘనవిభీషణుకొక్కకనకగృహమేర్పరచి।అతని

నుండగ జేసెనవనినాయకుడు॥ ఆరాత్రి ప్రార్థించె సమరాధిదేవతల। రామ
చంద్రుండు శ్రీరఘుకులేశ్వరుడు ॥ అఖిలాండనాయకుని ఆజ్ఞదప్పకవచ్చి।
ముక్కోటిదేవతలు గ్రక్కున నురాగా॥ వారినందరిగాంచి శ్రీరామచంద్రుం
డు। ఓమహామహులార ఓయిసురలార ॥ మీయనుమతంబుగా మేము శత
ముఖునితో। పోరుగావించుటకు పోదలంచితిమి ॥ అఖిలబలములతో డన
రుదెంచవలెగాని। ఒక్కమేమరుదెంచనుచితంబుగాదు॥ అఖిలబలముల
కెల్ల హారములు గావింప। సమకూడదేమియును సమరయత్నమున ॥ నిద్ర
తృష్ణాహారనియమములు గలిగుంటె। బలములను గదలింపనలవిగాకుండు॥
సంగరంబున జయము జెందుటకశక్యంబు। శతముఖుహరణంబు సలిపినందా
క॥ ఏడాదిపర్యంతమే బాధ లేకుండ । క్షుదతృష్ణానిద్రలు బాధవకుండఁగ॥
అఖిలబలములపై నిలభిమానముంచవలె। పూనికరుణారసము బొందిమీ
రిపుడు॥ అనిరాఘవుడు బలుకనానందభరితులై। సురవరులందరును పరమ
హర్షమున॥ అఖిలాండనాయకా ఆదినారాయణా। పుండరీకదళాక్షభువనై
కరక్ష॥ ఏడాదిపర్యంత మెపుడు సేనలకెల్ల। క్షుధతృష్ణబాధలు బాదవవిటు
మీద॥ అఖిలలోకేశ మీయాజ్ఞప్రకారంబు। జరుగజేతుము మేము సంశ
యములేదు॥ అమృతహారులపగిదినన్ని బలములకెల్ల । సంవత్సరముదను
కజరిపితిమి మేము॥ అనిపలికి సురలంత నాకాశమున కేగి। రెల్ల వేడుకతో డ
నుల్లసిల్లుచును॥ తరువాత శ్రీరామధాత్రీశ్వరుడు తాను। దనుజబలములకే
రెతప్పకుండగను॥ వనచరవర్గములు జనుదెంతురెప్పుడో। యనుచు జూచు
చునుండెనంతలోపలను ॥ హనుమంతులక్ష్మణులు అఖిలభూములు గడచి।
పరువడిని కిష్కింధదరి జేరిరపుడు॥ ఘనుడు లక్ష్మణమూర్తి హనుమంతునటు
జూచి। అనిలజసి వేగియతివేగమునను ॥ ఇనసుతుని దరికేగి యెల్లవృత్తాం
తంబు। జెప్పుము మనకార్యమొప్పుమీరగను॥ సకలవానరసేనసమకూర్చు
కని వేగ। రణయత్నసహితముగ రమ్మనుచు జెప్పుము॥

ఆంజనేయులు సుగ్రీవునిదరికేగుట.

నీవువచ్చినదాక నేనిచటనుండెదను। అతివేగముగబొమ్ముమంజనీ తనయా॥ అనిలక్ష్మణుడుబలుకనాజ్ఞబద్ధుండగుచు । జనియెకిష్కింధకును హనుమదాహ్వయుడు॥ వానరులుతనుజూచివందనములొనరించ। ఘనుడుతావారలనుగౌగలించుచును ॥ ఘనుడుకిష్కింధకనుజనుమధ్యమార్గమున। వనచరవర్గంబుతనుగొలచియుండ ॥ కనకసింహాసనంబునదేజరిల్లుచును। అర్కపుత్రుండుండెహర్షంబుతోను ॥ హనుమంతుగనివేగనర్కపుత్రుడులేచి। యెదురుగవచ్చివేడుకమీరనపుడు॥ తోడుకొనిపోయితప్పకగద్దెపైనపుడు। కూర్చుండగాజెట్టికుశలంబులడిగి ॥ తనరెండుచేతులునుతలమీదబెట్టుకొని। హనుమంతుతోననియెనపుడుసుగ్రీవు ॥ నాతండ్రిజానకీనాథుండుశ్రీరామ। భద్రుండుక్షేమమాభవ్యగుణధామ॥ అతిపుణ్యగుణధాముడాలక్ష్మణస్వామి। సేవించియుండునేశ్రీరామపదము॥ బలులుసద్గుణనిధులుభరతశత్రుఘ్నులును । అన్నయాజ్ఞాబద్ధులై యున్నవార ॥ భువనంబులకుమాతపుణ్యసద్గుణోపేత । మాతల్లియగుసీతా మగువక్షేమంబా॥ పతిబాయుదుఃఖంబుబాయుపుత్రులజూచి। తనివినొందిరిగదా దశరథునిసుతులు ॥ అలవసిష్ఠగురుండుఅతిదయారసముచే । మెలగునామార్తాండకులునిసన్నిధిని॥ అవ్విభీషణునేమినన్నేమియెప్పుడైన । తలతురాయొకవేళదయబుట్టిమదిని॥ అనినవినిచిరునవ్వుగొనిపవనపుత్రుండు। అర్కనందనుజూచియపుడిట్టులనియె॥ బలురామలక్ష్మణభరతశత్రుఘ్నులును। కుశలముననున్నారుకొదువేమిలేదు ॥ సీతామహాదేవిజీవితేశునిసేవ। జేయుచున్నయెపుడుక్షేమకరమునను ॥ గరిమకౌసల్యాదికామినీమణులెల్ల। కొమరులందునప్రేమగొనియుందురెపుడు ॥ గురువువశిష్ఠుండుపరమహర్షముచేత। మెలగుచుందురురాముమేలుదెలుపుచును॥ ఘనవిభీషణుడుఅక్కడరాముపద్దనే। వున్నాడునేనటనుండివచ్చితిని॥నిన్నెప్పుడునురా

ముడెన్నుచుండునునీవు। పరమభక్తుండవనిపలువిధంబులను॥ అనినవినిర
విస్మితుడుఅనిలజువిలోకించి। యేమిమహాత్ముడాయీవింతదోచె॥ ఆవిభీష
ణుదనుజుడారాముకడనుండు। లేమికారణమతండేలవచ్చెనుగ॥ ఆశ్చర్య
మునుభయంబైనాకుగనుపించె। నొప్పగానతడునయోధ్యనుండుటలు॥
ఏమికారణమొకో-ఏనిమిత్తమొకో-। నీవువచ్చినరాకనిజమెల్లజెప్పు
మా॥ అనినసుగ్రీవుతోనాపవనజుండనియె। వినవోయిసుగ్రీవవింతయేర్ప
రతు॥ రావణునికంటెదుర్మార్గవర్తనుడైన। శతకంఠుడనునిశాచరుడొక
డువెలసె॥ గోవిప్రదేవతాక్షోభగావింపంగ। శ్రీరాఘవునిచెంతజేరిమును
లెల్ల॥ మొరలువెట్టగవారికరుణించిరాఘవుడు। అభయహస్తంబిచ్చియా
దరించెనుగా॥ శతకంఠుతోగూడిసమరంబుసేయుటకు। సన్నద్ధుడైవిభీష
ణునిరప్పించె॥ తనుసహాయంబురమ్మనిచెప్పనోడబడుచు। లంకాపురముకే
గెలావణ్యుడగుచు॥ నిన్నురమ్మనిరామునన్నులక్ష్మణుబంప। వచ్చితిమినీ
కునావార్తదెలుపుటకు॥ ఘనలక్ష్మణస్వామిమనపూరుచేరువను। ఉపవ
నములోనగూర్చుండియున్నాడు॥ అనిచెప్పిరవిపుత్రుడతితల్లడమునొంది।
ఉలికిపాటునలేచిఉరువడినియవ్వడు॥ అంతఃపురముకేగిఆతారతోడయా।
విధమంతయునుజెప్పివేగరమ్మనుచు॥ మనలరక్షించేటిమాధవునితమ్ము
డు। మనవనములోపలనుమనపూరుదరిని॥ వచ్చియున్నారనుచువాయు
సూనునివలన। వినియుంటినావార్తవేడుకతోమనము॥

సుగ్రీవుడు లక్ష్మణునిజూడబోవుట.

విస్తారముగరత్నవస్తుజాలములెల్ల। కానుకలుబట్టుకొనికాంతజ
నవలెను॥ హనుమంతుమొదలైనవనచరబృందములు। తనతోటెనడువం
గతపననందనుడు॥ వడివడినిశృంగారవనములోనికివచ్చి। కానుకలుదరి
నుంచికడుభక్తిమీర॥ ఆలక్ష్మణస్వామియులచరణయుగ్మముకు। ప్రణమి
ల్లిపలుమారుప్రార్థనలుజేసి॥ జననాథచంద్రయోదనుజఖండనపుణ్య।చా

రిత్రలక్ష్మణాసరసీరుహాక్ష॥ కరుణాపయోనిధీకాకుత్థ్సకులవరద। దాసుడ
ను నేనుమీదయకుపాత్రుడను॥ ఎంతపుణ్యమొనాకునీవేళమీపాద। ద
ర్శనముప్రాప్తించెతప్పకుండగను॥ కలుషంబులెడబాసెగలిగెభాగ్యము
లన్ని। జన్మసాఫల్యంబుచెందెనీవేళ॥ మీరువచ్చినపనులుయేర్పడగనవి
నాకు। శలవుదయచేయవలెజలజాతనయన॥ అనినరవిసుతుగాంచిఅప్పుడు
లక్ష్మణుడనియె। వినవోయిసుగ్రీవవృత్తాంతమెల్ల॥ శతకంఠుడనునిశాచరు
డుగోబ్రాహ్మణుల। బాధలొనరింపగాపరమఋషులెల్ల॥ కంపితదేహులై
కావుకావుమటంచు। జానకీనాయకునిసరణిజేరగను॥ ఆదరంబునజూచి
అభయంబుదయచేసి। అలవారికీవిధుకొలిపెరాఘవుడు॥ దానవునిబరి
మార్చెదలచివిభీషణుని। బిలిపించిశెలవిచ్చెకలతెరంగెల్ల॥ ద్వాదశాక్షౌ
హిణీదనుజబలములతోడ। జనుదెంతుననిచెప్పిజనెవిభీషణుడు॥ సేనాసమే
తుడైశ్రీరాముసన్నిధికి। వచ్చునోలేకయిదివరకురాలేదొ॥ నుదోడితెమ్మ
నుచుననుపవనుజునిబంప। వచ్చితిమినీకుయివార్తజెప్పితిమి॥ ఎట్లుజరిగిం
చినాయిటుమీదకపిరాజ। యెల్లభారంబునీదేసుమాయికను॥ అనియూ
రకుండంగఅపుడుసుగ్రీవుండు। కరయుగంబులుమోడ్చిఘనభక్తిననియె॥
ఓమహాత్మానేనువొక్కరుడనేనిలచి। దనుజుబరిమార్చెదనుతప్పకుండం
గ॥ పెక్కువనచరవీరబృందంబులేమిటికి। నింతకొంచపుపనికినేనెచాలు
దును॥ ఒక్కదనుజునికొరకునొకపెద్దకొండనుచు। యింతసమగప్రయత్న
మేలజేసెదరు॥ అయినమీశెలవునకుఅడ్డుజెప్పగలేను। పిలిపింతువనచర
బృదంబునిటకు॥ మలయాచలమునందుమాల్యవంతమునందు। హిమవం
తమందుమహేంద్రశైలమున॥ కనకాచలమునందుగంధమాధనమం
దు। నీలాచలముమలయశైలంబునందు॥ శేషాచలమునందుసింధుపర్వ
తమందు। ప్రాకటంబగుఋష్యమూకశైలమున॥ వనచరోత్తములందు
ఘనముగనున్నారు। వారిరాబనిచెదనువచ్చునందాక॥ అయిదురోజులు

దనుకనియమమైయుచోట। నివసించియుండవలెఁ బవనజునితోను ॥ అను
చుఁ బ్రార్థించంగ నప్పుడు లక్ష్మణస్వామి। అనుమతించిన శలవులందిసుగ్రీవు॥

సుగ్రీవుడు వానరబలముల రావించుట.

వానరభల్లూకసేనావళినెల్ల। తనభృత్యవర్గములబిలిచిరమ్మనెను॥ పనిచి
నంతటవారుబలుదేశములకేగి। ఆరాముపదములనానబెట్టిరిగ॥ భల్లూక
వానరబలమంతటికిజెప్ప। ఆకాశమార్గమునఅతిత్వరితముగను ॥ దిశలు
తల్లడమందధీరులై పలుమారు। రామునిబేర్కొనుచుభీమశౌర్యమున॥మ
లయాచలమునుంచిమరిసుషేణుడువచ్చె। దశలక్షవానరులుతన్నుగొలు
వగను॥ వాలంబులనుశైలవర్గములపెకలించి। అంబరముపైవిసరిఅవిబ
ల ... నీలాచలమునుంచినీలుండుగోముఖుడు। వచ్చెపదహారువేలవన
చరులుగొలువ ॥ సారెసారెకుచాలశ్రీరాముబేర్కొనుచు। బలుఘోర
ముగమిన్నుపగులనార్చుచును॥ కనకాచలమునుంచిఘనుడుజ్యోతిర్ముఖు
డు। బరువడినినవలక్షఘౌంజుతోవచ్చె॥ అతిపరాక్రమశౌర్యలతులప్రతా
పులు। వెలయగాతొమ్మిదివేల్వాలునుగొలువ॥ ఘనుడైనగవయుండుగంధ
మాధనుడును। మలయాళగిరినుండిమరివచ్చిరపుడు॥ పరగనెనబదివేలభ
ల్లూకములుగొల్వ। జాంబవంతుడువచ్చెజవసత్వమొప్ప॥ కొమరొప్పగా
మూడుకోట్లతోద్వివిదుండు। శౌర్యధురంధరుడుజనుదెంచెనపుడు ॥ రెం
డర్బుదములునుద్దండకపులునుగొల్వ। బలుడైపనసుండుబరువడినివచ్చె॥
పద్దకొండక్షోహిణీబలములునుగొల్వంగ। తారకుండునువేగదర్లివచ్చెను
గ॥ పదియక్షోహిణులబలములుద్ధతిగొలువ। వృషభుండువచ్చెతాజ
మభిమలతోను॥ అఖిలవనచరులిట్లుఅరుదెంచెకిష్కింధ। తపనపుత్రునియొ
క్కదర్శనంబునకు॥ బలములన్నియునుడెబ్బదిరెండువేల్వాలై। వెలసినబ
లములువివరమెట్లనిన॥ నూరులక్షలకోట్లుధీరవానరబలము। కనుగొన్న
యిదియొక్కమొనయనగజెల్లు॥ అటువంటిబలుమొనలుఅరవయ్యిలక్ష

ఘు॥ ఘోరయనగా భువినిబరగుచుండగను॥అట్టి ఘోరలనుసాహస్రంబుగూ. డి తే॥ దళమనంగా బరగుధరణిలోపలను ॥ అటువంటిదళములుఅర్బుద్ధం బై తేను॥ అంబికయందురుఅవనిలోపలను ॥ అంబికంబులుకోటిలయి తే నుతకవేల్వ॥ అనదగుమయటువంటిపెనువేల్వలన్ని॥ పదుపదులును రెండు యేకమైలెక్కింప॥ భానుపుత్రుడు వెలసె సేనమధ్యమున॥ ఎచ్చోటజూచి నాయేవంకజూచిన॥ నేలయీనినభంగినిండెకపిబలము॥తత ఘోరసింహ నాదములునక్షత్రముల॥ వీధినిండగ బర్వె మోదమలరగను॥ కాలపాశము బోలువాలములుద్రిప్పుచును । రూఢంబునకపులు కాలుద్రువ్వుచును॥ పర్వతంబులునిమ్మపళ్ల చందంబునను। అరచేతులనుబంతులాడుకొందరు ను॥ వృక్షజాతము లెల్లవేళ్ళతో బెకలించి। గిరగిరనుద్రిప్పుచును గేరుకొం దరును॥ పుడమిపై నేగాదుభూనభోంతరమెల్ల। కపిమయంబై యుండెకడు తెరిపిలేక॥ శాఖామృగాఖిలసైన్యములజూడగాంచి । ఆశ్చర్యమునుబొం దెనప్పుడులక్ష్మణుడు॥ హనుమంతువీక్షించిఅగచరబలమెల్ల। కంటివాలోకభీకరమురంజిల్ల ॥ ఇందరునునొకమొత్తనీవొక్కడవుమాకు । వేయు వంతులునమ్మినాయిమాటలేల॥

వానరబలములయోధ్యకువచ్చుట.

ఎల్లిపుష్యమిరుతమటు వేగసుగ్రీవు॥ పయనంబుగావించురయము మీరగను॥ అనిసుగ్రీవునకునప్పుడుహనుమంతుండు। దెలుపనాతడుసమ్మ తించెనారీతి॥ ఆలక్ష్మణస్వామియతిసంభ్రమమునొందె। నంతసూర్యుడు గ్రుంకెనపరశైలమున ॥ నయముగానారాత్రినాల్గుఝాములుయుండి । జాంబవంతునిగూడిసౌమిత్రియప్పుడు ॥ ఏకముగయిద్దరునుయిష్టోషవాక్య ముల॥ ప్రొద్దుబుచ్చుచుకొంతపూర్వసంగతులు ॥ భువిపుట్టుచందంబుపా పగనగమహిమములు॥ తపులఘనతలుదేవదైత్యభాషణములు॥కపులజన్మం బులుకథినసంగరతతులు॥ యుద్ధములుముష్టియుద్ధప్రకారంబు॥ శతకంఠు

సంగతంబులునమరయత్నప్రభలు । వానిమంత్రులతెరగుపూనికంతయును॥
జాంబవంతుడుతానుసౌమిత్రికేర్పరచి। తెలుపగానంతలోతెల్లవారెనుగ॥
భానుడుదయంబాయెబలుతసుగ్రీవుండు । తగలక్ష్మణస్వామిదర్శనముచే
సె॥ మత్తవేదండంబుమహిమతోసర్పించి। సెలవుగైకొనిమహోత్సవరభసం
బునను॥ అంతఃపురంబునకునతివేగజనుదెంచి। తానుతారాప్రముఖతరు
ణులకుజెప్పి॥ వారిచేతననుజ్ఞవడసియంగదపుత్రు। పౌత్రాదివర్గములుబల
సికొలువగను॥ పాలుపొందకిష్కింధపురమువెలువడివచ్చి। వందిమాగ
ధులుకైవారంబుసేయ॥ శ్వేతమాతంగములపైతానులక్ష్మణుడు। గురు
తరంబొప్పగాగూర్చుండిరపుడు॥ జాంబవదనుషేణశరభమైందద్వివిధగ
జనీలగోముఖగంధమాధనులు ॥ మొదలైనవీరులుపదునాల్గురునువారి
బలములతోవెంటబలసికొలువగను ॥ ఘనులెల్లతనవెంటకదసియేతేరం
గ । నడదెంచిరపుడుభూభరముగంపింప ॥ మిగలబలములుతోడగగన
మార్గమువెంట। జనుదెంచగానపుడుఘనరవములొప్పె ॥ పుడమిగిరగిర
దిరిగెభూధరంబులుగదిలె। సంద్రములుఘోషించెజగముగంపించె ॥ ఆ
మహోత్సవమరసిఅపుడురామానుజుడు । కలిగెభాగ్యంబుమీకతనమా
కనేను॥ ఇనసుతునితోబలుకప్రణమిల్లిపలుమారు। నీబంటునటుబలుకనే
లలక్ష్మణుడ॥ సకలంబుమీదెనాసౌఖ్యమెన్నగదగునె। నిజభృత్యుడనుక
రుణనెరవేర్చుస్వామి ॥ అనుచుగిరినగరంబులవలీలగాగడచి । పరగశ్రీఅ
యోధ్యదరిజేరిరపుడు॥ వనచరోత్తములతోనినసుతుడుజనుదెంచె। నను
వార్తవినియపుడుజననాయకుండు॥ ఇనసుతునకెదురుగాబనిచెసుమంత్రా
ది। మంత్రిజనములనెల్లమనుజపాలకుడు ॥ మరియుకొందరుహితులుమరి
వృద్ధజనముల। బనుపవారలగాంచెభానుపుత్రుండు॥సంభ్రమంబునుబొం
దిచాలవారలనెల్ల। ఆదరంబునజేర్చెనతడువేగమున॥ మత్తమాతంగం
బుమరివేగమునడిగ్గి। బలములన్నిటినచటనిలువమనిబలికె॥ తానుపెద్దల

గూడితగనయోధ్యాపురికి। జనుదెంచి శ్రీరామచంద్రుబొడగాంచె॥ పాదా
రవిందములపై వ్రాలియొకనూరు। సాష్టాంగములు జేసిసద్భక్తివెలయ॥ స
గసనుండినభరతశత్రుఘ్నులకు మ్రొక్కి। చెంతనుండినవిభీషణుగౌంగలిం
చి। శ్రీరామభూపాలు జేరికరములుమోడ్చి। ప్రార్థించెసుగ్రీవుబహువిధం
బులను॥ అఖిలాండకోటిబ్రహ్మాండనాయక వేద। వేదాంతవేద్యయోవిశ్వ
పాలకుడ॥ దుష్టులనుశిక్షింపసిష్టులనురక్షింప। ధరణిలోరామావతార
మైనావు॥ భువనముల్ బుట్టింపపోషింపకర్తవు। నారాయణుండవునను గ
న్నతండ్రి॥ అవతారపురుషుండవానందమూర్తివి। నీమహిమలెరుగంగ
నేరరెవ్వరును॥ పార్వతీపతికైన బ్రహ్మాదులకునైన। పావనము నీనామభ
జనమార్గంబు॥ హీనమర్కటుడను నేనెంతవాడను। నినుభజన సేయుటకు
నోపద్మనాభుండ॥ అనిచాలవినుతించియినకులోద్ధాముండు। కరుణాకటా
క్షవీక్షణులతోనప్పుడు॥ ఆదరంబునజూచిఅతనికౌంగిటజేర్చి। కేలుకేలు
నజేర్చిచాలవేడుకను॥ అతడుతానుసుమంతుడవ్విభీషణుడును। వశిష్ఠస
హితముగ వెడలిరందరును॥

శ్రీరాముడు వానరబలంబుల జూచుట.

కడువేడ్కతోడదక్షిణగోపురంబెక్కి। కపిబలప్రముఖంబుకనుల
జూచిరిగ॥ పుడమియీనినలాగు నెడతెరిపిలేకుండ। కపిబలంబంతయుకల
నిండియుండె॥ ఎచ్చోటజూచినాయెల్లదిక్కులు నిండి। కనుపించెకపిబల
ముకనులపండువుగ॥ ఒకడునుర్విభ్రమింగ నొడిసిలంఘించితే। ఒకడుతు
ష్పనమాయునోగివానిమీద॥ ఒకమర్కటుడునింగికొకపర్వతమువైవ। ఒ
కకపీంద్రుడుదానినొగలదన్నగ॥ ఒకవానరుడుతరువులూగించితెచ్చితే।
అవిబట్టుకునిపీకులాడునొక్కరుడు॥ ఇగిలించియొకకోతియొగుపళ్లుజూపితే।
కరుచునొక్కడువాడువెరచునట్లుగను॥ ఒకడురాఘవుజూచివొక్కరుడ
నేవెళ్లి। శతముఖునిదృంతునాక్షణములోననుచు॥ ఒకడురాఘవుజూచి

వాలమున దెత్తునా। దనుజునిచ్చటికంచు ననికూయునొకడు ॥ ఇట్లు కపివ
ర్యులెల్లయిలశౌర్యవంతులై। పెనుగుచుండగ వింతగనుపించె నపుడు ॥. అ
ఖిలబలములకెల్ల నర్కపుత్రుని యాజ్ఞ। చెలియలికట్టిగా జెలగుచుండెనుగ॥
అలవిగాన గరానిల గచరుల కోపములు । బడబానలము రీతి బరగుచుండె
నుగ ॥ భాసురంబుగను సేనాసమర్థం బపుడు । గనియె శ్రీరాఘవులు కనుల,
పండువుగ ॥ ఇనసుతుని బాడ గాంచి పెనుగొన్న మోహమున । ఘనుడు ర
ఘునాయకుడు కౌంగిటను జేర్చె ॥ మెచ్చి తనకంఠమున మెరయుచుండిన
యట్టి। కనకమణిహారంబు యినసుతునకిచ్చె ॥ చాలలాలన జేసి సత్కృపా
వంతుడై। అర్కనందనుతో డనని యెశ్రీరాము ॥ ఏడి జ్యోతిర్ముఖుడు యేడి
కుముదుడు గవయు। ఏడి మైందుడునలు జేడి సుగ్రీవ॥ వేరు వేరుగ నాకు వేర్వే
ర నెరిగింపు। కపినాయకుల నెల్ల ఘనుడ సుగ్రీవ॥ అని రాము బలుకంగ నానం
దభరితుడై । తన వ్రేలు జూపుచును ఘనుడు సుగ్రీవు ॥ బహుకపీంద్రులు త
న్ను బలసి గొలువగ మిమ్ము। గనుచునుండును యదుగో గంధమాధనుడు॥ త
నుచరులు గొలువగా గిరి బోలి గూర్చుండె। గోముఖుండల్లదుగో కుంభినీశ్వ
రుడ॥ కపుల సంఖ్యలు గొలువ కార్చిచ్చు బోలుచును । కూర్చున్నవాడదు
గో కుముదుండు స్వామి॥ అమర వాలంబు పీఠము జేసి కూర్చుండె। గవయు
డదుగో చూడు కమలలోచనుడ॥ రణమొనర్చెడగల్గు వైరము గెల్తు మెపుడను
చు। జ్యోతిర్ముఖుండదుగో చూడు శ్రీరామ। కపులెల్ల తను గొలువ కడు విఱ్ఱ
వీగేటి। నీలుడదుగో చూడు నిఖిలవల్లభుడ॥ తన సహాయము దెలియ తరువు
చే బెకలించె। పనసుడదుగో చూడు పద్మలోచనుడ ॥ నేలయీనిన పగిది చా
లకపులును గొల్వ। మరి గవాక్షుని చూడు మసురమర్దనుడ ॥ పింగళాక్షుని
జంపి పెంపు మీరిన వాడు। శరభుడదుగో చూడు జానకీరమణ॥ తరుచరులు
తము గొల్వ దండమిడి మీవైపు। శతబలుడు వచ్చె వృక్షముక్రింద స్వామి॥ వై
రిబరిమార్గ్గ నివాలముల్గార్చేటి । వృషభుడదుగో చూడు విశ్వనాయకు

డు॥ కరయుగంబులు మోడ్చికడుభక్తిమిముజూచు। ద్వివిధుడదుగో చూ
డుదేవవందితుడ॥ అనియిట్లువేర్వేరనందరినిసుగ్రీవు। డెరుగింపుచుండగా
తరుచరబలంబు॥ తమకరంబులుమోడ్చిదశరథాత్మజపాద। దర్శనాపే
క్షచేదర్లి వచ్చిరిగ॥ బహుకాలములవేత్తభవ్యమార్గప్రవర్త। జాంబవం
తుడువచ్చిస్వామిసన్నిధికి॥ ఘనుడురామాయణగ్రంథలేఖ్యాత్ముండు। ప
వనపుత్రుడువచ్చెపరమాత్ముకడకు ॥ అసమానవిక్రముండతిభీకరుడు గవ
యుడు। డారాముపాదములుజేరవచ్చెనుగ ॥ ఆరావణాంతకాఅవతోద్ధార
క। యనుచునీలుడువచ్చెనారాముకడకు ॥ అపరాధినపరాధిననుచుకర
ములుమోడ్చి। వరభక్తుడగుమైందవరుడువచ్చెనుగ ॥ గర్వాంధుడై సశ
తకంఠుజంపగనెంత। పనియనుచుగంధమాదనుడువచ్చెనుగ॥ బ్రహ్మి ద
నాయకాపాహిదాసుడనంచు। అసుషేణుడువచ్చెవాసిమీరగను॥ పైరై
సవనచరులువీరనాయకులెల్ల । జనుదెంచిరొక్కొకను స్వామిమీదరికి॥
గాంచిశ్రీరఘురామకపినాయకులనెల్ల। చాలమన్ననజేసిసంతోష మొం
దె ॥ తరుచరువీరులకుతగినమర్యాదలును । కట్నములుదయచేసికమల
నాభుండు॥ కనకమయమణిదివ్యఘనరథాంగంబులును । దివ్యాంబరము
లిచ్చెదేవదేవుండు॥ ఇంతింతయనరానిసంతోషమొసరించె । హనుమం
తజాంబవంతామహాత్ములను ॥ బహువిధంబులమెచ్చి ప్రభువారలకొ
క్క। విశ్రమస్థానములువెలయనియమించె॥ కరుణతోసుగ్రీవాంగదులన
తుల్యభవ్యలో। నియమింపగాజేసెనిఖిలవల్లభుడు ॥ దేవతాదులాసంగుది
వ్యవరమునసకల। బలములందరుచాలపరితృప్తులైరి ॥ ఆనందపరితృప్త
లై యుండిరెప్పుడును। మరికొంతసేపటికిమహిమమీరగను ॥ భరతశత్రు
ఘ్నులతోబలములును సేవింప। కాంభోజపతిసీలకాయుండువచ్చె॥ యవ
నదేశాధిపతియగుపుళిందుడువచ్చె । బహుబలంబులువెంటబలసిగొల్వ
గను॥ వెక్కసంబునబలముకిక్కిరిసినదువంగ। సౌరాష్ట్రనాయకుడుసౌవ

ర్గుఁడొచ్చె॥ బర్బరాధీశ్వరుఁడుబలుప్రదీపుఁడువచ్చె। వింతవింతగఫౌంజువెం
టఁగొలువగను॥ నెరయుపాంచాలపతినీలకేతుఁడువచ్చె। చతురంగబలము
లుద్ధతివెంటఁగొలువ॥ ఆటవురాటకర్నాటగౌళపుళింద। గాంధారరాజ
లునుగదిలివచ్చిరిగ॥ చతురంగబలములుచక్కఁగానుగొల్వ॥ ద్వాదశా
క్షోహిణులుదర్లివచ్చిరిగ॥ వారినందరినివేర్వేరమన్ననజేసి। తగినవిడిది
లనుంచెదశరథాత్మజుఁడు॥ తానుమరునాఁడుయుద్ధాభిలాషఁజెలంగ। విద్య
త్కవివసిష్ఠవిబుధులునుగొల్వ॥ జయమొందభూసురాశీర్వాదములుశెల
గ। రఘుకులాగ్రేసరుఁడురామచంద్రుండు॥ సూర్యసిద్ధాంతులచెప్పుశుభము
హూర్తముదెలసి। భేరీమృదంగములుబోరటిల్లగను॥ తనతమ్ములునుపు
త్రులునుపౌత్రులునుసుమం। తాదిమంత్రులువిభీషణుఁడుహనుమంతుఁసు
గ్రీవయుంగదసుషేణజాంబవ। భల్లూకవానరబలశాలులంత॥ తనవెంట
నడువంగదనుజవనచరమనుజ। సేనమధ్యముకేగెశ్రీరాఘవుండు॥

రాముఁడు సేనానాయకుల నేర్పరచుట.

గజగవయగోముఖగంధమాదనవృషభ। మైందద్వివిధపనసమ
హులనేర్పరచి॥ శరభనలనీలకేసరిమొదలుగాఁగల। కపినాయకులనెల్ల
గాంచిరాఘవుఁడు॥ అయిదేసివేల్వురకునమరంగనొక్కొక్క। రాజుగా
నేర్పరచెరఘుకులోత్తముఁడు॥ బలులుపదునాల్గురికిపట్నంబుగట్టించి।
వారికినందరికీవరుసతోడుతను॥ సమరప్రయత్నంబుజెప్పుమనిజాంబవుని।
నియమింపగాఁజేసెనిఖిలవల్లభుఁడు॥ అందరినికాపాడుమని హనుమదాం
ష్వాయుని। చాలఁబ్రతిష్ఠించెజానకీవరుఁడు॥ ఆదండనాయకులకామహాసే
నలకు। చెలఁగిసుగ్రీవునధిపతిగాఁజేసె॥ భువిజనుల్బాగడంగయువరాజ్య
పట్నంబు। అంగదునకర్పించెనవనినాయకుఁడు। ఆమహామొనచుట్టునను
రనాథునిసేన। భద్రముగనుండుమనిపద్మలోచనుఁడు॥ చప్పన్నదేశాధిజ
నవరులబలమెల్ల। మూఁడుమొనలుగజేసెమోదంబువెలయ॥ తగమూల

బలములుతగముప్పదక్షోణి। ఆమూడుమొనలలోనమరంగఁజేసి॥ ఆమూ
డుబలములకునాథరతలక్ష్మణ। శత్రుఘ్నులనురాజశేఖరులఁజేసె॥ వారికి
దోడుగావరపుత్రపౌత్రాది। వర్గములనియమించెవనజలోచనుఁడు॥ వారికి
దోడుగావరతురంగసహస్ర। చయములనియమించెజగతిరక్షకుఁడు॥ వా
రికిదోడుగావరభద్రగజములు। రథసముదయములును పృథివిఁనియమిం
చె॥ సకలసేనలనెల్లజవముతోనడిపింపు। మనుచువేడ్కనుసుషేణునిని
యోగించె॥ అన్నిబలములకుతానధిపతిత్వమునూని। పట్టభద్రుండగుచు
భాసిల్లెస్వామి॥ ఆమహారవములకునాకాశమల్లాడె। బ్రహ్మాండములుపటా
పటపిగిలిపోయె॥ భరముకోర్వగలేకఫణిరాజుభీతిల్లె। తలవంచుకొనెర
సాతలముక్రిందికిని॥ ఆమహాఝాంకారమరసిసగమైపోయె। శివుడుజాలిని
బొందిచింతింపదొణగె॥ కాలమరయుచునుండెకమలసంభవమూర్తి। త
లగిఅపమృత్యువుతల్లడించెనుగ॥ కలగెసప్తాంబుధులునిలరాలె తారక
లు। సంతసూర్యుడుగ్రుంకెనపరశైలముకు॥ జానకీవరుఁడప్డుసర్వకృత్య
ములను। సలిపిసంగరమహోత్సవమువెలయఁజేసి॥ బహుకాలవేత్త
జాంబవునిదగ్గిరఁబిలచి। చాలమన్ననజేసెజానకీవరుఁడు॥ ఏపుతోనతుల
ప్రతాపలంకాపురికి। గలుగుమార్గములన్నితెలియంగనడిగె॥ మార్గము
నగలిగేటిమహిమంబులన్నియును। వింతలన్నియుఁదెలసెవిశ్వపాలకుఁడు॥
అసురమర్మములెల్లహనుమంతుకెఱిగింప। భల్లూకకులరాజవల్లతాఁదెలి
సె॥ తమ్ములునుతానుయంతఃపురమ్మునకేగి। భక్ష్యాన్నములుమెసఁగెపద్మ
లోచనుఁడు॥ విడియములుగావించివెలయగానారాత్రి। నిద్రించిమరునా
టియుదయకాలమున॥ ఉచితకృత్యములన్నిఒప్పుగాగావించి। తనగురుం
డగువశిష్ఠునిబిల్వబనిచి॥ తానునాతడుసహోదరచయంబులుగూడి। గో
ష్ఠిస్థలముకేగిగూర్చుండియచట॥ శతకంఠుపురికేగుసాధనంబులువాని।
దునుముయంత్రంబులుఘనపరాక్రమములు॥ తరుచరమహిమలుతగుపరా

భవములు। సకలదేశాధిపులసాహసంబులును॥ ఇన్నికనుగొనియాడుచు
న్నసమయమునందు। పరమపాతివ్రత్యభవ్యగుణవేత్త॥ సీతామహాదేవిజే
విశేషునిపలుకు। లాలించియచటికేనిలావణ్యమొప్ప॥ వచ్చినీలంబుకవా
టంబుచాటున। నిలచికరములుమోడ్చినీలాలివేణి॥ మోదమొప్పతిలం
గమృదుమధురవాక్యముల। ప్రాణవల్లభునితోబలికెముద్దుగను॥ ప్రాణ
వల్లభనీవుపఙ్క్తికంఠునితోడ। బోరుకాలమునందుభూరిలాఘవము॥ ప
రణిమీరినబాణసంధానచతురత।రథగతిక్రమముసారథిచమత్కృతియు॥

సీత యుద్ధమునకువచ్చెదనని రామునికోరుట.

ఉత్తరములకుప్రత్యుత్తరములుచిత్ర। మనిచెప్పగావాటినానా
టనుంచి॥ వెలయంగయుద్ధంబునటువునప్పుడుచూడ। గోరియుంటిదన
వుడుశ్రీరామచంద్ర॥ ఎపుడుసమరముగల్గు నెపుడునేగనుగొందు। నని
యుందుఖలియించెనయ్యనావ్రతము॥ మీజయముఁగాంచుటకుమీవెం
టనేవత్తు। అడ్డుచెప్పకశెలవునానతీవలయు॥ మీరుశతకంఠుడునుభూరి
నిర్భరముష్టి। పోరాడువేళమీవీరులిద్దరును॥ కరికరియుగిరిగిరియుకంఠీర
వము ఘోర। కంఠీరవంబులకరణినుండురుగా॥ కనులపండువుగానుగాం
చెదనుశెలవిమ్ము। రావచ్చునేనుశ్రీరామమీవెంట॥ శోభనగృహములకు
శ్రుతులువినుచోటులకు। నింపారయజ్ఞమొనరించుటావులకు॥ ఘనయుద్ధ
భూములకుకాంతామణులగూడి। జనవచ్చురాజులుజగతిలోపలను॥ వి
శ్వపరిపాలనీవెంటనేరావచ్చు। ననుమీరువెంటదోడ్కొనివెళ్లవచ్చు॥
పరగసందేహింపబనియేమియునులేదు। దయజూచిశెలవిమ్ము దశరథా
రామ॥ అనినవినిరాఘవుండద్భుతహృదయుడై। వనజాక్షిగాంచియుల్లసి
యెమోదమున॥ వనజాక్షిరోకలహవాంఛనీకెటుబుట్టె। నెవరుచెప్పిరినీ
కునీలాటిబుద్ధి॥ అల్పబుద్ధులుస్త్రీలవనినిజముజెప్పెదరు। యిట్టియాత్రకు
వాంఛనేలబొందితివి॥ చిలుకపలుకులకుమదియులికెపడుకోమలివి। ఘన

మిరాద్భుతప్రవృత్తివిసినిలువగలవ ॥ ఎదురెవ్వరాడినసమదిగుందుకోమలి
వి॥ ప్రత్యగ్రశ్యామలోబడినిల్వగలవ॥ నెలతవెన్నెలకాకనిలచిమోర్వక
సీవు॥ యుగ్రఖానార్పులకునోర్చినిల్వగలవా॥ పటికంపుసోపానసంక్తిని
ల్వగలేవు॥ బలురథంబుననెట్లునిలువంగగలవు॥ ఏలపలికితివిసీవేలాలకిం
చితివి॥ కలహాగతులేలయీగమనంబులేల॥ పూనిశతముఖుడంపివానిలో
కమునున్న । వస్తువలుగావితెచ్చివనితకిత్తు ॥ వాయించుటకువీణవా
ద్యములుగావు॥ భటహుంకృతులుమదికిభయకరంబగును ॥ వాసిం
చుకుంకుమావాపనంబులుగావు। నుదరక్తదంబాలమయముచూడగను॥
మల్లికావర్యంకమార్గంబుయిదిగాదు। భయదరాక్షసకబంధముపంకజా
క్షి ॥ మురిపెములుయిదిగావుమృత్యుముఖములుగాని । పరగసుఖములు
గావుప్రళయయుద్ధములు ॥ ముదితరోసిరాకమోసంబుసమకూడు । నా
మాటవినుమికచనాళికవయున॥ ఇట్టిదుర్ఘటగమనమేలతలపెట్టితివి । పణ
తిరోసివెళ్లిరంగాదుగామ॥ అనుచుపతిబలుకంగనప్పుడుసీతాదేవి । కన్ను
లందునభాష్పకణములొలుకగను॥ తనదుబోటమనస్రవేలుతగనేలరాయు
చును॥ చీరకొంగునకుకన్నీరుదుడుచుచును ॥ మగనియాజ్ఞకుతానుమా
రాడగాలేక। గడగడవడకుచునుకడుభీతిపడుచు॥ గణవాంఛతనమనంబు
నచాలవెనగాముచు। తిరిగిచెప్పగలేకవెరపునొందుచును॥ ఖిన్నరాలైత
నదుకన్నీరుద్రుడుచుచును। భక్తిజెన్నొందతనపతికిట్టులనియె॥ ప్రాణేశనీ
ప్రజాపత్యవ్రతంబులమునుగు। బట్టినేనుండగాభయమేమివాకు ॥ తమప్రాపు
నుండంగదనుజాళికరగలిమ। గణ్యమగునానాతుకరుణాపయోనిధి॥ సమర
రక్షాదక్షుసద్దుశెప్పధర్మముగాదు। చాలయభిలాషనుజెందియుంటినిగ॥ క
రుణాదిశలవిమ్ముకరుణాపయోనిధి॥ దీనరక్షకదేవదేవసర్వేశా॥ ఇవికనిక
రముబొట్టలేనవిభూషాదములు॥ బడిలేకకుండగాభామతానుండ॥ పదము
లమబడియున్నభామలేవగనెత్తి॥ దయమనంబునవెనగదశరథాత్మజుడు॥

దరినున్నవాశిష్ఠువెనుకజానకిజూచి । గమనవాంఛలుమీరుగంటిరాయి
నుతు॥ ఇంతియిట్లనగోరనిందుకేమితెరంగు। వలదన్నమానదీశలదాయు:
తాటి॥ కానియాత్రకువాంఛగలిగితల్లడమంది । వలదంటశోకించుశల
వేమిచెపుడి॥ అనినఘనుడువశిష్ఠుతనతపోమహిమచే । వెలయభూతభవి
ష్యద్వర్తమానంబు॥ సర్వమహిమలుదెలసిజానకీమహిమంబు। వలసశత
కంఠుండుజులగూలుననుచు॥

వశిష్ఠుసీతనుయుద్ధముకు తీసుకవెళ్లమనుట.

సంశయములేకుండసర్వంబుదెలుసుకొని । శ్రీరాముడిజయంబుచి
త్తమునగోరి॥ జ్యోతిస్వరూపియైసీతామహాదేవి । తనకుదృశ్యంబగుటగ
నివశిష్ఠుండు॥ రామునిసతిగోరుచురాకవద్దనిపలుక । తగదయ్యసీతచేజయ
ముందుతెగును॥ జయముసమకూరునికసత్యంబుగానమ్ము॥ అదియెట్లన్నవి
నండియాదికాలమున॥ శతకంధరుడు ఘోరతపముబ్రహ్మనుగోరి మేలు
గానొనరింపమెచ్చిపరమేష్ఠి॥ పురుషవర్గంబుచేమరణంబులేకుండ । వర
మిచ్చెదనుజానకుసారసభవుండు॥ స్త్రీలచేమరణంబుజెందకుండగవరమడు
గానడామెదనుజుండుమనుజవల్లభుడ॥ అదికారణంబుగానతివసీతాదేవి
శతముఖునిదునుముటదిసిద్ధమనినమ్ము ॥ అతివసీతకుగమనమద్దుచెప్పగవ
లదు। రానిమ్మునీవెంటరఘుకులోత్తంస॥ కేవలాంగనగాదుభావించిచూ
చితే। ఆదిపరంజ్యోతియాతివసీతమ్మ॥ నిజముగనాయమ్మనివ్వాళినశ్లైములు
చందురుడుసూర్యుండుజగతిరక్షకుడు ॥ ఏకముగవిలసిల్లునెల్లబ్రహ్మాండ
ములు । ఆటపాటైయుండునాయమ్మకెపుడు ॥ దాసదాసాదులై తగనుపు
త్రాదులై। హరిహరబ్రహ్మాలునాయమ్మకలరు ॥ ఆయమ్మయమ్ముకువులనమ
రంగబుట్టిరి మూడుమూర్తులుజగన్మాలమాయింతి ॥ వసిలసామాన్య
రాలనిబుద్ధిదల్పకుము। రమణితోగూడియుద్ధముకరుగుదెంచు॥ రక్కసు
డుగడతేరురమణిచేనిక్కముగ। సందేహపడవద్దుయిందుకేమియును॥ అ

నుచుపలువూరుదీవనలు తానొనరించి । యావశిష్ఠమునీంద్రుడావధూవ
రులు॥ ఎల్లిపుష్యమినసమరయాత్రకేగుటమంచి । మధ్యాహ్నమునసూర్య
మండలము వేళ॥ అనుచుగురువువశిష్ఠుతనతోడజెప్పితే। సమ్మదంబునబొం
దెజానకీవరుడు ॥ జానకిగమనముకుసమ్మతంబునుబొంది । మంచిదేయనిప
ల్కెమగువతోనప్పుడు॥ ఘనుడువశిష్ఠుండుతనయాశ్రమముకేగె।తమతమ
విడిదిలకుతాము నేగిరిగ॥ రఘునాయకుండంతరమణిసీతయుతాను । సం
తోషభరితులై శయనమొందిరిగ॥ మరునాటియుదయమునమనుజవర్యు
డు లేచి। యుదయాదికృత్యములునొప్పగాదీర్చి॥ భూసురవందనంబులు
జేసివారిచే। దీవనలుతానొందిదివ్యపురుషుండు ॥ సంగ్రామయత్నములు
నలుపుటకూహించి। మేలుముస్తాబయ్యెమహిపాలకుండు॥ బాలార్కతే
జంబుభాసిల్లురత్నాల । మకుటంబుధరియించెమనుజనాయకుడు ॥ కోటి
సూర్యులభంగినేటిల్లుకౌస్తుభ। రత్నంబుధరియించెరామభూవరుడు॥ క
టుకగద్ధగితపకాకర్ణకుండలములు। కర్ణములధరియించెకమలలోచనుడు॥
కనకనవరత్నములుదనరుహారములెల్ల। కంఠమునధరియించెకమలలోచ
నుడు ॥ ఘుమ్ముఘుమ్మునతావిజిమ్మంగకస్తూరి । తిలుకంబుధరియించెనలిక
భాగమున॥ తళుకుబంగరుమేల్మితళతళుకుజెన్నొంద। పీతాంబరముగట్టె
సీతావరుండు॥ వజ్రాయుధముకన్నవాడిమీరినయట్టి । ఖడ్గంబుధరియిం
చెకమలలోచనుడు॥ పదునాల్గులోకములబరిమార్పగాజాలు। గదచేత
ధరియించెకమలనాభుండు॥భూతేశుచాపంబుబోలివెలయుచున్న।చా
పంబుధరియించెజగతిరక్షకుడు ॥ విలయార్కబింబంబువేడిమీరినయట్టి।
చక్రంబుధరియించెజగతిరక్షకుడు॥ దనరుబత్రీసాయుధాధరుండై వజ్ర। క
వచంబుధరియించెఘనుడుశ్రీరాము॥ పతిభ క్తితనకెల్లాభరణంబులనిడల
చి। జీవితేశునిమొకుటసీతావధూటి॥ మేఘంబువెలువడినమెరుపుచందం
బున। శ్రీరామభూపాలుచెంతనిలచెనుగ ॥ అగ్రజునితోగూడియాలక్ష్మణ

స్వామి। భరతశత్రుఘ్నులు పైనంబులైరి॥ పుత్రులగుకుశలవులుభూరిదో
ర్దండులై। పైనంబులైవచ్చెరయముమీరగను॥ భువనుడగువిజయుండు
మహిమరెట్టింపంగ। రణగమనుడై నిలచెరఘురాముయెదుట॥ వారితోడు
తగూడిశ్రీరామచంద్రుండు। యంతఃపురముకేగిమొలమితోడుతమ॥ కౌ
సల్యసూమిత్రకైకమొదలైనట్టి। తల్లులకుబ్రణమిల్లిదండములుపెట్టి॥ సీ
తామహాదేవిజీవితేశునిరీతి। వందనంబులుజేసెవారికందరికి॥ సౌమిత్రియు
నుభరతశత్రుఘ్నులునుగూడి। అన్నగతిప్రణమిల్లిరపుడుతల్లులకు॥ కుశల
వులువిజయుడునుకోరియవ్వలకెల్ల। కడుభక్తిదండములుగావించిరపుడు॥
రణవిజయులైవేగరక్కసునిబరిమార్చి। తగవేగరమ్మనుచుతల్లులందరు
ను॥ దీవించివారలకుదీవనాక్షతలిచ్చి। శలవులిచ్చిరివారుశలవుగైకొనిరి॥
అంతఃపురమువెడలిఆస్థానమునకేగి। ఆసుమంత్రాదిమంత్రులవిలోకించి॥
మంత్రిపుంగవులారమానీంద్రులనుగాయ। నభయమిస్తినివారియాపద
లుదొలుగ॥ శతముఖుహరణంబునలువుటకుజనుదెంతు। మెల్లసేనలగూ
డియావేళమేము॥ శతముఖుహరణంబుసలిపిక్రమ్మరవత్తు। మందాకభూ
భారమంతయునుమీరు॥ పరిపాలనమొనర్చిప్రజలందరకునొక్క। సమ
ముగాజూడుడుసద్ధర్ములగుచు॥ ధర్మంబునాల్గుపాదములుదప్పకనుండ।పా
లించుడీజనులపరమహర్షమున॥ పాలించుడనిచెప్పిపంకజాక్షుడురామ।
చంద్రుండురఘువరుడుజానకీవరుడు॥ కదనగమనంబునకునిదిసమయమని
చెప్పి। తనగురువశిష్ఠునకుదండములుబెట్టి॥ పలుమారుశుభమనుచుపలికి
వశిష్ఠుండు। దీవనలుగావింపదేవదేవుండు॥ శ్రీగస్తుభూపాలశేఖరాయనిస
ర్వ। గీర్వాణగణములాశీర్వదింపగను॥ శుభమస్తురాజన్యచూడామణీ
యంచు। విప్రవర్గములుదీవించుచుండగను॥ ఎలమిసర్వగ్రహములేకాద
శస్థాన। ఫలమబ్బుననిజ్యోతిష్కులుబలుకగాను॥ అభ్యుదయపరంపరాభి
వృద్ధియుగలుగు। ననికవీశ్వరులెల్లవినుతిజేయగను॥ కాంతలందరుహేమ

కలితసౌధములెక్కి। చెలువుగాముత్యాలుచాలగాజల్ల॥ ఘుమ్మఘుమ్మున
వీరకాహళులుమ్రోయంగ। పూర్ణకుంభద్వయంబులుమొదురుకొనగ॥ఘను
నఘుంటికాపటహకాహళమృదంగములు। పూరటిల్లుచుమింటభోరుసను
చెలగ॥ ఈకేదులోకాలుఈవలావలగాగ। తరుచుదుందుభిధ్వనులుజెల
గుచుండగను॥ మంగళపాటకసంగీతములువెలయ। వేల్పులెల్లనువువ్వు
వృష్టిగురియగను॥ రయమొప్పమాతలిరథముదోల్కొనివచ్చి। యెలమి
తోశ్రీరాములెదుటనిల్పెనుగ॥ ఘంటాకలితమగుచుగగనంబుపొడవునా
కోటిధ్వజంబులుకొమరొప్పచుండ॥ కనకనవరత్నములుదసరుషోడశచ
క్ర। సహితమైసుందరముచాలమీరుచును॥ సాహస్రఘోటకచయము
రంజిల్లంగ। ముజ్జగంబులకెల్లమోదంబువెలయ॥ దివ్యరథమొప్పంగధీ
రుడైశ్రీరాము। గనియందరికిజెప్పిఘనతమీరుచును॥ త్రిపురపురములు
గాల్చునపుడుతేజముమీర। గౌడుతోనున్నట్టికరకంఠుపగిది॥ మెరుపు
తోగూడున్నమేఘంబురీతిగా। జానకితోగూడిజలజలోచనుడు॥ రవికోటి
తేజుడైరణరంగధాముడై। జగదేకవీరుడైజానకీవరుడు॥ భానుడుదయా
చలముపైనెక్కుచందంబు। రథమెక్కివెలుగొందెరాఘవేశ్వరుడు॥ చ
ల్లగాఘనతావిజల్లుచునుపొకవింత। మలయానిలముజల్లైబలముపైనవు
డు॥ జయజయధ్వనులతోచాలవేడ్కలుమీర। మంచిశకునములయ్యె
మహిపాలునకును॥ గరుడపగడలుమొదలుగాగల్గుపేరైన। జండానిశానీ
లుపొంగముందరను॥ పసిడిఘంటలువెలయబలుపైవైభవముమీరి। మదగ
జంబులుదళ్లైపదిలక్షకోట్లు॥ బారుమీరినయట్టిపేరైనజాల్మతీ। గుఱ్ఱాలు
కోటానకోటులేదళ్లై॥ ధరణిగంపింపంగతెరపిలేకుండంగ। రాజితంబుగ
కోటిరథములేదళ్లై॥ వీరుడైసింధుగంభీరుడైకనకాద్రి। ధీరుడైభరతుం
డుతేజుడైవెడలె॥ వసుధతల్లడమొందిదిశలుమ్రొగ్గతిలంగ। పిడుగుపాటు
నుబోందివెడలెలక్ష్మణుడు॥ శత్రుసంహారణక్షత్రియప్రభువైన। శత్రుఘ్ను

డునుదర్లిసాహసంబునను॥ సీతాసతీగర్భసింధుసంభూతులౌ లవకుశులు
నుదర్లిలావణ్యముగను॥ తండ్రికుశుడొప్పంగతాతరాముడుమెచ్చ। పుడ
మికంపమునొందవెడలెవిజయుండు ॥ మూడుదశాహీణులమూలబలమే
దర్లి। దివ్యాయుధములతోదిశలుగంపింప ॥ రణవీరులిటువేగరాగిడికినో
ర్వక। పుడమిపరాగంబువడినపుడువేచె ॥ ధరణిభయపడిమింటదాగబో
యినరీతి। గలశెనుయాకాశగంగలోనపుడు॥ నీలమేఘముతోడనిలచిన
మెరుపువలె। వెలశెసీతాలక్ష్మివిభునిచెంగటను॥ ఆయమ్మసౌందర్యమంత
కన్నులజూచి। పురవాసులంతతలపోసిరీగతిని॥ ఆమేనివయ్యారమావింత
శింగార। మమరకాంతలయందునైనజూడముగ ॥ నీలమేఘముచొప్పౌన
లతకుకురులొప్పు। అర్ధచంద్రునిబోలుఅతివనెన్నుదురు॥ అద్దములుచెక్కి
ళ్లుఅబ్జములునేత్రములు। సరగొప్పనాసికముసంపెంగమొగ్గ॥ శ్రీకారము
లుభామచెవులుముద్దులుగుల్కు। మోవిపగడపుతీగెమురిపెములమించు॥
నవ్వువెన్నెలనిగ్గు నలినాక్షిదంతములు। ముక్తాఫలంబులు మోముచం
ద్రుండు॥ గళముశంఖంబింతికలరుభుజములుతూళ్లు। కాంతకరతలములు
కడుపల్లవములు॥ వీపుకదళీదళమువెలదికుచములుగిరులు। కాంతనాభిక
సుడికౌనుగగనంబు॥ కటిప్రదేశముపుడమికామినీపెందొడలు। అరిటిబో
దెలమించునతివిచిత్రముగ॥ పద్మములుపాదములుపంకజాక్షిశరీర। మె
ల్లతొలకరిమెరుపువనజాక్షిరూపు॥ పసిబూనిచేసెనొబహుకాలములుబ్ర
హ్మ। పరగముద్దులగుమ్మబంగారుబొమ్మ ॥ బొమ్మగాదదిమంచిపాలుపైన
కెందమ్మి। తమ్మిగాదిదిమంచితావిపూతిలుక ॥ తిలుకగాదిదిమంచితీరైన
చెంగల్వ। కలువగాదిదిమంచిఘనమైనచిలుక॥ చిలుకగాదిదిమంచిచిగు
రుపువ్వులబంతి। బంతిగాదిదిమంచిప్రద్యుమ్నదంతి॥ దంతిగాదిదిరతీతరు
ణిమెప్పులకుప్ప। కుప్పగాదిదిమంచికుదురుపూదండ ॥ కాకున్నయింతచ
క్కదనమెటుగలిగె। చూడశక్యముగాదుసుందరీమణిని॥ కనలేదుయిటు

వంటిశాంతనేలోకమున। వినలేదుయిటువంటివెలదులుండుటకు॥ దిద్దిచే
సినలాగుతిత్రివ్రాసినలాగు। చిత్తరువుబొమ్మవలెచెలియగనుపించె॥ కాం
తనిలచినచోటకలువకామరఉండు। కొలనుపైయ్యుండునుకొదువలేకుం
డ॥ సురయరంభోర్వశీమేనకాంబుజముఖులు। వనితసౌందర్యమునకెన
వాలలేరు॥ అనియిట్లుపురవాసులంతగొనియాడంగ। పురమువెడలెనపు
ణ్యపురుషోత్తముండు॥ సాకేతపట్టణప్రాకారములుగడచి। పైటబలము
లగాంచెవద్మనాభుండు॥ నేలయీనినఖంగినిఖిలభూములునిండి। పి
గినయట్లుయీలాముదిండి॥ పర్వతంబులయందుబలుతటాకములందు। అ
ఖిలదిక్కులయందునాబలమువెలసె॥ పట్టుజాలకయుండెబ్రహ్మాండభాండ
ములు। ధరణిలోనిసుమంతతెరిపిలేకుండ॥ మున్నూరుయోజనంబులువెడ
ల్పునుగల్గి। అంతియెపొడవుగానాబలములమరె॥ బలములన్నియుజూచి
పరమాత్ముడగురాము। ఘనవిభీషణుమొదలుఘనులనందరిని॥సుగ్రీవఅం
గదసూషేణజాంబవ। వరులనెల్లనుగాంచిపరమహర్షమున॥ నేటికిచ్చట
మనమునిలచిరేపుదయమున। నాయుద్ధయత్నముకునడువంగవలయు॥ అ
ఖిలసేనలెరుంగనన్నిదిక్కులవేగ। సాటించమనిచెప్పెసార్వభౌముండు॥ ప
రవాళ్ళురప్పించిబహుబలములెరుగంగ। సాటించెనావేళసాహసంబునను॥
నరవరుడుకదనసన్నాహవేడుకనుండె। నంతటనుసూర్యుండువాస్త్రాద్రికరి
గె॥ దళములన్నియుతమస్థానములనియమించె। నంధకారముబర్వెనఖి
లదిక్కులకు॥ ఆవేళభేరీమృదంగతూర్యరవంబు। మొక్కపెట్టునమ్రోగె
నుజ్వాలంబుగను॥ అఖిలబలములసింహనాదములుఘోరముగ। బరగె
దిక్కులకెల్లభయకరముగాను॥ అశ్వఘోషారవములరయుచిన్ననము
ట్టి। గంధగజబృంహితములందందబరగె॥ తంగుదనిశాత్మకతంకారము
లుమీరె। భల్లూకకులరవముప్రళయమైబరగె॥ రథనిష్ఠురస్వనములదరె
బ్రహ్మాండములు। విలయకాలంబయ్యెవిశ్వమంతటికి॥ వత్తసంభ్రమములో

క్కసరణిగా ఘోషించె। నంతయుదయాద్రిపై యర్కుఁడుదయించె ॥ అటులుండెమేల్కాంచిఆరాఘవేంద్రుండు। ఉదయకృత్యములన్ని వొప్పగాదీర్చి॥ ఆవిభీషణసుగ్రీవాంగదజాంబవ। మొదలైనవీరులనుముదముతోబిలచి॥

రాముడు యుద్ధమునకు వెడలుట.

మణిభూషణంబులును కనకాంబరంబులును । తగినరీతిగనిచ్చె దానవాంతకుడు ॥ తమ్ములనుపుత్రులనుతగపౌత్రులనుబిలచి । సకలనృపులనుగూడిజనుదెంచుమనియె ॥ దేశాధిపతులంతధీరులై తమతమ । బలములకుసాటించిపైనంబులైరి ॥ కరవాలముసలముద్గరప్రాసపట్టిస । పరిఘగదాశూలబాణములతోడ ॥ గజహయాందోళికఘనబృందములనెక్కి । మెరయుచుండిరిమింటసురలుమెత్సగను ॥ కపివరబలమంతకదునొక్కపెట్టుగా । జయజయధ్వనులతోజెలగుచుండిరిగ ॥ చుట్టుముట్టడివేసినట్టివిభీషణు । బలమురాక్షసులంతబలసియుండిరిగ ॥ బలములన్నిటినియేపారకన్నులజూచి । హనుమంతుగుణవంతునతిపుణ్యవంతు ॥ తనకరంబులురెండుతలమీదకట్టుకొని । శ్రీరామజనపాలుచెంతనిలచెనుగ ॥ వచ్చినిలచినయట్టి వాయుపుత్రునిబట్టి । కౌంగిటనుబంధించెకమలలోచనుడు ॥ కరయుగమ్ములుమోడ్చి ఘనుడుహనుమంతుండు । విలసిల్లశ్రీరామువిభునికిట్లనియె ॥ ఇలసేనలన్నియునుఇలమీదనడచితే । పట్టజాలవుయెల్లబ్రహ్మాండములును ॥ ఎల్లలోకములిపుడుతల్లడముబొందవా । నిలువగలవాయెల్లగిరులునగరములు ॥ సారదిలోకములెల్లచూర్ణమైపోవవా । యేదారినడచేదయీబలంబెల్ల ॥ విశ్వములునిర్మింప వెలయుజగములుబ్రోవ । కొత్తగానవతారమెత్తవలెనీవు ॥ అదియుసాయముగాదుఆదినారాయణా। విన్నవించెదనొక్కవృత్తాంతమిపుడు॥విజ్ఞా కృపారసముచేమేమునింగినిముట్టి । పెరిగెదముబలములను ధరియించు।

కొరకు ॥ అఖిలబలములమేనునమరించుకొనినేను । నడచెదనుమీయా
జ్ఞనాతలనుకొట్టి ॥ బలములన్నియునేనుధరియింపలేనన్న । గత్యమేమి
యులేదుకమలనాభుండ ॥ అనివాయుజుడుబల్క విని రామచంద్రుండు
వరమహర్షంబుననుపవనజునకనియె ॥ పవనజయీకార్యభారమంతయునీ
దే।నినునమ్మికార్యముకునేనునడచితిని॥ మదినిదలపుచువెడలుమాటనిక్క
ముగాని । యేయుపాయంబునేనూహింపలేదు ॥ ఇతరబలములనమ్మినే
ననడువగలేదు । నయమొప్పనీబలమెనమ్మినడచితిని ॥ ఎట్లుజరిగించినా
యేరీతినడచినా। నీదికార్యముగానిమాదేమిగాదు ॥ ఎట్లుదాటింతువో
యీబలములన్నిటిని । యెల్లలోకంబులునుయెల్లవార్ధిధులు॥ అంజనీపు
త్రుండవనమానబలుడవు। నీకలక్ష్యములేదుయేకార్యమైన॥

హనుమ సకలబలములను తనశరీరమునదాల్చుట.



అనిరాఘవుడుపలుకునప్పుడుహనుమంతుండు। పెరిగెబ్రహ్మాండము
లంపిక్కటిల్లగను ॥ తనమోముఆకాశమునుదూసిబ్రహ్మాండ । మునకేగి
బ్రహ్మతోముచ్చటాడగను ॥ తనహస్తములుపూర్వధరణీధరేంద్రంబు ।
హస్తాద్రితోవియ్యమందుచుండెనుగ ॥ తనవాలమవలీలతనుచంద్రమండ
లము । మాసిధృవమండలముతోచెలిమిసలుప ॥ తనరోమకూపములు
తగనొప్పెనక్షత్ర । పఙ్క్తులకుబెజ్జములుపరవునట్లుగను ॥ తనరవానికి
మృత్యుతతులుతల్లడరంగ । నిలచెహనుమంతుండునిఖిలేశుకెదుట॥ భూ

రినక్షత్రములువ్రూసలయ్యెను మొలకు । కమలబంధుడుబొడ్డుమంటయ్యెని లఘె ॥ ఆరీతిగా నిలచిఅపుడుహనుమంతుండు । దశరథసూనునకుదండ ములుబెట్టి ॥ ఆరథముతోబట్టిఅవలీలనెత్తుకొని । సీతామహాదేవిశ్రీరా మవిభుని ॥ తనశిరోమధ్యమునదాల్చెనిద్దరివధూవరులకానందంబుబరిఢ విల్లగను॥భోరుమనిదేవతులుపుష్పవర్ష ముగురిసి। రావథూవరులపై హను మంతుపైని॥తనభుజంబులనిలిపెతగభరతలక్ష్మణ। శత్రుఘ్నకుశలవులసం తోషమునను॥రెండవభుజంబునారీతివిజయాదులను। అరకృపుత్రాదులన మరనిలిపెనుగా॥ తనశిరంబునభుజంబునబలులనమరించె। శేషించియున్న ట్టిసేనలన్నిటిని॥పేరుపేరునబిలచిబీరువోకుండంగ।తనదేహమంతటనుదా ల్చెఁజలములను॥తనరోమకూపములుఘనవృకమూలములు।గాదళంబుల కెల్లనాధారమయ్యె ॥ మున్నూరుయోజనంబులవెడల్పునుగలిగి । అంతి యెపొడవుగ్గాయెయఖిలబలములను ॥ హనుమంతుదేహమునసమరియుండి రిసేన। చెరుకుముక్కలకుమూగుచీమలపగిదిని ॥ సకలసేనలనిట్లుసమకొల్పి దేహమున। భారమేమియులేకపవననందనుడు ॥ ఘనముగజయజయధ్వ నులుమిన్నంటంగ । భేరీమృదంగములుభోరుకొనిచెలగ ॥ పూరుడగుసు షేణుదారిముందరజూప। నఢమైహన్మంతుండువుడమిగంపింప॥ చుక్కల లోచంద్రుశోభగావెలుగొందె । సకలసేనలలోనజానకీవిభుడు ॥ ఎంతవు ణ్యాత్ముడోయెంతధీరాత్ముడో । యనుచుమింటనుసురలువినుతిసేయగను॥ క్రమక్రమంబునగొప్పవనముతటాకములు । పర్వతంబులుగడచెపవనవం దనుడు॥ నదులునిధులునుగడచినగరభూములుగడచి । ధీరుండుదేశాది దేశములుగడచె॥ ఘనసేనభారంబుగన్యమేమియులేక । దూదికొండవి ధానతులదూగినడచె॥ ముజ్జగంబులకెల్ల మొగిభయంకరముగా। వీరరూ పంబుతోవీగుండునడచె॥ హనుమంతుడీరీతినఖిలబలములనెల్ల। తనమేన నమరించుకొనుచునడువగను ॥ శతకంఠుచారులుజనుదెంచిహనుమంతు

గాంచివిభ్రాంతులై కళవళనుబడిరి ॥ కళవళంబడియుండనిలువజాలగలే
క। ఘనతప్రతాపలంకాపురికిజేరి॥ నవరత్నసింహాసనమునశతకంఠుండు।
నదయుడై కూర్చున్నసమయమందునను॥

చారులు రాముని రాక శతకంఠునికి జెప్పుట.

చారులంతటవానిచరణంబులకుమ్రొక్కి। వెలయునథవారంతవి
నగనిట్లనిరి॥ దనుజకులవర్య నీపనుపువను మేమెల్లుడు। వార్తలెల్లను దెలసి
వచ్చియుందుదుము ॥ ఏముచందమొగానియీవేళమాకొక్క। విపరీత
చందంబువిఖ్యాతమయ్యె॥ లంకాధిపతియైనరావణాసురుజంపి। జయము
బొందినయట్టిజానకీవరుడు॥ దేవమీతోపోరుగావింపగాదలచి। ప్రళయ
కాలమురుద్రుపగిదివచ్చెనుగ॥ మున్నుకపులబలంబువిన్నారమేగాని॥ వె
లసినప్పటికన్నవిస్తారముగను॥ తగనాటికన్నవిస్తారంబుగనపడును। బ
లములెన్నగదుర్లభంబుగానుండు॥ ఆబలంబులబింకమదియేమిటోగాని
జగములన్నిట్రింగజాలినట్లుండు ॥ చుక్కలిన్నియని లెక్కసంగగవ
చ్చు। ఇసుకనైనను లెక్కసెన్నగావచ్చు। వానచినుకులనైనవర్ణింపగావ
చ్చు। నారాముబలమెన్నవలవిగాదయ్య ॥ అందులోపలనొకడుహను
మంతుడనువాడు। మేరుగిరిచందమునమిన్నుపొడవుగను॥ పెరిగిబలుసేన
నందరినెత్తుకొనివచ్చి। కాలమృత్యువుబోలిఘనుడుహనుమంతు ॥ ఆవా
యుజునకెదురనమకులోపగలేరు। రూపింపమీమదికికోపమొదవునుగ॥
కటకటాబుద్ధిమీకెటుదోచునోగాని। పోరశక్యముగాదువారితోనెవరు॥
ఎవరికగపడకుండమేమరసివచ్చితిమి। ఘనబలమువిక్రమముగాంభీర్యమె
ల్ల॥ ఉగ్రుండుబలములకుసుగ్రీవుడనువాడు। ఆధిపత్యముమీరిఅలరుచుం
డుమగ॥ అపుడుసేనలకెల్లనారామచంద్రుండు। పట్టభద్రుండగుచుప్రబ
లుచుండుమగ॥ తమ్ములిమ్ముగగొల్వతనవధూమణితాను। మెలమితోహ
నుమంతునెక్కివచ్చిరిగ ॥ రామచంద్రునిసుతులు రణరంగధాములై ।

కుశలవులుతండ్రితోఁగూడివచ్చిరిగ॥ మనవిభీషణుడెల్లమర్మముల్ దెలుపు చును। మనుజవరుఁనిమేలుమదినిదలచుచును॥ మిమ్ముదూషించుచునుమీ హీనుదెలుపుచును। నరవరునికోపంబుపురికొల్పుకొనుచు॥ వంశాభిమా నంబువదిలిదుర్మార్గుడై। రామచంద్రునిగూడిరాదాణంగనుగ ॥ అదియ టుండగనిమ్ముఅత్యద్భుతంబుగా। జనకరాజకుమార్తెజానకీదేవి॥నీలమేఘ ముగూడినెరితీగెమెరుపువలెకోరినిజవిభునితోఁగూడివచ్చెనుగ॥ ఆయింతి నునుగొప్పనాథగద్దగితంబు। ఆమెవారిరోయెయారమాసతికిదగును ॥ చా రులనుభయపడగదూరముగబోగదిమి। కోపమునదానవుడుకొలువుదిగ నాడి॥ అంతఃపురముకేగిఅచ్చటికితనప్రధా । నులనెల్లబిలిపించిపలికెరా తుసుడు ॥ రాముడనునొక్కభూరమణుండునామీద । యుద్ధసన్నద్ధుడై యొందుదెలియకను॥ తమ్ములనుపుత్రులనుతనవెంటజేర్చుకొని। తరుచర బలమెల్లతన్నుగొల్వగను॥ మీరియంతింతయనిమేరలేకుండంగ। వచ్చు చున్నాడటవగపేమిలేక॥ వారినందరినెల్లవక్కజేహనుమంతు। తనమేన దాల్చుకొనితర్లివచ్చెనట॥మనుజనాథునికెల్లమర్మముల్దెలుపుచును। జను దెంచుచుండెనటమనవిభీషణుండు॥ ఇందుకేమితెరంగుయేమియాలోచ న । చెపుడునాతోమీరుచెప్పినట్లుగను ॥ కార్యంబునకునడువగలవాడ నటమీద। చెప్పుడీనాతోడశీఘ్రంబుగాను॥ అనినవినిచిరునవ్వుగొనిమం త్రివరులెల్ల। పలికిరిట్లుగదనుజభర్తతోనపుడు॥

మంత్రులు తమపరాక్రమములు జెప్పుట.

యుద్ధమెన్నడుమాకునొదవునోయనుచును। మామనసునెప్పుడు మోదమందుదుము॥ మాకోర్కెసమకూడెమనుజనాథునితోడ। కయ్య మొక్కటిజేయగలిగెభాగ్యమున॥ మీరుమెచ్చేలాగుమేమురణమునకే గి। అతిపరాక్రమవిక్రమంతజూపెదము॥కులద్రోహియైనట్టిఘోరదుష్టుం డైన। మనవిభీషణుబట్టిదునిమివేయుదుము॥ అతనిముందుగజంపిఆవెను

కె హనుమంతు। బరిమార్చితిరువారిబలములనుగూల్చి॥ తనయసహోద
రత్రయము శ్రీరాముని। కడ కేర్చివత్తుమీకరుణవచ్చుటకు॥ అతనిభార్య
యైనయాజానకినిదెచ్చి। కానుకిత్తుమునీకు దానవేశ్వరుడ॥ మమునెరుగ
వామృత్యుమార్కొన్న జాలుదుము। సమరమునకు నీకింతసంతాపమేల॥ ఆ
దిశేషునికోరలటు బెరికి దెత్తుము। పుక్కిలింతుముమహాంభోరాసులెల్ల॥ పి
డచేతలోజేతవుడమియాకాశంబు। తప్పటలు వేతుముధరణిభీతిలగ॥ మ్రిం
గవత్తుముపోయిమృత్యుదేవతనైన। కూలదన్నుదుముదిక్కుంభికుంభము
ల॥ బాధించివత్తుమాపవనసూనునిబట్టి। కూలంగవేతుమాకులపర్వత
ములు॥ తృణమురీతినిరాముదానిమియాతనిబలము। సమసిపోజేతుముతృ
ణములోపలను॥ వారిసైన్యంబెంతవారినందరిదెచ్చు। మారుతాత్మజ
డెంతమాకుజూడగను॥ నిజముగామాకొక్కనిముషంబుపనిగాదు। స్వ
ల్పకార్యముకింతసందేహమేల॥ అనిప్రతిజ్ఞలుబలుకుదనమంత్రులనుజూ
చి। సంతోషమునుబొందెశతకంఠుడపుడు॥ భండనాయత్తుడై బలువిఱ్ఱవీ
గుచును। భటకోటిరప్పించెప్రౌఢిమీరగను॥ తనఅగడ్తలురసాతలము
ముట్టగజలము। నింపించెకోపాగ్ని నెలకొనంగగను॥ బరువడినితనసవప్రా
కారములయందు। సరదార్లనుంపించెచాలజాగ్రతను॥ కార్చిచ్చులను
బోలికడువిఱ్ఱవీగేటి। దానవులపదికోట్లద్వారకాపుంచె॥ మొగసాలవా
కిటనుతగనూరుకోట్లతో। కాపులుంచెనుస్థూలకంఠదానవుల॥ తేటగా
నగరువీధిద్వారములయందు। క్రూరదైత్యులనుంచెనూరర్బుదములు॥ బ
లములన్నియుమహాతెలివితేటలుగ్రమ్మ। ఘోరముగప్రస్థానభేరి వేయిం
చె॥ ఇట్లుజాగ్రతపరచియెల్లదిక్కులయందు। సరదార్లనందరినిసర్థించు
మనెను॥ భద్రమనుచును జెప్పిబలుడుశతకంఠుండు। తనతల్లియగుమహాత

శతముఖుడు తల్లితో రామునిరాక జెప్పుట.

రుణీలలామ॥ చిత్రగంధినిజేరిచెలువొప్పతాబలికె। తామసముమీరంగ

దైత్యనాయకుడు॥ ఓతల్లి వింటివా యీకవార్తయీ వేళ। ఆశ్చర్యకరమా
యెనంతరంగమున॥ మనరావణాసురునిదునుమాడిపోయెనట। దశరథు
నికొడుకుసీతారాముడొకడు॥ తనదేవితోగూడితనసోదరులుగొలువ। స
కలసేనలతోడసాహసమువెలయ॥ హనుమంతుపై నెక్కియరుదెంచియుం
డెనట। నాలావెరుంగకనన్నెరుంగకను॥ నరుడువాడననెంతనాతోటిపో
రుటకు। కొలదిమెరుగకమేనుక్రొవ్వివచ్చెనుగ॥ కడుచిచ్చుజొరఖాదు
మిడుతలపోలికను। ఘోరబాణాగ్నిలోగూలుటకుగరుగ॥ ఒక్కశరము
వనరునిముక్కణిచినేనిపుడు। వానిభార్యయైనజానకినిదెత్తు॥ మునుపుద
శకంఠుండుగొనిపోవుటకుగడా। యిపుడుసీతనుగూడియేలవచ్చెనుగా॥ తె
లియనేరనినరుడుదిక్కుయికతనకేది। పట్టితెచ్చెనువానిప్రారబ్ధమిటకు॥
నా ఘోరబాణాగ్నివనిలోనగూలుటకు। బ్రహ్మాస్త్రాసెనువానికాలమందు
నను॥ అనుచునీగతికొడుకుతనతోడబలికితే। కటుకటాయనిచిత్రగంధితా
బలికె॥ అబ్బనాతండ్రినీవంటివెంతటిమాట। తల్లిజానకినిట్లుధర్మంబుదప్పి॥
ఆయమ్మలోకమాతనిమాటతెలియక। యెంతపాపపుమాటయిపుడుబలికి
తివి॥ తలపసామాన్యుడాదశరథరాముడు। ఆదినారాయణుండవతార
మూర్తి। మూడుమూర్తులకెల్లమూలమగుదేవుండు। బ్రహ్మాండనాయ
కుడుభక్తపాలకుడు॥ అతనికినీవార్ధులన్నియనగానెంత। నీపరాక్రమంబెంత
నీవనగనెంత॥ కోటిబ్రహ్మాండములుజూరలాడెడుసామి। కడ్డమాయీలాటి
అల్పకార్యములు॥ కమలజునివరములకుగర్వింపపనిగాదు। అతనికడ్డము
గావుఆవరములన్ని॥ పురుషవర్గముచేతమరణంబులేకుండ। కోరితివి స్త్రీ
లచేకోరవైతివిగ॥ అదియపుడునాగుండెనదల్లియుండునుపుత్ర। ఆదికా
రణంబుగానారఘువరుండు॥ జానకిసతిగూడిజనుదెంచెనాయమ్మ। ఆదిప
రంజ్యోతిహాతమార్చునిన్ను॥ నామాటసత్యంబునమ్ముకలహముమాను।
మెపరుగాజనిరాఘవేశునశరణొందు॥ కాచునిక్కంబతడు కరుణాసము

ద్రుండు। జగదభిరాముండుజానకీవరుడు॥ అనితల్లి బలుకంగనామాటలే
మియును। తనయాత్మబట్టకనుదనుజనాయకుడు॥ రోగిపథ్యాంతముసరు
చిలేనిచందమున। తల్లిమాటలుయేమితనకుసైపకను॥ ఆచటనిలువకలే
చిఅసురబలములుగొల్వ। యుగ్రుడైసమరప్రయత్నమునసుండె॥ ఆచ
టశ్రీరఘువరుండఖిలబలములుగొల్వ। పూర్ణచంద్రునిపోల్కెఁబొలుపొం
దుచుండె॥ పొందుమీరగవాయునందనునిశిరముపై। తేజరిల్లెనుదశర
థేశ్వరునిసుతుడు॥ హనుమంతుడంతంతనఖిలభూములుగడచి। చెలువు
గాక్షీరాబ్ధిచెంతజేరెనుగ॥ అఖిలబలములమేననమరశైలమురీతి। నిలచె
నాదుగ్ధాంబునిధిచెంతనవుడు॥ తనకునడ్డంబైనఘనసముద్రముజూచి। బ
లముతోలంఘింపపనిగాదుయనుచు॥

హనుమంతుడు సేనలను తోకమీదను పాలసంద్రమును దాటుట.

శరధిపైవాలంబుబరపిసకలబలంబు। దానిపైనడిపింపదలచితా
నవుడు॥ తనశిరముపైవెలుగుదశరథరాముని। జనకతనయనుయిద్దరినివ
ధూవరుల॥ తగరథముతోదించితనభుజములందున్న। భరతలక్ష్మణుల
చేబట్టిదించెనుగ॥ శత్రుఘ్నకుశలవులసరసతోసుగ్రీవ। అంగదాదులనె
ల్లనవనిదించెనుగ॥ తనదేహమునవెలయుఘనబలంబులనెల్ల। పట్టిదించె
నుచాలభద్రంబుతోడ॥ అఖిలబలములనెల్లనబ్ధివద్దనదించి। అఖిలేశున
కుమ్రొక్కిహనుమంతుడపుడు॥ కరయుగంబులుమోడ్చికడుభక్తినిలు
వంగ। గనిజానకీవరుడుకరుణారసమున॥ పవనజానీవంటిపరమబంధుడు
నాకు। వెలయలోకమునందువెదకినాలేడు॥ ఏమియిచ్చినతీరునింపారనీ
రుణము। దీవింతువర్ధిల్లుదివ్యకీర్తులను॥ అనుచుపతిబలుకంగనపుడుసీతా
దేవి। హనుమంతువీక్షించిఅప్పుడిట్లనియె॥ అన్నపవనజనీమహాత్మ్యంబువ
ర్ణింప। తరమెయెవ్వారికీసీధరణిలోపలను॥ ఆవేళరావణుండాశోకవనమం

డు। కఠినదైత్యస్త్రీలకాపునాకుంచి ॥ బాధగావింపంగపతినిబాసినయ
ట్టి। దుఃఖంబుతోనేనుదూలియుండగను ॥ అట్టిసమయముననీవరుదెంచి
శ్రీరాము। జయమునాతోజెప్పిజీవనమునిల్పి ॥ రావణునిదరికేగిరామచం
ద్రుడునిన్ను। బరిమార్చుతాడనుచుప్రజ్ఞబలికితివి ॥ మరలరఘువరునకు
మార్గమంతయుజెప్పి। కడువేగవారాశిగట్టించినావు॥ దశకంఠుమొదలై
నదానవులజంపించి। జనవరునిచేవిభీషణుబ్రోవజేసి॥ నన్నునావిభుగూర్చి
నావన్ననీవంటిబరమబంధుడుమాకుధరణిలోగలడ ॥ అనుచుజానకిబలు
కనావాయునందనుడు। కడుమోదమునుబొందిఘనుడుతాబలికె॥ అవివే
కిమర్కటుండనునన్నుపలుమారు। వినుతిసేయగదగునఘనులుమీరిట్లు॥
మీమహిమచేగదామేలుబొందితినేను। సర్వకార్యములందుజగతిలోప
లను॥ మీయాజ్ఞతలనుంచిమీయనుమతినియెంత పనియైననేసాధ్యపర
చజాలుదును॥ ఇపుడుమీశలవంగియెల్లసేనావళుల। వాలముననడిపింతు
వారధులుదాటి॥ చతురంబుధులుదాటిచెలగివాలంబుపై। నడిపింతుబ
లుసేనగడిచిపోవుటకు॥ ఇందుకేమియుమీరుసందేహపడవద్దు। చూడు
మాతల్లిరోచోద్యంబుగాను॥ అనిపల్కిహనుమంతుడావధూవరులకుప్ర
ణమిల్లియాజ్ఞగైకొనిభక్తినిలచె॥ అపుడుకపులెల్లహాహాకారములుసేయ।
చెలగిదేవతలుపువ్వులవానగురియ॥ మిన్నుముట్టంగతనమేనునంతటబెం
చి। బలువైనతనప్రభావంబువెలయగను॥ భూరివాలముదుగ్ధవారాశిపై
జూపి। అంతకంతకులావుఅధికమైచెలగె॥ పొడవులతొమడనిడుపునూరా
మడ। పెంచితనవాలంబుబీలంబువెలయ ॥ ఘనవాలమునుబెంచిగదచేత
తాబూని। కనకమేరువుభోలిఘనుడుహనుమంతు॥ నింగిపొడవుననిలిచెని
ఖిలబలములనెల్ల। కదలినడుపుడియనుచుకడుఘోరమునను ॥ పెద్దకేక
లువేయప్రియముతోశ్రీరాము। జానకీమొగములత్సునుమొగముజూచి॥
కనుగొంటిరామీరు హనుమదావ్వాయుమహిమ । యెంతబలవంతుడో

యామహోత్సవాబడు॥ ఈశ్వరసమానుండుయీపుణ్యచరితుండు । ఇతని
మహిమముతెలుగనెవ్వరితరము॥ అనుచుపలుమారునాతనిప్రభావంబెల్ల।
వినుతిగావింపుచునువిశ్వనాయకుడు॥ పతివధూమణిగూడిహితమతితోన
డచె। వెనకభరతుండులక్ష్మణుడునడచిరిగ॥ ఆవెనుకశత్రుఘ్నుడావిజయు
డునునడచె। నావెనుకసుగ్రీవుడంగదుడునడచె ॥ తరువాతజాంబవంతా
దులునుసేనయును। నయముప్పనడచిరానందములువెలయ॥ జయజయ
ధ్వనులతోచెలగుచునునడచిరి। సకలబలములుమిగులసంతోషమునను॥
సకలసేనలుమహాసంతోషభరితులై। వాలంబుపైనడిచివక్కపెట్టునను॥
జనుచుకొందరుగుశేలునసముద్రముకురికి । అరసిజలములుజల్లుకొనుచు
కొందరును॥ గగనవీధికిగొందరెగసిపక్షులరీతి । మొగిలపత్తురుకొందరగ
చరావళులు॥ వాలంబుపైనుండివారధికిలంఘించి । యీదులాడుచుప
త్తురెలమికొందరును॥ కొందరేగిరిపెక్కుచందములవెలయుచు । హను
మంతుబాగడుచునందునాడుచును॥ కొందరరిగిరిచాలకోలాహలంబుగా।
శంకేమిలేకనిశ్శంకతోడుతను॥ ఆరీతిగాసేనలందరునునడువంగ। పరమ
హర్షమునొందిపద్మలోచనుడు॥ సీతాసతికిజూపెశ్రీరామచంద్రుండు। సా
గరములోనున్నజలచరంబులను ॥ కర్ణాటకంబులురచ్చకంబులుచాల ।
జూపించెజానకీచోద్యమొందగను ॥ ఇట్లుజూపించుచునుయెల్లసేనలునడు
వ। శ్రీరామచంద్రుండుజగతిరక్షకుడు॥ క్షీరవారధివద్దజేరినిల్వగసకలబ
లములన్నియువద్దపైనిలచిరపుడు ॥ సకలరాజేంద్రులునుసకలరాక్షసబ
లము। గంధసింధురఘోటరథచక్రములను ॥ అఖిలబలములుజేరెనాం
జనేయులుదక్క। దేవతానీకములుదీవనలుజేయ ॥ బలములన్నియులో
కపైదర్లిపోవంగ। నతిసంభ్రమమునొందెనంజనీసుతుడు॥ తానుయెప్పటి
రీతితనవాలమంతయును। క్రమ్మరదీసుకొనికడుసాహసమున.॥ పరమహర్ష
మునవొకగిరిశృంగముననిల్చి। రామరామాయనుచురంజిల్లుకొనుచు॥ మొ

గమువిూదికినత్తి మోముతో బిగియించి। సరిపాదములునిల్పి తరుచరవరుఁడు॥ బాహులాయ్యనమాపి బలుకేకవడి వేసి। పర్వతము వణుకంగ పవనజుఁడురయిగసి॥ ఎగసిబలువడి దాఁటె నెలమితో క్షీరాబ్ధి। బలురెక్కలున్న సురపర్వతము రీతి॥ పాలసంద్రముదాటి పవనజుండు చేర। ఎదురేగి వనచరులు యెల్ల వేడుకను॥ తనకెదురుగను వచ్చు వనచరానీకములు। కౌఁగిలించి బంధించె ఘనుఁడు హనుమంతు॥ శ్రీరామచంద్రులకు సీతకును బ్రణమిల్లి। బలునుతుల్ గావించి భక్తివెలయఁగను॥ కరయుగంబులు మోడ్చి తరుచరుఁడు నిలువంగ। అత్యంతకృప జేసి యాదరించిరిగ॥ శ్రీరామచంద్రుండు సీతామహాదేవి। పలుమారు దీవించె పవననందనుని॥ అఖిలబలములనెల్ల నలసటలుదీరంగ। నిఖిలేశుఁడచ్చోట నిలచె నవ్వేళ॥ ఆవేళ చట నిలచి ఆమరుచటి రోజు। నేతిసంద్రంబపుడు నేర్పుతో దాఁటె॥ అరయ మూఁడవనాఁడు పెరుగు సముద్రముదాటి। ఎల్లసేనలు చాల యుల్లాసమునను॥ ఘనుఁడు నాల్గవనాఁడు కల్లుసముద్రముదాటి। క్రమముగా నపుడిట్లు కమలలోచనుఁడు॥ పవనజానివాలంబుపై నాల్గుసంద్రములు। యెలమిమీరఁగ నడచె నినకులేశ్వరుఁడు॥ అఖిలసైన్యములతో నచ్చోట నిలువంగ। పరగ తొల్లింటివలె పవననందనుఁడు॥ ఆమూఁడు వారాసులవలీలగను దాఁటి। జానకీరామునకు జేరి ప్రణమిల్లి॥ రథముతో జానకీరాములను ముందుగా। తనశిరము జేర్చుకొని తాను వేగమున॥ ఆ రాముసోదరులు ఆపుత్రపౌత్రులును। తపనపుత్రుఁడు మొదలు కపిబలమునంత॥ తొల్లింటిరీతిగా నెల్లసేనలనపుడు। తనమేన దాల్చుకొని తరుచరోత్తముఁడు॥ మేరుశైలము రీతి మీరుచును ముందుగా। గనియె ప్రతాపలంకాపట్టణంబు॥

రాముడు ప్రతాపలంక ప్రవేశించుట.

శ్రీరామచంద్రుండు సీతామహాలక్ష్మి। అఖిలబలములు గనిరి అనుశేషపురము॥ గగనంబు పొడవుగా గలవు మేలిమి పసిడి। కోటలును తొమ్మి

డిసేటుమీరగను॥ ఘనముగవెలయుప్రాకారములతోమిద్దిది। జలపూర్ణ
ముగనగద్వైలుతోమిద్దుండు॥ ధర్మనిర్మితమైనబలుగోపురంబులు। గజర
థభటతురంగాంధోళికములు॥ లంకాపురముకంటెలావణ్యమైనది॥ లం
కాపురంబనుచురామభూవరుడు । ఆశ్చర్యమానసుండై పురముదరిడాసి॥
వనచరేంద్రునిజూచితనుయిట్టులనిరెు ॥ అసురపట్నముచేరువయ్యె నీవి
చోట॥ నిలచిదించగవలెనుబలములన్నియును ॥ అనిరాముబలుకంగన
దుగుదాటకనిలచి॥ పాహినారాయణాపరమాత్మయనుచు ॥ రథముతో
ముందుగారామభూపాలునిని। జనకపుత్రినిదించెఘనభక్తివెలయ ॥ తన
భుజములందున్నఘనభుజాలనందరిని। పట్టిదించెనుచాలభద్రంబుగాను॥క
డువిశాలస్థలముగనిదేహమందున్న । నిఖిలబలములనెల్లనియమించెనచ
ట॥ ఘనుడురాముకుప్రదక్షిణపూర్వకంబుగా। ప్రణమిల్లితానిలచెపవన
నందనుడు॥ సకలభూములయందుసకలదిక్కులయందు । వెలసెబలము
లుచాలవిఖ్యాతిమీర॥ సకలబలములుయిట్లుశతకంఠుపురిడాసి॥ భేరీమృ
దంగములుబోరుకలరంగ॥ ప్రణవఢక్కాశంఖబహుతూర్యనాదములు।
ఒక్కరీతినిమ్రోసెనుజ్వాలంబుగను॥ చదలుముట్టగపశిడిజండాలుయెత్తి
రి॥ వేలాములోపలనువేలకొలదిగను॥ వనచరభల్లూకమనుజదానవబల
ము । తమకుదగుచోటులనుతగనిలిపిరప్పుడు ॥ అలవిభీషణసుగ్రీవాంగద
ముఖ్యులు। రాముబరివేష్టించిప్రేమనుండిరిగ ॥ సరసముగలక్ష్మణభరత
శత్రుఘ్నులు। కుశలవులువిజయుండుకోమరుమీరుచును॥ జానకీసహితు
డౌమానవనాయకుని। యెలమిబరివేష్టించికొలచియుండిరిగ ॥ అసురనా
థునిపట్నమపుడుముట్టడివేయ। నాత్మలోనూహించెనరనాథుడపుడు॥ సు
గ్రీవయంగదసుషేణజాంబవ॥ హనుమద్విభీషణులయనుమతంబునను॥ఒ
కరినొకరినిబిలచివరుసతోశలవిచ్చె । కరుణాసముద్రుండు ఘనుడుశ్రీరా
ము॥దక్షిణద్వారమునదక్షిణేశునిరీక్ష।బలములక్షలుగొల్వబరిథవిల్లగను॥

పురముపై దక్షిణ నొక్కసురవైరిరాకుండ । చలముతోఁ దుత నీవు నిలువుమా
ఘనుచు॥ కంఠమాలికయిచ్చి కడుగౌరవము జేసి। అంగదునిబనిచెం జెనా
రాముడపుడు॥ భల్లూకసేనయును పదివేలుగొలువంగ। నసురకోటులనిం
డవలయునుద్ధతిని॥ పడమరవై పుభద్రంబుగా నుండుమని । జాంబవంతుని
బంపె జానకీవరుడు॥ అగచరోత్తములునూరర్బుదంబులుగొలువ॥ భయ
దరాక్షసకబంధముభీతిఁగొనగ ॥ తూర్పుదిశనుండుమని నేర్పుతో గోముఖ
పనసవృషభులనంపె బలుడు శ్రీరాము ॥ ఆమిగిలియున్నట్టిఅఖిలబలముల
తోడ॥ కడునైరిబృందములుకలువరింపగను॥ ఉత్తరమునై పునానుండు
మనిశలవిచ్చె। సుగ్రీవునంపిబంపెసుజనరక్షకుడు ॥ కడువిభీషణుపొందుగ
నికోటకొమ్మలను। నిలచియుండుమటంచుబలికెరాఘవుడు॥ పురికొల్పియ
ల్లవానరులగావప్రధాన। చయములనియమించెజానకీవరుడు ॥ చెప్పన్న
దేశాదిజననాయకులబిలచి। బలములల్పముచోటనిలుమంచుబలికె ॥ ఆ
రాముశలవొందిఅఖిలజనములుగదిలి । శలవుప్రకారంబుజెందియుండిరి
గ॥ గొల్లుమనిదానవునికోటముట్టడివేసి। లగ్గకెక్కదొణంగనగ్గజంబుగ
ను॥ కోటకొమ్మలుబట్టికూలంగవేసిరి । ప్రాకారములునేలపాలుజేసిరిగ॥
జలములేమియుయగడ్తలులోనలేకుండ। పౌరుషవంతులై పారజల్లిరిగా॥
కోటతలుపులుబట్టికూలంగదన్నిరి। పంటపైరులనేలపాలుజేసిరిగ ॥ కడు
తటాకములెల్లఖండితంబుగజేసి। యెల్లవృక్షావళులుపెల్లగించిరిగ॥ పర
వీరగర్వములుపగులంగనార్చిరి। లగ్గకెక్కుచుచాలలావణ్యులగుచు॥ ఆ
సమయమునరాముడావిభీషణుజూచి । అతనియనుమతముగాహనుమం

ఆంజనేయుని రాయభారమునకు బంపుట.

తుబిలచి॥ పరమపావనపుణ్యలావణ్యగుణగణ్య । వాయునందననీదువర
కృపాంబుధిని॥ సేనలనుమమ్ములనుజేర్చినావిచ్చటికి । తగనిపనులన్నిదిగ్జ
యమాయెమాకు॥ నిటుమీదికార్యంబులేరీతిగానైన । సాధ్యమొనరిం

చెదనుసందేహామేల॥ శతకంఠుమనసులోచందంబుమనపైని। యేరీతిను
న్నదోయెరుగరాదయ్యా॥ తెలియకుండగవారిబాలియింపగారాదు । గు
ననులోసంగతికనుగొనగవలయు ॥ రాయభారముదెలిసి రావయ్యాపోవ
య్యా। నీవల్లకార్యములునెరవేరవలెను ॥ ఎల్లిపుష్యమియాత్ర కేగుటకు
మంచిది । జయముచేకూడునుసిద్ధముగనమ్ము ॥ జయముగానీపేరచంద్ర
తారాబలము। గలిగియున్నదియిపుడుకదు వేగజనుము॥ శతకంఠునిగాం
చిఅతనిమతముగ్రహించి। మనరాకతెలిగించిమార్గమొనరించి ॥ వనజ
సంభవుడిచ్చువరములకుతనమదిని । గర్వించవద్దనుచుఖండితముచెప్పుము॥
పోరినాచేగూలిపోయిరావణకుంభ। కర్ణులవిధంబెల్లగనియుండుమనుమి॥
జగతిపురుషులచేతచావులేకుండంగ। తగవరముగొంటివనితాబలికితేను॥
జానకీదేవితోజనుదెంచినామన్న। వార్తదెలిసుండమనవయ్యాకపినాథ॥వె
రవుమదిలోబుట్టిశరణుతాజొచ్చితే। రక్షింతుమనిచెప్పరాక్షసేశ్వరుని॥
శరణుజొచ్చినవెనుకధరణీసురలకుబాధ । జేయుటకుసైపసనిచెప్పుముం
డుగను॥ జాగుసేయకవేగజనివారిచందంబు। గనివేగరమ్మనుచుఘనుడిట్లు
పలికె॥ హనుమంతుబలవంతునధికవిద్యావంతు। ధనవంతుగుణవంతుత
గనీతివంతు॥ ప్రణమిల్లిరామునకు బహువిధంబులమ్రొక్కి। దీవనలుతా
బొందిధీరుడైయపుడు॥ అచ్చటనువీడుకొనిఅర్కపుత్రునిగాంచి । శ్రీరా
మచంద్రుండుశలవిచ్చుగతులు॥ సర్వమతనికిజెప్పిసకలబలములచాలు॥ జ
యజయధ్వనిసేయశలవుగైకొనుచు॥ ఘనతప్రతాపలంకాపట్టణముజేరి।
ఆకోటపై భవంబంతబాడగాంచె ॥ ద్వారకావలినున్నదనుజావళులనెల్ల।
బరికించిఅందులోపలగానరాక॥ కోటలంగళ్లనుకొమరొప్పగావిడిచి। త
నమహోన్నతరూపుదానపుడుదాల్చె॥ తనమహాకారంబుగనివెరచురా
క్షసులు। జూచినవ్వుచుమదినిచోద్యమందుచును ॥ అరయవచ్చేవారలను
హుంకరింపుచును। వీరులనుగొందరినివెరపించుకొనుచు ॥ చనిపట్టణము

జొచ్చిఘనవైభవంబెల్ల। నావిలాసంబంతనాత్మనూహించి ॥ ఆమహో
న్నతపదవినాభోగభాగ్యంబు । లావైభవములన్ని యరసిశోధించి ॥ దేవ
నాయకుఁబోలిధీరుఁడై యీతండు । యీలాటిపట్నంబు నేలుకొనియుండె॥
తనులజాచితిలంకఘనవిలాసములన్ని। అరయనీపురిసహస్రాంశమును లే
దు॥ ఇతఁడెంతధన్యుఁడో యితఁడెంతపుణ్యుఁడో । కాకున్న యబ్బునే ఘనవై
భవములు॥ కలిమిగలిగినకొద్దిగలుగవలెనుగుణములు। పురువడిగియుండ
దరయుత్తమోత్తములు ॥ ఘనతగలిగినచోటవినయంబుభూషణము।
ఆదితలంపకయున్న హానివచ్చునుగ॥ కటకటాయీభాగ్యగరిమచెడిపోవు
టకు। నేలబుట్టెనుదనుజకీలాటిబుద్ధి ॥ విభవమెల్లనుయనుభవించడాయె
నుగదా। చెడుబుద్ధిదలుచుకొనిబలుదురక్కసుడు ॥ దుఃఖితబుద్ధులుయేల
దోచెనీదనుజునకు । అయ్యయోయనుచుతానరుగుచుండగను ॥ తనకు
ముందరమహోతనివిజెన్నొందుచును । గగనంబుపొడవునా ఘనతమీరు
చును ॥ నూరుశిరములునయిన్నూరుచేతులుగలిగి । ఘనముగామిన్ను
ముట్టినపొడవుగలిగి॥ గరుడకిన్నరయక్షగంధర్వకింపురుష। సురసిద్ధులను
బారదరిమేటిజయము ॥ ఘనతలాటంబులాఘాటంబుగాఁద్రొక్కి । గ
ర్వాంధుడై కళ్ళగానకుండగను ॥ చెరలుబట్టెనుదేవసతులు కన్నులుబా
ష్ప। కణములొలుకగనేమికనికరము లేక ॥ తగుపనులుజెప్పుచునుతనప్ర
ధానులుతాను। కొలువున్నశతముఖునిగురుతెల్లగాంచి॥ అత్యద్భుతంబం
దియతనిధైర్యస్థైర్య। ములుగాంచిహనుమంతుడెలమితోఁదుతను ॥ అ
తిధైర్యగాంభీర్యుఁడై దనుజుదరిడాసి। అతనికినెదురుగాహనుమదాహ్వయు
డు॥ తివిరితనవాలంబుదివిసోకగాజుట్టి । ఆదానవునికంటెనధికపొడవున
ను॥ యెదురుగాగూర్చుండికోరిదనుజునివైపు । చూచిచూడనియట్లుచూ
చితానుండె॥ భీకరాకారముననాకసముపొడవున। దనుజునకునెదురుగా
తానుగూర్చుండె॥ అపుడుశతకంధరుడుఆమహాత్మునిమహా । కారంబువీ

ఠించికదుభయంబొదవి॥ ఆశ్చర్యమునుకోపమభిమానమునుశౌర్య।మా
త్సరోనూహించియపుడిట్లులనియె ॥ ఏమిరావానరాయేలాగువచ్చితివి।
ప్రాకారములుదాటిభయమేమిలేద॥ దాటివచ్చుటగాకతప్పకనునాయ
దుట। నిలచుటకునీగుండెనిలచెనేరీతి ॥ ఎవ్వడునినుబంపెనేలాగువచ్చితి
వి। యెవరునీపేరునీవెవరిపుత్రుడవు॥ ఎవడునీకీరూపుయింపారగానిచ్చె। నే
మార్గమునసీవుయిటకువచ్చితివి॥ ఇచ్చటదానవులుహింసింతురేకనన్ను।
బాధకోర్వగలేవుపారిపోరోరి॥ ఎవ్వడునినుబంపెనెవరిగొల్తువునీవు। చె
ప్పరానాతోనుశిక్షింబుగాను ॥ నేనిటుబిలచితేనీవటుజూచేవు। గర్వ
మానీకింతగదుసుతనమటరా॥ కోతిముండాకొడకగురుతుతెలియకనీవు।
వచ్చితివినీకర్మవశముదప్పకను॥ ఇకనెందుబోయెదవుయేతెరవునీకికను।
నీకుదిక్కెవ్వండునిన్నుజంపెదను ॥ పట్టితెచ్చినవినిప్రారబ్ధముచ్చటికి। క
ర్మవశమునసీవుగదలలేవికను॥ మదమత్సరముచేతమాటలాడెదవేమి। క
ళ్ళగానకనోరికపికులాధముడ॥ అనిరాక్షసుడుబలుకనతిమహాశూరుడగు।
మారుతనందనుడుశంకమదినేమిలేక॥ నీచరాక్షసువైపుచూచిచూడకమది
ని। రాకరింపుచుబలికెభీకరంబుగను ॥ ఓరిదనుజాధమావోరియధమాంధ
మా। వినరోరిశ్రీరామవిభునిచందంబు॥ ఎరుగవానీసహోదరునిరావణు
శిరము। లవనిపైబడగూల్చునతులప్రతాపు॥ కుంభకర్ణునిబట్టికూలనేసిన
యట్టి। మహానీయునెరుంగవామంకురాక్షసుడ ॥ ఇంద్రజిత్తునుబట్టియిల
నుగూల్చినయట్టి। ఘనభుజునెరుగవాకపటదానవుడ॥ ముందుగాశూర్ప
నఖముక్కుచెవులునుగోసి పరగపుణ్యచరిత్రునెరుగవానీవు॥ ఘనవిభీష
ణకులంకాపట్టణముగట్టి। తొలమిబొందినరామునెరుగవానీవు॥

హనుమ తన్ను శతకంఠునకెరింగించుట.

ఖరదూషణాదిముఖ్యరాక్షసులనెల్ల। బరిమార్చినాసామినె
రుగవానీవు॥ అట్టిమహానీయునకునతిపుణ్యచరితునకు। బంటునౌదునునే

నుపలుమాటలేల॥ వాయుదేవుడుతండ్రివర్ణింపనాతల్లి । అంజనీదేవిరా
యకనిలోపలను ॥ హనుమంతునాపేరుయనురుడావిదు నేను।శ్రీరాముగొ
ల్చిరాజయముబొందుటకు॥ లంకకనుగుచునధికలాఘవముదీపింప । కడ
లిదాటితినొక్కళొల్పచందమున ॥ వనమెల్ల పెరికి రావణకుమారునియ
త్తు। నుక్కణగించితినియొక్కనిముషమున। దశకంఠుపురమెల్లదగ్ధంబు
జేసితిని। దివిజాలందరునన్ను దీవనలుసేయ॥ లంకిణినిబట్టుకొనిలావెల్లదూ
లించి। నేలగలిపితినొక్కనిముషమాత్రమున॥ తిరిగిసముద్రముదాటితిరు
గజానకిజయముఖ వెలయంగశ్రీరామువిభునకెరిగిస్తి॥ ఇపుడునీచందంబు
యావత్తుదలియంగ। జూచిపోవస్తిరానీచదానవుడ॥ సేనలన్నిటినినామీ
నధరియించుకొని। వస్తినిన్నటికోజవరకునిచ్చటికి॥ సాగరంబునాల్గునక
లబలములనెల్ల। వాలమునదాటిస్తివనుసమీరగను ॥ శ్రీరామచంద్రుం
డుజానకీసహితుడై। జనుదెంచెనినుబట్టిదునుమాడుకొరకు॥ బరిమార్చ
నికనిన్నుమరినీకుదిక్కెవడు। ఓరిదుర్మార్గుడావోరిపాపాత్మా ॥ నీకులమునీ
బలమునీవునిర్మూలమై। కూలిపోయేయంత్యకాలంబువచ్చె ॥ బుద్రలోక
పదిపదులునర్రాడగలిగెనని । విర్రవీగకురోరివెర్రిరాక్షసుడ॥ క్రొవ్వుమీ
రినగొట్టికొండదాగితే। కొదువేమివచ్చునాకొండకేమైన ॥ జగదీశురా
ముతోపగనీవుజెందితే । హానినీకేగానిఅతనికేమౌను ॥ ఎనుపోతుమదగ
జమునెదిరించినట్టుగా। శ్రీరాముతోనీవుపోరుకొలిపితివి॥

ఆంజనేయులు శతకంఠునికి నీతులు జెప్పుట.

నీమకర్మవశంబునీకిట్టిదుర్బుద్ధి। గావించెనదిరోరికలుషదానవుడ॥
వెఱ్ఱిచేష్టలుమానివినరోరినామాట। చెడిపోయెదవురోరిబడగురక్కసుడ॥
నీభాగ్యగరిమంబునిండారగానాదు। కనులజూడగచాలకనికరంబొదవె॥
కడుభాగ్యమది యేలచెడగొట్టుకుంటావు। ప్రాణభంగంబేలపరచుకుంటా
వు॥ వద్దునామాటవినువైరంబునీకేల।నీకెలేశపతనెమెటనిలున తెలుమ॥

నీకోటలనవెంత నీపేటలనవెంత । నీమాటలనవెంత నీవనగనెంత ॥ నిము
వంబుపనిగాదు నిఖిలవల్లభుడైన । శ్రీరామచంద్రునకు జగదీశునకును ॥ నీ
వారలైనట్టిరాక్షసవరముఖ్య । వీరలందరు గూలుటది మెరుగవటరా ॥
కాలదిమెరుగకకుమంత్రివ్విశ్రీరాములతో । కయ్యంబు కొదిరించితివి కాలు
ద్రువ్వుదువు ॥ పరమపాపాత్ముడవు దురితవర్తివి నీవు । నరవరుని చే నీకు మృగ
ణంబునిజము ॥ ఆదిదేవుడు దేవతారాధ్యుడనఘాత్ము । శ్రీరాములకు నింద
జేసెదవు నీవు ॥ విమ్మనగను గానరాదు నిజముగా దోషంబు । వచ్చునిను గను
గొన్న దుశ్చరిత్రుండ ॥ నరయనీకోకబుద్ధి నేనిపుడు జెప్పెదను । భావించి
చూడ రావలు విధంబులను ॥ నీపుణ్యకపోలేల్పునిజముగా శ్రీరాము । గవిని
వాలు గుకట్లు కట్టించినాడు ॥ గట్టిగ నీనగరుచుట్టు ముట్టడి వేసి । యున్నాడు
రౌద్రంబులుప్పతిల్లుచును ॥ ననుబిలిచి నీకయొక్క మనములో భావంబు । తే
లిలిమన్న వోయెరిగిరమ్మనెను ॥ ఆవెనుక కార్యంబులన్ని చక్కగ జేతు । నని
వాకుశలవిచ్చె నారామవిభుడు ॥ పురుషవర్గంబు చే మరణంబు లేదనుచు । క
మలజావివరములకు గర్వించవలదు ॥ సీతాసమేతుడై శ్రీరామచంద్రుండు । జ
ను దెంచు మాటనీమనము నెరిగుంచు ॥ నినువధించక గాని నిజముగాలనపురి
కి । వెళ్ళడవశ్యంబు వేయునింకేల ॥ అమరభోగములన్ని అనుభవించుచు మటం
చు । నీకెరిగించుమనెలోకనాయకుడు ॥ నీబంధుమిత్రులను నిజముగా రప్పిం
చి । చాలయిష్టాగోష్టిసలుపుమీ వేళ ॥ ఆశ్రితులకందరికి నతికరుణరంజిల్ల ।
కలభాగ్యములతోడ నిలుజార బెట్టి ॥ పుత్రపౌత్రాదులకు భూషణావళుల
ల్లి । ముస్తాబు జేయించు మోదంబుగాను ॥ మద్రసోపేతాన్నసంభోక్తము
లు జేసి । సుఖియించుచుమా వెనుక సుఖమొట్లు గలుగు ॥ నీదు భార్యాపరమసా
ధుమానావతితో । నంత్యకాలపుభోగమందుమీరాత్రి ॥ దొడ్డయిల్లాలా
మెతో చెప్పివైధవ్య । మొందికలకాలంబు వర్ధిల్లుమనుచు ॥ తల్లితో నీసుతు
నియిల్లడలుగా నించు । నిల్లుబాకలియాశయానత్తు విడుమ ॥ బయలుదేరు

మఱిరిగిబ్రతికివచ్చేదేమి। లేదుకనికారంబురాదుమాకికను॥ అనియొఱింగింపుమనిఘనరామచంద్రుండు। కలవుచొప్పుననేనుజనుదెంచితిటకు॥ కరుణాసముద్రుండుకనికరమురంజిల్ల। తిరుగనన్నుబిలిచిమఱిజెప్పుమనిను॥ అన్నివిధములనీకుతిన్నగాజెప్పుమని॥ పరమపుణ్యాత్ముండుభక్తపాలకుడు॥ ఆదినారాయణుండతనిశరణంటివా। వైభవోన్నతిబొందివర్ధిల్లగలవు॥ ఇటుమీఁదమునిబాధలేకాలమునసైన। గావించితేనిన్నుకాచేదితేదు॥ అతనుజెప్పినమాటలన్నియువినసత్యంబు। ఆడితప్పనివాడుఆమహారాజ॥ వచ్చితినినీకుఆవార్తలటుజెప్పితిని। యీతుచ్ఛరాక్షసులనికసమ్మబోకు॥ వరుడుగాడతడాదినారాయణస్వామి। కాచునికఁబతడుకరుణించునిన్ను॥ వైరంబువర్జించుశ్రీరాముకడకేరు। బ్రతుకుపూర్ణాయువనుభద్రముగనీవు॥ బ్రతుకుకైనీమదికిభ్రాంతిలేకుండినను। సంగరంబునకరుగుచావుసిద్ధంబు॥ పురుషులచేచావుబొందననినీకుంటె। జానకివచ్చినజాడమొఱిగుండు॥ వేళ్లతోనిన్నునిర్మూలంబుజేయును। అదిమొఱిగివర్తించుమనురపుంగవుడ॥ మహిలోనుశ్రీరామమహిమప్రభావంబు। తెలియగవలెనంటె తెలియజెప్పితిని॥ స్థిరముగనీతల్లిచిత్రగంధినియడుగు। అమ్మహాదేవిచేనఖిలంబుదెలసి॥ జానకీదేవిచేసిద్ధంబునీచావు। అనియనేకప్రకారములహనుమంతు॥ తెలియజెప్పినగానితెలియకనువులికిపడి॥ ఉగ్రుడైప్రళయకాలాగ్నిచందమున॥

శతకంఠుడు రామునిదూరుట.

చలమునసుదనుజుండు చాలగాకోపించి। హనుమంతుజంపుటకునాత్మనూహించె॥ తగదూతజంపుటకుధర్మంబుగాదనుచు। మదిలోనకోపంబుమానితానపుడు॥ ఆస్థానమునదైత్యులద్భుతంబునుబొంది।వినుచుండసిగ్గునియొవికృతరాక్షసుడు॥ ఓరిమర్కటనీవుసారెసారెకునాతో। శ్రీరాములనిచాలజెప్పేవునీవు॥ మనుజకులాధమునిమఱిమఱియునాతోడ। విన

ఘుల్లానదించెదవు వైరితనమునను ॥ మనుజాధముడు హీనమానవుడునా
తోడ। శూర నెంతటివాడువుడమిలోపలను॥ వాడుజేసినపనులువాకొక్కడే
నాథుటుడు। శలవిస్త్రైవేసురాత్మణములోపలను ॥ క్షుద్రమానవునధికసు
జ్ఞానవంతుడని। శ్రీ బెదవునాయెదుట ప్రల్లదనమునను॥ వానిసన్మార్గములు
నేనెరుంగననాకు। మబ్బుబెట్టుచువానిమాట జెప్పెదవు ॥ తానుపిన్నప్పు
డేధర్మంబు దెలియకను। చెలగి తాటకిజంపి స్త్రీహత్యగొనెను॥ పరమదు
ర్మార్గుడై హరువిల్లుఖండించి। ఇలమహాదేవునకుమొగ్గుజేసెనుగ॥ తపసతిని
రావణదనుజుండు చెరగొన్న। నెరివాలిజంపెనునిష్కారణముగ॥ హీనకు
లురాలవకనింగితం బెరుగక। శబరియెంగిలిపళ్లుచవిజూచితినెను॥ మాయా
మృగంబనుచుమారీచుడేగగా। గనిజాలగాలేక జనెవానివెంట ॥ రణము
లోపలమూర్ఛగొనినలక్ష్మణుజూచి। చింతించె తానొక్కజనునిచందము
న॥ అట్టి స్త్రీహంతకుండట్టిస్వామిద్రోహి। అట్టియజ్ఞానుండు అఖిలేశుడట
రా॥ చెప్పనేమున్నదిచెప్పెదవునాయెదుట। సిగ్గుమాలినవానిచేష్టలన్ని
యును॥ ఆదివిరాట్పురుషుడతడై తెసీలాటి। అల్పపనులకునెట్లుఆలాయ
పడెను॥ నీకతడుదారయనుచునెరివానిబాగడిలితివి। పొగడినంతటరాదు
పూజ్యమెవ్వరికి॥ భయమునాకునుదోపపలికితివిసీవిట్లు। పలికినందునభ
యమువడనించుకైన॥ ఎల్లవారలుజూడయిపుడునిన్నునుబట్టి। చంపింతు
ప్రాణంబుదక్కించుకోర ॥ నాభుజబలిమియునువనునీవుదెలియకను । బీ
రంబులాడెదవుబెదిరింపదలచి॥ పేల్చిపై బడిబూనిపెరికినలుదిక్కులను। న
దురేయికార్చిచ్చునటియింపనేర్తు॥ సమయింపగావచ్చుజంఝానిలంబు
ను। నెరికదల్లకుండంగనిలుపనేర్తునుగ ॥ అతిసాహసముమీరిఅనుకూల
శుభమంత్ర। సిద్ధిగాజపములును జేయనేర్తునుగ ॥ కడువేడ్కరథములును
కరితురంగాదులును ! నడిపింపగానేర్తువడియుద్ధమునను ॥ ఇట్టిశక్తియు
నాకునిచ్చెవరములుబ్రహ్మ। యమునైనబరిమార్తునెల్లప్రాభవము॥ ఆస

మానబలశాలినైననాకెదురిచ్చి । జానకీరాముండుచాలినిలగలడ॥ నాపే
రువినునంతనణగు యమదూతలు । సకలభూతగ్రహోచ్చాటనంబౌను ॥
నాభాగదండంబుభూభాగమునగల్గు । వైరిరాజులకెల్లవజ్రాయుధంబు ॥
నాచండకోపంబునర్తకీబ్రహ్మాండ । భారంబునకునెల్లప్రళయకరమౌను ॥
సకలలోకంబులకుచక్రవర్తిత్వమున । పరగుచుండిననధికబలశాలినేను ॥
జానకీరాముండుజానకితోగూడి । ననుగెలుచుననిపలుకనవ్వుదోచును
గ॥ నాయుద్ధతికినిలువనరునికిశక్యమా । పలుమాటలాడేవుకోలదియెగు
గకను॥ మొనసినిన్నుబట్టిముందుగాదెగటార్చి । రేపునరనాయకునినే
ర్పుమాలించి ॥ అతనిభార్యయైనయాజానకినిదెచ్చి । భోగభాగ్యంబుల
నుబొందియుండెదను॥ వానరానిన్నునూవారలందరుజూడ । పట్టిమ్రింగె
దచూడుపౌరుషంబునను॥ నీకుదిక్కెదికనునీవెందుబోయెదవు । శాంత
పడితేకోతిజాతిజూపెదవు॥ చనువిచ్చిమాట్లాడజనదుహీనులతోడ । హ
ద్దుతప్పినమాటలాడజొచ్చెదరు॥ నీవెంతనేనెంతనిలచిమాట్లాడెదవు। గు
ణహీనుడానిన్నుగూల్తునీవేళ ॥ అనియాగ్రహంబునసుకనులెఱ్రగాజేసి।
హనుమంతుపైడాసిఅపుడుశతముఖుడు॥ పెక్కుదనుజావళులబిలచివాన
రుబట్టి। చంపుమనిశలవిచ్చెచండరాక్షసుడు ॥ శలవొందిరాక్షసులుబలు
రుద్రముఖులగుచు। కదసిరిపదికోట్లుఘనునిపవనజుని॥ పటహాంకృతులు
మీఱిబలురాక్షసులురాగ। వారినందరిజూచెశ్రీరాముభటుడు ॥ తలపూ
చిముష్టారుతాటించిశతకంఠు। పైజూచియిట్లనియెబలుడుహనుమంతు॥
ఓరిశతకంఠనేనొకడవచ్చితినంచు। పట్టగాగోరితివిబలముదెలియకను॥ ఇ
టుచూడుచూడునాపటుజవంబంతయును। కనపరతునేడునీకనులభ్రమదీ
ర॥ అనిరాముప్రార్థించిఆవాయువునుదలచి । శంభుమూర్తినిచాలసన్ను
తులుజేసి॥ తనవాలమవలీలమినుముట్టగా । ఒరపిబలువిశ్వరూప
మునుధరియించె॥ బలులోకములునిండిబ్రహ్మాండములునిండి । బలసిబలు

మంటలుప్రబలిమోమునను ॥ కాలభైరవమూర్తికరణిరూపముదాల్చి।
గనుపించెనటులున్న దనుజావళులకు ॥ ఆపసిరూపముజూచిఆనిశాచరులె
ల్ల। నిలువజాలగలేక వెలవెలనుబారి ॥ పీరహంకృతిజూచివెరచిరికొంద
రు। సందుసందులదూరిచనిరికొందరును॥ కంపమొందుచుభీతిగదలిరికొం
దరు। మడసినట్లుగనేలబడిరికొందరును॥ నెరికరుణజూడుమనినిలచిరికొం
దరును। పలుబాములనుబొందిపడిరికొందరును॥ ఓశతాశ్యానిలువనోపలే
మనికొంద। రాశతాశ్యునిజేరబడుకొందరును॥ అపుడుశతకంఠుండుహ
నుమంతుపైజూచి। గుండెలనవయుచునుకొనెచాలభయము॥ తక్కనదా
రలునుతగినప్రధానులును। నిలువకైరైపోయినిర్ఘాంతులగుచు ॥ ఎల్లరా
త్రిచరవర్గముచోటనిలవలేక। మూలమూలలజెందిమొరలువెట్టుచును॥ ద
నుజలోకాధిపునిడాసిహనుమంతుండు। ఆగ్రహంబుననిట్టులనెవానితోడ॥
ఏదినీభీకరంబెచ్చోటికేగెరా। బలపరాక్రమమెందుబాసిపోయెనురా॥ క్రొ
వ్వుచేననుబట్టపువ్విళ్లునీకేల। బలిమిగలియుటకింతెపనిదలంచితివా॥ చూ
డునాబలమంచుశూరుడైహనుమంతు। ముష్టిహాతిచేబాడచెమొనసిదా
నవుని॥ బలుముష్టిచేగుండెపై దానవునినేల। బడగూలగాబాడిచెబలురు
ద్రువలెను ॥ బలుడుబాడిచిననేలబడినూరుతలలెల్ల । పగిలినెత్తురులుబ్బి
పారెకాలువగ॥ పాలసున్నముగచ్చునైలైనచందమున । రక్తమణుగులు
బుట్టెరక్కసునిమేన ॥ దానవుడుమూర్ఛిల్లిధరణిపైబడిపోయె । బీరమెల్ల
నువాలగిపినుకొండవలెను॥ అతనిసింహాసనంబంతగుండైపోవ । దన్నైన
మునులుచోద్యతనుమింటజూడ ॥ తానంతటనుబోకదానవేంద్రునిబట్టి ।
ఘనతలాటముగుండాగొట్టివేసె॥ అసురునీగతిజేసిఅచ్చోటనిడుకొని। తా
నుయెప్పటిరూపుదాల్చెహనుమంతు ॥ రామరామాయనుచురామునిచే
ర్కనుచు। తనకెదురైనదైత్యులగూల్చుకొనుచు ॥ సింహనాదంబులు
నుజేయుచునుకపిసేన। ముఖుడగుచుహనుమంతుమోదముసజనియె॥

హనుమంతుడు రామునిసన్నిధికి వచ్చుట.

• సకలబలములుగొలువసన్నద్ధుడై యున్న। సుగ్రీవుబొడగాంచిచోద్యములు డెలిపి ॥ అతనిచేబహుమానమంది తానచ్చోటి । వదిలికపివరులంత నెదుగుకొనిరాగ॥ ఘనుడువారల నెల్ల కౌంగిటనుబంధించి। చాలమన్నన జేసిసంతోషమునను॥ ఎదురుగా తనరాక కెదురుజూచుచునున్న। రామచంద్రునిగాంచి ప్రేమమీరగను॥ దండప్రణామములునిండారగావించి। పాణితలములు రెండుఫాలమున జేర్చి ॥ బహువిధంబుల చేత ప్రార్థనలుగావించి । వినురాఘవయనుచువినుతింపదొడగె ॥ ఘనతప్రతాపలంకాపట్టణముజొచ్చి। జూచితినచ్చోటచోద్యంబులన్ని ॥ దనుజేసుపట్నంబుతగతొమ్మిదవకోట । లాకసముపొడవుగానమరుచుండగను ॥ కడువింతగులుకుప్రాకారములుతొమ్మిది । గలవుతొమ్మిదియగడ్తలుకోటలోను ॥ నవకోట్లుశివగుళ్లుదివినంటిరంజిల్లు । నలువదార్వేలుండుకొలువుకూటములు॥ మంత్రికోవిదులుమతిమంత్రులొక్కొకనికి। దానవులుగొలిచేరుయేనూరుకోట్లు॥ హోమహితంబుగానెల్లదిక్కులుబరగు। హోతలచేనొప్పుహోమకుండములు॥ ప్రతియింటపైభవప్రతతిరంజిల్లుచును। హవ్యభుగ్భజనములునమరియొప్పుచును ॥ శివశివయనిసర్వజీవకోట్లందరును । వేదఘోషలతోడవెలయుచుందురుగ॥ అనిపవనజుడుబలుకనాలించిరఘువరుడు। దానవునిబరిమార్పతరముగాదనుచు॥ దనుజసద్వర్తనలుతనుగానకుండంగ । నేలవచ్చితినినింకెట్లువశమౌను ॥ పట్టియాసలుదనుజగొట్టసాధ్యుడుగాడు। పూజాధురంధరులుపురవాసులంత ॥ ఈధనుర్బాణంబులేలబట్టితినంచు। దూరంబునకువిసరిపారవేసెనుగ॥ పారవేసినధనుర్బాణంబులందుకొని। తనచేతబట్టుకొనిహనుమంతుబలికె॥ ఇనకులాధీశ్వరాయీపాటిమాత్రముక। విలుబాణములుపారవిసరేయదగున॥ దైవయత్నమునయీగుణములున్నవిగాని। దుర్గుణంబులుతోడతూగియుండుదు

రు॥ దయయుసత్యంబులతలవు లేశంబును। యేదనుజానకు లేదుయేపట్లనై
న॥ మలినదేహులుధర్మమార్గమెఱుగనివారు। సత్యసంధులుగారుసర్వని
ర్దయులు॥ అనగానెరఘురాముహనుమంతుచేనున్న। ధనుర్బాణములం
దుకొనిపట్టుకొనిరా॥ హస్తములుజోడించిఅంజనీపుత్రుండు। ఎఱుగింప
దొణగెతా నేగువార్తలును॥ శ్రీరామచంద్రమీశలవున్గైకొనినేను। ఘ
నతప్రతాపలంకాపురికిబోయి॥ అచటివింతలుజూచిఅవిధవములుజూచి।
అరయనామదికిబ్రహ్మానందమొదవ॥ గర్వాంధుడైనశతకంధరునిబాడ
గాంచి। తమకువేంచేయువర్తనలుకెప్పితిని॥ గుణవిహీనుడుచాలకోపించి
నాపైని। కనులెర్రగాజేసికలహించిజూచె॥ పదికోట్లదనుజులనుపైసంబు
గావించి। ననుజంపుడనియాజ్ఞదనుజేశుడిచ్చె॥ శలవున్గైకొనినిశాచరులం
తపదికోట్లు। చుట్టబెట్టిరినన్నురట్టుమీరుచును॥ సాకేతపురములోలోక
నాయకమీకు। వెలయంగజూపినవిశ్వరూపంబు॥ తగనేనుధరియించిదై
త్యులెదుటనునిలువ। పారిరొక్కవిధానబలుబొబ్బలిడుచు॥ పారిపోయిన
దైత్యబలములందఱివిడచి। కలుషాత్ముడైనశతకంఠుగవసితిని॥ గవసియు
ష్కరుగుండెగడలంగబొడిచితే। దైత్యుండునేలబడితలలన్నిపగిలిరక్త
ముకాల్వలైపార। మూర్ఛాగతుండయ్యెమొనసిదానవుడు॥ దానవుడు
మూర్ఛిల్లిధరణిపైబొర్లాడె। పెనుకొండవిధముననుభీరుడైదోలగె॥ అ
సురసింహాసనంబంతగుండైపోవ। తన్నివేసితినగరుతల్లడంబొదవ॥ దను
జకాళ్ళనుద్రొక్కిఘనతలాటముబట్టి। కొదువేమిలేకుండగుండగొట్టితిని॥
అచ్చోటువీడుకొనిహరిమిమ్ముదలచుకొని। వచ్చితినిమీకునీవార్తదెప్ప
టకు॥ మంత్రతంత్రములుహోమములెన్నిగలిగున్న। నిర్దయుండైయుణ్యం
జెస్సిగ్గించవచ్చు॥ నిర్దయాసత్యంబులేవానివుట్టిల్లు। సమరమందునవాని
జక్కాడవచ్చు॥ కలనైనదానవునికాచారములులేవు। పరమచండాలుం
డుబహుపాతకుండు॥ కోటలగ్గకుబట్టికూలంగజేయుటకు। సంశయింపక

వేగశలవియ్యవచ్చు॥ కఠినచిత్తుడుపాపకర్ముండునిర్దయుడు। తడవుశాయు
కహానిబడగూల్పవయ్య॥ పరమచండాలుండుపలికేటిమాటలకు। తడవు
జేయగరాదుదానవారాతి॥ అనిపాదములబడినఆంజనేయునిబట్టి। కౌగి
టనుబంధించెకమలనాభుండు॥ శాశ్వతైశ్వర్యములుజెందిచిరంజీవివై।వ
ర్ధిల్లుమనుచుదీవనలొసంగెనుగ॥ జానకీనాయకునిచేదీవనలుబొంది। మేలు
గాహనుమంతుమిన్నందియుండె॥ రమ్యముగహనుమంతురాయభారపు
కథలు। పృథమిలోనెవరైనభూరివేడుకను॥ చదివినవ్రాసినాముదమొప్ప
పాడిన। విన్నవారలకబ్బువిష్ణులోకంబు॥ సంపదలుసమకూడుచెలగునై
శ్వర్యంబు। అఖిలసుఖములుగలుగునాపదలుదొలగు॥ భవరోగహరణ
ములుపాపసంహరణములు। సత్కథాశ్రవణములుసర్వజీవులకు॥

శతకంఠుడు మూర్ఛదెలియుట.

అక్కడప్రవాళలంకాపట్టణములోన। పాబనసిశతకంఠుండుమూ
ర్ఛమునుగుచును॥ తలలెల్లబగిలిరక్తముకాల్వలైపారి। కొంతసేపుకుదె
లసిచింతమునుగుచును॥ తనదుసింహాసనముతెగచూర్ణమగుటకును। ఘ
నతలాటము నేలగలిసిపోవుటకు॥ తనుచరవరుడొచ్చితనుదన్నిపోవుటకు।
ఆడలిభయమునుబొందిఅతిచింతనొంది॥ తనయిరుదెరంగులనుగనుపట్టి
మంత్రులను! హితులబలములజూచియిట్లనుచుబలికె॥ మెందుసఖులార
మీరందఱునుయుండగా। కోటలన్నియుదాటికోతియొకటొచ్చి॥ భయ
మేమియునులేకప్రల్లదములాడుచును। మనకెదుటగూర్చుండివెనకతీయ
కను॥ ఇంతపనిగావించెనిందరునుమీరేమి। చేయగావైరైరియేయుపా
యమును॥ ఏమిచేయుదునుమిమ్మేలాగునమ్ముదును। ఏలాగుబంట్లుగానే
లుదునుమిమ్ము॥ కోతిమాత్రమువచ్చిగుండెలవయగదన్ని। మీరంతకని
పెట్టిబీరులగుచుండి॥ ఏలాగురఘుపతినినిలగూలనేయుదును। మహాబలను
చుమిమ్మెట్లుమదినినమ్ముదును॥ అనియిట్లుశోకంబుబెనగుచును సడలుచు

ను। చింతముసుగుచుదనుజశేఖరయిట్లనిరి॥ ఏమిశతకంఠనీకిట్లు బెగడొందె
వు। వదినీభీకరంబెచ్చోటుకేగ॥ ఈపాటిమాత్రమునకిట్లువెరగొందేవు।
తగదునీకీలాగుదానవేశ్వరుడ॥ మర్కటుండననెంతమాకుచెప్పగరాదు।
పాకమణచగలేమపోనియ్యకవాని॥ కలవులేదామొననినందేహాముసుబొం
ది। మేమూరకుండంగమించిపోవునుగ॥ అయితేమియిపుడుమాకొందరి
కిశలవిమ్ము। మర్కటునిరూపెల్లమాపివచ్చెదము॥ జానకీనాయకునిచం
డాడివేసెదము। మనవిభీషణుబట్టిమడియజేసెదము॥ ఆరాఘవులగూడి
అరుగుదెంచినయట్టి। జానకీపతిదెచ్చికానుకిచ్చెదము॥ మమ్మెరుగవామృ
త్యుమార్కొనగజాలుదుము। కాలానలమునైనకట్టివేసెదము॥ అష్టది
క్పాలకులహతమారచేయుదము। జలనిధులజలమెల్లజల్లివేయుదుము॥
రాముడనగానెంతరాతిపవీరుండ। అధికబలహీనుండుఅల్పమానవుడు॥
కోతిబలములనెల్లగూడుకొనితావచ్చె। తెలసెనాతనియొక్కబలముప్ర
ఖ్యాతి॥ ముజ్జగంబులకీర్తిమొనసియుంటివిగదా। మర్కటునికీలాగుమతి
గుందదగునా। వరుదుమీకడ్డమాసగకుచేయగదగునా। తృణమాత్రుడగు
వానిదునుమవలెగాక॥ అనుచుసరదార్లంతతనమనముపురికొల్ప। ధైర్య
మవలంబించిదానవేశ్వరుడు॥

శతకంఠుడు తల్లిదరికేగుట.

మంత్రులనుమన్నించిమరిగౌరవముజేసి। తల్లివద్దకుజనియెదనుజ
నాయకుడు॥ చనితల్లికతిభక్తిసాష్టాంగమర్పింప। గనితల్లివిభ్రాంతిగదు
రనిట్లనియె॥ అన్ననీమొగమేమిచిన్నబోయున్నది। చింతనొందేవుయే
వింతనీకబ్బె॥ ఏమిచందముబుట్టెనరిగింతువాతోడ। నెల్లబీరముదప్పియే
పుదాలగితివి॥ నీచేష్టలకుమదినిరోసియుగ్రాకృతిని। వచ్చెనోరుద్రుండు
వైరంబునకును॥ మునులనేలితివనుచుకినుకతోడుతబ్రహ్మ। శపియించె
నోనిన్నుసాహసంబునను॥ కింకరులతోగూటిశంకలేకనుయముడు। దండె

ర్తివచ్చెనోతగనిన్నుజంప॥ శరణాగతత్రాణబిరుదునిర్వర్తించి। కోరిమే
లెంచెనాశ్రీరామమూర్తి॥ ఏచందమోసీవుమెరిగించునంచాక। కడుపు
లోచెయిబెట్టికలిచినట్లుండు॥ చిన్నతనమునుబొందియున్నావునామనసు।
చంచలంబయ్యెనీసమయంబునందు॥ అని చిత్రగంధిపుత్రునితోడబలుకం
గ। తల్లివినుమనియిట్లుతనయుండుబలికె॥ అగచరాధముడొకడుహనుమం
తుడనువాడు।తగకోటలన్నియునుదాటిపురికొచ్చె॥ నాయెదుటగూర్చుం
డినాతోటివాదించి। బట్టివచ్చెనువీరబలులనందరిని॥ వెరపుబుట్టగజేసివీ
రరూపముదాల్చి। పొడిచెనుగ్రాకృతినివడినన్నుబట్టి॥ పొడచిసింహాసన
మువడిచూర్ణముగదన్ని। బిరుదులలాటంబుధరణిగూల్చెనుగ॥ మంలివ
నచరుడేగెమనుజనాథునిగొల్వ। ననిచెప్పమూర్ఛిల్లెనాచిత్రగంధి॥ కొంత
సేపునకుదెలసికొడుకునక్కునజేర్చి। వినుమనుచునిట్లనియెవెలదితానపుడు॥
సీతండ్రినారదునిచేతవినియుంటివిననె। నాతోడనెరిగించెనోతనూజుండ॥ ఆ
మాటసీతోడనంతినేజెప్పెదను। కొడవినుమామాటకోమరుడానీవు॥ అ
ఖిలలోకంబులకునాధారమైయున్న। ఆదిమహాశక్తిఆనందవర్తి॥ జ్యోతి
ర్మయంబగుచుసుందరముమీరుచును। భువననాయకియగుచుపొలుపు
మీరగను॥

చిత్రగంధి సీతాదుల మహాత్మ్యము జెప్పుట.

కొడకామీరిఓంకారస్వరూపమున। ధరణినిర్మించుటకుతనకళ
లువెలయ॥ బ్రహ్మవిష్ణుమహేశభవులనుబుట్టించి। జన్మపోషకులగుచుచ
రియించుమనుచు॥ వారికాసతియిచ్చివారుసుఖయించుటకు। మార్గంబు
పికించిమరినియోగించె॥ తెమకళలతోవేగతగప్రసిద్ధిగముగురు। కన్ని
యలబుట్టించెఘనతమీరుచును॥ శారదాయనుసతినిసరసిజోద్భవునకు
ను। నెలమితోవిష్ణువునకునిందిరారమణి॥ పార్వతియనుసతినిభవునకునేర్ప
రచి। కడుప్రపంచంబెల్లనడుపుమనిపలికె॥ అందుతనపూర్ణకళయగులక్ష్మి

నటుబిలచి। యతిరహస్యమునసాయమ్మకిట్లనియె॥ త్రేతాయుగమునందు
సీతావధూటినై। జనియించిశ్రీరామచంద్రునితోగూడి॥ మెలగుచుదావ
ణాదులుదుష్టరాక్షసుల। హతమార్చ్చెశ్రీరాములాకాలమునను॥ దురిత
రావణదనుజమరణాంతమందునను। శతకంఠుడనునిశాచరుడుగ్రముగను॥
పురుషులచేతనకుమరణంబులేకుండ। బ్రహ్మావరములుబొందిబలుగర్వము
నను॥ స్త్రీలనిస్సారంబుజేసిగర్వముమీరి। యున్నకాలమునందునోయి
తనయుండ॥ శ్రీరామవిభువెంటసీతామహాదేవి। రూపమునవెల్గుచునురూ
ఢిమీరుచును॥ ఆరామచంద్రునకునాశక్యకాలమున। నరయునాశస్త్ర
ములునీవుధరియించు॥ దనుజుతోయుద్ధంబుదప్పకుండగజేయు। మప్పుడు
నీయందునేనావహించెదను॥ నీచేతశతముఖునినిముషమునదింపింతు। న
నిచెప్పిపంపెనామహాశక్తి॥ అదికారణంబుగానాయిందిరాదేవి। సీత
యైజనియించెజగతిలోపలను॥ సృష్టిపైవిష్ణుండుదుష్టులనుబరిమార్ప। శ్రీ
రామచంద్రుడైజననమొందెనుగ॥ వలనొప్పగావిష్ణువక్షస్థలమునందు।
చెన్నొందుమహాలక్ష్మిసీతయైబుట్టె॥ నరణిభుజములబూనుశంఖచక్రము
లెల్ల। భరతశత్రుఘ్నులైభాసిల్లుచుండె॥ శ్రీవిష్ణుపానుపైచెన్నొందుశే
షుండు। లక్ష్మణుండైపుట్టెలావణ్యముగను॥ అతనిగాలిచేకపులుఅమరవ
ర్యులుగాని। నెలకొన్నతరుచరానీకములుగారు॥ కానరాముడునరుడు
గాడుశక్యముగాదు। వానితోవైరంబువలదువలదయ్య॥ తండ్రిపూనికె
నుతుడుతప్పించగాగలడె। బ్రహ్మావరములుయేమిపనికిరావయ్య॥ ఎలమి
శ్రీరామునకెదురుకొనశక్యమా। తగవారితోవిరోధముమానునీవు॥ వా
రిశరణముజొచ్చివర్ధిల్లుపనిదలచు।కలుషజనములపొత్తుకలనైనవిడుము॥
తనకెంతబలమున్నతగనెదురుదెలియక। గానిజెబ్బులిపైనికాల్చాచదగ
దు॥ అనిరామువిక్రమంబలనితమ్ములలావు। తగరామునందనులధైర్యసం
గతులు॥ అవనిజమహిమంబుహనుమంతుచందంబు। సుగ్రీవుఘనతతత్సు

తునిసంగతులు॥ అతనిబలములచలమునతిపరాక్రమములును। పెలుచవి
భీషణునిభేదవాదములు॥ తనయొక్కనిఖిలశక్తిధర్మసంఘట్టనలు। జలగున
కీర్తియునునంపాదనంబు॥ పలువిధంబులుదెలిపిబహుగతులబోధించు
ఆగ్రహంబుడుగకనసురుడిట్లనియె॥ తల్లి నీవిట్లాడధర్మమాపగవాని। వ
త్తుమైపలికేవ్రపాటుతెలియకను॥ ఆదినారాయణుండనినీవుచెప్పెదవురఘు
కులమాలినమాటలేలపల్కెదవు॥ మనరావణాసురుడుతనదేవిచరగొని
ప॥ పగబూనితక్షణముబరిమార్పరాద॥ మదికల్తబడికోతిమరుగుజోర
గానేల। నందులోగనవచ్చెనతనిప్రఖ్యాతి॥ నరుడువిష్ణుండనుచునాకేల
జెప్పెదవు। చెప్పినందునభయముచేకూరునటవె॥ మనుజమాత్రునకింతభ
యమొందగానేల। బడగూల్తువానినేభండనంబునను॥ అతనితరుణిలలా
మనతివేగమునదెచ్చి। యుల్లాసమునబొందియెల్లవేళలను॥ అనికుమారు
డుబల్కనామాటలకుచాల। కటకటాయనిచిగ్గొంధితానవియె॥ భువ
నంబులనమాతపాలుపొందగాసీత। కావరంబుననీవుకళ్లగావకను॥ అ
న్యాయముగమాటలాడితివిహరహరా। యనిచెవులుమూసుకొని వనిత
తానుండె॥ జననిమాటలుతనకుసమ్మతంబులుగాక। అచటనిలపైపకను
ఆగ్రహంబునను॥

ఉభయసేనలు యుద్ధమునకు వెడలుట.

అచటవీడ్కొనిలేచియాపుత్రులనుమంత్రులను। సరదార్లరప్పించె
సమరయత్నమున॥ తనకోటముందరనుఘనమైనజండాలు। వినువీధినం
టుగాదనుజుండునిలిపె॥ బలుకోటదుర్గములనలువదక్షౌహిణులు। కడుక్రూ
రరాక్షసులకాపుబెట్టెనుగ॥ మునుపుకావలియున్నదనుజులకుమద్దత్తు। ప
దికోటులక్షౌగబలముతేర్పరచె॥ ధంధణంధణలెల్లతనకోటనిండంగ। పి
క్కటిలగావించెభేరీరవములు॥ చతురంగబలములుద్ధతిగొల్వపొంగుచు
ను। రణయత్నమునునుండెరాక్షసేశ్వరుడు॥ అటరామచంద్రుండునాఁజనే

యునిబిలచి। యిదిమహాస్త్రముసేనకదిలించుటకును ॥ కయ్యంబుసే
యుటకుకదలవచ్చునుగదా। అనుమానమొందుటకుపనులేమిలేవు॥ జని
భేరీకారవధ్వనులుమిన్నంటంగ। హనుమద్విభీషణులననుమతంబునను॥
సకలసేనలకెల్లసెలవిచ్చెశతకంఠు। కోటపైనడువుమనికోదండపాణి॥ కో
టలగ్గలుబట్టికొల్లలాడుమటంచు। సెలవిచ్చెనుమ్మారుజానకీవరుడు॥ శ్రీ
రాముశెలవందిసేనలందరునొక్క। పెట్టునుగ్రాకృతినిభీకరులై యనిరి॥ గోవిం
దగోవిందగోవిందయనుకొంచు। పొంకమొప్పప్రతాపలంకముఖులైరి॥
ద్వారకావలియున్నదనుజావళులబట్టి। పెడచేతిపిడికెళ్ళపొడిచికూల్చిరిగ॥

వానర దానవుల యుద్ధము.

మొగసాలలందున్నతగుబలంబులనెల్ల। కరచుచునుబాదుచుచు
నుగాసిజెట్టిరిగ॥ ఆయుధసాలలందరినిసందులగలుగు। శరచాపములబ
ట్టివిరిచివేసిరిగ॥ అశ్వశాలలుజొచ్చిఅందువెలయుచునున్న। మత్తాశ్వ
ములబట్టిమడియజేసిరిగ॥ ఇంతింతయనకధీమంతులై రాక్షసుల। గదసిప
లువిధములనుగాశిబెట్టిరిగ॥ బలువడినిపట్టణప్రాకారతోరణ। కేతనంబు
లుగాల్చికేకవేయుచును॥ విలసితంబుగసౌధములుగోపురములన్ని। పుడ
మిపైకూలగాబాడిచివేసిరిగ॥ మరియనేకవిధాలమల్లాడుచుండంగ। ఖ
లుడుశతకంఠుండుతెలసికోపమున ॥ తనుగొలిచియున్నట్టి దనుజావళుల
జూచి। గౌరవంబులుజేసిఘనుడుతాబలికె॥ బలులారమనకోటపైగదలి
వచ్చిరట। కోతిపొంజాలువారుగొల్లుపెట్టుచును॥ కడువేగమీరేగికడతే
ర్చుడీవారి। పొంకములుయావత్తుపొలసిపోవుటకు ॥ అనుచుచతురంగబ
లములకెల్లశెలవిచ్చి। కడగిరాక్షసబలముకదిలివచ్చెనుగ॥ దసరుబత్రీసా
యుధాధారులై కాల। యమకింకరులరీతియరుగుదెంచిరిగ ॥ ఖండనోద్దం
డులై పశ్చిమసముద్రంబు। తెరగుననుసైన్యంబులరయవచ్చిరిగ ॥ వచ్చి
శ్రీజానకీవరునిబలములుదాక। యేమిచెప్పదుదొమ్మియుద్ధచిత్రములు॥ గ

దలచే మోదుచునుపదములదన్నుచును। పిడికిళ్ల బొడుచుచును పెళ్లుమీ
రుచును॥ మోచేతులనుబాడచిమోసంబు జేయుచును। దీర్ఘదంతంబుల
నుదెరయగరుచుచును॥ సాధులబట్టుకొనిసదమదము జేయుచును। రథిక
లజంపుచునురట్టు జేయుచును॥బహువిధంబులనిట్లుభద్రగజములబట్టి। కుం
భస్థలంబులనుగూల నేయుచును॥ అశ్వసముదాయములనవనిబడగూల్చు
చును। బలురథంబులు నేలపాలు జేయుచును ॥ గంధవడియములగరికపి
సంఘములబట్టి। బలుమేనుపై బట్టినలిపి వేయుచును ॥ పెల్లుమీరుచుచా
లనోళ్ళుదెరచుచువచ్చి। కపివరానీకములగదసిభ్రమింగుచును ॥ ఇట్లుదను
జులు ఘోరయుద్ధంబుగావింప। వారిధాటికినిలువవశముగాదనిరి॥ అగచ
రభల్లూకఅసురమానవబలము। విరిగిపారిరిమొల్లవిధులభీతిలుచు। ఒక్క
డైననునిలువనోపంగజాలక। బలములన్నియుపటాపంచలై పారె ॥ విరిగి
పారినబలము తెరగంతయునుజూచి। ఘనుడుసుగ్రీవుండుగర్వంబుదెలిపి॥
పోకుపోకుండనుచువురికొల్పగనుతిరిగి। గదిసెరాక్షసబలముగగ్గోలుపడ
గ ॥ కదిసిచీకాకుగాకదురాక్షసావళుల। వెతలబెట్టిరివారివిధిచెప్పదర
మా॥ గదలబరిమార్చుచునుకరములనుబాడచుచును। తమకము చెము
సలములమనుముకొంచపుడు॥ గోళంబులనుద్రొక్కి పేళనము జేయుచు
ను। నఖములనుజీరుచునునలుకమీరుచును ॥ వాలములజిమ్ముచునువడి
మీరదన్నుచును। గుఱ్ఱంబులనుబట్టిగూల నేయుచును॥ రథికులబోలిసా
రథులబరిమార్చుచును। శరములనుద్రుంపుచునుచౌకళింపుచును॥ పదు
గురొక్కనిబట్టిపల్లార్చుచునుసింహ। నాదంబులనుజేసిమోదంబుతోను॥
కేరుచునుమీరుచునుజీరుచునుకరచుచును। గగనంబునకుకుప్పిగంతులే
యుచును॥ ఊకుమీరుచునిట్లుపిక్కచందంబులను। కపివరులుయుద్ధం
బుగదిసిజేసిరిగా॥ కపివరులు జేసినాఘనయుద్ధమార్గంబు। కన్నులనుబాడ
గాంచెకమలనాభుండు॥ హర్షించితనమదినిఆనందమునుబొందె। కపిబలం

లబడుచు॥ జేకిరిల్లుచుఁగొండ తెరవులనుపారుచును। కంపమునుబొందుచు
నుకటకటాయనుచు॥ లేచినలుదిక్కులఁజూచిగతిచెడిపోయి। పరుగులి
డుచునుకపులెల్లబలిసియూర్వ్యగము॥ ఇటుతిరుగుడనికపులుకొంతపిలిచినగా
ని॥ తిరిగిచూడకమహోత్వరితమార్గమున॥ గిటగిటమత్తంబుచాటచాట
ముహోరుగంగ। కటకటనుగుండెలుమలటలటలుబడుచు॥ దారిదప్పెగుచు
ములెడబాటునొందుచును। దీనతనుబొందుచును దెప్పిరిల్లుచును॥ అస్సురు
స్సురుయనుచునచ్చేటనచ్చేట। చలికిలబడుకొంచుజాలిబొందుచును॥
అదుగోవచ్చిరికపులునిదుగోదాకిరటంచు। కంపమునదానవులుకలువ
రింపుచును॥ అల్లదుగోజాంబవుడుపెల్లుగావచ్చెను। నేలసాగిలబడుచునె
రిభీతిగొనుచు॥ తమమీదరథములంతటదోలవచ్చిరని। పలువరింపుచు
దారిదొలగిపోవుచును॥ ఎందుబోయెదమింకనేదారిమాకనుచు। దిగ్గున
నుమూర్ఛిల్లి తెలసిచూచుచును॥ లేచుచునునలుదిశలుజూచి చింతింపు
చును। దుమమూడవచ్చిరనివెనుకజూచుచును॥

హతశేషులు శతకంఠునిదగ్గిరకు బోవుట.

కొలువులోవిముతుడై కూర్చున్నబలుపాప। చరితుడై యున్నట్టిశ
తకంఠుగనిరి॥ గనిపదంబులవ్రాలిక్రమ్మరబడిమ్రొక్కి। ఘోరుననుశోకము
నబొదలియేడ్చిరిగ॥ కపులరాకలుమళ్ళికదసిపీక్షింపుచును। పిలువదిమ్ము
లుబట్టిపలుక కొంతయును॥ తగసారెసారెకునుతమ్ముగావుమటంచు। దిశలు
వీక్షింపుచునుదిక్కునీవనుచు॥ పలువరింపుచునున్నభటగణంబులజూచి।
ఆశ్చర్యమానసుండగుచురాక్షసుడు॥ ఓయిదానవులారవగువంగనేటికి।
న్మల్లమువభయమందియుండనేమిటికి॥ నయముగానేగలుగభయముమీ
కేటికి॥ కొదువలేదికమీకుగూల్తుశత్రులను॥ బవరంబులోగలుగువివర
మంతయునాకు। నెరిగింపుడీరిపులబరిమార్తునిపుడు॥ అనుచుపలుమారు
తానపుడుబలుకగదనుజు। మాటపోలికతెరిగిమదిదెలసియపుడు॥ అతని

కభిముఖముగావలుదుదనుజులునిల్చి। రఖిలమంత్రులువినగనతనికిట్లనిరి॥
దనుజేంద్రమీశలవృగానుచుమేమందరము। ఖండదోర్దండతనుసాహస
మువెలయ॥ కోటలగ్గలుబట్టికొల్లలాడుచునున్న। బలుసేనపైఁగవసిఖండ
నంబుననుా పోరాడగాపారిపోయిరాకపిబలము। వరుసతోకపిరాజువార
లనుబిలచి॥ వెలయశౌర్యముదెలుపవెండియుబురికొనిరి। తిరిగిమ్మును
దాకితరుచరావళులు॥ వాలంబులనుజట్టివడిద్రిప్పివేయుచును। కరుచుచు
నుజరుచుచునుగాసిచేసిరిగ॥ కఠినశైలంబులనుగదుద్రిప్పివైచుచును।సిం
హధ్వనులుజేసిచెలగిదాటుచును ॥ ఉండగానంతలోదండధరునిఁబోలి।
రాఘవుడనువాడురౌద్రాత్ముడగుచు ॥ ఆగ్నేయబాణంబులన్నిసేసలగ
ప్పి। తెరిపిలేకుండంగధీరాత్ముడగుచు ॥ మొలగిమునబలమేమితొలగిపోవ
గలేక। తగశరాగ్నిలోగుందిదగ్ధమైపడిరి॥ మేలుకార్చిచ్చులోమిడుతలు
బడురీతి। నారామబాణాగ్నిసంతమడిసిరిగ ॥ స్తనితబాహుడుచచ్చెశా
ర్దూలముఖుడీల్గె। మడిసెరక్తాక్షుండుమహిపైనిగూలె॥ కుంజరాంగుడుఱ
చ్చెకూలెనగ్నిముఖుండు। పింగళాక్షునిపెంపుబలముఱచ్చెనుగ ॥ నీలకే
తుడుగూలెశూలుండుగడతేరె। కుటిలదంతుడుగూలెకటకటాయనుచు॥
నీల్గెకరాళుండుశూలహస్తుడుమ్రగ్గె। కాలుగర్వంబెల్లగడతేరిపోయె॥చి
త్రుండుకర్కశగాత్రుండుమొదలైన। బంటులెల్లనుపీన్గుపెంటలైపడిరి॥
ఏముకొందరమునీకెరుకజెప్పుటకొరకు। చావుకునుదప్పిమీజాడగంటిమి
గ॥ తలపనేటికినసురపిలయంబునమకూడె। నిట్టిదుర్వార్తలింకేమిజెప్ప
దుము॥ కావుకావుమమ్ముకనికరమురంజిల్ల। నీకుమించినదిక్కుమాకె
వరుగలరు॥ అనుచుశతకంఠరునివెనుకదూరినవారు। బెదురుచునలుదిశ
లువెదకిచూచుచును ॥ అసురుడంతటనట్టహాసంబుజేయుచును। నెయ్యి
దొరగినయగ్నినెరయుచందమున॥లోకంబులన్నియునులోగొనుచుహం
కృతిని। మ్రింగబూనినకాలమృత్యుపోలికను॥

శతకంఠుడు మంత్రులతో యోచించుట.

తనప్రధానులహితులదప్పకుండబిలచి । వింటిరాభటులిప్పుడువివ
రించుతెరగు॥ మర్కటులుదానవులుమారుకొనిపోరంగ । కనులజూడగ
లేకమనుజవల్లభుడు ॥ దానవధర్మముబొందిదానవులజంపెను । దానవత్వమువ
దలుటకుధర్మమార్గంబ॥ తనతోడబోరుటకుదనుజాలరుదెంచితె।బరిమా
ర్పగావచ్చుభండనంబునను ॥ అన్యాయముతోజొచ్చిఅసురులనుబరిమా
ర్చె। కాయరాదికవానిఖండించవలెను ॥ నడువుడీమీరంతతడవుసేయక
వేగ। భండనంబునకరగిప్రఖ్యాతిజూపి ॥ మర్కటావళినెల్లమదమణచిన
రిపుచ్చి। మనవిభీషణుబట్టిమడియంగజేసి॥ నరవరునితెరసహోదరులతో
డనుమాడి। అతనిపుత్రులబట్టిహతిమార్చివేసి ॥ వెనువెంటజానకినివేగ
దోడ్కొనివచ్చి। ఘనముమీరగనాకుకానుకివ్వండి ॥ మీవెంటనేవత్తు
మీకుభయమైయుంటె। శత్రుకోటులనెల్లసంహరించెదను॥ కదనమున
నావంటిఘనుడెవ్వడున్నాడు। అరయకండలజేతునసురేంద్రునైన॥ మర
ణమానెన్నమైవిడుదెంచెనానరుడు । కాలమృత్యువువానికట్టితెచ్చినది॥
చూడుడీయావేళసురవరులుభీతిల్ల। కదనముందునరాముమదమణంచెద
ను॥ అనిప్రతిజ్ఞలుబలుకనపుడుసరిదార్లంత। తమతమశౌర్యములుదెలు
పనిట్లనిరి॥ దనుజేంద్రమీశలవుగొనదలచితిమిగాని। మనుజవల్లభుడెంత
మాకుజూడగను॥ మృత్యుదేవతనైననత్తిపైజరచెదము। ఘోరానలం
బైనకోరిభ్రమింగెదము॥ మనుజులుమనుజులనువనచరులుగనచరులు।అ
ల్పమాత్రులకొక్కరితఘుడియపసియు ॥ వినుముదనుజేంద్రభండనవేదికే
శ్వరుడు। కోపమునమిడియగ్నికొనలుసాగించు ॥ ఎలమివిభీషణునియజ్ఞప
శువుజేసి పటుశరస్తంభమునభద్రముగనిలుపు ॥ అసిపత్రసమిధలపం
డుగోబడవేసి । క్రమముగబడబ్రవేల్చుకపిసైన్యములను ॥ రక్తంబునె
య్యాగారమణత నేర్పరచు। ధరపరాగముధూమమకరముగావింపు ॥ తన

యభార్యాసహోదరులతో రాముని । పూర్ణాహుతిగ వేల్చి భూసముద్ర
ముసు॥ నవభృతస్నానంబు నెలమితోడుత జేసి। అలర వేడ్కను సోమయా
జివై యుండు। యుద్ధంబనే క్రతువృద్ధంబుగా జేసి । ముజ్జగంబులకీర్తిము
దమొందవచ్చు॥ సమరయజ్ఞము నీవు జరిపితేనేగాని। ప్రఖ్యాతిలోకమున
బరగదెంతయును॥ అనిమంత్రులేర్పరుప ఘనుడు శతకంఠుండు । మెండు
కొని గర్వంబు మిన్నుముట్టగను॥ మనుజవల్లభునొక్క తృణలీల దృంతునని।
దుర్మార్గబుద్ధులను తులదూగుచుండె ॥ కాలంబు సమకూరిగడ తేరువా
రలకు। నంత్యకాలపుబుద్ధులమరియుండునుగ ॥ మంచిబుద్ధులు యేలమన
ములోపల బుట్టు। పాపఫలితంబై సప్రాణికోట్లకును॥ మదముమీరినయ
ట్టిమత్తేభమును బోలి। గర్వాంధకారంబు గప్పియుండెనుగ ॥ ఆదినారా
యణుండా రామచంద్రుడని। యించుకంతయు భయంబెరుగకుండెనుగ॥ స
మరయత్నము మహాసంతోషగరిమమని। మనమును పొంగుచును దనుజ
నాయకుడు॥ తనప్రధానులహితులదండనాథుల బిలచి। సమరప్రయత్న
ములు సమకట్టుమనియె॥ తనకోటగలయట్టిదనుజకోటులకెల్ల । సమరగ
మనంబు తా సెలవిచ్చిపలికె॥ సేనలెల్లను గదలజగము తల్లడమంద। వెల
యంగ రణభేరి వేయించెనపుడు॥

శతకంఠుడు రామునిపై యుద్ధమునకరుగుట.

పణవఢక్కాభేరి బహుతూర్యనాదములు। బరగె దిక్పాలకులు వె
రగుబొందగను॥ బ్రహ్మాండభాండములు పగిలిబీటలుబారె। ఘోరమహాప్ర
స్థానభేరి మ్రోతకును॥ సప్తసంద్రములొక్క సరణిగా ఘోషించె। నపుడు
లోకములెల్ల విపరీతముగను॥ గతిదప్పె సూర్యుండు గగనమంతయు వణకె।
కులగిరులెల్లను గూలి వరిగెనుగ॥ సమరసన్నాహుడై శతకంఠుడా వేళ। కా
లమృత్యువు రీతి గండుమీరుచును॥ తళతళ నవరత్న తళుకులుప్పతిలంగ। శి
రములను ధరియించె శతకిరీటములు॥ మణిమండలప్రభలు మకరకుండనము

లు। ఘనుడుతనయిన్నూరుకర్ణములదాల్చె॥ కమనీయకరమైనకనకమణి
హారములు। కంఠమునధరియించెకళలుశోభిల్ల॥ దివ్యరథమప్వేళతేజరిల
గొనితెచ్చి। ముదమొప్పసూతుండుమ్రోలనిల్చెనుగ॥ సరగఁగుబ్బునవె
డలిసంతోషముప్పొంగ। ధీరతనుశతకంఠుదివ్యరథమెక్కె॥ దనుజాలోక
వెయికోట్లుదట్టముగతనుగొల్వ। రథమెక్కివెలుగొందెరాక్షసేశ్వరుడు॥
ఆదినారాయణుండారాఘవుండనుచు। చెలువుగామహాలక్ష్మిజానకీయను
చు॥ సురలువానరులంచుమరణంబునిజమంచు। తల్లిమాటలుమదినిదల
పడాయెనుగ॥ వైకుంఠమునకేగువడువుననురథమెక్కి। కాలమృత్యువు
రీతిగర్జిల్లుకొనుచు॥ దివ్యరథమునమిగులతేజరిలుచుండంగ। వింజామరలు
చాలవిసరుచుండిరిగ॥ నెలమితోరాక్షసులుమలయానిలముచల్ల। ధవళా
తపత్రములుతగకోట్లువెలయ॥ పణవఢక్కాభేరి బహుమృదంగంబులు
ను। శంఖనాదంబులునుచెలగిమ్రోయగను॥ ఏదిక్కుజూచినాయేడుసూ
రామడ। కడునిశాటులుదర్లెపుడమీనినట్లు॥ గదలుచేబూనుకొనిగజబృం
దములనెక్కి। పదుగురునుమంత్రికోవిదులుదర్లిరిగ॥ తొమరొప్పనేనూరు
కోట్లదనుజావళులు। వొక్కరొక్కనివెంటనొప్పదర్లిరిగ॥ పదిలక్షపదికో
ట్లుభద్రగజములుదర్లె। మోటకంబులుదర్లెకోట్లకొలదిగను॥ పవనవేగ
ముకన్నజవమైనఅశ్వములు। తొమరొప్పశతలక్షకోట్లుదర్లెనుగ॥ పురవీధి
వీధులనుతెరిపిలేకుండంగ। బలురాక్షసులబలమువెలయదర్లిరిగ॥ బలము
లువడినడువనిలపరాగంబెగసి। రవిమండలముగానరాకుండయుండె॥
పలుమారుదూతలనువలదంచుపంపంగ। తల్లిమాటలువినకదైత్యేంద్రు
దర్లె॥ భుజముపైశూలంబుబూనుకొనిరాక్షసుడు। వెడలెముల్లోకములు
గడగడనువణక॥

శతకంఠునికి దుశ్శకునములు గనఁబడుట.

ఆవేళనధికగృధ్రావళులుపరువిచ్చి। అసురవల్లభుమీదనాడదొ

ణగెనుగ॥ అరయనెత్తురువానగురిసెసేనలమీఁద । పిడుగులుబడజొచ్చె
బెడిదంబుగాను॥ వరదులుదలత్త్రివాపోవగాఁదొణఁగె । వెలయగొడుగు
లునేలవిరిగికూలెనుగ॥ ఏపుగాఁపెనుగాలియెదురుగాజనుదెంచె । మేలై
నతురగములమేతలుడిగెనుగ॥ చెలఁగియడ్డంబుగాచెవులపోతొకటొచ్చె।
అతివిలాపమునొందెనాకాశవాణి ॥ మోదహీనుండగుచు రోదనముసే
యుచును । అంధుఁడొక్కఁడువచ్చియడ్డమైనిలచె ॥ మఱియుముందరను
క్కఁమలినవస్త్రముతోఁడ। విధవయేఁచ్చెనుపూర్వవిధిదలంచుచును ॥ అ
వశకునములుయిట్లుఅడ్డంబుజనుదేగ । కఠినదైత్యుఁడువాటిగణుతింపడా
యె॥ కాలమాసన్నంబుగలిగితనకుండగా। నేలనవశకునంబులెంచుదను
జుండు॥ గర్వాంధకారంబుగప్పికోపోగ్రుడై । శమనదేవునిరీతిశతకంఠుడొ
ప్పె ॥ ప్రళయభైరవమూర్తిప్రతిబింబమైమహో । అప్పులొదవుచుదర్శిన
సురనాయకుడు॥ కపికులాటవిగాల్పగావచ్చునవనలమో। మీరిజగములు
మ్రింగుమృత్యుదేవతయో॥ అనియేరుపాటేమిగానజాలకుండంగ । కపుల
దరిదరిజేరికఠినరాక్షసుడు। దానవులుపెల్లార్పదనుజేయుడుగ్రుడై। కపుల
మార్కొనెసమరరిపులుభీతిలగ ॥ మిన్నుముట్టినదనుజుకన్నులను బాధ
గాంచి। కడుభయాతురులైరికపిబలంబంత ॥ గర్వమెల్లనుదూలిగంభీర
ములుడస్సి। గగ్గోలుబెట్టుచునుకపులుభీతిలిరి॥ మానములుచెడనాడిమది
నిమేరలుదప్పి। పారజొచ్చిరిరాముబలమెల్లగదిలి ॥ రూపములుచెడివిక
లరూపములుగైకొనుచు। నిలువకనుకొందరునునేలబ్రాకిరిగ ॥ పారిగిరి
గుహలందుదూరినిల్వగలేక। నచటవీడ్కొనిగుండెలవసికొందరును॥రా
మచంద్రుడుమనలరక్షించుకర్తయని। కొందరరిగిరిరాముగోరిశరణను
చు॥ దానవులబాధగాంచిదండములుబెట్టుచును । కొందరసురులవినుతి
గోరిజేసిరిగ॥ గగ్గోలుపెట్టుచునుకపిసేనయావత్తు। నెల్లదిక్కులకరుగనిన
సుతుడుజూచె॥

సుగ్రీవుడు కపులకు ధైర్యము చెప్పుట.

వానరావళులార మానంబువిడనాడి । పారదగునామీకు బలవిహీనమున ॥ మనకసాధ్యంబైన దనుజునిబరిమార్ప । నాలాయమైయుండె నార్తరక్షణుడు ॥ రక్షించుకర్త శ్రీరామచంద్రుడుగలుగ । తరుచరవరులార వెరపేమిమీకు ॥ వెరపుగల్గినవారునరకమునిమరుగునను । జేరియుండగవచ్చుచింతింపదగున ॥ పౌరుషవంతులై బలవిక్రమముజూపి । అసురుతోఁబోరాడుటదికీర్తిమనకు ॥ పోరాడగాలేక పారిగిరిగుహలందు । దూరియుండినమనకుదోషంబువచ్చు ॥ దనుజుతోఁబోరాడతరముగాదను వేళ । కలదుపోరాడుటకుకమలనాభుండు ॥ అడుగమనపాలిటియార్తరక్షామణీజెగదేకవీరుండుజానకీవరుడు ॥ శరణాగతత్రాణబిరుదుగైకొనియుండె । దానవసంహారుడుధరణిపాలకుడు ॥ కాకుత్స్థకులవరుడుఘనపుణ్యచరితుండు । దీనరక్షామణీదేవదేవుండు ॥ తృణలీలదానవునిదునుమాడు వేళ । గోరిదనుజునిచావుచూడండిమీరు ॥ దాపుప్రాపునుతల్లితండ్రియైమనకెల్ల । రక్షించుకర్త శ్రీరాముడుండంగ ॥ భయముమీకేమినిర్భయులగుచుమీరంత । రండిరండిటకుశ్రీరామసన్నిధికి ॥ అని వేగమరలించెనాసైన్యములనెల్ల । మరలికపులంతధీమంతులై యపుడు ॥ గిరివరవృక్షజమ్ములఁ జేతులను బట్టి । పెల్లుగానార్చుచునుభీకరాకృతిని ॥ శ్రీరాములకుమ్రొక్కి శతకంఠుదునుమాడి । మరలవత్తుముశరవుమాకివ్వమనిరి ॥ చిరునవ్వు వెలయంగ శ్రీరామచంద్రుండు । అంతవారలుమీర కాదురోయనెను ॥ ఉత్సాహమునమీరలిచ్చోటనుండుడని । వచ్చిశతకంధరునివైఖరులుగనెను ॥ తననూరుచేతులనుధనవులనుధరియించి । ఘోరశరములుబూనికోదవచేతులను ॥ భుజములపై శూలంబుబూనుకొనిధీరుడై । నింగిముట్టగపొడవునిలచిమాచుచును ॥ నూరుమొగములపై నిభోరునయనలములు । వెడలుకాలాగ్నివలెవికృతరూపమున ॥ వచ్చురాక్షసవీరునచ్చెరువునుగాంచి ।

భయముకోపమునాత్మబరిథవిల్లెనుగ॥ వేమారురాక్షసునివికృతరూపము జూచి। ఆశ్చర్యమానసుండై రామవిభుడు॥ విభ్రాంతచిత్తుడై విభీషణుని బిలిచి। ఈమహాశూరుండుయెవ్వడో చెప్పుము॥

రాముడు విభీషణునివలన శతకంఠు నెరుగుట.

ఖండకృతాంతుడో ఖండికానాధుడో। కాలమృత్యువో శాకకదు భూతచయమో॥ ఎవ్వడో వీడుమాకెరుగంగ జెప్పుమా। వీనిరూపముజూడవింతమైనోచు॥ వీనిబాహాశక్తివీనిశౌర్యముజూడ। వీనితోసరిజోదువీరుండులేడు॥ వీనిపేరేమిటో వివరించిచెప్పుమా। పరమాప్తుడవుప్రాణబంధుడవునీవు॥ అనిరాఘవేశ్వరుడుతనతోడబలుకంగ। కరయుగంబులుమోడ్చిఘనుడిట్లులనియె॥ దేవదేవమహానుభావరఘునాయకా। ఆదినారాయణాయవతారపురుష॥ వీడుశతకంఠుండువిక్రతాకారుండు। బహుమాయవర్తనుడుపరమద్రోహుండు॥ ఇతనిచేమనబలములెల్లనుమృతిబొందు। చలగిరణమునబోరశక్యంబుగాదు॥ వీనిరక్తపుచుక్క వెలసినేలముబడిన। వీనివలెబుట్టెదరువీరులొకనూరు॥ వారంతవీనివలెపోరాడుచుండెదరు। వనజభవుడిచ్చినవరమహాత్మ్యమున॥ వీనితోబోరాడివీనిధాటికెనిల్వ। వనచరులకెవ్వరికివశముగాదనెను॥ ఇలజనులకందరికివెతడజేయుండయ్య। తరముగాదెవ్వరికిదనుజుతోబోర॥ నెట్లుజయమొందునోయేమికధజరుగునో। తోచదేమియునాకుతోయజేక్షణుడ॥ వీనిమించినవారువీనిసరదార్లంత। మంత్రతంత్రజ్ఞులుమాయవాదులును॥ ఈరాక్షసునిగూల్పనీవాకాలెవ్వరును। భరియింపగాలేరుపద్మలోచనుడ॥ ఇకజాగుసేయంగనేలవిల్లందుకొని। ఆగ్నేయబాణంబులందు శ్రీరామ॥ నేలరక్తకణంబురాలకుండగజేయు। మాయశతకంధరుటుమహినిబుట్టరుగ॥ దైత్యేంద్రుమంత్రులకుతగినట్టిశూరులను। మనవారినేర్పరచుమాజుపేశ్వరుడ॥ అనిరాముతోజెప్పిఆంజనేయునిజూచి। అంజనీనందనసాలసమానశౌర్య॥ సమ

యమిదిగో గెలువుసమకూడజేయవలె। నరయమాకందరికినాత్మబంధుడవు॥ దానవుడునామీదరగకోపమునుబూంది। విగ్రహింపుచునుండునాగ్రహంబునను॥ ఆగ్రహంబునదనుజుడరుదెంచువేళను। కాపాడవలెనన్నుకరుణతోనీవు॥ పవననందనుడనాధారమేనీదనుచు। తనసేనతోదానుదట్టమునసుండె॥ రాముపార్శ్వమునరంజిలుచుహనుమంతు। వాలంబుద్రిప్పుచునువడిమీరియుండె॥ భరతుడునులక్ష్మణుడు మరియుశత్రుఘ్నుడును। కుశలవులువిజయుడునుగూడియుండిరిగ॥ సుగ్రీవాంగదముఖ్యకపులెల్లనుమిన్ను। పగులనార్చుచురాముబలసియుండిరిగ॥ శ్రీరామచంద్రుండుచేవిల్లుబట్టుకొని। వారికాంక్ష్యలెల్లభోరుకొల్పుచును॥ ఉదుటుగాబాణములుపొదిలోనబరవుచును। పెక్కువిధములవిజృంభించుచుండెనుగ॥ నూతమొగములయందుభోరుననుయనలములు। మంటలెగయగచాలకంటకంబునను॥ ఘనుడుశతకంఠుండుతనబలంబులజూచి। శలవిచ్చెయుద్ధంబునలుపబొమ్మనుచు॥

వానరులు దానవులు పోరుట.

కాలజీమూతంబుబోలిరాక్షసబలము। చెలగుచునుశ్రీరాముసేనపైగవిసె॥ శరచక్రములుబూనితరుచరానీకములు। మారుకొనిపోరాడెవీరరాక్షసులు॥ ధరపరాగంబెగయనురువడిగదాటుచును। కపిసేనపైగవిసెఘనులురాక్షసులు॥ కార్చిచ్చువంటిబెగ్గలమైనరూపములు। గనుపట్టకపులపైగదసెరాక్షసులు॥ ఏదివానరబలముయేదిమానవబలము। అనుచుబలములగవిసిరపుడురాక్షసులు॥ కులశైలములరీతికుంజరేంద్రంబులను। డీకొల్పివానరాధిపులగదసిరిగ॥ భూమితల్లడమొందభూరజంబెగయంగ। కోటులర్బుదములుదీటుకొల్పిరిగ॥ అవనితల్లడమందనర్బుదంబులుకొర్ది। రథములుద్ధతిదోలెరాక్షసావళులు॥ కడలేనిబాణములుయెడతెరిపిలేకుండ। బలములన్నియుగప్పిబలులురాక్షసులు॥ సింహనాదంబులు

నుచెలగివిన్నంటంగ। నార్పులొదవుచుపోరిరసురవల్లభులు॥గిరివృక్షము
లేబట్టితరుచరావళు లెల్ల। నెదురుకొనిరాక్షసులగదసిరుద్దతిని॥ రారోయి
కపులారరండివేగంబనుచు। పశ్చిమసముద్రంబుపగిదిగవసిరిగ॥ కడుశై
లములబట్టికందుకంబులరీతి। వీరరాక్షసులపై విసరెకపిబలము॥ ధీమంతు
లై కపులుయేమరకవృక్షములు। దనుజకోటులమీదతరిమివిసరిరిగ॥ పె
క్కునేర్పులమీదనక్కజంబుగపోరి। రుక్కుమీరుచునిట్లునక్కపీశ్వరు
లు॥ తన్నుచునుజీరుచునుతగుముష్టిబొడుచుచును। కరచుచునుపలుగతు
లగాసిజేయుచును॥ వాలమునజుట్టుచునువడినిబడద్రోయుచును। నేలబె
ట్టేద్చుచునుసింగికెగయుచును॥ ఈరీతికపిబలముపోరాడుచుండంగ। బ
లుకోపులై దైత్యభటులంతలోన॥పరిఘుపట్టిసచక్రకరవాలతోమరముస
లాయుధములెల్లవిసరిరుద్ధతిని॥ మరియుమరియును పెక్కుశరములుద్ధతి
బూని। కపిబృందములగప్పినపుడురాక్షసులు॥ అతితీవ్రశరములుద్ధతిని
మరిమరికొన్ని। వేలులక్షలకొలదివేసెరాక్షసులు॥ దనుజశరములుగాడి
తరుచరబలమెల్ల। బలుగతులమూర్ఛిల్లి పరవశంబైరి॥ శరములరుదుగ
నాటిపరవశంబునుబొంది। బడిరిమర్కటబలముబహువిధంబులను॥ వడ
గళ్లవరషంబుపుడమిగురిసినలాగు। రాక్షసులపైగురిసెరాళ్లవర్షంబు॥ నే
లైనశైలములుకోటులర్బుదములును। ఒక్కపెట్టునవిసరిరుజ్వాలంబుగ
ను॥ నగముచేతులబట్టిగగనవీధికినెగసి। గురిజూచిరాక్షసులగూలనేసిరి
గ॥ కోలాహలముమీరికప్పించిదాటుచును। పిడుగుపాటునముష్టిబొడచి
కూల్చిరిగ॥ రథముపై కెగసిసారథిరథులబరిమార్చి। అశ్వసఘుదాయ
ములనవనిగూల్చిరిగ॥ మదగజముతోనొక్కమదగజముగూల్చుచును।
గుర్రముతొగుర్రమునుగూలనేసిరిగ॥ తరువుచేబట్టుకొనిగిరగిరనుద్రిప్పు
చును। కాల్బలంబులనేలగలియగొట్టిరిగ॥ రథముతోనొకరథముకొట్టుబ
డగనుజేసి। దనుజుబట్టుకునొక్కదనుజుగూల్చిరిగ॥ పడుగురొక్కొక్క

దునిపట్టిబడగూల్చుచును। కరచుచునుగొందరినిగాసిబెట్టిరిగ॥ ఎడపకను
వాలములుకడుకాళ్ళపైజుట్టి। పడద్రోచిగుండెపైబాదచికూల్చిరిగ ॥ న
డుముపై వాలంబువడిమీరగాజుట్టి । ఆకసంబునకెగయులవుడువిసిరేసి॥
భళిభళీయనివచ్చిపట్టిముష్టినిబాదచి। పడద్రోచినేలపైబట్టియీడ్వురుగ॥
పిడుగుపాటునవచ్చిబెడిదముగబాదుచుచును । తన్నుచునుజీరుచునుధర
ణిగలుపుచును॥ కుంభికుంభంబులనుకూలంగదన్నుచును। కోట్లగజముల
నేలగూల్చివేసిరిగ॥ ముష్టిఘాతంబులకుమొగిసిజెగ్గుర్రములు। గుండెలవ
యుచునేలగూలెగోట్లుగను॥ కోరిరథములపైకికుప్పించిదాటితే। గుండ
య్యెరథములుగూలెసారథులు॥ పుడమిపరాగంబువడిమీరగానెగసి। క
డువడినియాకాశగంగలోగలిసె॥ కూలెరాక్షసపౌంజుకోటానకోటులుగ
తెట్టతెట్టలుగాను తెరిపిలేకుండ ॥ తునియలైయమ్ములునుతునకలై చరణ
ములు। పరియలైబాహువులుధరణిపైబడియె॥ నడుములునుమోకాళ్లు
తొడలుఖండితమగుచు। బడిరిదానవబలముబహువిధంబులను ॥ ఇట్లుద
నుజావళులుయిలపైనిగూలంగ। శేషించియున్నట్టిసేననాయకులు॥ బలు
గర్వములమీరిపంతములుబలుకుచును । కపిబలంబులపైనిగవిసిరుగ్రత
ను॥ చేటుపాటుగబట్టిచెలరేగిబాణములు। కపిబృందములగప్పిరపుడురా
క్షసులు॥ పదులునూరులువేలుబహులక్షబహుకోట్లు। బలుశరంబులుగ
ప్పెబలముకంతటికి॥ శరములురువడిదాకిశిరములునుతెగిరాలి। తొడవిరి
గితరుచుగాబడిరిమర్కటులు॥ అధికముగపటుశరములంకింపవడినేసి। క
పులమిక్కిలిగూల్చిరపుడురాక్షసులు ॥ మదగజేంద్రంబులనుమార్కొను
చుడీకొల్పి। ద్రొక్కించిమర్కటులమొక్కణంచిరిగ॥ అడిదములుచేబూ
నిఅశ్వములనదలించి। కడువడినిమర్కటులకదిసిదునిమిరిగ ॥ శిరముతెగి
రాలంగసరికిభూమికినాటు। సరకద్రోణగిరిఖండతరముమీరుచును॥ వెల
యుతొలకరిమెరుపువలెతురగములుద్రిప్పి। కపివరులదునుమాడిరపుడురా

క్షసులు॥ ఝట్టిమల్లులు రాగ మట్టిమల్లాడుచును। తలలు తెగ నేయుచును బ
లిమిజూపుచును॥ చేటుపాటుగ నిట్లు చెలరేగి వానర। బలములను దునుమా
డె బలులు రాక్షసులు॥ పీనుగ పెంటలై వానర బలమెల్ల । వేలు లక్షలు కో
ట్లు కూలెన వ్వేళ॥ నిలువెల్ల బాణములు నిండి తెప్పిరి లేక। సీల్గిరందరు కపులు
నిలిచియున్నట్లు॥ కూలు కపులను గాంచి కోదు వేమి లేదనుచు। వీరసాహస
వృత్తి వెలసి వానరులు॥ తమ మనంబుల చాల ధైర్యములు దెచ్చుకొని। వన
చర బలమెల్ల వక్క ముఖమునను ॥ పంతమున రాక్షస బలము మీదను గవి
సి। రేమి చెప్పుదు వారి తామసము లెల్ల॥ కరచుచును నఖములను కండలుగ
జీరుచును। కడు వడిని బొడచుచును కాళ్ళ దన్నుచును ॥ ధట్టించి మోకాళ్ళ
దన్నుచును కరచుచును। పిడికిళ్ల బొడుచుచును పుడమి గూల్చుచును॥ మర
చి పాటున వచ్చి మరియు కల బట్టుచును। పడద్రోచి పొట్టలు బగుల దన్నుచు
ను॥ పటువాలముల జుట్టి పడద్రోచి త్రొక్కుచును। గిరులు పడవైచుచును
నురుము జేయుచును॥ చరణాగ్ర నఖములను మరిమరియు జీరుచును । పలు
విధంబుల బట్టి భంగపరచుచును॥ వెనుక మూరుగ వచ్చి వీపుపై దన్నుచును।
పడిన దనుజుని గుండె పగుల మోదుచును ॥ కడు శైలముల దెచ్చి నడు నెత్తి
నైచుచును। తల ప్రక్కలై పోవ ధరణి గూల్చుచును ॥ పలువిధంబుల నిట్లు
చలరేగి వానరులు। దనుజు చేతులు బట్టి ధరణి గూల్చిరిగ॥ ఏనుగ తుండము
లు మెగసి చేబట్టుకొని। గిరగిర ద్రిప్పుచును ధరణి గొట్టిరిగ॥ కులగిరులగ
తి నేలగూలినడి యేనుగులు। వేలు లక్షల కోట్లు విద్ధూరముగను ॥ కొండలు
పొడవుగా కోటానకోటులు। అశ్వ సముదాయంబుల వని గూల్చిరిగ॥ బలు
వు మీరిన మహా పర్వతంబులు వైచి। బలు రథంబులు నేలపాలు జేసిరిగ॥ దాం
తులుగ గిరుల చేబంతులుగ బట్టుకొని। కపిబలం బంతయును గదిసి రుద్ధతిని॥
ఒక్క తీగున విసరి రుజ్వలాకృతి మీరి। దనుజ బలములు నేల దగ్గమై కూల॥ వ
డగళ్ల వరషంబు పుడమి గురిసినలాగు । గురిసి రసురుల మీద గిరుల వరషం

ఘం॥ గిరివర్షమునజిక్కిసురవైరిబలమెల్ల । గుండెపింపై నేలగూలిరవ్వేళ॥
అవనినిండగగూలెనశ్వసముదాయములు॥మడిసెకోట్లకొలందిమడిసెరా
క్షసులు॥ కోటానకోట్లుగాగూలెరాక్షసబలము। పీనుగపెంటలై కానబ
డుచుండె॥ కోట్లకొలదిగవచ్చిగూడిపోరినపొంజు। లెక్కదానవులుండిర
క్కజంబుగను॥ ఎల్లధైర్యములాడిపెల్లార్చుబలమెల్ల। మర్కటవరులచే
మడిసిపోయిరిగ॥ పలుమాంసరాసులుపర్వతంబులపొడవు । కుప్పలై పడి
యుండెకోట్లకొలదిగను॥ పోగులునుమొమ్ములునుపోగులై పడియుండు। తె
గినపుణికెలునేలనగణితంబయ్యె॥ పెదపెద్దమొనలెల్లపీనుంగుపెంటలై।ర
క్తమాంసముల్రొంపిరణభూమియయ్యె॥ చాలనెత్తురుయేర్లునేలబారుచు
నుండె। మిన్నంటిపొంగుచునుమిక్కటంబుగను॥ రక్తపుఏటిలోరట్టాడు
కొన్నిభూత। భేతాళములునిండవేటాడుచుండె॥ ఈపాటిమాంసంబుసెన్న
డెరుగమటంచు। చెలరేగియాడుపిశాచసంఘములు॥ పాటించితాటించి
మేటిమైయుందందు। తగఢాకినీగణముతాండవంబాడు॥ ఢాకినీసంఘము
లుడాసిమెదడుభుజించి। యీగలింపుచునుండెఢాకినీగణము॥ శాకినీగణ
ములసుధీకొనుచునెత్తురులు। వాలలాడుగ్రభేతాళరవములును॥ గలిసి
పురివిప్పుచునుకేకలాడుచునుండ। కేగికాకులనుగమకించుగద్దలును॥ గ
లిగికావిరిదిశలుగప్పిపగలునురేయి। గానరాకుండంధకారంబుగప్పె॥ అ
భ్రితలముననిల్చిఅమరాదిదేవతులు । కపులశూరత్వములుగనిసంతసిలి
రి॥ కపులశూరత్వములుగాంచిసంతసమంది । నాట్యంబులొనరించెహార
దావాని॥ కడుపునిండినపోరుగలిగెనిన్నాళ్లకని । గెరుగెరునతెంచెఘ
నుడునారదుడు॥ బ్రహ్మదేవుండప్పుడుప్రళయకాలంబనుచు । కాలంబులె
క్కింపగాద్రోణంగెనుగ॥ ఘనసముద్రమురీతికడువింతరంజిల్ల। గాఢమైర
ణభూమిగానబడుచుండె॥ రక్తోదకముభూతరాగంబునిడిఘోష।వెలయు
తురంగముల్ వింజామరములు ॥ శరములురగంబులుచక్రములుకూర్మ

ములు। వెలయుచీనుంగులువీరమకరములు॥ మీనములుఛత్రములుమెర
యుఘనరత్నములు। బడబాగ్నిచందమునభాసిల్లియుండె॥ ఆరీతిరణభూ
మిలంభోధిచందమున। జాలువారుచుండంగగనిదైత్యవరుడు॥ సకలదా
నవబలముసరిపుచ్చెకపిబలము। ఘనసముద్రమునబోలికానంగబడెను॥ స
రదార్లమాత్రమునసముఖస్థులై యుండి। బ్రతుకుటకుయోగంబుపట్టియుం
డెనుగ॥ పరదార్లలనేముందుపమరముకుబంపితె। కపిబృందములనేలగ
లిపివత్తురుగ॥ పొరపాటువచ్చెముందరసేనలంపుటయు। దైవయోగంబె
వరుతప్పింపలేరు॥ ఇపుడుమించినదేమికపులజంపింతునని। కడురౌద్రము
నుబొందిఘనుడుశతముఖుడు॥ దీర్ఘజిహ్వునిబిలిచిధీరుడానీవేగి। కపివరా
నీకములకడతేర్చిరమ్ము॥ ఆమీదరాఘవునిహతమార్చిరమ్మనుచు। శలవి
వ్వరాక్షసునిశలవుగైకొనుచు॥

భరతుడు దీర్ఘజింహ్వుని జంపుట.

దీర్ఘజిహ్వుండరిగెదిశలుకంపమునొంద। పైకినాలుకచాచిపరు
వడినివచ్చి॥ కాలరుద్రునిభగిదికపిసేనపైగవిసె। ఏమిచెప్పుదువానితామ
సంబెల్ల॥ కపిబృందములపైనిగవిసిపోరుచునున్న। కడురాక్షసునిజూచిక
మలనాభుండు॥ అటుబోకబోకురాఅసురాధమాయనుచు। తనవిల్లుచే
బట్టివనజగర్భుండు॥ ధనువుచేబట్టుకొనిదానవులుభీతిల్ల। గుణమెక్కు
గావించికోదండపాణి॥ గుణరవధ్వనులచేగూలెకులశైలములు। భూమి
గడగడవడకెభూరజంబెగసె॥ దివ్యబాణములందిధీరుడై శ్రీరాము। బర
పెరాక్షసునిపై తెరపిలేకుండ॥ బాణములురాక్షసునిమేనుపైగాడంగ। ర
ఘురాముఎదురుగారథమునడిపించె॥ అంతలోపలభరతుడడ్డంబుగావ
చ్చి। నిలచిదనుజునిగాంచిబలికెతానపుడు॥ ఓరిరాక్షసవీరఉగ్రరణమున
నీవు। నిలచినాతోపోరునీపొంకమణతు॥ బాణాగ్నిచేనిన్నుబరిమార్చియ
మపురికి। నిజముగాబంపింతునిన్నుయీవేళ॥ అనినవినిరాక్షసుడుకనులని

ప్పులురాల। పళ్లుపటపటగొరికిబలికెభరతునితో॥ ఏరమనుజాధమాయె
దురుదెలియకనీవు। నాకడ్డమైవచ్చినావుయీవేళ॥ నినుబట్టివధియింతుని
జముగానీవేళ। చూడునాభుజబలిమిచూపెదనుయిపుడు॥ నాతోటిసరి
బోరనాకేశుశక్యమా। కదసికండలుజేతుమెదలకుండగను॥ నిన్నుబరిమా
ర్చెదనునీయన్నరాఘవుడు। వచ్చినాబడగూల్తునొక్కబాణమున॥ ఘను
విభీషణుడువచ్చినవానిజంపెదను। తడయకుండగనొక్కగడియలోపల
ను॥ శౌర్యమునలక్ష్మణుడుజనుదెంచినాగాని। కూలనేయుదునొక్కకోల
తోవాని॥ మఱియెవరువచ్చినాబరిమార్తునవలీల। నజుడువచ్చినగానిహ
తముజేసెదను॥ అనినభరతుడునవ్విఆసురుడాప్రల్లదము। లేలబల్కెద
వునీకేమిలాభంబు॥ ఘనశరంబులనిన్నుగడతేర్తునిటుచూడు।మనిదైత్య
పైవైచెఘనశరంబొకటి॥ భరతుడేసినదివ్యబాణంబుఖండించి। తిరిగిబా
ణమువేసెసురవైరిబంటు॥ అదిశూలగానేసెనారాముసోదరుడు। సింహ
నాదముజేసిగంహారంబుగను॥ ఘనశరంబొకటందికొనుకోరాయంచు।త
గరాక్షసునిజిహ్వతెగవ్రేసెనపుడు॥ తనజిహ్వనష్టమైపెనుగొన్నకోపము
న। ప్రళయాగ్నిగతిమండిబలుడురాక్షసుడు॥ రౌద్రాస్త్రమొకటేసిరా
ముతమ్మునిమీద। కంఠీరవధ్వనులుగదురనార్చుచును॥ ఆబాణమవలీల
హతముగాదునుమాడి। అన్నరాముడుమెచ్చహస్తములుదనిమె॥ వాన
రుల్పెల్లార్వవక్కనిముషములోన। నసురునాలుకకరములవనిబడగూ
ల్చె॥ కరములునుతనజిహ్వకడతేరిపోయెనని। సిగ్గుపడకేమియనుచెనటి
రక్కసుడు॥ భరతుబ్రమింగెదనంచుబలుకోపుడైరాగ।నంతలోహనుమం
తుడడ్డమైవచ్చి। సిగ్గుమాలినదైత్యభీనిల్వుమనిపల్కి। వానికంఠముద్రుం
చెవూనిఖడ్గమున॥ అట్లుఖండనములోనవనిపైబడిదీర్ఘ। జిహ్వుండుకడతే

శత్రుఘ్నుడు శిఖిముఖుని జంపుట.

రశిఖిముఖుండప్పుడు। విలయకాలమునాటివీరభద్రునిరీతి। గవిసెభరతు

నిమీఁదఘనుఁడుశిఖిముఖుఁడు॥ అన్నమీఁదనుగవిసినట్టిదనుజునిజూచి।శత్రు
భీకరుఁడైనశత్రుఘ్నుఁడపుడు॥ అర్ధచంద్రాస్త్రంబులవివింటసంధించి। వే
సెశిఖిముఖునిపైవీరహుంకృతిని ॥ అవియెల్లఖండించిఅతనిపైరాక్షసుఁడు।
తిరిగియైంద్రాస్త్రంబుదాడిగితావేసె॥ దానినడుమనుద్రుంపదైత్యుఁడం
తటిలోన। నురగబాణమువేసెసురలుభీతిలఁగ॥ గరుడబాణమువేసెభర
తునితమ్ముఁడు।యురగబాణముగూల్చెత్వరితమార్గమున॥ యురగబాణం
బిట్లుధరణిగూలుటజూచి। క్రోధాంతరంగుఁడైక్రూరరాక్షసుఁడు॥ పాశుప
దాస్త్రంబుభరతుతమ్మునిమీఁద। వేసెనుర్మదవృత్తినాశరంబపుడు॥ పా
గలుమంటలుమింటభుగులుకొనిశర మేగి। భరతుతమ్మునిదూసెసురలుభీతి
లఁగ॥ శరముమేనునుగాడిశత్రుఘ్నుఁడావేళ। సొమ్మసిలితాలేచిజూచికోప
మున॥ ధీరుఁడైవేగమునారాయణాస్త్రంబు। వింటసంధించిబలుమంట
లెగయఁగను॥ ఆర్చివడినేయంగఆదివ్యశరమపుడు। చెలగెమంటలుమింట
చెదిరియేగెనుగా॥ రిపులుమొఱ్ఱలువెట్టితపియింపుచుండంగ । భువనము
లువణికెనంభోనిధుల్ గలఁగ॥ శిఖిముఖుఁడువణఁకుచునుచెలఁగిమొఱ్ఱలువె
ట్టి। చిచ్చులోలుకుచువానిశిరముతెగటార్చె ॥ శిరముతెగిదానవుఁడుధర
ణిపైబడిగూలె। దనుజసంఘము తల్లడించిరిదె ॥ శిఖిముఖుండీరీతిజీవ
ములుయెడబాసె। సురలుపూవులవానగురిసిరవ్వేళ॥

లక్ష్మణుఁడు శూలహస్తుని జంపుట.

11061

శూలకంతుఁడువచ్చెశూలంబుచేబూని । విలయభైరవమూర్తివే
షంబుతోడ॥ గనిలక్ష్మణాస్వామిదనుజుకడ్డమునిలచి। రమ్మునాఁబోరి
రాక్షసాయనెను॥ కంటకంబులజూచికంటనిప్పులురాలఁ పటుదివ్యబాణ
ములుబరపెరాక్షసుఁడు॥ దనుజుఁడేసినబాణతతులఖండించి । తనబాణ
తతులేసెఘనుఁడులక్ష్మణుఁడు ॥ బలుఁడులక్ష్మణవీరుపటుబాణములుద్రుంచి।
అనలబాణములేసెనపుడురాక్షసుఁడు॥ అసురనాథుండేయుననలబాణము

తెల్ల। వారించెసౌమిత్రివారణాస్త్రమున ॥ కలహించిదానవుడుకన్నుతె
గ్రగజేసి। కూలుమనిపటుఘోరశూలంబువిసరె॥ దానవుడుశూలంబుత
ప్పకుండగవిసర । అనలములుగ్రక్కుచునుఆశూలమేగ ॥ భూమితల్లడ
మందిభువనములుకంపించె। అద్భుతంబునుబొందెనమరాదిసురలు॥ అంత
లోహనుమంతుడడ్డంబుగావచ్చి। జనుదెంచుశూలంబుతనకేలనందె॥ రెం
డుముక్కలుగానుఖండితంబులుజేసి । దూరంబునకువిసరివేసెనుగ॥
హనుమంతువీక్షించిఆలక్ష్మణస్వామి । ప్రాణబంధుడవనుచుప్రస్తుతించె
నుగ॥ మరియులక్ష్మణసామిమదిరోషమునుబొంది। కౌశికుండిచ్చినాఘన
శరముదీసి॥ తనచాపమునబూనిదనుజునిగూల్చుమని । కంఠీరవధ్వనుల్
గదలజేసెనుగ॥ అనలములుగ్రక్కుచునుఆదివ్యశరమేగి । దనుజువక్షస్థ
లముదాదూసిపోయె॥ వక్షస్థలముదూసివ్రాలినేలనుగూలె।స్థూలకంఠుం
డపుడుసురలుమోదింప॥ స్థూలకంఠుండిట్లునేలగూలుటజూచి। కనలుచు
నువచ్చెయోజనహస్తుడపుడు ॥ ఆమడామడపొడవుహస్తముల్విసరు
చును। ఏడిలక్ష్మణవీరుడేడేడియనుచు ॥ వచ్చిలక్ష్మణవీరునొడసిపొడబట్టు
కొని। కదలకుండగబట్టెఘనుడురాక్షసుడు ॥ కదలిమెదలకయుండకట్టుని
ల్పినరీతి। ఆలక్ష్మణువీరుబలశాలినపుడు ॥

శతకంఠునిమంత్రులు యుద్ధమునందుజచ్చుట.

రాహువుపట్టువిధానరాక్షసుడుబంధించె। అభ్రివాసులుభయంబం
దిచూడగను ॥ గనిచాలకోపమునఘనుడాకుశుండపుడు । వానిచేతులు
ద్రుంచెప్రాణికోపమున॥ హస్తములుతెగవ్రేయఅపుడుయాదనుజుండు।కు
శునిమ్రింగెదనంచుకోపమునవచ్చె ॥ తననోరుదెరచుకొని దానవుడుతా
రాగ। ఘోరశరములునూరుకుశుడుతాసైచి॥ ముంచిమరిమరిశరములెం
చివడినేయంగ। తూటులైమేనంతదునిసిరాక్షసుడు ॥ కదలమెదలగలేకక
న్నుదెరువగలేక। యోజనహస్తుండుయొరగెధరపైని ॥ ఇట్లుయోజనహ

స్తుడిలపై నిగూలంగ। గనిదుర్ముఖుండాశుకనలుచునువచ్చె॥ వచ్చిరా
ఘవసుతునినచ్చెరువనుగాంచి। పోకురాబాలుడాపోకురాయనుచు ॥ హ
గ్రుడై జనుదేరనంతలోపలలవుడు। దనుజుకడ్డమువచ్చిఘనశరము వేసె॥ల
వుడేయుబాణంబులవలీలగాదునిమి। మరియుదైత్యుడు ఘోరశరము వే
సెనుగ॥ దైత్యుశరములుద్రుంచిదనుజారినందనుడు। కాచుకొమ్మనివైచె
ఘనశరంబొకటి॥ శరము మేనునవాటిచాలరోషంబునను। బాలకునిపైప
ల్లుపటపటనుగొరికి॥ ఆగ్నేయబాణంబులవివింటసంధించి। వేసెహుంక్రుతి
తోడవేగరాక్షసుడు॥గనిరామపుత్రుండుకినుకతోడుతదీసి।వారుణాస్త్రం
చేసెధీరుడై యపుడు॥ ఆవారుణాస్త్రంబునాయనలబాణముల। పెల్లుగా
రాకుండచల్లార్చనపుడు ॥ ఆగ్నేయబాణంబులట్లుచల్లారెనని। చింతించి
యొకకొంతసేపుదానపుడు॥ ఘోరశరము వేయకూల్చితాలవుడపుడు। ఉ
గ్రశరమొకటందిఆగ్రహంబునను॥వింటసంధించిబలుమంటలెగయగవై
వ। ఆదివ్యశరమేగిఆదానవునకు ॥ కరయుగంబులుశిరముకడు వేగమున
ద్రుంచి। పదిలంబుగాలవునిపాదిజేరెనపుడు ॥ దుర్ముఖుండీరీతిదూలిప్రాణ
మువీడె। గనిమిగిలియున్నట్టిఘనులుసరదార్లు ॥ శూరతలుదీపింపశూర్ప
కర్ణుండును। పెల్లుమీరినయట్టిపింగళాక్షుడును ॥ త్రిముఖుండు రౌద్రంబు
తోడగజోదరుడు। కుశలవులజంపుటకుగూడివచ్చిరిగ॥ భుగభుగనుమంట
లును మొగములను చెదరంగ। నొక్కపెట్టునగదిసిరుగ్రులై యపుడు॥ జగ
ములన్నిటిమ్రింగజాలుమృత్యులరీతి। రామునందనులపై రాదొడంగిరిగ॥
అట్లువచ్చెవారినారామచంద్రుండు।గనియిట్లురారోయియనివారిబిలచి॥
నాతోటిపోరాడినని గెల్చిఆపైని। వారిపై మీరుజనవచ్చురండనుచు॥ అ
రయవారందరికినన్ని శరములుపూని। కాచుకొమ్మని వేసెకమలనాభుండు॥
పటుబాణములుసోకిప్రాణములుగడతేరి। దనుజులొక్కవిధానధరణిపై బ
డిరి॥ బలుమంత్రికోవిదులుపదుగురుగూలుటకు। మదిగొంతచింతించిమ

రిశతాననుడు॥ బలములుగూలుటకుపరితాపమొందుచును। మితిలేనికో
పంబుమతిదలంపుచును ॥ మధ్యాహ్నమున వెలయు మార్తాండుచండిమున। త్రిపురసంహారురీతిదేజరిల్లుచును॥ పదిపదులునోళ్ల తోపళ్లుపటగొరికి। తనమోములన్నిటిని పెనుమంటలెగయ ॥ సప్తసముద్రములొక్క సరణిగాఘూర్ణిల్లు। గతినిఘూర్ణిల్లుచునుకలువరింపుచును॥ జగములన్నిటినమయజేయంగజాలిన। చలపాదియైనకృశానుబోలుచును॥ కన్నులెర్రగజేసి కలహించితలలెత్తి। శ్రీరామసేనపై తేరిచూచెనుగ ॥ తేరిపారగజూచితీటణంచెదమీక। దిక్కేదితెన్నేదిదీనులకుయనుచు॥

శతకంఠుడు రాముని సైన్యముల దునుముట.

తలయూచిముమ్మారుతాటించిమీపాట్లు। చూచుకొండనితాను శూరతలువెలయ॥ కపిసేనపై తనదుకన్నులెర్రగ జేసి। తనయొక్క ప్రఖ్యాతిధరణిగంపింప॥ నూరుచాపములొక్క బాహునసంధించి। కొదువచేతులశరములుదుటుగాబూని ॥ కాలమృత్యువురీతికలుషలీలలుగ్రమ్మ । బలములన్నిటిపైసిబలుడుశతముఖుడు॥ ధరణియాకాశంబుతెరపిగనబడకుండ। బహుకోట్లబాణములుబరపెరాతుసుడు ॥ తెరిపితెన్నునుతేటగురుతుగనబడకుండ। కపివరానీకములగప్పెబాణములు॥ పరగనమ్ములపొదికిబాణములుచాపుట। వెలయబాణములందివిల్లందికొనుట॥ పరువడిని వ్రేయుయేర్పాటుగనబడకుండ। శరమువేసెనునిశాచరుడుధీరతను॥ పలుశరమువేయుయేర్పాటుయెవ్వరికైన। గణుతింపరాకుండదనుజుడేసెనుగ ॥ సకలబలములయందుసకిలదిక్కులయందు। బరపెశరములులోకభయదరాతుసుడు॥ అర్బుదంబులుకొలదినిర్బుదంబులుకొలది। ఖర్వంబులక్షోణికాండంబువేసె॥ వానిభుజలాఘవమువానిశరలాఘవము। పరికింపగానెంతవారుజాలరుగ॥ పొగలుమంటలుమింటభుగులుకొనిచెలగంగ । కడు ఘోరబాణములుగప్పెరాకసుడు ॥ సకలబలములయందుచెలరేగిబాణములు।

ఘోరదైత్యుడుచాలగ్రుమ్మరించెనుగ ॥ చండవిక్రముడంచుచెప్పినందరునెల్ల। శాఖాణముగజేసెదనుజవల్లభుడు॥ బలుడురాక్షసఘోరబాణాగ్నివేడిమికి। నెల్లబలములుచాలతల్లడించెనుగ ॥ మానంబువిడనాడిమందుకై నాగాని। శూరుడై యొకడైనపోరాడడాయె ॥ దనుజుశరములకెదురుగనుచూచుటేగాని। ధైర్యముననొకడైనతరమలేడాయె ॥ శైలచయమొకటైనచేబట్టివనచరుడు। దనుజాకెదురై నిలచిమొనకట్టడాయె ॥ నెదిరించినట్లుడెబ్బదిరెండువేల్వలు। జవముచెడినేలపై సాగిలంబడిరి॥ గొర్రెమందలరీతిఁగోటానకోటులు। నేలగూలిరియొక్క నిముషమాత్రమున॥ మేటికార్చిచ్చులోమిడుతలుబడురీతి। దనుజబాణాగ్నిలోదగ్ధమైపడిరి॥ బలుడుశతకంఠరునిబాణమహిమెట్టిదో । అఖిలబలములుమడసె నరగడియలోను॥ పేరుకై నాయొక్కవీరుండునిలకుండ। మనుజవనచరసేనమడిసిపోయెనుగ॥ తనచేతబలములుదగ్ధమైకూలెనని। వీరసాహసముచేవెలసెరాక్షసుడు॥ సుగ్రీవయంగదసుషేణుమొదలయిన। దండనాథులనెల్లతాజంపదలచి॥ ఇలగూలియున్నట్టిబలములన్నిటివిడచి। దండనాథులపైకితనరథమునడిపె॥ తనరథమునడిపించిదండనాథులబట్టి । దునుమాడగాజొచ్చెదుష్టరాక్షసుడు॥ పటుతీవ్రబాణములుపదిపదులుతానేసి। అంగదునిబరిమార్చెనసురవల్లభుడు॥ ఏనూరుబాణములనేసెసుగ్రీవుని। గడతేర్చెకపులెల్లగడగడనువణక॥ ఆర్నూరుబాణములనతిబలశాలియా । జాంబవంతునిగూల్చెచండరాక్షసుడు॥ దక్కియుండినయట్టిదండనాథులనెల్ల। తరుచుశరములుగప్పిధరణిగూల్చెనుగ ॥ చప్పన్నదేశాదిజననాయకులనెల్ల। బలుబాణములచేతబడగూల్చెనపుడు ॥ బలుడుకొందరిబట్టిపరహతముగావించె। వెలగికొందరిబట్టిశిరములెగదన్నె ॥ ఘనుడుకొందరినక్త్రిగంహారంబులుద్రుంచె। మరియుకొందరిఁబట్టిమట్టిపల్లాడె ॥ కడువిభీషణఘోంజగనిద్వాదశాక్షోణి। బాణములువడినేసిప్రాణములుగొనియె॥

తనకులంబనిమదిని ననుమాన మొందకను। కడువిభీషణుబలముమడియఁ జే
సెనుగ॥ మనుజవనచరదనుజమరణంబుగావించి। పిదపవిభీషణునిబిల్చి
యిట్లనియె॥ నీకతంబునఁగదా నిష్కారణంబునను। లంకాపురపుదనుజ
పుంకంబులణగె॥ నీవల్లనేగదా నెరిలంకలోఁగుట్టు। మనుజనాథునికెల్లమ
ర్మముల్ దెలిసె॥ రణరంగమందురావణకుంభకర్ణాది। దనుజహరణముస
లిపెదశరథాత్మజుడు॥ కులద్రోహివగునిన్ను గూలనేసెదనిపుడు। రణభూ
మిలోపలనురాక్షసాధముడ॥ హరిహరబ్రహ్మాదులడ్డమైవచ్చినను।పడఁగూ
ల్తునిన్ను యీభండనంబునను ॥ తారకాచలగుహలదాగితివియిన్నాళ్లు।
యిపుడునీకాభయముయెచటబోయెనురా॥ మనుజవల్లభుఁగూడిమర్మము
లుదెల్పుటకు। జనుదెంచితివనీవుదనుజులనుగూల్ప॥ అనుచుశతకంఠుండు
అపుడుబ్రహ్మాస్త్రంబు। లంకాధిపునిపైనిబింకముగవైవ॥ జనుదెంచెనా
విభీషణుగుండెలవిసిపడ। గరుడగంధర్వకిన్నరులుభయపడగ॥ అఖిలలో
కములహాహాకారములుబట్టి। చిచ్చులొలుకుచుదివ్యశరమేగుదెంచె॥ చి
చ్చులొలుకుచునేగిశరమువిభీషణుని। అవయవంబులుచించియవనిబడ
ద్రోచె॥ అవయవంబులుదూలిఆరావణానుజుడు। నిదురబొందినరీతినేల
బడియుండె॥ నిదురబొందినరీతినేలగూలెనుగాని।ప్రాణముల్ గొనదాయె
బ్రహ్మాస్త్రమైన ॥ ఘనముగాశ్రీరాముకరుణారసమువల్ల। చంపనోపగ
దాయెశరమెంతదైన॥ ఘనుడిట్లువ్రాలతక్కనవిభీషణుపొంజు। అక్కడ
క్కడదాగెనతిచింతనొంది॥ఆవిభీషణుగూల్చియాదానవేంద్రుండు। ఘో
రబాణములందిశూరుడై యపుడు ॥ తనయభార్యాసహోదరచయంబుల
తోడ। రామచంద్రునిజంపరాక్షసుడుదలచె॥ మదినిశ్చయముజేసిపదినూ
రుబాణములు। హనుమంతుపైబూనియనియెరాక్షసుడు॥ అగచరానీవు
మానగరిలోపలజొచ్చి। నీపెంకితనమెల్లజూపినావచట ॥ దూతలనుజం
పిస్తెదోషంబువచ్చునని। కనికరించితినందుగవనమొందితివి॥ గవనమున

మును నెల్లగాసిపడజేసితివి। అపుడుజూపితిబింకెమిప్డుకనపగ్చు॥ నీప్రభ
వుజూడగానిన్నుదునుమాడెదను।చూడరామర్కటాచూడరాయిపుడు॥
యుద్ధరంగమునసీవూరుకోకుండంగ। దీర్ఘజిహ్వునిశిరముదెగవేసినావు॥
మధ్యచారబారిధర్మముదప్పియాభరతు। పత్నిమైసరదాయబట్టిచంపితిః॥
చంపెదనునిన్నునిర్జరులుభీతిల్లంగ। ననుచుశతకంఠుండుకనులెర్రజేసి॥పది
నూరుచేతులనుపదినూరుబాణములు। బూనిహనుమంతుపైబాణములు
బరపె॥ భూనభోంతరములనుబొదలిమంటలువెలయ। ఘనశరములేతెం
చిహనుమంతుబొదవి॥ బాణసాహస్రంబుబలుమేనుపైనాటి। విరథుడై
హనుమంతుధరణిపైప్రాలె ॥ విరథుడైహనుమంతుధరణిప్రాలుటజూ
చి। సింహనాదముజేసెశతకంఠుడపుడు॥ సింహధాటీజేసచెలరేగిదానవు
డు। పెక్కుశరములుబూనిపెల్లుమీరుచును॥ అట్టహాసాధిపుండగుచురా
మునికడకే। నరుదేరగాజూచితరుణిజానకియు॥

శతకంఠుడు సీతనుజూచి భయపడుట.

అసురుభీషణాగమనమంతకన్నులజూచి। తనయాదిమహిమంబుత
లపోసెనపుడు॥ ఆదిపరంజ్యోతిఆయమ్మజానకి। కంటగన్పడనసురుకంపము
నబొదలె॥ పదునాల్గులోకములుపట్టజాలనియట్టి। వీరరూపముదాల్చివె
లదితానపుడు॥ శతకంధరుడుదక్కజగములోనెవ్వరికి। గానరాకుండంగ
గనుపించెనపుడు॥ విలయకాలమునాటివీరభైరవమూర్తి। తేజమైరవి
కోటితేజమైవెలసె॥ ద్వాదశాదిత్యులునుతగనవబ్రహ్మలును। పదకొం
డుగురురుద్రులుదుటుమీరగను॥ అష్టదిక్పాలకులుఅరయత్రేతాగ్నులు
ను। కొమరుముప్పదిమూడుకోట్లదేవతులు॥ ఈవిశ్వరూపంబువెలయజా
నకిదేవి। గనుపించెదనుజానకుకడుభీకరముగ ॥ కనిదైత్యవల్లభుడుకంపం
బునొందుచును। తనపాలిమృత్యువనితల్లడిల్లుచును ॥ మదిభీతినొందుచు
నుమానంబుదూలుచును। అచటగుంజెలునిలువకవనిరాతుసుడు॥ పురము

మొగమైతానుమరలిపారగజొచ్చె। సిగ్గుమాలుచుమదినిచిన్నబోవుచు
ను॥ తల్లిరణమునకేగదగదంచుచెప్పుటకు। తగదుష్టశకునములుగనిపిం
చుటకును॥ బలములునుతనప్రధానులుగూలిపోవుటకు। విలయరూపము
కన్నులనుజూచుటకును॥ చిత్తంబువికలమైయుత్తరంబును బొంది। చాలదుః
ఖంబుచునుశతకంఠుడరిగె॥ రేపురామునిబట్టియేపమాలింతునని। తలచు

నవేంద్రునిసేనమడియజేసితిని॥ అతనిభార్యాతనయులతనితమ్ములుదశక్ర।
కొడువబలములనెల్లగూలనేసితిని॥ తొల్లి హనుమంతుండుద్రోణాచలము
దెచ్చి। బ్రతికించినాడఖిలబలములనువాడు॥ రాముతమ్ముండైనలక్ష్మణవీ
రునకు। మూర్ఛదెలియగజేసియుదమునొందించె॥ మున్నువలెహనుమం
తుముదముతోసంజీవి। దెచ్చిసేనలనెల్లదెలివినొందించు॥ ఆరీతిగాకుండ
నాద్రోణశైలంబు। కడకేగిమీరెల్లకావులుండండి॥ అపుడ ధాలివ్వవద్దని
ద్రోణగిరితోడ। చెప్పుడునేచాలచెప్పినాననుచు॥ అనికోటిదానవులనా
ద్రోణగిరిచుట్టు। కావుగానుంపించెకలినరాక్షసుడు॥ అంతఃపురంబులోకి
రిగెనాశతముఖుడు। అవుషధంబులగిరికియటుకావులుంచె॥ రామచంద్రుం
డచటరణభూమిలోగూలు। కపిబలంబులజూచికటకటాయనుచు॥ బలు
చింతనొందుచునునలుదెరంగులజూచి। అవనిపైవ్రాలి నాహనుమంతు
జూచి॥ కరుణాసముద్రుండుకనికరమురంజిల్ల। వచ్చియాతనిబట్టికౌఁగిలె
ల్లనిమిరి॥ హస్తస్పర్శచేతహనుమంతుదేహంబు। గాయముల్ దొరుగంగ
కరుణఁజూచెనుగ॥ వజ్రదేహునిజేసివాయునందనమహా। శ్రమగల్గనీకు
మానవహవాసమునను॥ అఖిలబలములకిపుడుఆపదలుసిద్ధించె। మానిమి
త్తముచేతమారుతాత్మజుడ॥ వనచరభల్లూకమనుజదానవబలము। నిదు
రబొందినరీతినేలప్రాలెగ॥ మానిమిత్తమువచ్చిమడిసిరెల్లబలంబు। లప
కీర్తివచ్చెనోయుగచరోత్తముడ॥ అసురుజంపగలేనిఅపకీర్తిగాకుండ। నే

నగూలిననిందశాశ్వతంబయ్యె॥ ఇన్ని బలములజంపియేరీతినయోధ్య। పు
రముకేగుదునోయితరుచరోత్తముడ॥ క్రూరరాక్షసుబట్టిగూల్తునేనేరీతి।
దనుజబలమెంచంగతరముగాకుండు॥ అసురుజంపకగానిఅయోధ్యపుర
మునకు। జనరాదుదునుమాడశక్యంబుగాదు ॥ అఖిలసేనలుమడిసిరనితె
ల్లవారలకు। తేరీతిచెప్పుదునుయేమిసేయుదును॥ సకలబలములనిపుడుస
మరంబుపాల్జేసి। చనిపోవుటకునెట్లుమనసురంజిల్లు॥ శతకంఠుజంపుటకుచే
తగాదనినేను। యెల్లజనులడిగితేనేమిచెప్పుదును ॥ చండవిక్రమనిశాచరు
బలముతెలియక। కయ్యంబునకునేలకాలుద్రువ్వితిని॥ అఖిలలోకంబుల
కుయపకీర్తివచ్చెగా। నిఖిలబలములజంపనిందవచ్చెనుగ ॥ అనిచాలభీతి
చేగనలుచుండినయట్టి। ఇనకులాధిపుజూచిహనుమంతుడనియె ॥ అఖిల
లోకాధారఆదినారాయణా। పరమాత్మనీవిట్లువెరగొందదగున ॥ నిఖిల
లోకంబులునీకుక్షిలోనుండు। నీవులోకమునందునిలిచియుందువుగ॥ నీ
మాయలోకములునివ్వటిల్లుచునుండు। పరమాత్ముడవులోకపాలకుండవు
గ॥ నీమహిమగనలేకనీవుమానవురీతి। పరితాపమొందుటకుభావ్యమా
స్వామి॥ వెరపుకవులకుగానివెరపనగనీకేమి। నీలోనుమహిమంబునీవెరుం
గవుగా॥ నీకుబుద్ధులుచెప్పనేనెంతవాడను। సర్వశత్రువినాశసకలలోకే
శ॥ సేనలన్నియుమూర్ఛజెందియున్నారన్న। సంశయంబులుమానుజాన
కీరమణ॥ తొల్లిచందమునద్రోణాచలముదెచ్చి। తెలివినొందించెదను
బలములన్నిటిని॥ సకలబలములమూర్ఛక్షణములోదెలిపెదను। శలవై
తెతెచ్చెదనుసంజీవికరణి॥ తెల్లవారకముందెయెల్లసేనలమూర్ఛ। తెలి
యంగజేసెదనుశలవునాకిమ్ము ॥ ముదముతోసేనంతమూర్ఛతెలిసినవెను
క। శతకంధరునిబట్టిహాతమార్చవయ్య॥ క్షణములోపనికింతసంశయార్థం
బేమి। కపటనాటకసూత్రకంజాతనేత్ర ॥ దివ్యౌషధముదెత్తుతెల్లవారక
ముందు। బలములన్నిటిమూర్ఛదెలియజేసెదను ॥ అయినులక్షలనలుబ

దామపైవర్తిల్లు! నిక్కడీక్రద్రోణాద్రియినవంశవర్య॥ అనియిట్లుహనుమం
తుతనతోడబలుకంగ! మదిసంశయముబాసెమనుజవల్లభుడు ॥ అతనిశా
గిటజేర్చిహనుమంతుడానీవు! అరయమాకెప్పటికినాప్తబంధుడవు॥ అవు
డుబలములకెల్లనాపదనివారణము! గావించుమామనిందగలుగకుండగను॥
ఈకార్యసరణిసీవేరీతిగాజేయ! భారమాతయునీదెపవననందనుడ ॥ పొ
మ్ము వేగముద్రోణభూధరముగొని తెమ్ము । దివ్యౌషధము తెమ్ముధీరతనుర
మ్ము ॥ అనిలోకనాయకుడుతనతోడబలుకంగ। ప్రణమిల్లిముమ్మారుపవన
నందనుడు॥

ఆంజనేయులు సంజీవికరుగుట.

శ్రీజానకీవరునిశలవుతాగైకొనుచు! నాకాశమార్గమునహనుమం
తుడరిగె॥ పవనవేగముతోడపటుజవంబునసెగసి। అరిగెహనుమంతుండు
అఖిలంబుగడచి॥ నదులునిధులునుగడచినగరభూములుగడచి! పర్వతం
బులుగడచెపవననందనుడు ॥ కాననంబులుగడచికడురాజ్యములుగడచి!
ద్రోణశైలముగాంచెవానరబలుండు ॥ గిరిచుట్టురాక్షసవరునాజ్ఞ దప్పక!
కఠినదానవకోటికాపులుండిరిగ ॥ అల్లంతదూరమున హనుమంతుచూడ
గాంచి! తబ్బిబ్బులనుబొంది దైత్యులందరును॥ తందర్లుబొందుచునుదాన
వావళులెల్ల! వచ్చెనదుగోచ్చూడువాయునందనుడు ॥ మొన్నమనసందతి
నిమోసవుచ్చినయట్టి! ఘనుడువాయుసుతుండుకంటిరామీరు ॥ మనపగ
లుదీరంగమర్కటవరుబట్టి! తునకతునకలుగాగదునుమాడవలెను॥ ఘన
భుజబలపరాక్రమముయింకెన్నటికి! పోనీకవానరునిబారిపుచ్చవలెను॥ ఒ
కటముఖమైమనముఅక్కపీంద్రునిగదిసి! చెలకనరికినరీతిచండాడవలెను॥
అనుచుదానవులెల్లకనులనిప్పలురాల।భీకరాకారులై పెల్లార్చుకొనుచు॥
హనుమంతునింగదిసిరందురొక్కమ్మడిని । ఘోరరౌద్రాకృతినికోటిదా
వత్రులు॥ కాలజీమూతంబుభోలిదానవకోటి! పవననందనుచుట్టుబరిఢవిం

చిరిగ॥ తనచుట్టునీరీతిదనుజావళులుగవయ । చిరునవ్వునవ్వుచుశ్రీరా
ముబంటు ॥ ననుబట్టిచంపంగపనిబూనిమీరంత । గదిసినారామీరుగ
ర్వాంధులగుచు॥ చంపజాలగమీకుశక్యమాయుమలోక । హాసుతాటకు
మీరువచ్చినారిటకు॥ మీపరాక్రమమెల్లజూపుడీనాయెదుట। ప్రజ్ఞావిశే
షములుపలికితిరిచాల॥ అనిదీర్ఘవాలంబువినువీధిముట్టంగ। బరపెదానవ
కోటివెరపునొందగను॥ లోకమెల్లనునిండభీకరాకారంబు। కాలాంతకుని
రీతిగనుపట్టినపుడు॥ తలపువ్వులగుచుచుకలుజెలంగగమేను । పెంచె
హనుమంతుండుభీషణాకృతిని॥ ఆతనిరూపముజూచిఆనిశాచరులెల్ల । క
డుభీతిగొనిచాలకంపమొందిరిగ ॥ కంపమొందినదనుజగణములనుబొడ
గాంచి। తనవాలమునజుట్టితరుచరవరుండు॥ ఇందాకబింకంబులెందుబో
యెనటంచు। తనవాలమునజుట్టితరుచరేంద్రుండు॥ తనవాలమునజుట్టిత
రుచరవీరుండు। గుండపిండిగనేలగొట్టినందరిని॥ పెదవులనుగరచుకొనిశి
థిలమైదేహములు। నిఖిలరాక్షసకోటినిర్జీవులైరి ॥ శతకంఠునకువార్తదె
లుపుకొఱకైనను। బ్రతుకడాయెనొకండుపలుమాటలేల॥ నిర్జీవులైపడిన
నిఖిలదనుజులవిడచి। ద్రోణశైలముకేగెవానరవరుండు ॥ బలుతేజమున
మతాబాలువెలిగినరీతి। తేజరిల్లెశైలమునదివ్యౌషధములు॥ సంజీవికర
ణులుసంధానకరణులు। శల్యకరణులుగలిగిచెన్నొందెనగము॥ చెలువైన
యాద్రోణశైలంబుబొడగాంచి । పలికెనగ్గిరితోడపవననందనుడు ॥ శత
కంధరునితోడసమరంబుసేయుటకు।శ్రీరామచంద్రుండుజనుదెంచినాడు॥
సేనలన్నియుమూర్ఛజెందిపడరాక్షసుడు। ఘోరబాణములేసికూలనేసె
నుగ॥ ననుబిలచిశ్రీరామజనవరుడునీవద్ది । కరుగుదెమ్మనిబల్కెనగకులేం
ద్రుండ॥ బలములన్నియుమూర్ఛదెలియుటకునీయందు। గలవుదివ్యౌష
ధములెలమిబొందగను॥ శ్రీరాముకార్యముకుజాగుసేయకవేగ । దివ్యౌ
షధములిమ్ముధీరతనులెమ్ము॥ ప్రొద్దుదూరకముందుపోవలెనుసంజీవి। త్వర

బీరనిప్పించుగిరివరాసీవు ॥ అనియిట్లుహనుమంతుతనతోడబల్కెనను।
అతనితోనిట్లనియెవాద్రోణనగరము। అంజనీవరపుత్రహనుమదాహ్వయు
నాదుమొవిన్నపమ్మునైకొనుమువిన్నవించెదను ॥ కంటకుడుశతముఖుడున
పుల నెల్లనుగూల్చి తనపుత్రంబునకేగిదానవులబిలచి ॥ కపులమూర్ఛలు
దెలుపఘనుడుహనుమంతుండు। ఔషధంబులకొఱకునరుదెంచునిటకు॥
ఔషధాలేమియునుహనుమంతుగొనిపోవ । కుండంగగాపుగాయుండుడీ
యనుచు ॥ కఠినదానవకోటికాపుంచెవాచుట్టు । దానవునిదివ్యౌషధప్ప
కుండగను ॥ ఘనశౌర్యగాంభీర్యఘుడియమాత్రములోన । దుష్టదానవ
కోటిననుమాడినావు॥ ఔషధములిచ్చుటకుఅరపేమియునులేదు। మన
వియొక్కటిగలదువినుముచెప్పెదను ॥ దివ్యౌషధములెల్లతీసినేనివ్వంగ।
ఖగబూనినామీదబలుమశతముఖుడు ॥ పగబూనియతిబాధపరుచునాత
డునన్ను। కడురాక్షసునిబాధపడలేనుయికను ॥ కుపితశతకంఠుసకుకోపం
బురాకుండ। పొసగంగనేనొక్కబుద్ధిజెప్పెదను॥ ననుబలిమిపెకలించికొ
నిపోయినట్లుగా। గొనిపొమ్మునిందబాయునుపుణ్యచరిత॥ అట్లుగాకుండనే
నౌషధములిస్తినా। పగబూనియుండునాపాపకర్ముండు ॥ పెకలించుకొని
పోయిఅగచరవరులకును। మూర్ఛదెలియగజేసిముదముబొందించి॥ నా
మనవిసైరించినన్నుమన్ననజేసి। వడినన్నుగొనిపొమ్మువనచరోత్తముడ॥
పరమపుణ్యముసీకు వనచరవీరుండ । మారుజెప్పకనాదుమనవిగైకొమ్ము॥
అనిద్రోణశైలంబుతనతోడబలుకంగ । కనికరమురంజిల్ల ఘనుడుహను
మంతు। ఔషధంబులుబట్టిఅరుగుదెంచుటకంటె । కొండతోడుతబట్టి
కుంటెబాగౌను॥ కపులమేల్కొలుపంగగావలసియున్నట్టి। ఘనవస్తుజా
లముల్ గొనవచ్చుననుచు॥ కొన్నితెచ్చితినంచుకొన్నితేలేదంచు। బలికి
తేనటుకార్యభంగంబుయనుచు ॥ కొండతోడుతబట్టుకొంటె శుభంబను
చు। ఘనుడుహనుమంతుండుతనమదినిడలచె॥ తనదీర్ఘవాలంబుతాకొం

దపై జొచ్చి। పెకలించాలోకములుభీతినొందగను॥ పెకలించిద్రోణాద్రితగశి
రంబునబూని। కోటిసూర్యులభంగిసేటుమీరుచును ॥ వాయువేగముకొ
న్నవడిమీరనేతెంచి। నాకాశమార్గంబునంటివాయుజాడు ॥ ఎల్లభూము
లుగడచియెల్లదిక్కులుగడచి। దేశభూములుకానుధీరతనుగడచి ॥ తన
రాకకతిదీక్షగనిపట్టియున్నట్టిరామచంద్రునిగాంచిప్రేమమీరగను॥ శై
లమచ్చటదించిసాష్టాంగమొనరించి। పలుదీవనలనందిపవననందనుడు॥
అచటగల్గినవార్తలన్నిశ్రీరాములతో। విన్నపముగావించివేగమార్గము
న॥ కలవృగై కొనిద్రోణశైలంబునందున్న। సంజీవకరణులుశల్యకరణులు
ను॥ సంధానకరణులుసకలదివ్యౌషధము। లన్నిగిరిచేనందిహనుమంతు
డపుడు॥ నిదురబొందినరీతిసిర్జీవులైనేల। బడియున్నకపిబలముపై జారజ
ల్లె॥ మనుజసేనలపై నిదనుజసేనలపైని। పరగసంజీవియేపారజల్లెనుగ॥ బ
లములన్నియుమూర్ఛదెలియంగహనుమంతు । వేగదివ్యౌషధముతెల్ల
వేడుకను॥ ఘనయౌషధములిట్లుకలజారజల్లితే। అమృతవరషముగురి
సినట్లుబలమెల్ల॥ కలకలంబాడుచునుకిలకిలారావమున। నఖిలబలములు
లేచినిలిచియుండిరిగ॥ కోలాహలంబుగనువాలములుద్రిప్పుచును। సింహ
నాదములతోచెలగుచుండిరిగ ॥ అతిసుందరంబుగానఖిలబలములులేచి।
ఆనందమయులగుచునపుడుయుండగను ॥ సకలబలములజూచిజానకీనా
యకుడు। అంతింతయనరానిసంతోషమొదవె॥ సంతోషమొప్పంగజా
నకీనాయకుడు । కపివరేణ్యునిబట్టికౌంగలించెనుగ ॥ తనకంఠమునమెర
యుఘనరత్నహారంబు। తీసికపివరుమెడనువేసిరాఘవులు॥ పవనజానీవం
టిపరమబంధువుడుమాకు। పదునాల్గులోకములవెదకిననుగలడ॥ నిఖిల
బలములలేపినిందదప్పించితివి। లేనిలోకమునందుబూనినిల్పితివి॥ ఆరయు
నిన్నోకనినేనావగాజేసుకొని। సంగరాంబుధినీదజూడగంటినిగ॥ ఎన్నివిధ
ములనైనయెన్నిదినములకైన। నీరుణముదీర్పంగనేజాలనయ్య ॥ బ్రహ్మ

దేవునికన్నప్రాణులుదీర్ఘాయువును। వర్ధిల్లుచిరకాలవశుఁడవైనీవు॥ సంజీవి
దెచ్చియాచంద్రార్కముగసకల। బలములసురక్షించిప్రోచితిమాకీవి॥
నోటబల్కినరీతిమాటదక్కించుకొని। నిలుపుకుంటివికీర్తినిఖిలలోకము
ల॥ అక్కగలయప్పుడాద్రోణశైలంబు। వేగువతోఁబెకలించితెచ్చియి
చ్చితివి॥ తొల్లియుండినచోటద్రోణశైలమునిల్పి। తెల్లవారకమునుపు
త్వరితముగరమ్ము॥ అనుచుజానకీరాముఁడతనితోఁబలుకఁగ। శెలవుగైకొ
నియపుడుబలుఁడుహనుమంతుఁడు॥ తలమీఁదద్రోణభూధరముఁదాధరియించి।
అఖిలభూములుగడచిఆవాయుసుతుఁడు॥ పరగద్రోణాద్రినెప్పటిస్థలం
బుననిల్పి। వచ్చిశ్రీరాములకువందనముఁజేసి॥ వందనముగావించుపవనచ
రేంద్రునిబట్టి। కౌగిటనుబంధించికమలనాభుఁడు॥ నాకుఁదమ్ములుమువ్వుర
నాలుగోతమ్ముఁడవు। నీవుపవనాత్మజానేసరినుండి॥ అయిదుగురుమాయి
మనమన్నదమ్ములమంచు। యెడబాయలేనునిన్నేకనిముషమైన॥ అను
చుహనుమంతున్నిఁగొనియాడుచునుచాల। వేడుకనుశ్రీరామవిభుఁడుతా

శతకంఠుఁడు తల్లిదగ్గఱకేగుట.

నుండె॥ అంతఃపురముకేగి*అతిబలుఁడుశతకంఠు। తనతల్లికిభక్తిదండ
ములుమ్రొక్కి॥ దండములుతాఁబెట్టితల్లిరోయీవేళ। సమరమునకేగితిని
చలముతోఁడుతను॥ వానరబలమంత్రవాలినేలనుగూల। శరపరంపరగప్పి
ధరణిగూల్చితిని॥ తనతమ్ములనుతానుతపనిపుత్రులుదక్క। కోదువబల
ములనెల్లగూలనేసితిని॥ మఱికొన్నిబాణములుమానవేంద్రునిపైసి। పూ
నినంతటిలోనజానకీరమణి॥ వీరస్వరూపంబువెలదితాధరియించి। యుం
డంగనచటనేనుగ్రరూపంబు॥ సుదతియాకారంబుచూడజాలగలేక। వు
రముమొగమైనేనుమరలివచ్చితిని॥ అదికాలమృత్యువోఅదియెట్టిభూత
మో। గానియాఁడదిగాదుకడుమాయగాని॥ అనికొడుకుతనతోఁడనడలు
చునుజెప్పంగ। కడుభయంబునచిత్రగంధితాబల్కె॥ వారితోవైరంబు

వలదంచుఁ బలుమారు। బలుకఁగా యుద్ధమునకుఁ బరుగెత్తితివి॥ నీపురణమున
కనఁగనేఁ జేసితిఁ బొందుచును। కడువిచారము నొక్కకలఁగంటిఁ బుత్ర॥ కలఁగన్న
మార్గంబు తెలియఁ జెప్పెద నీకు। వినుము నాతండ్రి యీవిధము లెల్ల నీవు॥ శ్రీ
రాఘవుఁడు నీవు ఘోరరణరంగమునఁ। భూరినిర్భరముష్టిఁ బోరాడ లేదా॥ క
నిజానకీదేవి తనవిభుని చేసి నీవు। కూలేది లేదంచుఁ గొమ్మతా లేచి॥ విభుని చేను
న్నట్టివిలు బాణములు బట్టి। ప్రానినీతో సీత పోరుగావించి॥ నీనూరుతలల
న్నినేలపైఁ బ్రాలంగ। బడఁగూల్చె నటవీరఖండనంబునను॥ నీదుభార్య
లంతనిజ యుద్ధభూమికిని। జనుదెంచి గటశోకమున వెసంగొనుచు॥ నేనుగ
న్నట్టికల నిజము దబ్బరగాదు। తప్పనేరదు నీకు దాకిలాపదను॥ సీతామ
హాదేవి నీతశరంబుల నీవు। రేపుయుద్ధమునందు నేపుమాలెదవు॥ ఒక్కకపి
వచ్చియొక్క మీరఁగ నిన్ను। నెరిముష్టితో బాడచేసి రొమ్మునఁగుల॥ నీ
దుసింహాసనము నేలపాలుగఁ జేసి। ఘనతలాటము గుండగాఁ ద్రొక్కివేసె॥ నీ
కళ్లతోఁ జూచి నీవు బొందినపాట్లు। మొర్గినవితలు పవింకేమందు నిన్ను॥ మ
ర్కటావళిశక్యమా నాల్గుసంద్రములు। దాటివచ్చుటలు యేనాటికి నిగల
వా॥ మానవుల శక్యమా మహిమతో నీలంక। నగ్గలంబుగ మూఁగి లగ్గబట్టు
టకు॥ అసమానబలులైన ఆరాక్షసుల బట్టి। ఇలఁగూల నేయుటకు యెవరిత
రమగును॥ శ్రీరాఘవుండాదినారాయణస్వామి। సీతామహాదేవి శ్రీమహా
లక్ష్మి॥ హనుమంతుఁ డీశ్వరుం డఖిలవానరబలము। సురకోట్లు నీమదిని శో
ధించిచూడు॥ వలదు శ్రీరాములతో వైరంబు కలనైన। కరుణించుమనియ
తనిశరణు గైకొనుము॥ వద్దు నాతండ్రి విను వాదంబు కోరఁగాదు। బ్రతుకు
ము శ్రీరామభద్రునిం జేరి॥ అని పలువిధంబుల నాతల్లి పలుకంగ। కనలి బలు
కోపుడై కఠినరాక్షసుడు॥ తల్లి వనితలచి నేతాళ్మి బొందితిగాని। కొడు వెవ్వ
రాడి నాకూల నేతునుగ॥ పరగంగ స్త్రీబుద్ధి ప్రళయాంతకంబన్న। మాట
నిజమైతో చెమనసుకీ వేళ॥ ఎరుకమాలిన మాటలిట్లేల పలికేవు। వెలదుల

మాటలనువినువాఁరిగలఁడ॥ నరుఁడువిష్ణుఁడటంచుసురలువానరులంచు। హ
నుమంతుఁడీశ్వరుండనుచుఁ జెప్పెదవు॥ జానకీసతిమహాశక్తిస్వరూపంబు।దా
నిచేమరణంబుదప్పదనియేవు॥భయపెట్టుటకునిట్లుపలికితివిగానియీ। మా
టనిజమనియెట్లుమదిననమ్ముదును॥ పగవానిపక్షమైపల్కితివినీవిట్లు । త
గదునీవిట్లాడతల్లివైయుండి॥ ఇకనీకునాసంగ తెరిగింపగాదగదు। పగవా
రిగతినిన్ను బాలించవలెను॥ అనియిట్లుతాడితంబైనసింహముఱీతి। పదహ
తంబైనట్టిపాముచందమున॥ పరగనెయ్యినిదోఁగుప్రళయాగ్నిచందమున।
మిట్టిపడిమొగముమిఱిమిట్లుగొలుపుచును ॥ తల్లిమాటలువినకదనుజుఁడా
గ్రహమునను। అచటనిలువకలేచిఅధికశౌర్యమున॥పటహాదిరావములు
బ్రహ్మాండములునిండ। విలయకాలాంతకునివిధముమీరుచును॥

శతకంఠుఁడు మరల యుద్ధమునకు వెడలుట.

శేషించియున్నట్టిసేనలనుగూర్చుకొని । వుదుటుగామఱునాఁడువు
దయకాలమున॥ రథమెక్కి వెలుఁగొందెరాక్షసావళులంత। బలుకోట్లుత
నవెంటబలసిగొలువగను॥ ప్రళయాగ్నిచందమునబలుఁడుశతకంఠుండు।క
పిసేనముఖుఁడగుచుగదలివచ్చెనుగ ॥ వచ్చుదానవుజూచివసుమతీనాయ
కుఁడు। వెలయంగలక్ష్మణావీరుఁడిట్లనియె ॥ అదుగోశతకంధరుండరుదెంచె
మున్నువలె। సంగరముజేయుటకుసాహసోద్ధతిని ॥ వానితోసరిపోరవశ
ముగాదెవ్వరము। నిన్నపోడిమిదప్పిమిన్నకుంటిమిగ ॥ ఎంతవారలకైన
హెచ్చుతగ్గులువచ్చు। అదిదలంపగరాదుఅన్నివేళలను॥ తగ్గిమనముం
టిమా దానవుఁడుమిడిసిపడి। వచ్చుమునుపటిరీతివాఁడుగ్రుఁడగుచు ॥ చండ
దోర్దండతనుపరిపోరగావలయు। రాక్షసునితో ఘోరరణరంగమునను॥
వానిభుజలాఘవమువర్ణింపబనిలేదు। ధీరతనువానితోఁబోరగావలయు॥
అఖిలసేనలగూడిఅసురునొక్కనిడాసి। పల్లార్చవలెవీరభండనంబునను॥
అనుచురఘునాయకుండనుజుతోఁబలుకంగ। నన్నతోలక్ష్మణుండనియెన

వ్వచును॥ దేవయీవేళనాలావ్రుదైత్యునిలావు । పరికించిచూడుడీఖండ
శంబునను ॥ దివ్యబాణావళినితేటగారక్కసుని । బరిమార్తునిక్కముగ
సురలుబాగడగను ॥ బరిమార్పలేకున్నబవరమునవానిచే । నిలగూలెద
నుగాకతొలగిపోనెపుడు॥ అనిలక్ష్మణుడుబలుకనాభరతశత్రుఘ్ను । లన్న
తోడుతబలికిరపుడుపంతమున ॥ దేవమేమిద్దరముధీగతనురాక్షసుని । నే
డుయమలోకంబుజూడబంపెదము ॥ కాకున్నవానిచేకడితేరిపోయెదము।
గానితొలగేమాటకలనైనలేదు ॥ అనిచాపములుబూనిఅతిశౌర్యవంతు
లై। భరతశత్రుఘ్నులునుప్రౌఢిమీరగను ॥ కుశలవులుయిద్దరునుకోదం
డపాణులై । లగ్రాడగాజొచ్చిరతిశౌర్యులగుచు ॥ సుగ్రీవుడత్యంతశూర
త్వముప్పొంగ। దట్టముగనిలచెనంతకనిచందమున ॥ అంజనీవరపుత్రుడ
సమానశౌర్యుండు। పరగశ్రీరాములకుబ్రణమిల్లిపలికె ॥ అఖిలేశశతకం
ఠునవలీలబరిమార్తు। కరుణించిశలవిమ్ముకమలలోచనుడ॥ తప్పకనుయీ
వేళదనుజుండుకడతేరు। ననుచుసన్నద్ధుడైహనుమంతుడుండె॥ కొదువస
రదార్ల తమదిధైర్యములువెలయ । తమబలంబులతోడ దట్టముగనుం
డ్రి॥ రథములెక్కుచునోరథసిద్ధులైమిన్ను । పగులనార్చుచునుండ్రిబ
హువిధంబులను॥ శ్రీరామజనవరుడుచేవిల్లుధరియించి । హనుమంతుభు
జములందమరియుండిరిగ॥ జానకీదేవితద్భాగమందుననిల్చె। తూర్యనాద
ములెల్లతొడిబడుచుమ్రోయ ॥ విలునారిటంకృతుల్ వెలసెజగములు
నిండ। బ్రహ్మాండభాండములుబెండుపడియుండె ॥ హనుమంతుమరుగున
నపుడువిభీషణుడు। పొలుపొందధీరుడైపొంచియుండెనుగ॥ ఘనభుజాటో
పులైకపులుపెల్లార్చుచును। వాలములుద్రిప్పుచునువారుండిరపుడు॥ అం
తశతకంధరుండతివిలయకాలాగ్ని । పగిదిమండుచువచ్చెబలురౌద్రుడగు
చు। వచ్చిసేసలగవిసిరియొక్కపెట్టునవేసె। కోటులర్బుదములును తేటబా
ణములు॥ గిరివృక్షములుబట్టితరుచరవరులంత । రక్కసునిపైవిసరిరుక్షు

మీరుచును॥ లెక్కలేకుండంగ పెక్కుగిరిశృంగములు। బట్టివిసరిరి ఘో
రబలశాలులగుచు॥ ఆర్చుచుమకపులందరాశతముఖుడాసి। తెఱపిగనరా
కండగిరులువైచిరిగ॥ మునుపుదైత్యుడుకపులమానపెట్టినభీతి। మదినే
మిలేకుండగదిశిరందరును॥ వేలులక్షలుకోట్లువెలయునర్బుదములు। రా
ళ్లవర్షముగురిసిరాదైత్యుపైని॥ అవియేమిగణుతింప కాదానవేశ్వరు
డు। వడిచూర్ణముగజేసెవాటినన్నిటిని॥ గిరులుచూర్ణముజేసి మఱిమరి
యుబాణములు। కపిబృందములగప్పెనపుడురాక్షసుడు॥ ధరణియాకా
శంబుతెఱపిలేకుండంగ। శరపరంపరగప్పెకరుకురక్కసుడు॥ ఇన్నన్నియ
నిలెక్కనెన్నశక్యముగాని। తీటుబాణమువేసెకుటిరాక్షసుడు॥ గాలిచొ
రరాకుండఘనమైనబాణములు। యెడతెఱపిలేకుండవేసెరాక్షసుడు॥ పిర
రాక్షసబాణవేడిమికినిలలేక। వానరావళులెల్లవసుధపైబడిరి॥ నిలువెల్ల
బాణాలునిండితెప్పిరిలేక। నిలిచియుండినరీతినీల్గెకపిబలము॥ మనుజవన
చరసేనమందుకైనాగాని। బ్రతుకడాయెనొకండుపలుమాటలేల॥ ఎదు
రుకొనివానిపై యెవ్వడైనాగాని। దనుజుపై నొకండు మొనకట్టడాయె॥
అఖిలరాజ్యాధిపతులందులోనొకడైన। దనుజుకెదురై నిలచి మొనకట్ట
డాయె॥ ద్వాదశాక్షౌహిణీదనుజులలోనొకడు। శూరుడై యెదురించిపో
రాడడాయె॥ చేతులాడకనునిశ్చేష్టులైదానవుని। పటుశరాగ్నిలోగుంది
భస్మమైపడిరి॥ నిర్వీణహృదయులై నెపమేమిదోచకను। సకలబలములు
నేలసాగిలంబడిరి॥ చేనువేయగబూదిచెలకనరికినరీతి। నసురుడొక్కడు
ద్రుంచెనఖిలబలములను॥ ఏదిక్కుజూచినాయేడునూరామడ। బడిరిసే
నావళులుబహువిధంబులను॥ వీరశూరుండన్నవిఖ్యాతిజగములకు। తా
ర్కాణముగజేసెదనుజవల్లభుడు॥ మొనసిబలుబాణములముప్పదింటను
గూల్చె। జ్యోతిర్ముఖునిబట్టిదైత్యవల్లభుడు॥ వెలయగాపదిబాణములువిం
టసంధించి। ద్వివిదుగూలగనేసెదేవతావైరి॥ అరువదిబాణములనాబుష

భునిగూల్చె। గవయుడెబ్బదిరెండుకాండములద్రుంచె ॥ తీవ్రబాణములో
క్కటీరుసనునూరేసి । అంగదునిబరిమార్చనసురపుంగవుడు ॥ ఇనన్నూరు
సాయకములేకముష్టిని వేసి। జాంబవంతునిగూల్చె చండరాక్షసుడు॥ గంధ
మాధనుమొదలుకపులనందరినొక్క-। వేయుబాణములచేవిమతులనుజే
సె॥ ఇట్లువారలగూల్చియెల్లలోకములెల్ల । భీతిల్లనార్చుచునుబెండుమీ
గుచును॥ రామభద్రునికెదుటరాక్షసుడుజనుదేర । అడ్డమైతానిల్చెనవు
డుసుగ్రీవు॥ దడ్డంబుగానిలిచిఅసురుచేతులుతనదు। వాలమునబంధించెవ
డినిసుగ్రీవు॥ దనగబ్రహ్మాస్త్రిబంధనమొనర్చినరీతి। బంధించెదానవునిబా
హులన్నిటిని॥ కదలమెదలకనుండకట్టినిల్పినరీతి । బలురాక్షసునిబట్టిబం
ధించినిలిపె॥ బాహువులువాలమునబంధించియున్నట్టి। ఇనసందనునిజూ
చిదనుజనాయకుడు॥ కన్నులెఱ్ఱగజేసకడువాలంకరింపుచును । ఒళ్లుపటప
టగొరికిబలుడుతాననియె॥ అయ్యయోవోరినాకడ్డమైవస్తివా । కోలది
తెలియకమేనుక్రొవ్విమర్కటుడ ॥ కోతులందరునిన్నుకొల్తురనిసేమదిసి।
అధికసేనాధిపతినంచువచ్చితివా ॥ శూరత్వమంతయునుజూపితివినాయ
డుట। కాచుకోతన్నదనుగర్వంబుదూల॥ అనిరాక్షసుడురౌద్రమునబెనం
గుచుపూని। తన్నెసుగ్రీవునిశరపైనిగూల॥ కోపించిదానవుడుగుండెపైద
న్నితే। గుండెలవయుచునేలగూలెసుగ్రీవు ॥ వెలయడెబ్బదిరెండువేల్వాల
కుసధికారి। అసురుతాపునగూలహరహరాయనుచు॥ పరగరాఘవమహీ
పాలుండుచింతించె। వినువీధిదేవతలువెరచిచూచిరిగ ॥ రఘువరునిపైవే
గరథమునడిపింపుమని। సారథినిదిట్టుచునుశతకంఠుడపుడు॥ ధరణిగింపిం
పంగతావాలుంకరింపుచును। శరపరంపరలెల్లధరణిగప్పుచును॥ రాముద
రిదరిరాగదాలక్ష్మణస్వామి। దైత్యుకెదురైనిల్చెదానుగ్రుడగుచు॥ అటు
లెందుబోయెదవుఅసురాధమానీవు। ఇటురమ్మునాకునీపటుజవముజూపు॥
మర్కటాపశిగూల్చిమఱివిఱ్రపీగెదవు । గర్వమొందుటతగదుకార్యార్థ

లకును॥ నిన్న సంగరములో నిలువజాలక లేక । పారిపోయితి వేమి బలవిహీనముగ॥ నిన్న నాడిన మాట నేడు మరచితి వేమి। మదుపానమత్తులకు మతివరాకౌను॥ అనిలక్ష్మణస్వామి తనకడ్డముగ నిల్వ । అతని గనుగొని యిట్టులని యెరాతుసుడు॥ ఓరినరుడా నీవు పోరు గావించుటకు । నెనగాదు నాకు నీ వెంత నే నెంత॥ పారిపోవ్వుటకై నబ్రతుకాశయుంటేను। వద్దు నాతో నీకు వైరమెన్నటికి॥ నీబలిమియున నెంత నా బాణ వేడిమికి । పట్టిచంపెద నిన్ను ఖండనంబునను॥ నిండారకన్నులకు నీసుందరత్వంబు । ముత్సైవిలసిల్లు ముద్దువచ్చునుగ ॥ నినుజంపుటకు నాకు మనసేమి రంజిలదు । కనికరంబొదవు నాకారంబు దలప॥ నీవంటి నందనుని నీతల్లి మరియొకను। యే జన్మమున గాంచు నెన్నాళ్ళకైన॥ నీపై ని నాకేమి కోపమార్గము లేదు। మోము గన్నంతటను ముద్దువచ్చునుగ॥ ప్రల్లదములాడి నాపంతములు పల్కి-నా। పగ లేదు నీమీద జాలుడా నాకు॥ నీయన్న రఘువరుడు నిజమైన శత్రువుడు। పట్టి కూల్చెద వాని ఖండనంబునను॥ ఏడిరా లంకపై నేగి దశకంధరుని। యేపుమాపినయట్టి మూపశాలుండు॥ ఏడిరా బాణంబు లేసి యార్చుచు కుంభ। కర్ణు గూల్చిన యట్టి ఘనభుజబలుండు॥ ఏడిరా కోపోగ్రహృదయుడై బాణమున । అగ్నివర్ణుని గూల్చినట్టి బలశాలి॥ ఏడిరా అలనాడు ఈశ్వరుని చాపంబు । విరచి పోగొట్టిన వీర రాఘవుడు ॥ ఏడిరా కౌశికుని యాగంబు రక్షించి। తాటకిని గూల్చినా దశరథాగ్రజుడు॥ అతనిపై గాని నా అస్త్రశస్త్రము లేయ। నతడు నాకు విరోధి యతని జంపెదను ॥ వెరవు మదిలో బొంది శరధిలో జొరబడిన। తల జూప వెలచినతల్లి పోయినను ॥ కొమ్మ మరువుచు కేగి కోరి తాడాగిన । యాచకుండై బ్రాహ్మణాకారుడైన॥ గిరిజొచ్చి నాగాని మరి వాని బోనియ్య। కవనిపై బడ గూల్తు నది నిశ్చయంబు॥

లక్ష్మణ శతకంఠుల యుద్ధము.

అనిదానవుని బలుకవిని రాఘవానుజుడు । ధనుజాధమా నీకు తగ

దిట్టులాడ॥ అతనిగెల్చుటకునీకలవిగాదెన్నటికి। అసమానవైరంబుయత
నిచేనినీకు॥ అతనిగూల్పంగలేవతనిచేగూలెదవు। నిఖిలేశుడాతనికినీవనగ
నెంత ॥ బాణానలముచేతభస్మమైపోయెదవు। నిజముగానతనిచేనీకుమర
ణంబు॥ అఖిలాండనాయకుండవతారపురుషుండు। అతనిచేగూలేవుఅసు
రుడానీవు॥ ఇంద్రజిత్తునిబట్టియేపుమాపినయట్టి। యెరుగవానాయొక్క
శరలాఘవంబు॥ కదసికండలుజేతుమెదలకుండగనిన్ను। సురవైరియీ
వేళచూడునాదుమహిమ॥ అనిఘోరబాణంబులాదనుజుపై వేసె। నాగ్ర
హంబునరాఘవానుజుండపుడు॥ రాఘవానుజుడేయురౌద్రాస్త్రములు
గూల్చి। అనలబాణము లేసెనసురనాయకుడు॥ అనలశరములుజూచి ఆ
రాఘవానుజుడు। వరుణబాణము వేసివాటిసరిపుచ్చె॥ ఆరీతిదునుమాడిఅ
సురనాథునిపైని। తీవ్రశరమొకటందిధీరుడై వేసె ॥ నేలనింగియుదిశలు
నిండమంటలువెలయ। శరమెదిరిరాక్షసునిరథంబుదాకె॥ బాణాగ్నిమం
టలనుబలురథముభస్మమై। కూలినేలనునురికెకుపితరాక్షసుడు ॥ నేలదిగ్గు
ననురికినిలిచిశతకంధరుడు । గురిసెలక్ష్మణుపైనిశరపరంపరలు ॥ ఆవినదు
మదనుమాడిఆలక్ష్మణస్వామి। చెటులాస్త్రమొకటేసెశతకంఠుపైని॥శర
ముమేనునవాటిపరవశంబునుబొంది। ధరణిబడమూర్ఛిల్లెదనుజుడావేళ॥
పరవశుండై మూర్ఛబడికొంతసేపటికి। తెలిసిదిగ్గునలేచిబలుడురాక్షసు
డు ॥ శభాసురాయోరిసౌమిత్రినను। మూర్ఛబడగొట్టితివినీదుబలిమి
జూపితివి॥ నినుమెచ్చగావచ్చునీసమయంబునను। భళిభళీయనిమెచ్చిబ
లుడురాక్షసుడు॥ విల్లుసమ్ములుబూనివింతరథముననిల్చి। ధీరుడైవడినేసె
తీవ్రబాణములు॥ అవియెల్లదునుమాడిఆరామునోదరుడు। జవముతోడం
తనొక్కశరముదొడిగేసె॥ సురలుసంతోషింపశరమువురువడినేగి। దాన
వునిబలురథముదగ్ధంబుజేసె॥ రథమువికలంబౌటరాక్షసుడువెరగంది। వే
రొక్కస్యందనమువేగతానెక్కె ॥ నూరుచేతులయందు నూటువిళ్లందు

కొని। నూరుశరములువాడిగెక్రూరరాక్షసుడు ॥ జగముకంపమునొందెజ
లనిధులు ఘోషించె। కులగిరులొరిగెదిక్కులువ్రక్కలయ్యె ॥ అనలము
లుగ్రక్కుచునుఆనూరుబాణములు। వడినేగిలక్ష్మణునివరమేనుగాడె॥ బా
ణములులక్ష్మణునిమేనుదూసుకుపోయి।ధరణిభేదించిపాతాళంబుజొచ్చె॥
మరిరసాతలమంటిమరలిశతకంధరుని। తూణీరవము కేగిబాణంబులపుడు॥
మరియుశతకంధరుడుమహిమరెట్టింపంగ। శక్తిబాణముదానాగిసంధించి
వేసె ॥ భూనభోంతరములనుబాదవుచునుమండుచును । విలయాగ్నిగతి
బోలుబలుశరము లేసె॥ కులశైలములుగ్రుంగె ఘోషించెవారధులు। ఎ
ల్లదేవతులపుడుతల్లడించిరిగా॥ సౌమిత్రిభయపడుచుబలవరింపగశరము।
గురిమీరదలక్ష్మణునియురముపైగాడె ॥ హారామభూపాలఆదినారాయ
ణా। యనిరథంబునవ్రాలెనపుడులక్ష్మణుడు॥ శక్తిబాణముగాడిజీవముల్గ
డతేరి। నిలలేకలక్ష్మణుడుయిలపైనిగూలె॥ ధరణిపైవెసగూలుతమ్మునిబా
డగాంచి। విలపించెరాముండుపలువిధంబులను ॥ హామహోద్ధారకాహా
లక్ష్మణాయంచు। తగశోకమొందెసీతామహాదేవి॥ ఆవిభీషణుడునుహను
మంతుడునుబాష్ప। నివహానిర్గతరక్తనేత్రులైరపుడు ॥ భరతుడంతటవ
చ్చిబలురాక్షసునిమీద। వివిధశరములుబరపెవేలకొలదిగను॥ అవిమొ
ల్లదునువూడిఆదానవేశ్వరుడు। భరతుగనుగొనితానుమరియిట్టులనియె॥
నీయనుజలక్ష్మణుడునీల్గెనదిగోచూడు। పలుమారుజెప్పితినిపారిపొమ్మను
చు॥ పారిపోజాలకపడిచచ్చెరణమందు। అతనికంటెనునీవునధికుండవటర॥
నిన్నునారీతినేనేలబడగగూల్తు। పారిపొమ్మెటకైనభరతుడానీవు॥ బ్రతు
కాశలేకుంటెభండనంబుననిలువు। నీయనుజురీతినేనీవుచచ్చెదవు ॥ అని
వేయుబాణములుదనుజుండువేయంగ। తునకలుగనడుమనవిదునిమెభర

శతకంఠ భరతుల యుద్ధము.

తుండు॥ దనుజబాణమువిల్లుదునుమాడిభరతుండు । తీవ్రశరములుబరి

పె తెరిపిలేకుండ॥ మరియుమరియునుతీవ్రశరముల్ధతిబూని। వేసెరాక్షు
సుమేనుదూసిపారగను॥ భరతుజేసినతీవ్రబాణములువడిదాకి। దూసిపో
యెనురాక్షుసేశుమేనంత॥ మరికొన్నిబాణములుబరపిరాక్షుసునూరు। చా
పములదునుమాడెసాహసోద్ధతిని॥ అసురుర క్తకణంబులవనిబడకుండంగ।
ఆగ్నేయబాణంబులధికముగబరపె॥దానవుడుకోపించితననేత్రములయం
దు। మిగులమంటలువెలయమిన్నుముట్టగను॥ జగముభీతిలనార్చిచండప్ర
కోపుడై । రాముడదృుతమొందరాక్షసుండపుడు ॥ నూరుబాణములంది
ఘోరముష్టినివేసి। పటుశరములేతెంచెభరతునంటగను॥ భరతురథమ
వలీలభగ్నమైయిలగూలె। మరివేయిబాణములుబరిపెరాక్షుసుడు ॥ భర
తుచాపముద్రుంచిమరిసూతుబరిమార్చి । తిరుగశరములుదైత్యుదళినిజే
రెనుగ॥ బలుడుగ్రకోపుడై భరతుజంపెదనంచు। సురలుభీతిల్లంగశూలం
బుదాల్చె॥ శూలముగ్రతలీలకేలనమరించుకొని। పలికెభరతునితోడబ
లుడుశతముఖుడు॥ శూలమిదిగోవేతుచూర్ణమైపోయెదవు। దొలగిపోదూ
రముకునిలువజాలవుగ॥ అనిపల్కియాశూలమవలీలవేయంగ। అదిభాను
మండలంబనగనేతెంచె॥ ధరణియాకాశంబుతెరిపిలేకుండంగ। పెనుమం
టలెగయుచునుజనియెశూలంబు॥ శైలచయములుగ్రమగ్గజగముతల్లడమం
దె। కడువింతలోకములుకావలియుగప్పె ॥ సాగరంబులుగలిగెచంద్రసూ
ర్యాదులు। గతులుదప్పిరిమిన్నుగడగడనువణకె॥ అతిభయంకరముగానా
శూలమేతేర। భరతుడమ్ములవానగురిపించెనపుడు॥ అవియెల్లదునుమా
డియాశూలమేతేర। శక్తిబాణమువేసెస్వామిసోదరుడు ॥ శక్తిబాణము
గూల్చిచెలగిశూలంబేగ। కలసిభరతుండుకుంతలమువేసెనుగ॥కుంతలం
బునుద్రుంచి ఘోరశూలంబేగ। బలుకఠారినిబాడచెభరతుడవ్వేళ ॥ ఆక
ఠారినిద్రుంచిఆశూలమేతెంచి। భరతువక్షస్థలముబట్టిభేదించె॥ అవయవం
బులువించిఆభరతునింజంపి । పోయిశూలముదైత్యుపాదిలోనుమారె॥

ర। ఘోరశరమేతెంచికుశునిదాకెనుగ ॥ రక్తధారలుచెదరి రఘువరునినందనుడు। సొమ్మసిలియంతలోఁ గ్రమ్మరనదెలసి ॥ కడునిశాచరునిపై కన్నులెఱ్ఱగఁజేసి। అంతింతయనరానిహుంకారుడగుచు॥ పొదిలోనుబాణములువదులునూరులు వేలు। తెరిపిగనరాకుండదీటుకోలిపెనుగ ॥ వివిధశరములుమహోవేయిలక్షలకోలది। దనుజనాథునిమేనుదునియనేసెనుగ ॥ బలుడురాక్షసు ఘోరకాయమెల్లనుదూసి । కుశునిపొదిలోఁజేరెపోసగబాణములు॥ మరియురఘునందనుడుధరణిగంపింపంగ। నూరుశరములుబూనిధీరుడై యపుడు॥ జానకీరాముందుసత్యశీలుండైన। పరగసీతాదేవిపాతివ్రత్యైన ॥ ఈశరంబులుదైత్యునిన్నూరుచేతులు । తోకచుక్కలరీతిదూలిపోవలెను॥ అనిఘోరముష్టిచేనాబాణములువేసె । దనరకంఠీరవధ్వనులుమీరుచును॥ పెనుమంటలెగయుచునుభీకరాకారముగ। ఘనశరములేతెంచిదనుజానంటగను॥ ఘనశరంబులుగాంచిదనుజుండువడినేసె। తీవ్రశరములునూరుధీరుడై యపుడు॥ దనుజుఁడేసినబాణాలతులుభగ్నముజేసి। దనుజభుజమధ్యమునదాకెబాణములు॥ కల్లిబిల్లిగనున్న కారుటడవులలోను। బలుపిరంగీగుళ్లుపడినట్లుపడెను ॥ బడుగైనగొడ్డళ్లుయడవినరికినరీతి। చెండాడెనానిశాచరునిహస్తములు ॥ ఒక్కహస్తంబైనదక్కకుండగజేసి। కుశునిపొదిలోదూరెఘోరబాణములు॥ శాకలూడినమానుచందమునరాక్షసుడు। నిర్వ్రణహృదయుడై నిలువబడియుండె॥ అంతలోపలలవుండనలాస్త్రములుబూని। దనుజరక్తకణంబులణగవేసెనుగ ॥ కడుమేనురక్తంబుగారకుండగలవుడు। మరిమరియుననలశరములునువేసెనుగ॥ బాహువులుమూలుటకుబలుచింతనొందుచును। దనుజనాథుడుబ్రహ్మాదలచెనయ్యెడను॥ కరములెప్పటిరీతికడుసుందరంబుగా । వెలయగాదనుజునకువెంటనేమొలచె॥ దనుజుడెప్పటిరీతితనరథంబుననిలచి । లవకుశాఖ్యులయొక్కలాఘవముజూచి॥ బాలులనినిస్సారపరిచినందుకునెల్ల । జూపినా

రేవారిశూరత్వమెల్ల ॥ పశుపతియుగ్మమో భైరవయుగ్మమో । యనగ దోకిరియిద్దరన్నదమ్ములును ॥ బాలకులలాఘవబలపరాక్రమములకు। మె చ్చవచ్చునుగానిమిన్నకుందుగుగ ॥ ఖండింతుబాలకులగర్వమెల్లనుదూ ల। తలిదండ్రులిద్దరునుతల్లడించగను॥ అనుచుతనయున్నారుకనులెర్ర జే యుచును । పదిపదులుకోళ్లతోపళ్లుగొరుకుచును ॥ ఉగ్ర ఘోరశరంబు లొకనూరుసంధించి। యిరువంకలనుగాడవేసెబాలులను ॥ కుశలవులిద్ద రును ఘోరశరములుదాకి। అద్భుతంబునగూలిరారామయనుచు॥సీతా మహాదేవిశ్రీరామచంద్రుండు। అధికశోకాతురులుఆయెనవ్వేళ ॥ హాహా రీయనిమింటనమరాధిదేవతులు। రంజనల్చెడివిచారగ్రస్తులైరి ॥ హను మద్విభీషణులుఅతివిలాపమునొంది। రెల్లవేడ్కలుదప్పితల్లడిల్లుచును॥ వి జయుడంతటవచ్చివీరప్రతాపుడై! తండ్రిజంపినపగలుతాదీర్తుననుచు॥

శతముఖునితో విజయుడు యుద్ధముజేయుట.

కనులెర్రగాజేసిదనుజుకడ్డమునిలిచి । పలికెరాక్షసుతోడబలుకో పమునను॥ ఓరిరక్కసుడమావారిగొందరిజంపి।వెలయరణరంగమునవీర వీగెదవు॥ ననుగెల్వనీగందుతనమునాకగపరుచు। చూచెదనునీయొక్క శూరగర్వమెల్ల॥ అనియొక్కపెట్టుననసురుపైబాణములు। పెక్కుకోటులు బరపిభీకరాకృతిని॥ తెరిపిలేకుండంగతీటుశరములుబూని । మరిమరియు రాక్షసేశ్వరునిపై వేసె॥ రఘువరునిపౌత్రుండురాక్షసునిమేనంత। దునిసి పోవగవేసెఘనబాణతతులు॥ రక్తధారలుమేనరాకుండబరిమార్చె।నా జ్ఞేయబాణంబులందిబాలకుడు ॥ బాలకుడుకోంచెంబుభండనముదొడ్డద ని। సురవరానీకములుజూచిమెచ్చిరిగ॥ తాతరాముడుమెచ్చతనుసురలు దీవింప। నంపవెల్లినిముంచెనసురునిటుబట్టి ॥ ధీరతనురాక్షసుడుతెప్పిరిల కుండంగ। ఘోరవిశిఖావళులుగ్రుమ్మరించెనుగ॥ రథముగూలగనేసిర థసారథినిజంపి। దునిసిరాక్షసుమేనుదూసిపోగొట్టె॥ తెరిపితెన్నునుగురు

తుత్తేటగనపడకుండ । నంపవెల్లినిముంచెనసురుగ్నిబట్టి ॥ నిర్వాణహృద
యుడైనెపమేమిలోచకను। తత్తరంబునుబొందెదనుజనాయకుడు ॥ తత
త్తరంబునుబొందితనకేమిదోచకను । తనలోనుతానిట్లుతలపోయదొడ
గె॥ అమరాదిసురలతోసప్తదిక్పతులతో। పోరుగావించితినిపూర్వకాల
మున॥ ఇట్టిశూరతమీరినెవ్వరైననుగాని । పూనినాకెదురిచ్చిపోరాడ
లేదు॥ వీనిపినతాతలునువీనిపినతండ్రులును । వీనిజనకుఁడుగూడవీరరణ
మునను॥ వారంతనాచేతపోరగూలినమాట। కనులజూచెనుగానివెనుక
దీయడుగ॥ పసిబాలకుడువీడుబలమెన్నవధికంబు। యెట్టులబ్బెనోవీనికీబా
హుబలము॥ ఇట్టిబెడిదంబైనయుద్ధంబుగనలేదు । యిట్టిశూరునితోడనె
ట్లుబెనగుదును॥ పసిబాలకుండింతభండనంబొనరించె। నారాముడింకెంత
అనఘూనబలుండో॥ వీనిగెలువగలేకవెరగొందెనామనసు । యిలతలాధి
పురాముగెలువంగగలన॥ తల్లిచెప్పినరీతితరుణిజానకిదేవి। భండనంబున
నన్నుబరిమార్చునేమో॥ గెలువశక్యముగాదుతొలగిపోవగనియదు। ప్రా
ణంబుపైయాశపడరాదుయికను॥ చూపవలెనాయొక్కశూరత్వమంత
యును। యెట్లయినమంచిదేయనుచుదానవుడు ॥ ఘోరముగసాగర
ముఘూర్ణిల్లుచందమున। పదహతమైపట్టిపన్నగమురీతి॥ విలయకాలము
నాటివీరభద్రునిపోల్కె। మోములన్నియుచాలముల్లగొలుపుచును॥ బా
లకునిపైపల్లుపటపటనుగొరుకుచును। కనులెఱ్ఱజేసిసింగముపోల్కెమెర
సి॥ సరసగలవేరొక్కస్యందనముపైనెక్కి। ధనువులుబాణములుతనకర
ములంది॥ పద్మజాండములెల్లపగిలిబీటలువార । నారిటంకృతులెల్లబో
రుకొల్పుచును॥ కాలదండములనగమైలైనబాణములు। రాముపౌత్రుని
పైనిరాక్షసుడువేసె॥ వినువీధినంటంగమిన్నుమంటలెగయుచును। ఇనకిర
ణములబోలిజనియెబాణములు॥ గనుగొనుచువిజయుండునసలాస్త్రము
లువేసె। తునియలుగనడుమనవితూలవేసెనుగ ॥ అవితూలవేయుటకు

నుగ్రుడై రాక్షసుడు। పరువడినిరాక్షసబాణముల్బరపె॥ మిడిగ్రుడ్లుఘోర
లునుకడుభయంకరముగా। వికృతరూపములుగావెలసెబాణములు॥ ది
క్కులంటగజాలుదీర్ఘబాహులుగలిగి। పెనుమంటలెగయుచునుజనియె
బాణములు॥ ప్రళయార్కతేజుడై బలుడుతావిజయుండు। ఉగ్రుడై వైష్ణ
వాస్త్రముప్రయోగించె॥ అంధకారముగూల్చునబ్జమిత్రునిరీతి। దను
జుబాణములెల్లదగ్ధమొనరించె॥ బలుడుశతకంఠుండుపులకాంకురుండగు
చు। మితిలేనికోపంబుమతిదలంపుచు॥ కొదువశరములచేతకూలడికబాలు
డని। దొడగెబ్రహ్మాస్త్రంబువడిగరాక్షసుడు॥ పొగలుమంటలుమింటభుగు
లుకొనిచెదరంగ। బాలకునిపై వేసెబ్రహ్మాస్త్రమప్డు॥ ప్రళయగర్జితము
గాప్రళయార్కతేజమై। కాళీకరాళమై ఘనశరములేసె॥ అంబుధులు
ఘూర్ణించెనవనితల్లడమందె। భీతిల్లెలోకములుబెదరెనిర్జరులు॥ సీతామ
హాదేవిశ్రీరామచంద్రుండు। కలువరింపుచునుండ్రికటకటాయనుచు॥ హ
నుమద్విభీషణులుఅతికంపమునుబొంది। యెల్లదిక్పాలకులుతల్లడించిరిగ॥
అనలములుగ్రక్కుచునుఆదివ్యశరమేగి। పరగవిజయునియురము బట్టిభే
దించె॥ అవయవంబులుచింపిఆవిజయునిజంపి। ధరణిభేదించిపాతాళంబు
జొచ్చె॥ తిరిగిమహోత్వరితంబుమీరగవచ్చి। పదిలముగదానవునిపొదిజే
రెశరము॥ హాలోకనాయకాహామహోద్ధారకా। యనుచువిజయుడుగూ
లెయుద్ధరంగమున॥ బాష్పములుదొరుగంగపరమపురుషుడురాము। డతి
శోకమునగుందెనంతరంగమున॥ సీతామహాదేవిచింతజెనగుచునుండె।
హనుమద్విభీషణులుఅతిదుఃఖులైరి॥ ఏలతెచ్చితిమియీబాలిరామునికం
చు। ఖేచరబృందములుఖిన్నులైయుండ్రి॥ అంతటనుశతకంఠుడతిరోష
మొదువంగ। రామభద్రునియెదుటరథమునిలిపించె॥ పద్మగర్భాండము
లుపగులంగనార్చుచును॥ జగములన్నియుసమయజేయునట్లుగను॥ మ
ధ్యాహ్నమునవెలయుమార్తాండుచందమున। త్రిపురసంహారురీతిధేజరిల్లు

శతముఖుడు రామునిపై యుద్ధమునకు వెడలుట.

చును॥ రథమునడిపించుకొనిరామభద్రునియెదుట। నిలచిబలుగర్వమున
బలికెరాక్షసుడు॥ నరవరుడనాసహోదరులైనరావణ। కుంభకర్ణాదులను
గూల్చిచంపితివి॥ నేనుగలననిభయమునీకేమిలేకుండ। నావారలనుజంపి
నావురానీవు॥ వారలందరునునావారలనిభయమేమి। ఆత్మలోపలదోప
దాయెరానీకు॥ వారినటుబరిమార్పనూరుకుందునటంచు। నీవుమదిలో
నెంచినావుగావలెను॥ జ్ఞాతులమనుకున్నకారణమేమిటికి। కష్టసుఖముల
వేళగనుపింపవలద॥ అపుడించుకంతైననావార్తదెలసితే। నిన్నయోధ్య
కనుబోనిత్తునామరలి॥ తెలియనందుకునీవుతిరిగిఅయోధ్యలో। జేరినా
వేగానియోరినరవరుడ॥ ఇన్నాళ్లుబ్రతుకుటకుసింపారగానీకు।నాయువుం
డగనాకునవుడేల తెలుసు॥ తెలిసినంతటనీవుతిరిగిపోయెడెట్లు। ఈవేళనా
చేతనీయుద్ధభూమిలో। బడగూలుటకునీకుబ్రహ్మవ్రాసెనుగ ॥ లావణ్య
మైననాలావెరుంగవునీవు। శరణుగైకొనునిన్నుకరుణజూచెదను॥ నావా
రలనుగూల్చినావన్నకోపంబు। మానిరక్షింతునోమనుజవల్లభుడ॥ ప్రా
ణంబుపైనాశభావమునలేకుండె। సమరంబుసేయరాచావునిజమౌను॥భ
యపడకనీబాహుబలపరాక్రమమెల్ల। భీకరాకృతిమీర నాకుజూపుము
గా॥ నీబాహుసారంబునీప్రభావమునెల్ల। బలిమివ్యాపారంబుపారదోలె
దను॥ నీవనగనాకెంతనిర్జరేంద్రునిసర్వ। దిక్పాలకులనెల్లతీటణంచితిని॥
కార్యధురంధరుడఘనకీర్తికాముడను। అగణితంబుగనుముజ్జగములేలితి
ని॥ నాపేరువినుమాత్రభూపాలవరులెల్ల। సందుగొందులదాగియుందురే
వేళ॥ వెలయునాప్రఖ్యాతివిన్నంతమాత్రమున। నెడబాసిపారుదురుయ
మదూతలైన ॥ గరుడకిన్నరయక్షగంధర్వవరులెల్ల। గుండెలవయుచు
నుందురెందుజూచినను॥ బుద్ధిహీనతచేతపోరుకరుదెంచితివి। నీవేమిజేసె
దవునీకర్మఫలము॥ నీతోసమానముగనేనుపోరొనరింప। నగ్గలంబుగమ

శతకంఠుడు రామునిదూరుట.

కనుసిగ్గుబొందుమర॥ అనదగవునాకునీవెంత నేనెంత యే। నగదోషచందంబునగుబాటుమీరు॥ మంచుబిందువునీవుమార్తాండనిభ మేను। మహిష జంతువునీవుమదగజము నేను॥ కలితశృంగమునీవుకనక మేరువు నేను।హరిణజంతువునీవుహరిపతిని నేను॥ వరపర్వతమునీవువజ్రాయుధము నేను। కలవంకమవునీవుఖగరాజు నేను॥ఘనవృక్షచయమీవుకడుకుఠారము నేను। వనటమేకవునీవువ్యాఘ్రింబు నేను॥ హీనపన్నగమీవువైనతేయుడ నేను। మశకజీవమవీవుమత్తకరి నేను॥ క్రొవ్వుమీరినగొర్రెకొండదాకినరీతి। ననుపోతుమదగజముకైనయిచ్చురీతి॥తృణముమేనువుతోడతులదూగుచందమున। తగుమననినాతోయుద్ధముకువచ్చితివి॥నడువడైననునీకున్యాయమార్గము లేదు। భావించిచూడంగపరమద్రోహుడవు॥ చిన్నప్రాయమున నాడెస్త్రీహత్యజేసితివి। తాటకినిజంపితివితప్పెదెలియకను॥ శబరియెంగిలిపళ్లుచాలభక్షించితివి। కులహీనురాలనకగుణవిహీనుడవు ॥ అరయరావణుడునీయాలిగొనిపోవంగ। నెరివాలిజంపితివినిష్కారణంబు॥ సీతబెళ్ళాడుటకుశివువిల్లువిరిచితివి। ఇలమహాదేవునకునెగ్గుజేసితివి॥ రావణుడుచరగొన్నరమణిసీతనుదెచ్చి। యేలుకొనుచున్నావుయెగ్గుదెలియకను॥ ఈలాటివానితోనేనెట్లుసమముగా। నెదురిచ్చిపోరుదునుమరిలజ్జలేక ॥ నాకోటపై నీవునడచివచ్చినవెనుక। చంపకుండగవిడువసహజంబుగాదు॥ నినుబట్టినదియింతునిజముగానీవేళ। చావుసిద్ధమునీకుజనవరోత్తముడ॥ అనియిట్లుమదముచేనతిమత్సరముచేత । పలుమాఱుశతముఖుడుపలికెగర్వమున॥ పలుకులెల్లనుచాలములుకులై శ్రీరామ । విభుడునప్పుడునుకినుకనెలయనిట్లనియె॥ శతముఖునీవింతసామర్థ్యదడవటంను । తెలిగెనీప్రభావ్యాతిజెప్ప

రాముడు శతముఖునాక్షేపించుట.

కోపలెన॥ నీసమాచారంబునిజశీలమార్గంబు। నీవుచెప్పగనేల నేనెరుంగు

దును॥ ఇంద్రాదిదేవతలునెల్లదిక్పాలకులు। నెవుడునీప్రఖ్యాతినేర్పరిం
చెదరు॥ బ్రాహ్మణద్రోహంబుపరమమార్గమునీకు। నన్యాంగనాసక్తిఆ
త్మనిశ్చయము॥ పరధనముపరహింసపరికింపనీసొమ్ము। సిరుముగజేసెదవు
చెడుగుణములెపుడు॥ మునిహోమభంగమునుఘనపతివ్రతచరయు। నర
యనీమదికినిష్టాచారగరిమ ॥ సాధుహింసలయందుసకలదోషములందు।
నిత్యముగావర్తింపనీపుట్టినిల్లు॥ నీవుజెప్పగనేలనేనేయెరుంగుదును। నీచ
మార్గములైననీప్రభావములు॥ నిన్నమాహనుమంతునీగుండెపైబొడచి।
మకుటములుపడదన్నుమాటలెరుగుదుము॥ తలలెల్లబగిలిరక్తముకాల్వ
లైపారి। నేలబొరలిననీదునిజమెరుంగుదుము॥ కాంతసీతాభయంకరరూ
పముకుజడసి। పారిపోయిననీదుబలమెరుంగుదుము॥ మాయలుమబ్బులు
మరిముచ్చుగుణములు। చాలగలిగిననీదుచందమెరుగుదుము ॥ కణ్వము
నికూతురినికదసిబలిమినిబట్టి। స్త్రీహత్యజేయునీచేష్టలెరుగుదుము॥ తా
పసేంద్రుండు నీతలలన్నిగూలంగ। శపియించునట్టియాచందమెరుగుదు
ము॥ ఏలజెప్పెదవుమాకీలాటిబీరములు। కేరిమాటలవల్లక్రియలేదుసుమ్ము॥
ప్రజ్ఞావిశేషములభయపడమువేశంబు। నగుపరుచునీయందుదగుపరాక్ర
మము॥ భక్తురాలైశబరిఫలములర్పించినది । అనుభవించితిమిమాకది
యేమితప్పు॥ అనుజునిబరిమార్పనాలాయపడియుంటె। వాలిబరిమార్చి
తిమివాస్తవమెదనుజ॥ తపసిబాధలమాన్పతాటకినిగూల్చితిమి।అదిమా
కుస్త్రీహత్యయనగబనిలేదు॥ జనకరాజుప్రతిజ్ఞచేసిహరుచాపంబు। దుని
మించెనాకేమిదోషంబులేదు॥ అఖిలజగములుమెచ్చనగ్నిసాక్షిగజేసి।క
రమొప్పజానకీతరుణిగొంటిమిగ॥ దుష్టులనుశిక్షింపశిష్టులనురక్షింప।నా
లాయమైయుంటిమసురుడామేము॥ నీవలెనుమునిబాధనిరతంబుగావించి।
కడుపాపకర్మములకొడిగట్టలేదు॥నీవుపుణ్యాత్ముడవునేనుపాపాత్ముడను।అని
నీవుపలుకంగనధికుడవుగావు॥తనదునడువడిలోకజనులెన్నగావలెను।తన

గొప్పతా జెప్పఘనమేమి లేదు॥ పలుమారు నీవిట్లు ప్రల్లదములాడంగ। రా
దు ప్రఖ్యాతేమి రంజిల్లబోదు॥ తెలిసినది నీయొక్క బలిమి సాహసవృత్తి। హ
నుమంతు చేమాకు నసుర నాయకుడ॥ అగుపరుచు నీయందు దగు పరాక్రమ
మెల్ల। క్రియ లేదు నీయొక్క పలుకుల - దేమి॥ అనివాయుజుని మీద తనువు నిలి
చి వెలుగొండె। రాము వెంటను సీత రంజిల్లుచుండె॥ హనుమంతు చాటున
ననలాస్త్రములు బూని। పొసగ విభీషణుడు పొంచియుండెనుగ॥ శ్రీరామ
వాక్యములు చెవిలోన శూలములు। బరిపినట్లుగ దోచి కరుకు రక్కసుడు॥ ప
టపటను దంతములు పగులంగ గొరుకుచును। ప్రళయకాలము రుద్రుపగిది
బోలుచును॥ ఘూర్ణిలుచు నారిటంకృతులొప్ప జేయుచును। రవిచంద్రు
లను గాంచు రాహు చందమున॥ మదగజము సింహమును మార్కొన్న చం
దమున। దంతి తోడుత దంతి దాకొన్న రీతి॥ భైరవుని చందమున బలుడు శత
కంఠుండు। రథము దోలుకు వచ్చి రాము సన్నిధికి॥ ఉరువడిని తన రథము బర
పబీటలు బారి। పుడమి పరాగంబు వడినపుడు మొగసె॥ ధరణి భయపడి మిం
టదాగ బోయిన రీతి। గడువడిని నాకాశ గంగ లోగలసె॥

శతకంఠుడు రామునితో యుద్ధము జేయుట.

దానవుడు కోపమున దాకి రఘువరుపైని। చేబూని సంధించె శరము
లొక నూరు॥ అయోధ్యానాయకుండా రామచంద్రుండు। దనుజు శరము
లు గూల్చె తక్షణంబునను॥ తక్షణంబున నిట్లు దనుజ శరములు గూల్చి। బా
ణవర్షము గురిసె దానవునిపైని॥ బలుమంట లెగయంగ బ్రహ్మాండములు
నిండ। తన శరంబులు గప్పె దనుజుపైనపుడు॥ తన బలిమి యేర్పడగ ఘనుడు
రఘునాయకుడు। ఘన శరంబులు వైచె దనుజుపైనపుడు॥ నరనాయకుని
శరములురువడి నిజను దెంచి। యెదుటుగా రాక్షసుని వదనంబు నాటె॥ వద
నములు కంఠములు వడలంతయును నాటి। రక్తసిక్తుండయ్యె రాక్షసుండపు
డు॥ దనుజు మేనున రక్షకణములొలుకక యుండ। ననల బాణము వేసెనపు

డురాఘవుడు॥ దానవుడుకోపమునమానవేంద్రునిమీద। ఘనశరంబులు
నొక్కగతినూరువైచె॥ పెనుమంటలెగయుచునుభీకరాకారముగ। జను
దెంచెబాణములుజనవరునిబొదివె ॥ అనలశరములుబూని అఖిలాండనా
యకుడు। అసురబాణములెల్లనవనిబడగూల్చె॥ సమరథులిద్దరునుచలము
గొనిపోరంగ। సురలోకములవారుచూడవచ్చిరిగ॥ మదగజముమదగజ
ముమార్కొన్నచందమున। గగనంబుగగనంబుగవయుచందమున॥ ఇ
నుడినుండునుగూడిజెనగుచందంబునను। వారాశివారాశిబోరుచందము
న॥ సింహంబుసింహంబుచెలగిపోరినరీతి। కనకాద్రికనకాద్రిగతినిమార్కొ
నితి॥ గజదానవుడుమహేశ్వరుడుపోరినరీతి। వృత్రాసురుండింద్రుడొప్పు
చందమున॥ జానకీనాయకుడుశతకంఠుడనుగండు। మిగిలిదలపడిరొక్కప
గిదినిద్దరును॥ ధీరులై సింధుగంభీరులై కనకాద్రి। ధీరులై యిద్దరునుపోరొ
నర్చిరిగ॥ సమరథులుసమబలులుసమరసన్నాహరులు। దలపడిరిఘనభు
జాదర్పములువెలయ॥ వారిద్దరిరీతిపోరొనర్చుచునుండ। భండనోద్దండప్ర
తాపంబువలన॥ ధరణిదిద్దిరదిరిగెతారకలిలరాలె। ఘోషించెవారధు
లుగూలెశైలములు॥ దిశలుకంపమునొందిదిక్పాలకులొరింగె। నిర్జరాదు
లుమింటనిర్వీణులైరి॥ కాలంబులెక్కింపగాదొణంగెనుబ్రహ్మ। కదుసూ
ర్యచంద్రులునుగతులుదప్పిరిగ॥ పార్వతీశుడుబ్రహ్మపాకారిగూడుకొని। వి
లయకాలమునాటివిడ్డూరమనిరి ॥ ఆకసముపైవైపునరసిచూచుచునుం
ద్రి॥ మాటమాటకుచాలమరిభీతిగొనుచు ॥ తనబాణములుగూలిదగ్ధమై
పోయెనని। కాలాంతకునిరీతికదసిరాక్షసుడు॥ పదులునూరులువేలుబహు
లక్షబహుకోట్లు। శరములుద్ధతిద్రవేసెనరనాథుపైని ॥ పొగలుమంటలు
వెలయమిగులవేడిమిమీర। భానుకిరణములనగబరగెబాణములు॥ అది
గాంచిరఘురాముడత్యుగ్రకోపమున। దివ్యశరములునూరుదీకొల్పెనవు
డు॥ పెనుమంటలెగయుచుభీకరాకారముగ। నసురుబాణములెల్లహత

మొనర్చెనుగ॥ చాలరౌద్రాకృతినిశతకంఠుడప్పేళ। విలయకాలాంతకు
నివిధినిమండుచును॥ తననూరుచాపములఘనశరంబులుబూని। కంఠీరవ
ధ్వనులుగదురవేసెనుగ॥ మరియుమరియునుతీవ్రశరములుద్ధతిబూని। నర
నాయకునిమేనునాటవేసెనుగ॥ జగముభీతిల్లంగసింహధ్వనులుజేసి। బలు
శరంబులురామభద్రునేసెనుగ॥ దనుజబాణములెల్లతనమేనుపైనాటి। ర
క్తధారలుచెడరెరామభద్రునకు॥ తీవ్రశరములుబూనితెరిపిలేకుండంగ।
దనుజవల్లభుమేనుదునియవేసెనుగ॥ తనువంతయునురక్తధారలుజ్వాలము
గుచు। ఝర్ఝరీకృతుడాయెజానకీవరుడు॥ మదినేమిదోచకనుమానవా
ధీశుండు। నిశ్చేష్టుడైతానునిలచియుండెనుగ॥ అఖిలాండనాయకుండా
రామచంద్రుండు। చేతులాడకనునిశ్చేష్టుడైయుండె॥ దానవునిబాణము
లుమేనంతటనునాటె। నిశ్చేష్టుడైయుండెనిఖిలవల్లభుడు॥ చూడవచ్చిన
యట్టిసురవరానీకములు। కనులనశ్రులుదొరుగకటకటాయనిరి॥ పాతకు
డుశతకంఠుప్రల్లదములాడుచును। మనుజవల్లభుగూల్చుమదిదలంచుచు
ను॥ సమయమిదియేరామచంద్రునిజంపుటకు। ననుచుపటుకాండములు
గొనిముష్టివేసె॥ శరముశరమునునాటతెరిపిలేకుండంగ। బలుదురాము
నిపైనిబరపెబాణములు॥ దిశలునాకాశంబుతెరిపిగనరాకుండ। బహు
కోట్లురాముపైబగపెబాణములు॥ నరవరానీకునాలావుగనజేతుసని। గు
రిసెనమ్ములవానతెరిపిలేకుండ॥ బాణాగ్నిలోగుందిపడురాఘవాయనుచు।
డీకొల్పెబాణములుతెరిపిలేకుండ॥ శతకంఠనామంబుసర్వజనభయకరం।
బెరుగవాయనిశరమువేసెదైత్యుండు॥ ధరణియూకాశంబుతెరిపిలేకుండం
గ। పెనుమంటలెగయుచునుజనియెబాణములు॥ భూనభోంతరములను
బాదవుచుమండుచును। ఘనశరములేతెంచెమనుజేశుబాదువ॥ సురవను
లుభీతిల్లెనూర్యుండుగతిదప్పె। వ్రాలెనక్షత్రములుశైలములుగూలె॥ జ
గముకమ్మరిసానపగిదిగిరగిరదిరిగె। చిట్టచీకటిగ్రమ్మెనష్టదిక్కులను॥ సీ

తామహాదేవిచింతింపగాదాణగె। రావణానుజుడుహారామంచువగచె॥
ఆవచ్చుబాణంబులన్నికన్నులజూచి। అసమానవీరుండుఅంజనీసుతుడు॥
బాణములురఘువరునిమేననాటుకయుండ। నడ్డంబుగాబెట్టెనపుడువాలం
బు॥ అఖిలనాయకునెదుటనడ్డంబుగానిలిపెతనవాలమొకవింతపెనుగొం
డరీతి॥ వజ్రశైలమురీతివాలమడ్డమునిలిపి। ఘనపుణ్యచరితుండుహనుమ
దాంహ్వయుడు॥ పెనుమంటలెగయుచుదనుజేశుబాణములు। వచ్చివా
లముదాకివడిగూలిపడియె॥ గిరిబోలివాలంబుశరములకునడ్డమై। యుండె
శరములుదాకిగుండపిండయ్యె॥ దానవునిబాణములుదాకిగుండై పోయెప
వనజునివాలంబుబలిమియెంతటిదొ॥ తనబాణతతులెల్లహనుమంతువాల
మున। దాకిగుండై పోవదానవుండపుడు॥ విలయకాలానలమువెలయుచుం
దంబునను। తననూరుమొగములనుపెనుమంటలెగయ॥ లెక్కలేకుండం
గపెక్కుశరములుఁదొడగి। ఆర్చుచువడివేసెనపుడురాక్షసుడు॥ వాయు
నందనువాలవజ్రశైలముదాకి।దనుజుబాణములెల్లతునియలై పడియె॥ మ
రికొంతసేపటికిమనుజనాథుడుదెలసి। దివ్యశరములుదీసిధీరుడై యపుడు॥
ఘనభుజాటోపుడై కనులెఱ్ఱజేయుచును।దానవునిపై వేసెదప్పకుండగను॥
అదిదానవునిదాకినన్నిచూర్ణంబయ్యె। దానవునితనువెంతదట్టమోకాని॥
దనుజుమేనునుదాకితనబాణతతులెల్ల। చూర్ణమగుటకురాముచోద్యము
నుబొంది॥ ఘనుడుశతకంధరునితనువుబలువజ్రంబు। కాకన్నబాణములు
ఖండితములౌనె॥ దనుజుతనబలమెల్లదాఖలాగనుపించె। నిట్టిశూరుండు
లేడీలోకమునను॥ అనిరామచంద్రుండుమనమునుద్దేశింప। దనుజుడంత
టవీరదర్పితుండగుచు॥ తననూరుచాపములఘనబాణములుబూని। రఘు
వరునిపై వేసెరాక్షసుండపుడు॥ అవియుతొల్లింటివలెహనుమంతువాలం
బు। దాకిచూర్ణంబయ్యెతత్క్షణంబునను॥ అందుకనువుడుచాలఆగ్రహయుం
డై మండి। పటపటమనుచునుపళ్లుతాగొరికె॥ కనులెఱ్ఱజేయుచునుకడు

భయంకరముగా । హనుమంతుపై జూచిఅసురవల్లభుడు ॥ తనబలంబున తానుజనుడెంచిహనుమంతు। వాలంబుదునుమాడవలెనంచుదలచె॥ ఆ రాక్షసుండపుడుహనుమంతువాలంబు । దునుమాడవలెనంచుతనమదిని దలచె। తనబలంబులబిలచిహనుమంతువాలంబు। ఘనశరంబులకడ్డుగా నిల్పినాడు॥ మర్కటచేష్టలనిమహిలోనజెప్పుదురు। దాఖలాగనసరచెత రుచరేశ్వరుడు॥ పొసగహనుమంతునకుబుద్ధివచ్చేలాగు। తోకముక్కలు గాగతునియవలెమనసు॥ తండతండంబుగాతుండతుండలుగాను। ఖండ ములై వాలిలఖండించవలెను ॥ అడిదములుబట్టుకొనిఅందరొక్కమ్మడిని। సమపుడిమీవెంటనడిచివచ్చెదను॥ అనిబలంబులుతానునరుగుడెంచుచు నుండ। సదిగాంచిశ్రీరాములధికకోపమున॥ ఒక్కపెట్టునగదిసివచ్చుబల ములజూచి। తలయూచిముమ్మారుతాటించియపుడు॥ అసురబలములనె ల్లనతివేగగూల్చుమని। పాశుపదాస్త్రంబుభక్తితోదీసి॥ తనకరంబుల బట్టిఘనభక్తిబూజించి। రిపుసంహారముజేయుమిప్రుడునీవనుచు॥

రాముని పాశుపతాస్త్రము సర్వరాక్షసులనుజంపుట,



దృష్టించిరఘురాముదివ్యబాణంబపుడు । అభిమంత్రితమునరించి అసురుపై వేసె॥ అది రెండుమూడుమొయరయపదినూరులై । వేలులక్ష

లకోట్లు వెలసి భువినిండె॥ అర్బుదములై మహానిర్బుదములై మహా। ఖర్వం
బులై లెక్కగానరాకుండ॥ అష్టదిక్కులుయవనియాకాశములునిండె। చె
దరిరాక్షసకోట్లు బెదరిపారగను॥ శతకంఠుబలముచండాడగా దొణగి। వె
లయంగనాబాణవివరమెట్లనిన॥ ఒక్కొక్కదనుజునకునొక్కొక్కమై దేసి।
బాణములై నేలబడగూల్చెశరము॥ దానవునకై దేసిబాణంబులై తగిలి।
సకలదానవబలముసరివుచ్చెశరము॥ అలసారధికివేయుబలుశరములై దూ
సి। యెల్లసారధిగదిసియేపుమాపెనుగ॥ గజముకొకయేనూరుకాండంబు
లై దూసి। గజబృందములనెల్లగడతేర్చెశరము॥ గుఱ్ఱమునకొకనూరు
ఘోరవిశిఖములగుచు। నశ్వసముదాయములనణగించెశరము॥ బలుర
థమునకులక్షబాణంబులై దూసి। రథములన్నియుబట్టిరట్టాడెశరము॥ కే
తనంబునకువిఖ్యాతంబుగామూడు। లక్షలై యఖిలంబులట్టాడెశరము॥ ర
థికునకునరువదిలక్షలై చండాడి।। అఖిలదిక్కులపొంకమణగించెశరము॥
అడవినరికినరీతినఖిలబలములనెల్ల। చండాడిసరివుచ్చెశీఘ్రముగశరము॥
పేసకై నాయొక్కవీరుండునిలకుండ। మడియజేసెనుబాణమహిమయెట్టి
దియొ॥ కంటకుండైనశతకంఠుడొక్కడుదక్క। కొదువరాక్షసబలము
గూలెసర్వంబు॥ శ్రీరామవిభుదివ్యశరమహిమయెట్టిదో। బదుగురాక్షసబ
లముగడియలోగూల్చె॥ ఒక్కబాణమువేసిపెక్కులక్షలకోట్లు। నర్బుదం
బులుగూల్చెనసురేశుబలము॥ శతకంఠడొక్కడేమతివిహీనుండగుచు। ది
క్కుమాలినవాని తెరవునుండెనుగ॥ అభ్రతలమునసిలిచిఅమరాదిదేవతు
లు। పరమసంతోషమునభాసిల్లిరపుడు॥ తనసేనయావత్తుధరపైనిగూలె
నని। చింతించివొకకొంతసేపుదానవుడు॥ రథికులందరుగూలెరాక్షసబల
మణగె। నరనాయకునిదివ్యశరమహత్వమున॥ శరమొకటిమంత్రించిసర్వ
దానవబలము। నరగడియలోగూల్చెనరవరోత్తముడు॥ ఒక్కబాణంబ
య్యెపెక్కులక్షలకోట్లు। నరవరుడుమంత్రించెనంతలోపలను॥ తల్లిమా

టలుయిప్పుడుదాఖలాగనుపించె। సిగ్గుమాలినరీతిజేరుదునుపురము॥ పుర
రాక్షసస్త్రీలవారలంతజచ్చుటకు। ఘోరశోకంబుననుగోలపెట్టుదురు॥
పురుషులందరుపోరపాలసినారనినేను। యేరీతిజెప్పెదనుఇంతులకునెల్ల॥
పురికిజేరుటకంటెమరణత్వమేమేలు। నరవరునిగెలువంగ తరముగాదిశ
ను॥ బ్రతుకాశపడిపురికిపారిపోయినవల్ల। మనవారునవ్వుదురుమగతనము
గాదు॥ శూరత్వముననిలచిపోరొనర్పగవలయు। దైవగతియేరీతిదనరి
యున్నదియో॥ పలుమారుచింతింపపనిలేదుయికనంచు। పొసగధైర్యము
మదినిపురికొలుపుకొనుచు॥ అధికపౌరుషముననుహుంకృతిగశతముఖుడు।
వెలయగతననూరువిల్లెక్కుబెట్టి॥ గుణరవధ్వనులచేతులశైలములుగ్రుం
గె। శేషుండుతలవంచెజగముభీతిల్లె॥ ఘోరశరములునూరువీరతనుసం
ధించి। వేసెరామునిపైనివెక్కసంబుగను॥ అవియుతొల్లింటివలెహను
మంతువాలమున। దాకిగుండైపోయెదానవుండదర॥ అవివృథాపోవుట
కనత్యంతకోపుడై। కన్నులెఱ్ఱగజేసికరుకురాక్షసుడు॥ కాలదండముల
నగమేలైనబాణములు। వేలులక్షలకొలదివేసెబాణములు॥ దిశలుభూ
చక్రంబుతెరిపిలేకుండంగ। పెనుమంటలెగయుచునుఘనశరమువేసె॥ ఘ
నశరములేతెంచి హనుమంతువాలమున। కొన్నితప్పకదాకిగుండపిండ
య్యె॥ కొన్నిరఘురాముమేనన్నిదిక్కులనాటె। కొన్నివాయుజునుదుట
గురుతుగానాటె॥ కొన్నివిభీషణునిగుండెలపైనాటె। కొన్నియావలను
న్నకొండపైదగిలె॥ దనుజశరములుయిట్లుతనుదాకియుండుటకు। నుగ్రు
డైయపుడురామావనీశ్వరుడు॥ తరుచుగాచాపమునదుర్వారమగుదహ
న। దైవతంబగుమహాస్త్రముప్రయోగించె॥ శరమిట్లుసంధించిగురిజూచి
రాక్షసుని। యురముపైవడినేసెనరనాయకుండు॥ చిచ్చులనుగ్రక్కుచు
నుశరముయురువడినేగి। త్వరమీరశతకంఠుయురముపైగాడె॥ దనుజ
నాయకునురముదూసియావలనున్న। గిరిబీటలైపోవశరమ్మేగిదాకె॥ దాన

వుడుసొమ్మసిలి తత్తరంబునుబొందె । గిరిరెండుచెక్కలై ధరణిపైగూలె॥ రాక్షసుని దేహంబురక్తమిలబడకుండ । నానలబాణము వేసెనటువిభీషణుడు॥ కొంతసేపుకు దెలసికుపితుడై రాక్షసుడు । నలుదిక్కులనుజూచిపలువరింపుచును॥ హనుమంతుదరిడాగిఅవలబాణము వేయు । వావిభీషణుజూచిఅసురనాయకుడు॥

శతకంఠుడు విభీషణుని దూరుట.



అనరానిదుర్భాషలాడుచునుకోపంబు । రేట్టుమీరుచునుతానిట్టులనిమొరుగ॥ పాపరాధీనుడా అపురావిభీషణా । కులద్రోహుడవుగోరి ఘోరపాతకుడ॥ అంకతో పలగుట్టుపొంకముగాజెప్పి । హతమారజేసినావందరినినీవు॥ ఆలాగునేమిప్పుడాలాయసజ్ఞాలు । కోరినాగుబిడ్డలనైరులకుదెలుప॥ ఓరిదుర్మార్గుడా వోరిపాపాత్ముడా । యిందరినిజంపినీకేలరాబ్రతుకు॥ వంశమంతయుగూల్చివనధిలోగలిపితివి । వొక్కనీబ్రతుకేమివన్నెకెక్కనురా॥ నారక్తబిందువులవావంటిరక్కసులు । వేలుపలసులకోట్లువెలయ

కండగను॥ పొసగపవనజువెనుకపొంచియునలాస్త్రంబు । వేసివేమనసర
క్తమింకజేసితివి॥ బలములన్నియునేలపాలాయెనారక్త। కణములందున
నైనగలుగనివ్వపుగ॥ రక్తకణములనైనరాక్షసులుజనియిస్తె। బలము
యెప్పటిరీతిప్రబలుచుండునుగ॥పాపమునకొడిగట్టిపాలుబడితివినీవు। యిం
పారసికేమియెగ్గుజేసితిరా॥ నేనుమరణమునొందనీకేమిగలుగును । నీల
కేతుడురాజ్యమేలుకుంటాడు॥ గుట్టెల్లవిడజెప్పికులమెల్లగూల్చితివి।మూ
ఘుడానీమొగముజూడదోషమురా ॥ మమ్మునందరిజంపి మానితంబుగనీ
వు। చిరకాలవశుడవై జీవమొందెదవా॥ నిన్నరణాగ్నిలోనినుగాలనే
సితిని। యీవేళమరిచినాకెదురునిలిచితివి ॥ తప్పకనీవేళతలద్రెళ్లనేసెద
ను । యెందుబోయెదవునీకెవడురాదిక్కు ॥ శ్రీరాముతోనచ్చిప్రాగుకో
కుండంగ। ప్రాణివేసితివినాపైనిబాణములు ॥ ఇటకుముందేనిన్నుయమపు
రికిబంపుదును। చాలదూరంబెంచిశాంతించియుంటి ॥ శాంతించినేనున్న
జాడనెరుగక। మాయకొనినాతోనుపోరజొచ్చితివి ॥ అంత్యకాలపుబు
ద్ధిఆసన్నమైనీవు। వైరితోసమముగావర్తించినావు॥ పలుమాటలేలయీయా
ఖండనములోనిన్ను। భూతకోటులకెల్లజేతుహారంబు॥ నినుశరణుజైకో
స్నఘనుడుజూడగనిన్ను । వారిపుత్తుచూడుసంగరములోపలను ॥ ఇంత
మాత్రమునకీవేలగర్వమునొంది । పొంచిబాణమువేయబూనసాగితివి॥
అనిఘోరముగనార్చికనులెఱ్ఱగాజేసి । శక్తిబాణముదాడగ శతకంధ
రుండు॥క్షణమాత్రమునవిభీషణుగూల్చిరమ్మనుచు। ధీరుడై వడినేసెదివ్యా
స్త్రమునను ॥ కులశైలములుగ్రుంగెకూర్మమల్లలనాడె। కడుచంద్రభా
స్కరులుగతులుదప్పిరిగ ॥ భూనభోంతరమెల్లబొదలిమంటలువెలయు ।
శరమువిభీషణునిశిరముపైగాడె ॥ శరమువిభీషణునిపైగాడితే। పరవశం
బై మూర్ఛబడెవిభీషణుడు ॥ సురలంతబెగడొందసోలివిభీషణుడు।హారా
ఘువాయంచునవనిపైవ్రాలె ॥ అవనిపై వెసగూలునావిభీషణుజూచి ।

శతదుఃఖముఖుడయ్యెఘనుడురాఘవుడు ॥ కటకటాహాయింతగతివచ్చె
నాయంచు। విలపించెజానకిపలువిధంబులను॥

రామ శతముఖుల ఘోరయుద్ధము.



మదికొంతచింతించిమానవేంద్రుడురాము। దనురుపై విలయకా
లానలుండగుచు॥ వరమధారలరీతివడిమీరబాణములు। ధీకొల్పెదనుజు
పై తెరిపిలేకుండ ॥ అదిగాంచిశతకంఠుడనలాస్త్రములుబరపి। కోపుడై
శ్రీరామభూపాలుపైని॥ వారుణాస్త్రమువేసివారించిశ్రీరాము। డాదను
జుబాణంబులన్నిచల్లార్చె॥ కుపితుడై రాక్షసుడుఘోరంబుగానార్చి। నా
గబాణమువేసెనరనాథుపైని ॥ విషములుగ్రక్కుచును వెలయంగమం
డుచును। శరములరుదేరంగజననాథుడపుడు ॥ భుజగబలములనెల్లపారి
పుచ్చుమనిచెప్పి। ఘనుడురఘునాయకులుగరుడాస్త్రమేసె ॥ మార్తాం
డతేజమైయుమహినిదిక్చక్రమై। దనుజనాగాస్త్రములుధరణిబడగూల్చె॥
కోపించిరాక్షసుడుభూపాలవరునిపయి। హస్తిశరములువేసెనాగ్రహము

తోను॥ సింహబాణము వేసెశ్రీరామజనవరుడు। హాస్తికుంభస్థలములణగిం
చివైచె॥ అతిరోషమునబొందిఅసురకులనాయకుడు। వాయువాస్త్రము
వేసెవసుధేశుపయిని॥ నరవరుండంతటనునాగాస్త్రములుబరపి। వాయు
వాస్త్రములెల్లవసుధబడగూల్చె॥ జానకీనాయకుడుశతకంఠదనుజుండు।
నొకరితీరునపోరుచుండిరవ్వేళ॥ కాలరుద్రులబోలిఘనశరంబులుబూని।
భుజలాఘవమునసరిబోరిరిద్దరును॥ అఖిలదిక్కులనప్పుడంధకారముగప్పి।
పగలురాత్రేర్పడకప్రొద్దుగానకను॥ ప్రళయగర్జితములనబలుసింహనాద
ములు। బ్రహ్మాండభాండములుబెండుపడియుండె॥ తనబాణతతులెల్లతుని
యలైపోవుటకు। చాలరోషముబొందిశతకంఠుడపుడు। కనులనిప్పులురా
లకడుభీకరంబుగా। ధనువులన్నిటదాల్చెఘనకాండతతులు॥ కంఠీరవధ్వ
నుల్గదయంగశ్రీరాము। జనవరునిపై వేసెశతకంఠుడపుడు ॥ రాక్షసునిబా
ణములురాకుండబరిమార్చె। ఘోరబాణము వేసిశ్రీరామవిభుడు ॥ అసు
రబాణములట్లుహతమార్చిశ్రీరాము। దనుజుపై రోషంబుపెనుగొనంగగ
ను॥ దానవునిబలురథముదగ్ధమైకూలంగ। ఘోరబాణము వేసికూలవే
సెనుగ॥ రథమువికలంబైనరాక్షసుడు వెరగంది। వేరొకస్యందనము వేగ
రానెక్కె॥ పుడమిగంపింపంగకనుభయంకరముగా। పెల్లార్చిదానవుడు
భీకరాకృతిని॥ ఘోరశరములుబూనిశ్రీరాముపై వేసె। తునియలుగన
డుమనవిదునిమెరాఘవుడు॥అందుకసురుడుకోపమందికార్చిచ్చువలె।మం
డుచుండగనంతమనుజవల్లభుడు ॥ ఘనశరంబులుబూనిదనుజుబాణముల
న్ని। తునియలైపోవంగదునుమాడెనపుడు ॥ చాపములుదూలంగకోపిం
చెశతముఖుడు। తననేత్రములయందుపెనుమంటలెగయ ॥ శేలశూలము
బట్టిగిరగిరనుద్రిప్పుచును। బ్రహ్మాండభాండములుపరగనార్చుచును॥ రఘు
వరునిపై విసరెరాక్షసుడుశూలంబు। విలయానలముబోలుబలుశూలమే
సె॥ కలగెసప్తాంబుధులుకులగిరుల్వ్రాసగూలె। ధరణీకంపమునొందెతార

కలురాలె ॥ అతితల్లడము నొందిరమరాది దేవతులు । సన్మార్గములుదప్పె
చంద్రభాస్కరులు॥ పెనుమంటలొలుకుచును ఘనశూలమేగంగ। తనపా
లమల్లార్చిహనుమంతుడపుడు॥ అరయవచ్చే శూలమందినడిమికిబట్టి। వి
రిచిముక్కలుజేసె తరుచరవరుండు॥ తునకలుగ శూలంబు దునుమాడె హ
నుమంతు। సురలు పువ్వులవానగురిసిరవ్వేళ ॥ తనశూలమీరీతి తునకలై
పోయెనని। రాముగూల్చెదననుచు రాక్షసుండపుడు॥ పటపటదంతములు
పగులంగ గొరుకుచును। తననూరు మోములను పెనుమంటలెగయ ॥ కేల
గదధరియించి గిరగిరవడిద్రిప్పి। విసరె రఘువరుపైని విభ్రాంతిగమర ॥ కా
లదండముబోలిక తులోకములు బెగడ । తగమింటిపయి దేవతలు బొబ్బలి
డగ॥ పవనుండు నెరిదప్ప భాస్కరుడు భీతిల్ల । జనుదెంచి గద రామజనవిభు
నిబొదివె ॥ గదదెబ్బమైనాటి ఘనుడు రఘునాయకుడు । పవనుజాభుజము
పయిబడి సొమ్మసిల్లె॥ సురలు బెగడొందంగ సొమ్మసిలి రఘువరుడు। కొంతసే
పుకుదెలసి ఘోర రౌద్రముగ ॥ దానవుని బరిమార్ప తానిశ్చయము జేసి।
నిండార కోపంబు నిర్వహింపుచును॥ రాజపరమేశ్వరుడు రాజకందర్పుండు।
రాజాధిరాజ శ్రీ రాఘవేశ్వరుడు ॥ అర్ధచంద్రాస్త్రంబుల విపింట సంధించి।
దీక్షగైకొని పల్కె దేవదేవుండు ॥ జగతిలో వేదములు సత్యమైయుండెనా।
పరగ సీతాదేవి పాతివ్రత్యమైనా॥ ఆడితప్పనివాడనై నేను బరగినా। ఏకభీకర
ముగా నీశరంబిపుడు॥ శతకంఠుహస్తములు శిరములన్నియు దునిమి। అతిశీ
ఘ్రముగవచ్చునను చు తా వేసె॥ పుడమియాకాశంబు కడుమంటలెగయం
గ । ఘనశరంబే తెంచి దనుజాగ్నబొదవె ॥ కడుశాఖలున్నట్టి ఘనవృక్షచ
యముపయి । బడుకుఠారము రీతి బడియె నాశరము ॥ పడిదానవుని ఘోర
బాహులన్నియుగూల్చి। శిరములన్నిటి నొక్కవరుసగూల్చెనుగ॥ శాఖ
లూడిన మ్రానుచందమున రాక్షసుడు। కరశిరంబులు హాలి పెరగందియుం
డె॥ కరతల్లంబొక్కటైన శిరమొక్కటైనను। దనుజునికలేకుండ దునుమాడె

శరము॥ తిరిగిక్రమ్మరవచ్చి త్వరమీఁదబాణంబు। పదిలముగ శ్రీరాముపాది
లోనజేర॥ శరశిరంబులుదూలి ఘనుడు శతకంధరుండు। మొండెమైజెగు
రుకొండవలెనుండె॥ దనుజరక్తము నేలపైను కాల్వలబారె। యోజనము
పొడవుగానుజ్వరిల్లుచును॥ అనలాస్త్రమున రక్తకణములింకించుటకు।జా
లినవిభీషణుడు నేలవ్రాలెనుగా॥ దీర్ఘనిద్దురబొంది తెలివేమియు లేక। నేల
విభీషణుడుగూలియుండెనుగా॥ రాక్షసునిబలుమేను రక్తప్రవాహంబు।లు
జ్వరిల్లుచుబారె యోజనముపొడవు॥

శతకంఠుని రక్తముచే మాయశతముఖులు బుట్టుట.

రక్తకణముకు నూరు రాక్షసులు బుట్టుటకు। వనజసంభవు దివ్యవర
మహాత్మ్యమున॥ మిన్నునంటుచుపారుచున్న రక్తప్రవా। హములందుబుట్టి
ననసురసంఘములు॥ శతకంఠురూపంబు జెందివానినిబోలి। పుట్టికొక్కవి
ధానభువనములునిండ॥ మాయశతకంధరులు మహితెరపిలేకుండ। వెలసి
యుండిరిచెప్పనలవిగాకుండ॥ భీకరాకారులై కడుగొండలవిధాన। నిఖిల
లోకములపుడునిండియుండిరిగ॥ గణుతింపగావశముగాదు బ్రహ్మకునైన।
వీరలిందరటంచువివరంబుదెలుప॥ తెరిపికన్నునుగుపతు తెలియకుండగ
బుట్టి। రేమిచెప్పుదునెల్ల భూమినిండిరిగ॥ దసరబ్రీసాయుధాధారులై మ
హా। వికృతదైత్యులువెల్లివిరిసియుండిరిగ॥ బాహువులుతలలుమొప్పటిరీ
తినుదయించె। శతకంధర దుష్పూర్వచందముననుండె॥ శతకంఠుడును మా
యశతకంఠులనుబోలి। వర్ణింపనెవ్వరికివశముగాదాయె॥ అన్నిదిక్కుల
యందునన్నిభూములయందు। వెల్లివిరిసినలావు వేలాముగనిరి॥ వికృతరూ
పములచేవినువీధినంటుచును। సింహధ్వనులమీరిచెలగిదాటుచును॥ ఏది
క్కుజూచినాయెడతెరిపిలేకుండ।కడునిశాచరకోట్లుగానంగబడిరి॥ సీతా
మనోహరుడు సేనాసముద్రంబు। కన్నులనుబాడగాంచికడుభీతినొందె॥ భీ
తిగొని రఘురాముబెడిదబలములగాంచి।తల్లడంబునుబొందితలపోయదొ

గా॥ ఈమాయరక్కసులుయేదిక్కుజూచినా। పుడమియీనిసరీతిబోలియున్నారు॥ ఇందులోశతకంఠుడెవ్వడోగానియూ। భేదమేమియుగనుపింపదాయెనుగ॥ ఇన్నిదిక్కులయందుయీరాక్షసులతోడ। నేరీతిజెనగుదునుయెట్లుపోరుదును॥ ఇనసుతునిబలముకంటెక్కువేగనుపించె। నెన్నశక్యంబుగాదేమివీరలను॥ ఈదుష్టరాక్షసునకేలయిచ్చెనుబ్రహ్మ। ఘోరవరములువీడుకోరినట్లుగను॥ ఏవైపుపోరాడుదేవైపుగనుగొందు। నేవైపునిల్తునింకేవైపుజూతు॥ అనిరాఘవేశ్వరుడుతనమదినిగుందుచును। దలపోయుచుండంగదనుజులంతటను॥ శూరులైరఘువరునిచుట్టుముట్టడివేసి। గదసిరోక్కవిధానగర్వాంధులగుచు॥ గదసితిట్టుచుసాయకములచేమీరుచును।తెగనిమాట్లాడుచునుదాడిమీరుచును॥ మనుజనాయకనిన్నుదునిమిఖండలుజేసి। బరువడినికల్లుతోభక్షింతుమనుచు॥ శూరులైడాయుచునుచూడుమామహిమనుచు। కేరుచునుమీరుచునుగికురుబెట్టుచును॥ పరశుముద్గరప్రాసబలుకుఠారంబులను। పగబూనిరఘువరునిపైగివిసరుచును॥ చుట్టుముట్టడివేసినట్టివాల్ద్రొక్కుచును। పటపటదంతములుపగులగొరుకుచును॥ మీసములుద్రువ్వుచునుమిట్టిపడియెదురుచును। బాణవర్షమురాముపైనిగురియుచును॥ కనులనిప్పులురాలకదుహుంకరింపుచును। నరవరనినుబట్టిబరిమార్తుమనుచు॥ చీకాకుబొందంగజేసిరారఘువరుని। యేమిజెప్పుదువారితామసోద్ధతులు॥ ఏవంకజూచినాఆవంకతామెయై। రఘుకులాధిపుమనముబెగలజేసిరిగ॥ అసమానబలశాలిఅఖిలాండనాయకుడు! ధైర్యమంతయుదూలితల్లడముబొందె॥

మాయశతకంఠులజూచి రాముడు చింతించుట.

లోకములనన్నిటినిలోలతనురక్షించు। ఘనుడురఘువరుడుభీకరముహూలెనుగ॥ నిర్వీణహృదయుడైనెపమేమిదోచకను। చేతులాడకసునిశ్చేష్టుడైయుండె॥ శౌర్యమంతయుమాలిచాపమచ్చటవిడచి। నిశ్చేష్టు

డై యుండెనిఖిలవల్లభుడు॥ నిశ్చేష్టుడై యుండినేలఁవ్రాలినయట్టి। కడువిభీ
షణుజూచికటకటాయనుచు॥ దైవమీరీతిగాదలచెనాయనియంచు। హ
నుమంతుజూచియిట్లనియెరఘువరుడు ॥ చిరకీర్తిగంభీరపరమపుణ్యవిహా
ర। అంజనీనందనాఅసమానధీర ॥ కంటివామాయశతకంఠరాక్షసబల
ము। నిఖిలభూములయందునిండియున్నారు ॥ సకలదిక్కులయందుసకల
భూములయందు। నేలయీనినభంగినిలిచియున్నారు ॥ దనుజకోటులనె
ట్లుమనుమాడగావచ్చు। నేరీతివారితోఁబోరాడవచ్చు॥ బెడిదముగమిన్నం
టిపెల్లాచ్చుబలమెల్ల। కోమరొప్పనాచేతగూలునేరీతి॥ నేచందమునగూ
ల్తునేమియూలోచింతు। నేమిసాధనముయింకేదిమార్గంబు॥ కనరాడుశత
కంఠదనుజుండుయెవ్వడో। ఒక్కపోలికగానుయుండిరందరును ॥ దనుజ
లందరిబట్టిమనుమాడకనుగాని। కనరాదునిజముగాఘనుడుశతముఖుడు॥
ఘోరబలములనెల్లగూల్పశక్యముగాదు। కనులగనరాడుశతకంఠదా
నవుడు॥ నీచాత్ముడౌచటతానేయుగుచునున్నాడు। యేరీతిపోరుదునుయెట్లు
దునుముదును॥ దనుజగూల్పగనసాధ్యముగానిసాధ్యంబు। గాదుపోరొన
రింపరాదుహనుమంత॥ సమరతలమునయికనుశతముఖుబరిమార్ప। నెం
తవీక్షించినాయికవట్టిజోలి॥ ఎదురుసత్త్వదెలియకేలపగబూనితిని। ప్రజ్ఞా
విశేషములుపలికితేటికిని ॥ బలయుతులమనుచుత్వరపడరాదుయెవ్వరు
ను। అపకీర్తియునుకార్యహానిసిద్ధించు ॥ చాలమునిబృందములకేలనభ
యంబిస్తి। తనవల్లగానట్టిపనిజేతుననుచు ॥ అవనిలోపలగొప్పఅపకీర్తివ
చ్చెగా। నేమిసేయుదునింకనేమిసాధనము ॥ ఎల్లజనులెన్నుటకుహేతువ
య్యెనుగదా। చేయజాలనిపనులుచేతుననుమాట ॥ రావణాసురుకంఠబ
లావైనవీరుండు। గురుతుదెలియకనేలగొనివస్తినిటకు॥ కడుప్రయాసము
ననీకార్యమంతవహించి। దనరియుంటివిమాటదక్కినదిగాదు ॥ బహు
ప్రయాసంబునకుపాలుబడితివిగాని। నీచుదనుజునిత్రుంపనేరనైతినిగ॥ నా

వల్లగానిపనినీవేమిజేసేవు। నీవల్లపనులన్నినిర్వహించితివి॥ తిరిగినేనయో
ధ్యపురికెట్లుచేరుదును। అనుజలేరనితల్లులడిగితేమందు॥ సకలబలములే
దెచ్చిసంగరాంబుధిగలిపి। ఎల్లజనులడిగితేనేమిచెప్పుదును॥ శరణాగత
త్రాణబిరుదునేలనుగలిసె। కడువిభీషణుదెచ్చిపుడమిగల్పితిని॥ దైవగతి
యీరీతిదగగల్గియుండగా। మొదటరాకుండంగవదులునామనసు॥ తిరి
గెట్లుపోవుదునుదురమెట్లుచేయుదును। దురముసేయగరాదుతిరిగిపోరా
దు॥ ఇందుకేమితెరంగుయేమియాలోచనయొ। నీకుదోచినరీతినాకుజెప్పు
ముగా॥ అనియనేకవిధంబులనురామచంద్రుండు। హనుమంతుతోబలికె
నాత్మగుందుచును॥ జలజలనుకన్నీరుదొరుగంగహనుమంతు। తలవాల
వేసుకునితానుండెనపుడు॥ అతివిచారగ్రస్తుడై యున్నప్రాణేశు। గనిజాన
కీదేవికడుభక్తివెలయ॥ తనయాదిమహిమంబుతలపోసితనచేత। దనుజుం
డుగూలుననితానిశ్చయించి॥ యిదియెంతపనియనుచు మదినితాభావిం
చి। అతిధైర్యగాంభీర్యయైమహాలక్ష్మి॥ కడుభక్తితోడతనకరయుగంబు
లుమోడ్చి। ప్రాణవల్లభునితోఁబలికెధైర్యమున॥

సీత యుద్ధముచేయుటకు రాముని వేడుట.

అఖిలలోకాధారఆదినారాయణా। భువనరక్షకపుణ్యపురుషశ్రీ
రామ॥దీనబాంధవదేవదేవచిద్రూపకా।పరమాత్మకాపరబ్రహ్మస్వరూప॥

భువనములునిర్మింప పోషింపరక్షింప । నిఖిలంబువర్తింప నీవెకాకెవ
రు॥ నీకుక్షిలోనుండునిఖిలలోకములెపుడు। నీవులోకములందునిలిచియుం
దువుగ॥ కపటనాటకసూత్రనిపుణుండవై నీవు।మాయాప్రపంచంబుజేయు
చున్నావు॥విశ్వమయుడవునీవువిశ్వకర్తవునీవు। విశ్వసాక్షివినీవువిష్ణుమూ
ర్తివిగ॥ నరునివలెమీరిట్లుపరితాపమొందంగ। ధర్మమానామీకుదశర
థారామ॥ తమరెఱంగనియట్టిధర్మమేమియులేదు। మహిమదెలియకనిట్టి
మాటలాడెదరు॥ కుపితదనుజునిపెద్దకొండగాజేసుకొని। చింతింపగాదగు
నయింతమాత్రముకు ॥ రక్తమునజనియించురాక్షసులబరిమార్ప । సంత
సంబాందేవుయెంతపనిమీకు ॥ మాయాబలములెల్లమాయమైపోవరా ।
గడియలోమీచేతఘనపుణ్యచరిత॥ బలుడుశతముఖుండుబలమెంతగలిగు
న్న। కూలడామీచేతకొండకైవడిని॥ మీమహామహిమచేతామసంబున
నేను। దేవమీయలసటలుదీరుసందాక ॥ విలుబాణములుబూనిబలురా
క్షసునితోడ। రణమొనర్చెదధైర్యమునకొంతసేపు॥ ఆడదియనిమీరలా
నుగ్రహముజేయ। కుండధర్మముగాదుపుండరీకాక్ష ॥ పదపద్మములమఱు
గుబట్టిపోరెదనాథ। భయమేమిమీపాదపద్మములునమ్మ॥ వేగననుదీవిం
చివిల్లుబాణములిచ్చి। శలవునాకిప్పించుజగదేకవీర ॥ దనుజతోపోరాడె
దనుకొంతసేపుయా। వెనుకపోరాడవచ్చునుమీరుదేవ॥ ననుమించిదాన
వుడుకనుపించువేళలను । అడ్డమైనిలవచ్చునాత్మేశమీరు ॥ కనికరంబున
నాకుఘనశరంబులువిల్లు। కడువేగదయచేయుకరుణాపయోనిధి॥ అనిపా
దపద్మములవనితసీతాదేవి। వ్రాలినంతటజూచివసుమతీశ్వరుడు ॥ ముని
గురుడువసిష్ఠుతనతోడజానకీ। మహిమదెలిపినమాటమదిలోనదలచి॥ ర
ణమునకుశలవుయిమ్మనిజానకీదేవి । తన్నడుగుటకుమదినిదాఖలాపడెను॥
స్త్రీలనిస్సారంబుజేసిశతకంఠుండు। బ్రహ్మవరములుగొనుటభావమునదె
లసి ॥ నాతిజానకివరంజ్యోతిస్వరూపమై । వెలుగుచున్నట్టియావిధమెల్ల

జూచి ॥ సీతామహాదేవిచేతసిద్ధంబుగాదనుజుండు । కూలుననితానిశ్చ
యించి॥ తనపాదములుబట్టుతరుణీలలామంబు । గనిరాఘవేశ్వరుడుకనీ
కరంబునను॥ రెండుచేతులబట్టిలెగనెత్తిదీవించి । భామినీయిదిమహాప్ర
ళయభండనము ॥ భామినీమణినీవుభండనముకఠినంబు । బలురక్కసుడు
వాడుభద్రంబునుమ్ము॥ అనిచెప్పిదీవించిఘనబాణతూణముల్ । దయబెనం
గగనిచ్చెదాశరథియపుడు ॥ విల్లుబాణములందివిమలాంగిజానకి । జ్యోతి
స్వరూపంబుమూర్తీభవించె॥ తనమహాతేజంబుధరణియాకాశంబు। జగ
మెల్లవెలుగంగసతితేజరిల్లె॥కోటిసూర్యులభంగికొమరొప్పవెలుగుచును।
పరిపూర్ణకళలతోభాసిల్లెతరుణి ॥ హనుమంతుభుజమునందభ్రింబుముట్ట
గా। నిలచెసీతాదేవియెలమిబొందుచును ॥ ఎలమిబొందుచుసీతయెల్లలో
కంబులకు । కడుభయంకరరూపుగనుపట్టెనపుడు ॥ పూర్ణచంద్రునిబోలు
పోలుపారుసతిమోము। ప్రళయార్కబింబంబుపగిదిగానుండె ॥ కందర్ప
కేతువైగనుపట్టుసతిపైట। కడుధూమకేతువైగానంగబడియె॥ అమృత
ప్రవాహమైయలరారుసతిమోము । అనలసందోహమైకనుపట్టియుండె॥
కాంతసీతాభయంకరరూపముననిట్లు । విలసిల్లెలోకములువిభ్రాంతిగదు
ర ॥ అభ్రితలముననిలచిలమరాదిదేవతలు । జయజయధ్వనులెల్లసలిపిర
య్యెడను॥ నారిఠంకారములభోరునమిన్నంటె। వెలయసీతాదేవివిల్లెక్క
బెట్టి॥ ఘోరరవధ్వనులచేగూలెకులశైలములు । బ్రహ్మాండభాండములు
పగిలెబీటలుగ॥ మదిరాక్షితనమహామాయసాకర్షించి। దానితోడుతబలి
కెతప్పకుండగను॥ శతముఖుతోనేనుసమరంబుజేసెదను। రాక్షసునిపైవె
డలురక్తబిందువులు॥ రక్తబిందువులతోరాక్షసులుపుట్టుదురు। చాలనా
శ్చర్యముగశతముఖుబోలి॥ రక్తకణములనేలరాలిపడకుండంగ। మాయ
శతకంధరులుమహిబుట్టకుండ॥ ధరణిపైనీజిహ్వమబరపియామడపొడవు।
అసురరక్తంబెల్లహతమార్పవలయు॥ అనియిట్లుతనమాయకనుకూలము

గజెప్పి। అందెజానకీదేవిఅస్త్రశస్త్రములు॥ తనవిల్లుఝుళిపించిఘనశ
రింబులబూసి। కంఠీరవధ్వనుల్కాంతజేసెనుగా॥ కంఠీరవధ్వనులుకడు
ఘోరముగజేసి। అంకించివేసెతానధికబాణములు॥ పిడుగులురిమినరీతి

సీత మాయశతముఖుల జంపుట.



హెనుమంటలెగయుచును। శరములేగెనునిశాచరులపైనపుడు॥ వడగళ్లవ
రషంబుపుడమిగురిసినలాగు। బడిమెరాక్షసకోట్లపైనిబాణములు॥ చటు
లాస్త్రములుబూనిపటుజవంబునవెసె। సింహాధాటీజేసిసీతావధూటి॥ ప్ర
ళయగర్జితములుబలుమంటలెగయుచును। కడునిశాచరకోట్లుగప్పెబాణ
ములు॥ తనమహాత్వముచేతదానవావళులెల్ల। చేతులాడకనునిశ్చేష్టులై
రపుడు॥ చుట్టుముట్టడివేసిరట్టాడుబలమెల్ల। నిర్వీణహృదయులైనిలువం
గబడిరి॥ వెలదిసీతాదేవివిశ్వరూపముజూచి। కంపమొందుచునుంద్రికట
కటాయనుచు॥ వాయువాస్త్రమువేసిమాయశతకంధరుల। నందరినినో
కదిక్కునుండజేసెనుగ॥ దూదిపింజలలాగుతూలిసీతాదేవి। వాయువా

స్త్రముచేతనొకదిక్కునుండి॥ ఒకదిక్కునమాయరక్కసులనియమిం
చి। మొలమితనపతివినగసిట్లుతాననియె ॥ మూడుమూర్తులకెల్లమూల
దుంపనటంచు। పరమవేదార్థములుపలుకునిజమైతె॥ ఆర్తరక్షామణుండై
రామచంద్రుండు। మహిమమీరినయట్లుమాటనిజమైతె॥ పరమపాతివ్ర
త్యగరిమంబునాయందు। దనరియుండినమాటతథ్యంబులైతె॥ నిజముగా
శతముఖుడునిలువతక్కినయట్టి। మాయశతకంధరులుమడిసిపోవలెను॥ అ
ని ఘోరముగనార్చెనమరులద్భుతమంద। ఘోరశరమొకటందిగురుతు
గాప్రేసె॥ పొగలుమంటలుచెదరమిగులవేడిమిమీర। వడినేగెబాణంబు
వారిపైనపుడు॥ అదిలక్షలైకోటులర్బుదములైమహా। శంఖంబులైబర
గెజగమునిండగను॥ అఖిలరాక్షసవర్గమరసిభీతిల్లంగ। దాకెనసురావళికి
దశవిధంబులను॥ గుండెలవయుచునేలగూలిరొకకొందరును। బాణము
లుమైనాటిపడిరికొందరును॥ కరములునురములునుకంఠములుశిరములు
ను। తునియలైధరణిపైనొరగెకొందరును॥ దినకరుడుమంచుమాయను
జేయుచందమున। గూల్చెనసురావళుల ఘోరబాణంబు॥ కారుటడవుల
వహ్నిగాల్చుచందంబునను। నసురబలములగాల్చెనాదివ్యశరము॥ మగు
వసీతాదేవిమంత్రాంగమెట్టిదో। బలుశరంబునగూలెబలములన్నియును॥
మాయశతకంధరులుమాయమైకూలంగ। నీరుగావించెనొకనిముసమా
త్రమున॥ మందుకైనానొక్కమయుడునిల్వకయుండ। గూలిపోయిరిదై
త్యజాలమందఱును॥ మాయశతకంధరులుమడియుటెల్లనుజూచి। కాల
రుద్రునిరీతిఘనుడుశతముఖుడు॥ తననూరుముఖములనుపెనుమంటలెగ
యంగ। పటపటదంతములుపగులగొరుకుచును॥ జానకీసతికెదురుజనినిల
చిశతముఖుడు। పణతితోఁడుతబల్కెబహువిధంబులను॥ మగనివెనుకకు
ద్రోచిమగువరోనాతోడ। కయ్యంబుజేయుటకుకదలివచ్చితివి॥ ఏలోక
మునగలవు యీలాటిసంగతులు। నగుబాటుపనినీకు దగునటేకొమ్మా॥

మగనివెనుకకుద్రోచిమాయకొనివచ్చెవు। నీవిభునకపకీర్తినిందపాలౌను॥
నీతోసమానముగనేనుయుద్ధముజేసి। చెలియనినుజంపితే స్త్రీహత్యవచ్చు॥
నీతోటిసమరంబునేనుజేయగరాదు। పొలతినీతోడనేబోరసిగ్గౌను॥ విభు
నిచేతికినీవువిల్లుబాణములిచ్చి। తొలగిమొప్పటిరీతినిలువుమోరమణి॥ ఆడ
దానికిసంగరత్వమిచ్చుటగలదు। వలదునీతోనాకువైరమన్నటికి॥ సంగ
రంబుననీవుజచ్చెదవునిజముగా। స్త్రీహత్యదోషంబుసిద్ధించునాకు॥ పర
గదోషమువచ్చుపనులుసేయగరాదు। యెరిగినీతోపోరుయెట్లుసేయుదు
ను॥ న్యాయమార్గమువదిలినడువరాదెవ్వరును। నళినలోచననీవుతొల
గుదూరముకు॥ అతివనీపతిపైనిఆశగలిగుండెనా। శరణుగైకొనిజేయుక
రుణజూచెదను॥ పతియాశలేకున్నబవరమునవాతోడ। నిలువజేయుము
వానిబలమణంచెదను॥ తగదుయుద్ధమునీకుమగువరోనాతోడ। నీకపకీ
ర్తియగునాకుపాపంబు॥ ఏకచక్రత్వముననెల్లలోకములిపుడు। భద్రము
గపాలించెబలుపుణ్యనిధిని॥ యువిదామణులతోడయుద్ధంబుజేసితే। నా
కేశులందరునునవ్వరానన్ను॥ వినుమునామాటగైకొనుమునీపతివెనుక।
జనుముసుజ్ఞానంబుగొనుమువేగమున॥ అనిరాక్షసుడుబలుక నతివసీతా
దేవి। చిరునవ్వునవ్వుచునుశతముఖునకనియె॥ శతముఖనీయొక్కసన్మార్గశీ
లములు। నెరుగజెప్పితివినేనెట్లునమ్ముదును॥ చెలగిననుజంపితే స్త్రీహత్య
దోషంబు। సిద్ధించుననిచాలజెప్పేవునీవు॥ మునిహోమభంగములుఘన
పతివ్రతచరలు। యెట్లుగావించితివియిట్టిపుణ్యుడవు॥ గోవిప్రదేవతాక్షో
భంబుయావత్తు। నింతతెలిసినవాడవేలజేసితివి॥ కణ్వమునికూతురినికౌగి
టనుబంధించి। యలమితో స్త్రీహత్యయేలజేసితివి॥ సకలజీవక్షోభసద్వృ
త్తియనినీవు। యింతదెలసినవాడవెట్లుజేసితివి॥ నిండుచెరువులబట్టినీరుతె
గ్గొట్టుటలు। నేలగలిపితివేమినీవింతదెలసి॥ నాతోడపోరాడభీతిమదిలోద
లచి। సూటిదప్పినయట్టిమాటలాడితివి॥ ననుజంపగాలేవుదునుమాడెద

సునిన్ను। స్త్రీహత్యనీకేమిసిద్ధించబోదు ॥ స్త్రీహత్యపూర్వమునఁజేసితి
వాహత్య। యమలోకముననిన్ను యముఁడుశిక్షించు ॥ నీవుజేసినయట్టినిఖి
లదోషములకును। యమగుండములనీకు నేర్పాటుదెలను ॥ అఖిలదోష
ములెల్లనపుడుదెలియునునీకు। నిపుడు నేఁదెలుపంగ నేమిసైపుదువు॥ తెగడ
ఖిరాములనుజంపుతాననినీవు। పలుకుమాటలకంటెపాపంబుగలద ॥ పా
లించిలోకముల నేలినాననినీవు। పలికినందున నేమిఫలముసిద్ధించు ॥ అనృ
తవాక్యములునీవనగా నక్రియలేదు। పాపసంచయముయేర్పాటుజెప్పెద
ను॥ గోగణంబొకనూరుగూల్పపాతకమబ్బు। తరగనొకబ్రాహ్మణునిబట్టి
చంపినను ॥ బ్రాహ్మణులనూర్గురను బట్టిచంపినయట్టి। పాపమబ్బునువొ
కఁపణాతిజంపినను॥ పణతులనూర్గురనుబట్టిచంపినయట్టి। పాపమబ్బును
వొక్కబాలజంపినను॥ బాలలనూర్గురనుబట్టిచంపినయట్టి। పాపమబ్బును
వొకాకబద్ధంబువలన॥ అంతపాపంబొక్కయనృతమాడినగలుగు। యే
లనీవాడితివియిటులయనృతములు ॥ ఘనతజేసేవిమాఘుస్నానశీలములు।
చూరేవియెల్లపుడుదొమ్మర్లయిళ్లు ॥ అన్నట్లుగానిప్పుడున్నదినీమాట। నీ
న్యాయవర్తనలనిజమెంచిచూడ ॥ అసిమిలోపలదొకటి అమ్మకు నేదొక
టి। ఆత్మలోపలదొకటిఆజ్ఞేదియొకటి ॥ కనుపించెనీమాటకదుయద్భుత
ముగాను। కాలనేమిజపంబుబోలెనీమాట ॥ ఫలమేమిలేదిట్టిపలుకులకు
నీకిపుడు। గెలువుననునీయొక్కకొలదిజూచెదను ॥ శ్రీరామజనవరుఁడుచే
యడికయుద్ధంబు। దెలిపెదతనియొక్కతెరఁగునీతోడ ॥ స్త్రీలనిస్సారంబు
జేసివరములునీవు। బ్రహ్మచేబడసితివిపరగఁదొల్లిటను ॥ నిస్సారమంతయు
ను నీమదికిదెలియంగ। నిజముగానాచేతనిన్ను జంపించు॥నరనాయకునివెం
టవనుదోడిదెచ్చుడలు। ఖండనంబుననిన్ను బరిమార్చకొరకు ॥ యమ
లోకమునకునిన్నంపకుండగమేము। తిరిగిమాయయోధ్యపురిజూడబో
ము॥ పెక్కుమాటలికేలరక్కసుఁడానీవు। బ్రతుకవలెననియాశభావమం

దుండు॥ శ్రీరాఘవుల శరణుజేరియాతనిదివ్య। పాదారవిందములబడినర
క్షించు॥ అదిసహింపకయున్న అనుచుడానాతోడ। పోరుమానీయొక్క-
పొంకమణపెదను॥ అనిలోకమాతసీతామహాదేవిట్లు। తనతోడబలుకం
గదైత్యుడిట్లనియె॥ కాంతవనినీమీఁదకనికారమునచేను। తొలగమసిచె
ప్పంగతొలగవైతివిగ॥ ఎదురుమాట్లాడితివియికనెందుబోయెదవు। నీవి
భుడుజూడంగనిన్నుజంపెదను॥ అనుచుదైత్యుండట్టహాసాధిపుండగుచు।త
ననూరుమొగములనుపెనుమంటలెగయ॥ కంఠీరవధ్వనులుకడుఘోర
ముగజేసి। తననూరుచాపములుతానెక్కుబెట్టి॥ ఘోరశరములునూరు
ధీరతనుసంధించి। వేసెజానకిపైనివెక్కసంబుగను॥ అవిమంటలాకాశ
మంటిదిశలల్లాడ। జనుదేరబూడగాంచిజానకీరమణి॥ తునియలైనడుమన
విదూలంగబరిమార్చి। ఘనబాణతతులేసెదనుజుపైనపుడు॥ మరియుమ
రియునుపెక్కుమార్గణంబులుబరపి। దనుజదేహంబెల్లదునియవేసెనుగ॥
దనుజదేహంబెల్లతునియలైపోవంగ। మరియుమరియునుదివ్యశరములే
సెనుగ॥ ధీంతరక్కసుడుతెప్పిరిలకుండంగ*। బరపెజానకిదివ్యశరపరంప
రలు॥ శరపరంపరవేయచక్రంబురీతిగా। కొనలురెండునుగలసిధనువుగ
నబడును॥ దనుజరక్తమునేలపెనుకాల్వలైపారి। రక్తకణములబుట్టిరై
రిరక్కసులు॥ మగువసీతాదేవిమాయామహత్వమున। నసురరక్తంబెల్ల
హాతమారిపోయె॥ అందుకసురుడుమనంబడరితనరక్తమున। జననమొం
దగలేదుదనుజకోట్లనుచు॥ మగువసీతాసతీమాయామహత్వమును। తన
మదినిభావించుకొనిదానవుండు॥ తనరక్తకణములనుదనుజాళికబుట్టరని।
మనమునందునిరాశగొనెదైత్యవరుడు॥ సీతాసతినిజూచి భీతిమదిలోగుం
ది। తలపోసెరాక్షసుడుపలువిధంబులను॥ అతివజానకికాంతఆడదనిమెం
చుటకు। వశముగాదెవ్వరికివర్ణించిచూడ॥ ఎంతవీరుండైననెంతశూరుం
డైన। పోరునాయీరీతిధీరత్వమునను తల్లిచెప్పినరీతిదగనన్నుగూల్చెటి।

త్రిర్మయంబైన సుదతియుదినిజము ॥ నాతితోబోరంగ నాశక్యమా
కొదువ। దానవులశక్యమాధరణిలోపలను॥ చావునిజమేగానిజానకీసతికి
నా। ఘనభుజాటోపంబుగనపర్చవలెను॥ అనుచుదానవుడవుడుకనుతెర్ర
గాజేసి। ప్రళయార్కబింబంబుపగిదిమీరుచును ॥ వేలులక్షలుకోట్లుమే
లైనబాణములు। జానకీకాంతపై చెలరేగివేసె॥ పుడమియాకాశంబుగడ
గడనువణకంగ । ఘోరశరములుబరపెక్రూరరాక్షసుడు ॥ వేయుబాణ
ములెల్లవెంటనేగడతేర్చి। తనబాణచయమేసెతరుణిమహాలక్ష్మి॥ బాణత
తులీరీతిభస్మమైపోయెనని। వెనుకతీయకదనుజవీరుడుగ్రతను ॥ తెరిపిగన
రాకుండశరపరంపరగప్పి। ముదితసీతాదేవిబాదవవేసెనుగ॥ ధరణియా
కాశంబుతెరిపిలేకుండంగ। దీకొల్పిబాణములుధీరుడై యపుడు॥ కంఠీరవ
ధ్వనులుగదూరశతకంఠుండు। సీతమేనునగాడశరములేసెనుగ ॥ దనుజు
డేసినబాణతతులుమేనుననాటి। రక్తధారలువెలసెరమణిమేనంత॥ రక్త
ధారలువెలసిరమణిసీతాలక్ష్మి। కాలాగ్నిచందమునగనిపించెనపుడు ॥ క
నులునిప్పులుచెదరదనుజుపై వెసజూచి । సింహధ్వనులుమీరిసీతావధూ
టి॥ ఘోరశరములుబూనికొమ్మతావడినేసె। వేలులక్షలకోట్లువిపరీతము
గను ॥ దనుజునర్వాంగములుదునిసిపోవగనేసె । నెడతెరిపిలేకుండనించు
కంతయును॥ తూట్లైమేనంతదునియసీగతివేసె। దనుజునకువిశ్వరూప
ముగానబడియె॥ ప్రళయార్కతేజమునభామతావిలసిల్లె। కడుభయంక
రదీప్తిగనుపట్టియపుడు॥ వెలసిసీతాదేవివిశ్వరూపముదాల్చి। తనయాది
మహిమంబుతనమదినిదలచి॥ అష్టదిక్పాలకులుయమరాదిదేవతులు। శం
కరులుపదకొండ్రుచంద్రభాస్కరులు॥ ద్వాదశాదిత్యులునుతగనవబ్రహ్మ
లును। పదునాల్గుభువనములుపద్మజాండములు ॥ అరయత్రేతాగ్నులును
అంబుధులుకులగిరులు। విష్ణుమూర్తియుబ్రహ్మవిశ్వనాయకుడు॥గనుపిం
చిరొక్కపెట్టుననుజ్వలంబుగా।జూచిభయమునుబొందెనుగవైరియపుడు॥

సురవైరిభయపడెనుతరుణిజానకిదేవి। మరియుమరియునుయనలశరవృష్టి
గురిసె॥ దనుజుడతిభీతుడై వెనుకవెనుకకుబోవ। దీకొల్పెబాణములు తెరి
పిలేకుండ॥ శారీరమంతయునుజర్ఝరీకృతమాయె। పెనుకాల్వలై పా
రెదనుజరక్తంబు॥ మరికొన్నిబాణములబరపిసీతాదేవి। వెలయదానవు
నూరువిల్లు తెగటార్చె॥ దానవునిమకుటములుధరగూలిరాలంగ। కొన్ని
శరములుబరపెకొమ్మతానపుడు॥ నిశ్చేష్టుడైదైత్యునిలచిగనుగొనుచుం
డె॥ దనుజదేహముదూలఘునశరములేసె॥ ఎచ్చోటజూచినాఅచ్చోట
తనకాల। మృత్యువైగనుపించెముదితదైత్యునకు॥ భయపడుచుదానవు
డుపలుదెరంగులజూడ। నంపవెల్లినిముంచెనపుడుమహాలక్ష్మి॥ తనకుమ
రణమునిజంబనిదానవుడుమహో। కంపమునుబొందుచునుకటకటాయను
చు॥ తనుగానదికేకిదియనుచుపలుబాములను। మతిగుందిరథముపై చ
తికిలనుబడియె॥ చతికిలంబడిబలువిచారంబుతోనున్న। దనుజునొవ్వగనే
సెనసలబాణములు॥ ఎడలేకరక్తంబుయొడలంతయునుదడసి। కుపితుడై
జేగురుకొండవలెనుండె॥ మరియుఘోరాస్త్రములు తెరిపిలేకుండంగ। బ
రిపెజానకిభయంకరరూపమునను॥ ఘనభోంతరములనుబొదవిమంటలు
వెలయ। జనుదెంచెబాణములుదనుజుపైబొదవె॥ మర్మములుకంఠములు
మరికపాలముదూసి। పోయిశరములుసీతపాదిలోను జేరె॥ తూటులై మే
నంతదూసిసర్వాంగములు। రక్తధారలువెడలెరాక్షసేశునకు॥ శూరత్వ
మెడబాసిసొమ్మసిలిరాక్షసుడు। పరవశుండైమూర్ఛబడెరథంబందు॥ ర
థముపై సొమ్మసిలిరాక్షసుడుమూర్ఛిల్ల। గనుగొనుచుసూతుండు కడుభ
యంబునను॥ హాదానవాయంచునతివిలాపమునొంది। గొనిపోయెదూ
రంబుదనుజేశురథము॥ వెనుకదిరుగుచుసీతగనుగొనుచుభయపడుచు।
దూరంబుగారథముదోలుకొనిపోయె॥ చాలనెత్తురువరదనేలంతయునుద
డసి। పెనుకాల్వలై పారెదనుజరక్తంబు॥ పరవశుండైమూర్ఛబడిరాక్ష

నేశ్వరుడు। కొంతసేపుకుదెలిసిగుండెలవయుచును। నలుదిక్కులనుజూచి బలువగలబొందుచును। కనకమణిరథముపై తనులేచినిలిచె ॥ నిలచితన కంఠములగలహారతతులెల్ల। సవరింపుకొనుచుతనసారథితోబలికె ॥ నా బాణాసారంబునాభుజబలిమియును। నాదుజవసత్వములునాప్రతాపంబు॥ తేటగానీపిన్ననాటనుండెరుగుదువు। దురములోరథమేలతొలగితెచ్చితివి ॥ రిపులునవ్వంగనాకపకీర్తిరంజిల్ల। తొలగితెత్తివిరథముకొలదిదెలియకను ॥ అష్టదిక్పతులతోనమరాదిసురలతో। దురమొనర్చితినిముందెరుగవానీవు॥ ఎరిగినారథమేలమరలించితెచ్చితివి॥ తగునమాంతలినీకు నగుబాటుపనులు॥ అనినవినిసూతుండుహస్తములుజోడించి। వినుమురాజేంద్రనావిన్నపంబొకటి॥ ముందనేకముయుద్ధములునీవుజేసితివి। నీకుసారథినగుచునేనుజూచితిని ॥ ఇంతబెడిదంబైనయుద్ధంబుగనలేదు । పరవశంబైనీవుధరవ్రాలలేదు॥ సురలుమెచ్చంగరఘువరునిభార్యాసీత। ఘనవిశిఖములచేదునుమాడివైచె॥ శల్యములుదుల్లగనుసాహసంబెడదూలి। పరవశంబైరథముపైవ్రాలినావు ॥ అట్టియాపదవేళ నచటరథముంచంగ। ధర్మమాయంబైనదనుజనాయక ॥ బవరంబులోజాలభయముజెందినవేళ। కత్తిమరచినవేళకనుమూయువేళ ॥ వెరచివైరికితనవెన్నుజూపినవేళ। తగనిసంగతివచ్చునగుబాటువేళ ॥ కావుమనిరిపునెదుటగడ్డిగరచినవేళ। పరవశంబునమూర్ఛబడియున్నవేళ॥ సారథులగువారుఘోరంబునకురథము। తొలగికొనిపోవుటలుబలుధర్మచయము ॥ బాణపీడితుడవై మేనుమరచినవేళ। దురములోరథమునేతొలగదెచ్చితిని ॥ రథము తొలగించుమనిరాత్రిచరవరనీవు। నాకుజెప్పగలేదునీకేమిహాని॥ ఇవుడుసంగరమునకునేగవచ్చునుమరలి । పరమాయువునుబొందిపగగెలువవచ్చు॥ అనుచుసూతుండిట్లుతనతోడబలికితే । సంతోషమునుబొందిశతకంఠుడవుడు॥ తనకంఠమందున్నకనకమణిహారంబు। తీసిసూతునిమెడనువేసిమో

దమున॥ మరికొన్నివస్తువులుమక్కువతోనిచ్చి। తనసూతుతోఁబలికెదను
జీనాయకుఁడు ॥ నీవుచెప్పినమాటనిజమాయెసూతుఁడా । యింతజెడిదపు
యుద్ధమెన్నడెరుగనుగ॥ ప్రాణములతోనేనుబ్రతికివచ్చెదేమి। కనుపించ
దాయెనాకాంతముందరను॥ జానకీదేవితోఁచలరేగియుద్ధంబు। సలుపశ
క్యముగాదుచాలునీవేళ॥ ఈవేళమనపురముకేతెంచియుదయమున । వ
చ్చిగూల్పగవచ్చువైరిసంఘముల ॥ త్వరమీదపోనిమ్ము పరువడినిమనర
థము। అనినసూతుడుమరల్చెనుదివ్యరథము॥ అదుగోరాఘవుదే అడ్డం
బుగావచ్చె। ననిపలికిచూచుచునన్నిదిక్కులను॥

శతముఖుడు తిరుగపురమునకు బోవుట.



ఇదుగోచంపగవచ్చెనేమిజేతునటంచు। కంపమునదానవుడుకలు
వరించెనుగ॥ ముదితసీతాదేవిముందరదుగొవచ్చె। శరమువేసెనటంచు
మరిజాలిబొందె॥ ముదితఅదుగోకాలమృత్యువై ఆజ్ఞేయ। బాణమువేసె
ననిబలుమొఱలిడును॥ ఏదిదిక్కికనంచునేదిసాధనమంచు। పలువిధంబు

లచేతపలువరించుచును॥ జ్యోతిస్వరూపంబుజూపించెజానకి। తనకుగనవ
డెనంచుతహతహలుబొందు॥ వెనుకమారుగసీతఘనశరము లేసెనని। క
లవరింపుచుచాలకటకటాయనుచు॥ మరణంబుసిద్ధమనిమదినిశ్చయించు
కొని। చేరెతననగరంబుక్రూరరాక్షసుడు॥ తనపురంబునకేగిదనుజులజూ
చుటకు। సిగ్గునొందుచుమదినిచిన్నబోవుచును॥ అంతఃపురముకేగిఅతివి
లపించుచును। సెజ్జపైతానపుడుశయనమొందెనుగా॥ మతివిహీనతనొం
దిశతకంఠుడొక్కడే। రథమెక్కివచ్చెననిరాక్షసస్త్రీలు॥ గనివేగమున
వచ్చికన్నీరునించుచును। సారథిజూడగాంచిసఖియలిట్లనిరి॥ శతకంఠుడొ
క్కడేచనుదెంచెపురమునకు। పదిమందిమంత్రికోవిదులేరివెంట॥ ఏలరా
క్షసవర్గమేలరారైతిరని। అడుగవారలతోడననియెసూతుండు॥ ఏమిచె
ప్పుదుమువోభామినీమణులార। తల్లడంబుననోటతడిలేదుదెలుప॥ జానకీ
నాయకుడుజగదేకవీరుండు। సకలరాక్షసబలమునరిపుచ్చినాడు॥ మనపు
రంబునగలుగుదనుజావళులనెల్ల। నేకశరమునగూలనేసెరాఘవుడు॥ క
డుమంత్రిపుంగవులుఘనమైనసరదార్లు। మానవేంద్రునిచేతమడిసిపోయి
రిగ॥ ముప్పదక్షోహిణులుమూలబలములుగూలె। చతురంగబలములు
సమసెసర్వంబు॥ కడుద్రోణశైలంబుకాపులుండినయట్టి। కోటిదనుజావ
ళులుగూలినారచట॥ అఖిలరాక్షసవర్గమణగెరణభూమిలో। వారిలో
నొకరైనవచ్చేదిలేదు॥ వత్తురనుచునువట్టివార్తలెటుజెప్పుదును। దను
జావళులయాశమనకికనులేదు॥ అనుచుసారథితమకునఖిలంబుదెలుపం
గ। వనితలందరుఘొల్లుమనియేడ్చిరపుడు॥

రాక్షసస్త్రీలు భర్తలచావులకు దుఃఖించుట,

పతులదలచుచు కొందరతిదుఃఖముఖులైరి। హితులదలచుచు
కొందరేడ్చుచుండిరిగ॥ తగుబంధువులదలచివగచిరికొందరును। కొదు
వవారలదలచికొందరేడ్చిరిగ॥ పురమునలుదిక్కులనుతెరిపిలేకుండంగ।

శోకంబుబెనగొనిరిసుదతులందరును ॥ ఏవీధిజూచినాయేదిక్కుజూచినా।
అల్లకల్లోలమైయెత్తల్లడించిరిగ॥ కొమ్మలందరుసేయుఘోరశోకరవంబు। ప్ర
శయకాలమునాటిపగిదిదోచెనుగ ॥ అందుకొందరుసతులుఅమరమూశ
లుగట్టి। తలపోసిరొకకొంతతల్లడంబుగను ॥ ఏమియీశతకంఠుడింతతెలిసి
నవాడు। మూఢచిత్తుడుశుద్ధమూర్ఖమానసుడు ॥ తనవారలైనరావణకుం
భకర్ణాది। దనుజహరణముసలిపెదశరథసుతుండు॥ అట్టిమహాసీయుతోన
సమానవైరంబు। నేలగైకొనియెతానెరిగిసర్వంబు ॥ ఆదినారాయణుం
డారాఘవుండనుచు। మగువసీతాదేవిమహాలక్ష్మియనుచు॥ తల్లిపలువిధ
ములనుతినతోడజెప్పంగ। చెనటిదానవుడేమిచెవిబట్టడాయె॥ దశరథశా
ముతోతగనివైరమునిలిపి। నిఖిలబలములజంపెనిష్కారణముగ ॥ బలు
వైభవముమీరిభాసిల్లునగరంబు। బలులనందరిజంపిపాడుజేసెనుగ ॥ బ
లుగర్వమునుబొందిప్రల్లదంబులుబల్కి। పాతకుడువీడైనబ్రతికేదిలేదు॥
కళలదీపించునెక్కడజూడపురమెల్ల। నటువంటిపురమెల్లనద్ధిగల్పెనుగ॥పు
రవాసులకునింకతెరవేదిబ్రతుకేది। గతియేదిక్కెతియేదిమతిదలంపగను॥
తలచుకొంటేగుండెనిలువదెవ్వారలకు। భరియింతుమెట్లుయీపురములో
పలను॥ దుర్మార్గచిత్తుండుదుశ్శీలవంతుండు। పరమచండాలుండుపాతకుడు
వీడు॥ వైకుంఠవాసుతోవాదంబుదలపెట్టి। సకలబలములనిపుడుచల్లార్చి
నాడు॥ తగదంచుపలుమారుతల్లివలదనిచెప్ప। వినడాయెమాటగైకొన
డాయెవీడు॥ చెడుబుద్ధిచేనగ్నివడిగట్టుకుంటేను। కాలిపోడాయెంతఘను
డైనగాని॥ అగ్నివడిగట్టినట్లారాఘవునితోడ। పగబూనినాడుయీపాప
కర్ముండు॥ పాతకుండీవేళపారిరాకుంటేను। సీతామహాదేవిచేతగూలును
గ॥ రేపైనతప్పదీపాపాత్మమరణంబు। ఐసగనిప్పటికైనబుద్ధిలేదేమి॥ ఇ
టుమీదబుద్ధివస్తేమిరాకుంటేమి। మనభర్తలందరునుమంటగలిసిరిగ॥ ఎ
ట్లుభరించెదముయేలాగుబ్రతుకుదుము। యేదారియేతెరవుయేదిదిక్కిక
ను॥ పతిలేనికాంతలకుబ్రతుకేలసుఖమేల। చెలగుభాగ్యములేలజీవనము
లేల॥ కలిమేలబలిమేలఘనవిలాసములేల। పుడమిసౌఖ్యములేలకడుసంప
దేల॥ పెళ్లిళ్లువ్రతములకుపేరంటములయందు। విధవాంగనామణులనే

మిజూడరుగ॥ కడు ఘోరదుఃఖాబ్ధిబడిమునుంగినకంటె। నగ్నిలోబడఁబాయునన్ని కర్మములు॥ పతిలేనికాంతలకు గతిలేదుగాయనుచు। పెద్దలందరుగూడి పెళ్ళిసేయుదురు॥ పతినియెడబాసితేసతికిదోషంబనిరి। పతినియెడబాసితేనతిదోషమనిరి॥ వెలయంగకళ్యాణవేదిపై నిద్దరికి। బ్రహ్మముడివేసెదరుబాయరాదనుచు॥ నేసప్రాలొకరొకరిచేతులోబోయించి। బాసజేయించెదరుబాయరాదనుచు॥ పతిసతులనిద్దరికిబాసజేయించెదరు। తగనొక్కరినియొకరుతప్పరాదనుచు॥ అదిబాసయని తెలియకరయపతులనుబాసి। బ్రతుకభ్రమనొందెదరుపాపిష్టిప్రజలు॥పతిబాసిదుఃఖమునబ్రతికియుండినకంటె। సహగమనమేమేలుసతులకందరికి॥ ఎగ్గులుబొందుచునుయిలనుబ్రతికినకంటె। నగ్నిలోబడబాయునన్నికర్మములు॥ అగ్నిలోబడకుండసవనిలోబ్రతికింటె। తుదనుయమగుండములుదార్లించుయముడు॥ ఆనిగోలుగోలుననుఅతివలందరుచాల।విలపించుచుండగావినిచిత్రగంధి॥

చిత్రగంధి కొడుకుకు బుద్ధిజెప్పట.

విభ్రాంతురాలగుచు వెలదులందరిజూచి। శోకమునుశెనగొనుచును దతీలలామ॥ కటకటాహోయింతగతివచ్చెనాయనుచు। వరదలైకన్నీరు

దారుగనేడ్చుచును॥ సెజ్జపై బొరలుయాశతకంఠుబాడగాంచి। తనచేతు
లినువానితనువెల్లనిమిరి॥ నెత్తురంతటమేనునిండిపంకంబుగా। తనచేతు
లంటంగతరుణిదుఃఖించె॥ దేహమంతటచాలతెరిపిలేకుండంగ। అమ్మువి
రిగినగాంచిఆత్మజునిజూచి॥ తనగుండెమోదుకొనితరుణీలలామంబు। తన
యునిమొగముపై తాజేర్చిపలికె॥ కొడుకనేపలుమారుకూడదనివైరం
బు। మానుమంచెప్పినామానవైతివిగ॥ ఆయమ్మసీతమ్మఅదియెక్కడలు
గునో। అచ్చోటనిర్మలమానుసర్వంబు॥ సఖియసీతమ్మయెచ్చటకరుణ
జూచునో। అచ్చోటనేనిత్యకళ్యాణవృద్ధి॥ ఆయమ్మమాయకుహరిహరబ్ర
హ్మలును। వెలయప్రకాశింపవెరచియుండుదురు॥ భూనభశ్శైలములు
భూరివారాసులును। సరవిగాజంగమస్థావరంబులును॥ జంతుజాలంబులు
నుసర్వపిపీలిక। సంగనుంబులుగలుగుజగములన్నియును॥ పద్మజాండంబు
లనుపరగబుట్టించును। కినుకసన్నిటిబట్టినిట్టజేయుచును॥ ఆమహాశక్తితా
నమరియుండునుఆది। మధ్యాంతరహితమైమహిమమీరుచును॥ సీతగా
దదిమహాచిద్రూపమదిగాని। సామాన్యతయుగాదుసాధ్వియాయమ్మ॥ నా
తిచేతనుభవన్నాశంబుసిద్ధించు। వసితతోడుతనీకువైరంబువలదు॥ పుత్ర
మిత్రకళత్రభూరిసముదాయముల। బ్రతుకజూచుటకునీభావమందుంటె॥
రఘువరునిశరణొందిరక్షించుమనియతని। పాదారవిందములబడినరక్షిం
చు॥ తల్లిదండ్రివిధాతదైవంబునీవెయని। ఆరాముశరణొందుమతడుర
క్షించు॥ అక్షయంబుగనిన్నురక్షించునాతండు। వివరముగనామాటవిను
మునాతండ్రి॥ పసిబాలకుడుకుర్రపడుచనీకొమరుండు। నిజమార్గశీలుం
డునీలకేతుండు॥ కపటమెరుగనివాడుకడుబుద్ధివంతుండు। పాపమెరుగని
వాడుబాలకుడువాడు॥ చదువుకుంటున్నాడుసకలశాస్త్రములెల్ల। పర
మభక్తుండతడుప్రహ్లాదురీతి॥ సమరంబేలాటిదోసామువేలాటిదో। యెన్న
డాచందంబుయెరిగుండలేదు॥ నిజముదప్పనివాడునీముద్దుపసిబాల। పాప

మెరుగడువాడుపరమసాధుండు॥ పసిబాలకునినైనబ్రతికించివంశంబు। న
భివృద్ధినొందించుమహాత్ముఁ జానీవు॥ పరమసాధువునీదుభార్యసద్గుణశాలి। ఘ
నవ్రతంబులుచేసిగనెనొక్కసుతుని ॥ దానిసరికాంతలీధరణిలోపలలేరు।
దోషమెరుగదుయీముద్దుయిల్లాలు॥ అందరినివిడద్రోక్కి ఆశలన్నియు
విరచి। బలుయుద్ధభూమిలోబడదలంచితివి॥ ఎంతచెప్పినగానిమంతనంబు
ననీవు। వినవువామాటగైకొనవేమికొమర॥ అనితల్లివిలపింపకినుకతోశ
తముఖుడు। తల్లితోడుతబలికధైర్యంబువెలయ॥ ఓతల్లినీవిట్లుకోదార్చ
బనిలేదు। వినుముచెప్పెదముయీవివరమంతయును॥ నేనుకోపంబాదువ
భానుఁడైననుగాని। పూనియుండయుగాయబాదలివెరచునుగ॥ వలసినప్పు
డెగాన్నిఫలసిమెచ్చుటనైన। చెలరేగియనలంబువెలుగవెరచునుగ॥ అఖి
లజీవులనణచుయముడునాముందటను। కొలువుగాడైయుండుచలమెల్ల
విడచి॥ మృత్యువకుమృత్యువైమెలగుచుందునునేను। ఇలలోననాకం
టెబలశాలులెవరు॥ చెలగునాప్రఖ్యాతిశివుఁయందునులేదు। నాతిగెలు
వంగలడెనన్నురణమందు॥ రేపుశత్రులబట్టియేపెల్లదూలించి। వత్తుగెం
టికినేనువైభవంబునను॥ కాకుంటెసీతచేగడతేరిపోయెదను। గానిశరణ
నుమాటనానోటరాదు॥ మునులనందరిబాధనొనరించఫిర్యాదు। గావిం
చిత్రెప్పిస్తిఘునునిరాఘవుని॥ రప్పించియతనితోరణముసేయగలేక। శర
ణంబెనవ్వరాజగతిజనులెల్ల॥ నగుబాటుపనిజేసిజగతిబ్రతికినకంటె। మ
రణమొందుటనాకుమంచిదనితోచె॥ కలనైనశరణన్నపలుకునోటనురా
దు। హీనవృత్తికిమనంబెన్నడునుజొరదు॥ సకలజనములనెల్లసమరంబు
పాల్జేసి। బ్రతుకుపైనేనాశపడుటలేమిఘనము॥ చిరకాలమెవ్వరునుధర
ణిలోనుండెదిరు। ధైర్యంబువిడనాడతగదెంతయైన॥ ధైర్యమునపోరాడి
తరుణిబరిమార్చెదను। బరిమార్పలేకున్నధరణిగూలెదను॥ కాసిరెండో
మాటకలనైననానోట। రాదుహీనతకొప్పబోదునామనసు॥ పొంకమైన

ప్రతాపలంకానివాసులగు। బలులనందరిజంపిబ్రతుకెట్లుదలతు॥ నాయొ
క్కమార్గంబునటనసర్వము దెలసి। తల్లినీవిట్టులాడధర్మమానీకు॥ చాల
పసిబాలకుడునీలకేతునిడాసి । పోషించుకోనివుపుత్రకునిరీతి ॥ అనగమన
మునబుద్ధిగానకుండగుణవతీ। పరమసాధువుబోధపగముమాయమ్మ॥మా
రుజెప్పగబోకుమాతల్లినీమాట। ఖాఖలాగనుపించుతప్పకుండగను॥ బ్ర
హ్మావరములు నేలపాలైనకాలమున।బ్రతుకుపై నేనాశబడుటేమిసుఖము॥
అనితల్లివీడ్కొల్పిఅసురనాయకుడంత। నెలతతోసారాత్రినిద్రబాందెను
గ॥ రణములోరఘువరుడువనితసీతాదేవి। సమరంబుగనిమహాసంతోష
మొదవె॥ ఆశ్చర్యమానసుండై రామభూవరుడు। హనుమంతుగాంచియి
ట్లనిమోదమున॥ కంటివాహనుమదాకలకంఠిశుకవాణి। సీతామహాదేవి
సేయుయుద్ధంబు॥ పుష్పంబులరచేతపూననేరనికొమ్మ । ఘోరశరములు
బూననేరీతినేర్చె॥ చిలుకపలుకులకుబిట్టలుకుకాంతామణి। యిలయెల్లభీ
తిల్లనేరీతినార్చె॥ ననుదప్పపరులనెన్నడుచూడనేరదీ। యింతిపగతుల
నడుమనెటునిల్వనేర్చె ॥ బిసబిసనునడువంగనసియాడుకలకంఠి । యిట్లు
యుద్ధముజేయనెట్లునేర్చెనుగ॥ పటికంపుసోపానపఙ్క్తినిల్వగలేని।పూ
బోణినీయొక్కభుజముపైనెటునిల్చె ॥ అనుచుశ్రీరాఘవుండద్భుతహర్షము
న। వెలయజానకిపైనివేడ్కమీరుచును॥ పలుమారుసీతచెక్కిలిబట్టిము
ద్దాడి। వెలదిసమరంబునవిభ్రాంతిగొనుచు॥ హనుమంతుభుజములంద
తివసీతయుదాను। నిలిచియుండిరిమహాబలిమితేజమున॥ హనుమంతుపై
నిలచిఆరాఘవేశ్వరుడు। కపిబలమంతయునుకనులజూచెనుగ॥ పోకపో
లుగానుమూకమూకలుగాను। కుప్పలై బడియుండ్రిఘోరబలులెల్ల॥ఏది
క్కుజూచినామెడతెరిపిలేకుండ। బడిరికపిబలమెల్లబహువిధంబులను ॥
తమమూలబలమంతతగరాజ్యబలమంత। కుప్పకుప్పలుగానుకూలియుం
డిరిగ ॥ కడువిభీషణుబలముబెడుగొండలవిధాన । కూలియుండిరినేలకో

రాముడు మృతసేనలజూచి దుఃఖించుట.

టానకోట్లు॥ జాలిగొనిరఘువరుడు సకలబలములనపుడు। కన్నులనుబాడ గాంచికటకటాయనుచు॥ ననునమ్మివీరెల్లజనుదెంచిదైత్యుచే। మడిసిపో యిరిగదామాటలోననుచు॥ చప్పన్నదేశములజననాయకులజూచి। కను లశ్రులుదొరుగకటకటాయనుచు॥ తనమ్రోలబడియున్నతమ్ములనుబా డగాంచి॥ మదిశోకమునగుందిమానవేశ్వరుడు॥ లవకుశులజయవిజయు లనుగాంచిదుఃఖంబు। పట్టజాలగలేకపద్మలోచనుడు॥ పలుమారుశోకిం

పప్రాణనాయకుజూచి। కలకంఠిజానకీకాంతయిట్లనియె॥ సకలలోకేశ్వరా
జలజాతలోచన। కాకుత్థ్సకులదీపకౌసల్యాతనయ॥ ఆర్తసంరక్షకాఆదినా
రాయణా। పంకజాక్షాపరబ్రహ్మస్వరూప ॥ సర్వజ్ఞులగుమీరుసకలధర్మ
ములెరిగి। తగునవగవగమీకుదశరథరామ॥ సంసారములుమాయజాయ
పిల్లలుమాయ। నిజముగాభావిస్తెనిఖిలంబుమాయ॥ తనయులెక్కడివా
రుతమ్ములెక్కడివారు। ఇదిమాయజాలంబుయెరుగరామీరు॥ మాయజా
లంబునకుమదినిట్లువగవంగ। మీకుతగునాసర్వలోకనాయకుడ॥ నిత్య
మేమియుగాదునీమాయసర్వంబు। నీమాయలోమహిమనీవెయెరుగుదు
వు॥ నరునివలెతమరిట్లువెరగొందధర్మమా। గనుగొనుడిసర్వంబుజ్ఞాన
మూలమున॥ జ్ఞానమూలంబుగాగనుగొంటిరామీరు। అఖిలంబుమిథ్య
గానగుపడునుస్వామి॥ మిథ్యపదవులకింకమీకువగవగనేల। పరమాత్మ
లోకేశపంకజాక్షా॥ అనిప్రాణనాయకునితనుచాలనూరార్చి। కడుసమ
స్తముదెలిపెజ్ఞానమూలమున॥ మానవేంద్రుడురాముజ్ఞానమునబరికించి।
నెలతదెలిపినరీతినిశ్చయంబనుచు॥ ఖండనములోగూలిపడియున్నవారి
లో। బలులుయెవ్వారైనబ్రతికొందురనుచు॥ బవరభూములువెదుకపని
బూనిరఘువరుడు। వెదుకజొచ్చెనుసకలయోధవీరులను॥ తనవధూమణి
యునుతానుహనుమంతుండు। నన్నిదిక్కులకరగియరసిశోధించి॥ వెద
కుచురాగవిభీషణుండచ్చోట। కులగిరీంద్రమురీతిగూలియుండెనుగా॥ కని
రాఘవేశ్వరుడుకనికరమురంజిల్ల। నతనిదగ్గరనిలచిఅరసిశోధించి॥ ఉర
ముగాడినశక్తిశరముసయ్యనదీసి। విరిచిపారగవేసెనరవరోత్తముడు॥ బం
ధనములూడుటకుబలిమంత్రమొనరించి। ఘనముమీరంగనాతనిమూ
ర్ఛదెలిపె॥ తెలిసివిభీషణుడుధీరాత్ముడై నిలచి। వందనంబులుజేసెవారిక
వ్వేళ॥ హనుమద్విభీషణులుఆరాఘవేశ్వరులు। బవరభూములువెదుకప
నిబూనియప్పుడు॥ విలవిల్లుదీపములువెలిగించికపివరుల। జూచుచుబలుగ

తులశోధించిరప్పుడు ॥ చనుదెంచుచుండంగఘనుడుభల్లూకపతి । బహు
కాలములవేత్తబడియుండెనచట॥

రాముడు జాంబవంతుని లేవనెత్తుట.

ఆంజనేయునిమాటయాలించిజాంబవుడు । హనుమంతుడనితలచి
తనమనంబునను ॥ అతిపీలస్వరముచేహనుమంతునింబిలచె । వినివాయు
నందనుడుజనిఘెదగ్గిరకు॥ అతనికన్నులజూచిఅతిగౌరవముజేసి। బలుభ
క్తిమీరంగబలికెజాంబవుడు ॥ హనుమదాహ్వయుడరామావనీనాథుం
డు। వదిలమాయాతనిభార్యసేమంబ ॥ అతనితమ్ములుపుత్రులందరుసేమ
మా। మగుణపుత్రుడువిభీషణుడుసేమంబా॥ భానుసుతుడందరుబ్రతికియు
న్నారుగా। నిన్నుగనిబ్రతికితినినేనుపవనజుడా॥ కనులశరములునూర్ణగా
డియున్నవికనులు । దెరవశక్యముగాదుతెరిపేమిలేదు ॥ చెవులలోబాణ
ములుజెందియున్నవివేలు। వివశత్వమునుబొందివినరావుచెవులు ॥ తెరిపి
లేకుండంగశరములంతటగాడి । విరిగియున్నవిమేనవేలకొలదిగను ॥ దే
హంబుమరణసందేహంబునునుబొంది।పరవశత్వమునొందిపడితినిచ్చోట॥
లోలతనుమాట్లాడనాలుకరాదుగా । తడిలేదునోటిలోబడదులేచినను।
అరయసర్వాంగములవిరిగిబాణములుండె । అవిదీసిరక్షించుహనుమంత
నన్ను॥ నీకటాక్షంబుచేనేనుజీవించెదను । పుణ్యమబ్బునునీకుపుడమిలో
వలను॥ అనిపలుకుచుండంగనంతలోశ్రీరాము । కరుణారంజిల్లంగగనివేగ
వచ్చె॥ వచ్చియాతనిజూచివరకరుణారంజిల్ల । నతనితోడుతనిట్టులనియెశ్రీ
రాము॥ భయపడకుజాంబవాబహుకాలములవేత్త। వచ్చితినినేనురఘు
మముడనీకడకు॥ అనిమేనవిరిగియున్నస్నిశరములుదీసి। విరిచిపారగవేసెన
రనాయకుండు॥ హస్తస్పర్శచేతనతనిదేహంబంత। నలరింపజాంబవుండె
లమిజెన్నొందె ॥ ఎలమిజెన్నొందుచునుయినకులాధిపుపాద । పద్మముల
బ్రణమిల్లెబలుడుజాంబవుడు॥ ప్రణమిల్లియున్నట్టిభల్లూకనాయకుని। కర

ములచేనత్రైశములలోచనుడు॥ ఆదరంబునజేర్చిఅతడుతానునువిభీ। ష
ణుడుహనుమంతుండుతనవధూమణియు॥ మఱియుపరికింపుచునుమార్గము
నజనుదేర। కడువింతరణభూమిగానబడుచుండె ॥ పర్వతంబులలాగుబడి
నేలగూలిన। గజకోట్లుమేఘములకరణినుండెనుగ ॥ మోకాలుబంటుగా
నేకమైయుండదందు। గనుపట్టుమెదడుపంకంబుగానుండె ॥ మహినిండబడి
యున్నమాంసఖండములెల్ల। నింద్రచాపములుగా నెనయుచుండెనుగ॥
కడుహాహాకృతులు మేఘగర్జితముగానుండె। శరపరంపర ఘోరవర్షమై
యుండె॥ వర్షకాలమురీతివారినేత్రంబులకు। గనిపించెనప్పుడాకడుయుద్ధ
భూమి॥ శతకంఠుడారాత్రిసతితానునిద్రించి। యుదయమునమేల్కాంచి
యుద్ధండుడగుచు॥ దసరబత్రీసాయుధాధారుడై మహా। విలయకాలాంత
కునివిధముమీఱుచును॥ బలురథముపైనెక్కి భైరవునిచందమున। ఘను
డుశతకంఠుండుతనపురమువెడలె॥

శతకంఠుని గొప్పయుద్ధము.

దుశ్శకునములుచాలతొల్లి వలెగనపడగ। గణనసేయకమహాగ
ర్వాంధుడగుచు॥ యముఁరీతిగవచ్చెనేమిచెప్పుదువాని। తామసముభు
జబలిమిధైర్యసాహసము॥ పిడుగుపాటునవచ్చెబెడిదంబులుప్పతిల। తన
నూఱుమొగములను పెనుమంటలెగయ॥ ఘోరమునబాడగాంచిశ్రీరాఘ
వునిదేవి। విల్లునమ్ములుదాల్చివిభునాజ్ఞగొనుచు॥ కల్పాంతకునిరీతిఘనుడు
శతకంఠుండు। రాముదేవునిడాసెభీమశౌర్యమున ॥ డాసిపటుబాణములు
వేసి ఘోరాకృతిని। సింహధాటీజేసిచెలగిరాక్షసుడు ॥ ఘనసర్పములరీతి
పెనగొనుచుబాణములు। పెనుమంటలెగయుచునుజయె ఘోరముగ॥
గనిజానకీదేవితనవిల్లుచేనంది। గుణమెక్కుబెట్టితాంకృతులొప్పజేసె॥ గు
ణరవధ్వనులచేగూలెఁ లశైలములు। కలగెసప్తాంబుధులు తలపోసెబ్ర
హ్మ॥ గరుడకిన్నరయక్షగంధర్వచారణ। సురసిద్ధసాధ్యులంబరమునందు

సను॥ వణితిసీతాదేవిబాణసంధానంబు । బలముదోర్గర్వంబుప్రతిభాషణములు ॥ నిలచిమూచుచునుండెనిఖిలదేవతలవుడు । ఆశ్చర్యవ్యాపృదయులైఅథిమందుండ్రి॥ ఘోరశరములబరపశ్రీరాఘవులదేవి । దనుమాడవేగమునఘనశరంబూని॥ వానిచాపములన్నివసుధపైబడగూల్చి। చీకాకుబడచేసెభీకరంబుగను॥ చాపముల్ దూలుటకుకోపించిశతముఖుడు। కలకంఠిసీతపైకనులెఱ్ఱజేసె॥ కనులెఱ్ఱగాజేసికంఠీరవమురీతి। మరికొన్నివిల్లందిమహిమమీరుచును॥ మరికొన్నివిల్లందితరుణిజానకిపైని । బరపెపటుబాణములుతెరిపిలేకుండ॥ అవియెల్లఖండించిఆరాఘవులదేవి। ఘోరవిశిఖావళుల్ నూరుదాడిగేసె ॥ రక్కసునిమకుటములురాలినేలనుగూలె। దనుజబాణములన్నితునియలైపడియె ॥ దనుజతేజోరూపమునుగూలిపోవంగ । సర్వబాణములేసెజానకీరమణి ॥ వెలయమంటలుగ్రమ్మవిషములుగ్రక్కుచును। శరముద్ధతినిశాచరునిబాదవెనుగ ॥ దనుజతేజోరూపమునువేగసరిపుచ్చి । ముదితసీతాదేవిపాదిజేరెశరము ॥ చాపముల్మకుటముల్సర్వతేజముదూలి। బలుడుశతకంఠుండుబలుకోపమొదవి॥ కనులెఱ్ఱగాజేసిగదచేతబట్టుకొని। వీరహుంకృతిబూనివిసరెరాక్షసుడు॥ దివ్యబాణంబేసిసవ్యముగమహాలక్ష్మి। గదదగ్ధమొనరించెఘుడియలోపలను ॥ గదదగ్ధమొనరింపకాలాంతకునిరీతి । హుంకారుడైయపుడుఅసురవల్లభుడు ॥ సురలుబెగడొందంగశూలంబుచేబట్టి । దనరకంఠీరవధ్వనులమీరుచును॥ వెలయగిరగిరద్రిప్పివిసరెబలుశూలంబు । పెనుమంటలెగయుచునుజఃయెశూలంబు ॥ శూలముద్ధతినేగిసుదతిజానకిబాదవె । రక్తధారలువెలసెరమణిమేనెల్ల॥ రక్తధారలువెడలిరమణీలలామంబు । సామ్మసిలియంతలోక్రమ్మరనుదెలసి ॥ చేబాసురాయోరిశతముఖానాతోడ। నెదిరించిపోరినావెంతధీరుడవు ॥ ఖలుడనినుబరిమార్తుకాచుకోరాయంచు। విలయకాలానలమువిధమమీరుచును॥ దనుజనాథునిగూల్పతడవు

సేయగరాదు। అమృతంబువిమానుఅలస్యమైన॥ అనివిష్ణుబాణంబుత
నకేలసంధించి। పూనియుగ్రతజేసెదానవునిపైని॥ పుడమిగంపింపంగపె
నుమంటలెగయుచును। పావకుండేతెంచుభంగిశరమేగ॥ బరువడినిశరమే
గిసురవైరికంఠములు। హస్తములుదనుమూడనతివిచిత్రముగ॥ నూరుశి
రములునుయిన్నూరుకరములుద్రుంచి। తూణీరమునుజేరెబాణమవ్వేళ॥
తలలుద్రావాలినవెనుకతాటిబొందవిధాన। నింగిపాడవునదైత్యుడిలచియుం
డెనుగ॥ పరమేష్టియిచ్చినవరమహాత్వంబునను। దానవుడుబడడాయెతత్క్ష
ణంబునను॥ మరియునెప్పటిరీతికరములునుశిరములును। నద్భుతంబుగ
మొలచెనసురనాథునకు॥ కనిజానకీదేవికడువిచిత్రమునొంది। యిదియేమి
వింతరాయనుచుకోపమున॥ అర్ధచంద్రాస్త్రంబులవివింటసంధించి। ఖం
డించెదానవునికరశిరంబులును॥ మరియునెప్పటిరీతికరశిరంబులుమొల
చె। నారాఘవులదేవిఅద్భుతంబొందవె॥ ఇదియేమివింతనుచుమదినెంచిజా
నకీ। మరియుగ్రమ్మరనొకట-శరముదొడిగేసె॥ శిరకరంబులుదునిసిశిథిలమై
మొండెమున। కరశిరంబులుమొలచెసురవైరికపుడు॥ మరియుదనుజాధిపు
నికరశిరంబులుదునుమ। వెలయకరశిరములునువెంటనేమొలచె॥ కనక
కుండలములునుఘనకిరీటములతో। తలలన్నిమొలచెనుదనుజవీరునకు॥ క
రవాలముసలముద్గరప్రాసతోమరా। ద్యాయుధంబులతోడహస్తములు
మొలచె॥ సీతామహాదేవిచిత్రమొందుచుచాల। బాణపరంపరల్బరపిపర
పుచును॥ కరశిరంబులుబట్టిఖండించివ్రేయంగ। మరియునెప్పటిరీతికరశిర
ములమరు॥ కరశిరంబులుతొల్లికంటెసుందరముగా। జనియించెజానకీస
తిచిత్రమొంద॥ విభ్రాంతురాలగుచువెలదిసీతాదేవి। దనుజురూపము
గాంచితలపోసెనిట్లు॥ తాకవోబాణములుదాకినన్మృళ్లవో। కాకయి
దియేమనుచుకాంతవెరగందు॥ వెరగందియిదియేమివింతంచుబాణము
లు। తెరిపిలేకుండంగశీఘ్రకొల్పెనపుడు॥ ఎప్పుడువిల్లందుకొనునెపుడుశరము

లుద్దామగు। నెవ్వడు వేయును బాణ మెప్పు డెక్కువెట్టు॥ ఎప్పుడు శిరములు దూ
లు నెప్పుడు క్రమ్మర మొలుచు। నేర్పాటు దెలియదని యెల్ల దేవతలు ॥ వినువీ
ధి నాశ్చర్యమును బొందిచూడంగ। వారికై నేర్పరచ తరము గాదాయె॥ కో
నలు రెండును గలిసి దనువు గనబడుచుండె॥ చంద్ర పరివేషమో చక్రమో యా
నగ॥ తెగు తలల భ్రమునకెగయునట్టి తలలు। బడు తల లెల్ల భూభారంబుగ
ప్పె॥ కొన్ని గగనముకెగసె కొన్ని యంబుధి బడియె । కొన్ని కుప్పల రీతి కొం
డలై యుండె॥ చప్పున నెత్తురు చొప్పుగన రాకుండ। తలలు మొలచె నువిచి
త్రముగ దైత్యునకు॥ తల వంచి జానకీ తల యెత్తునంతట । మొలచు నద్భుత
ముగా తలలు చేతులును॥ రెప్ప విడినంతలో తప్పకుండగ దునుమ। నంతలో
నే మొలచు నతి విచిత్రముగ ॥ కర శిరంబులు వ్రాలి ధరణీతలం బెల్ల । నిండి
యుండెను కోట్లు కొండల విధాన॥ శతకంఠు తల లెల్ల చాల కుప్పల రీతి । పోక
లై పడియుండె భువి యెల్ల నిండి॥ తలలు చేతులు వ్రాలి కలగిరుల చందమున।
కడు విచిత్రంబుగా గానబడుచుండె ॥ తారాపథంబునకు తోరణము చంద
మున। మింటికెగసిన తలలు కంటగనబడును॥ మరియు రఘువరుడు దేవి శిరము
లుద్ధతి బూని। కర శిరంబులు గూల్చగడియ మాత్రమున ॥ అవియు నెప్పటి
రీతి నద్భుతంబుగ మొలచె। క్షణమాత్రమునను రాక్షస నాయకునకు॥ తప్ప
కుండగ సీత తామరల దునుమంగ। వింత రంజిల్లగా వెంట నే మొలచె ॥ మరి
మరియు శిరములును కరములను ఖండించె। విసికి వేసరి బొందె వెలది మహాల
క్ష్మి ॥ విసికి వేసరి మరియు వెలది సీతాలక్ష్మి । తనమదిని విభ్రాంతి కొనయి
ట్టులనియె॥ కొండలప్పొడవుగా కోటానకోటుల । కర శిరంబులు బట్టి ఘనత
గూల్చితిని॥ ఈ మహామండలం బెల్ల నిండి చెలంగె। లేదు తెరిపిచోట లేశ
మాత్రంబు॥ సకల భూములు నిండె సాగరంబులు నిండె। లేదు తెరిపిచోట
లేశమాత్రంబు॥ ఎంత గూల్చిన దనుజుడిలపై నిర్వాలడు। దనుజు కరశిరము
లికదును ముఖల మేమి॥ తలలు కోట్లు గద్రుంచితిని చాల వేసరితి। కరముల
ట్లుగద్రుంచి మరి వేసరితిని ॥ బాణములు సరిపాయె దానవుడు దెగడాయె।

బ్రహ్మయిచ్చినవరముబలముయెంతటిదో॥దానవునిబరిమార్పతరముగా
దికనాడు। నగుబాటుపనివచ్చెజగతిలోపలను॥ తగుజనవిపతిచేతధనువు
తూపులుబట్టి। చెలరేగియుద్ధంబుచేయబూనితివి॥ ఆడవారలబుద్ధులల్పం
బులనుమాట। దాఖలాచేసితి ధరణికింతటికి॥ అనిఖిన్నురాలగుచుతన
కేమిదోచకను। చిత్తంబువికలమైశ్రీరాముదేవి॥ దానవుండంతటనుతరు
ముకొనిబాణములు। వెలదిజానకిపైనివేసెనుద్ధతిని॥ హనుమంతుతనవాల
మడ్డంబుగాబెట్టి। దురుముజేసెనుదైత్యుశరపరంపరలు॥ మరిమరియుదా
నవుడుతెరిపిలేకుండంగ। శరపరంపరగప్పెధరణికంపింప॥ తగుచరునివా
లంబుదాకిగుండై పోయె। దనుజుబాణములెల్లతక్షణంబునను॥ సీతామ
హాదేవిపాతకునిరాక్షసుని। బరిమార్పగాతనకుతరముగాదనను॥ తనమది
నిగుందుచునుతనపతినిగనుగొనుచు। ఖిన్నురాలగుచుతానున్నసమయ

నారదమహాముని రామునియొద్దకు వచ్చుట.



మున॥ హాకృష్ణగోవిందఆదినారాయణా। అనివీణవాయించుకొనుచు
నారదుడు॥ దివినుండివేంచేసిదేవదేవుజూడ। కయ్యాలముగివరుడుఘన

శ్లాఘియుతమగుభాగీరథనుదుటవట్టువర్ధనమును। తులసిపూసలపేరు
అలరారెరతమును॥ భాసిల్లెతనమేనవందువెన్నెలగాయ। జడలుతూగాడం
గజనుతించెనపుడు॥ పోషితయభ్రాతభువనంబులకుమాత। ఘనకార్యవి
ఖ్యాతకమపుణ్యకీర్తి॥ కనియునారదమౌనికాంతసీతాపతికి। వందనంబులు
జేసిముందుగానపుడు॥ తనపతికిమ్రొక్కెటిమునిపుంగవుఁగాంచి। దండ
ములుగావించెతరుణిసీతమ్మ ॥ దండములుసమర్పించి తాపసవర్యునకు। న
ర్ఘ్యపాద్యాదివిధులనుపూజజేసె ॥ మునిపూజకావించి ఘనుడురఘునా
యకుడు॥ అతనితోడుతనిట్లులఁయెమోదమున ॥ ఘనమౌనిచంద్రయేక
తమునసుమీరిందు। వచ్చితిరిశలవియ్యవలెనుమీరాక ॥ మీరాకగలు
గుటలుమేలుసమకూడుటలు। జన్మపావనమబ్బెసన్మునీశ్వరుడ ॥ ఎంతపు
ణ్యంబుమాకీవేళమీపాద। కమలముల్సేవింపగలిగెభాగ్యమున॥ ఏలోక
మునసుండియిటకువేంచేస్తిరో। భవదీయదర్శనముప్రాప్తించెమాకు ॥
మాతపంబులుపండెమాకోరికలునిండె। కంటిమీపదదివ్యకంజాతయుగ
ము ॥ సేమమామునివరులుసేమమానిర్జరులు। సేమమాలోకములుసేమ
మామౌని॥ అనిరాఘవుడుబలుకహస్తములుజోడించి। ఇనకులాధిపునితో
ననియెనారదుడు॥ అఖిలలోకాధారఆదినారాయణా। ననుజూచియీరీతి
గానియాడదగున॥ అవనిభారముమాన్పనవతరించినయట్టి। నారాయణు
డవీవునసుగన్నతండ్రి॥ మౌనులనురక్షింపమహినుద్ధరింపంగ। జగతిబరగి
తివీవుజానకీరమణ॥ నీపాదపద్మములునెమ్మితోజూడంగ। ప్రతిదినమువచ్చె
దమువద్మలోచనుడ॥ పదదర్శనముకంటెపనియేమిమాకికను। నీపాదద
ర్శనమునిత్యమంగళము॥ విశ్వనాథుడవీవువిశ్వపాలుడవీవు। విశ్వమయు
డవునీవువిష్ణుమూర్తివిగ॥ మావంటివారలకుపావనంబులుగలుగు। నిత్య
మంగళమబ్బునీదర్శనమున ॥ అనుచునారదమౌనితనతోడబలుకంగ। న
తనితోడుతనిట్లులనియెరాఘవుడు ॥ పరమయోగీంద్ర నీభవదాజ్ఞతల

నుంచి॥ శరముఖహరణంబులను [illegible]
స్త్రిమించ్చుటకు॥ పఖలఖలములగూల్చె నసురనాయకుడు। [illegible]
లనందరిం బరిమార్చి। శూరుడై రాక్షసుడు సొంపుమీరుచును। రణమున
నర్చితధైర్యమున రాక్షసునితోడ। వానిగూల్పంగ నావశముగాదాయె॥
విలుబాణములుబూని వెలదిసీతాదేవి। దనుజదేహంబెల్లఁ దునియ వేసెను
గ॥ వానికరశిరములును వసుధపై బడగూల్చె। కుప్పలై పడియుండెకోటా
నకోట్లు॥ పర్వతంబులపోడవుబడియుండెదానవుని। తలలుబాహువులెల్ల
ధరణినిండుచును॥ ఎంతదునిమినగాని మొప్పటిచందమున। తలలు చేతులు
మొలుచు దనుజవీరునకు॥ సీతామహాదేవి చేత రణభూమిలో। దనుజుండు
గూలుసాధనముగనబడదు॥ దానవుడుగూలుటకుతగుసాధనం బేది। తెలు
పవలెనాకిపుడు దివ్యమౌనీంద్ర॥ బాణములు వేయంగమాని సీతాదేవి। ఖి
న్నురాలై యుండెచిన్నబోవుచును॥

నారదుడు రామునకు శతకంఠుని ప్రాణమర్మము జెప్పుట.

అనిరాఘవేశ్వరుడు మునితోడబలుకంగ। నతిరహస్యంబుగాననియె
నారదుడు॥ ఓరాఘవేశ్వరాయీరాక్షసేశ్వరుడు। ద్రోణశైలము కేగితొ
ల్లికాలమున॥ సంజీవకరణులును శల్యకరణులు దెచ్చి। వీనినాభినిచాలబూ
నియుండెనుగ॥ ఆమహాత్త్వమువలననసురుకొప్పటివలెను। తలలు చేతులు
మొలుచుతరముగాకుండ॥ తలలుదునిమినమాత్ర దనుజుండు తెగిపడదు।
పొందుపాయముగలదు పోరుడీవేళ॥ అసురునాభినిగొట్టుడాక్షేయబాణము
లు। వడినూర్లుబరుపవలె ప్రౌఢిమీరగను॥ ఆయౌషధము లెల్ల హతమా
రిపోవును। దనుజునకు బలహీనత నముసిద్ధించు॥ దశకంఠు రీతియాతరువాత
నూటతో। మ్మిదిమార్లు కరశిరములొదవు దనుజునకు॥ అవియు తొల్లిటిరీతి
హతమార్పదైత్యునకు। అటుమీదటను రావుహస్తములు తలలు॥ బ్రహ్మా
స్త్రమున వానిబడగూల్పగావచ్చు। ఘోరరణరంగమున క్రూరరాక్షసు

ని॥ నామాటనిజముగానమ్ము నారాయణా। యీరహస్యంబెల్లనీకుదెలిపితి ని॥ అదిగాక శాపమాసన్నమైయున్నదిక। నీరాకసేళ్వరుకనింతలోపల ను॥ అదిమొుటన్నవినుండియంతమీకేర్పరతు। రాజరాజేంద్రశ్రీరఘురామచంద్ర॥ ఈమధ్యదినములనుయీదుష్టరాక్షసుడు। అఖిలదిక్కులగెల్వనరిగెనొకనాడు॥ అష్టదిక్కులుగెలిచిఅమరాదిదేవతుల। దూరదేశంబునకుబారగాదరిమి॥

నారదుడు శతముఖుని శాపవృత్తాంతము రామునకుయెరిగించుట.

మరలవచ్చుచుకణ్వమానినాధునివనము। జొచ్చినలుదిక్కులను శోధించివెదకి॥ కణ్వమునికూతురినిగనిచక్కదనమునకు। హాశ్చర్యదునుబొందిఅంతరంగమున॥ అతివతోవర్తింపనాత్మలోదలచుకొని। అంతకంతకువిభ్రమాయత్తుడగుచు॥ దనుజుడావిమలాంగి దరిజేరియిట్లనిమొ॥ మునినాధునికుమారిమోహనాకారి॥ వనటనుండగనేలఘనవైభవముగల్గు॥ తూగుటుయ్యాలయందునూగరాదటవె॥ కందమూలములతోకష్టపడగానేల। పాలతిభక్ష్యాన్నములుభుజియింపరాదె॥ సూన్యకంథముచేత శోభిల్లగానేల। వరరత్నభూషణావళులుంచరాదె॥ నారచీరెలుగట్టినటియింపగానేల। పట్టుపీతాంబ్రములుగట్టరాదటవె॥ నేలపైశయనించినీవుండగానేల। హంసతూలికెపాన్పుపైనుండరాదె॥ ఏలనముజూడవింకేలసందేహంబు। బాలికామణినిన్నుబాసిపోలేను॥ అఖిలలోకంబులకునధికారినై నేను। జలగుదునునాపేరుశతకంధరుండు॥ కైలాసమునకన్నకడువైభవముమీరి। వర్తిల్లునాపురమువైభవంబునను॥ లంకాపురముకంటెపొంకమైనప్రకాశ। లంకాపురంబనాలంకాపురంబు॥ ఏవీధిజూచినాహేమమయమైయుండు। రత్నజాలములతోరంజిల్లుచుండు॥ నాభాగ్యముకుసాటినాకవాసుడుగాడు। నాతోడవర్తించునాళీకనయన॥ నాసతులకంది

రికినాయకంబుగ జేసి। పట్నంపుదేవిగాఁ బ్రబల జేసెదను॥ ఏలతలపవుజూడ
వేలకోమలిజాల। మేలమనకుతాళజాలనీవేళ॥ నావాక్యమాలించునాపై
నికరుణించు। నాతోడవర్తించుమన్నాదరించు॥ అనుచుదగ్గిరరాగదనుజు
పైకోపించి। విమలాంగియిట్లనియెవెరవుబొందుచును॥ ఓరిదనుజాధమా
వాడలుమత్తతనొంది। దుర్వాక్యములనేలతొడరిబల్కెదవు॥ పరసతీజన
ములకుపరులభాగ్యంబునకు। నాసించువారలకునాయువులుగ్రుంగు॥ వర
ధర్మహానియగునరకంబుసిద్ధించు। సిరులణంగునుమిగులచేటుసమకూడు॥
మాతండ్రికణ్వుడీమాటయిప్పుడువింటె। కదసినినుభస్మంబుగాశపించును
గ॥ పరనారిసీతపైభ్రమజెందిరావణుడు। మడసిపోయినయట్టిమాటవిన
లేద॥ ఐమ్మువేగముమరలిపోరనీపురమునకు। కుటిలచిత్తుడనీకుకూడదీ
మాట॥ అనిధర్మశాస్త్రంబుగానుచుచతురోపాయములు। ధర్మములు
జెలుపఖలుడురాక్షసుడు॥ వేదతపసికివలెనెవెరపింతువాయనుచు। వనిత
మకమునగవిసనాబాలపైని॥ పాపిష్టిదానవుడుబలిమికౌగిటజేర్చి। బాల
మొఱ్ఱోయనుచుపలువరించగను॥ బలిమిపైబడిమానభంగంబుగావించె।
తాపసేంద్రునిబిడ్డతహతహలుబొందె॥ బలుదుతననూరుమోములచుంబ
నంబులను। గావించెమునిబాలగగ్గోలుపడియె॥ ముదితవిలపించంగమదన
కదనముసల్పె। కల్లకావరముననుఖలుడురాక్షసుడు॥ ఆసతికపుడుసద్యో
గర్భమైమహా। వింతబాలుఁగసియెకొంతసేపటికి॥ ఖలురాక్షసునిమేనుభ
రముచేవిమలాంగి। శిథిలమైయచ్చోటజీవంబువిడిచె॥ సమిధలనిమిత్తం
బుజనికణ్వమునివరుడు। తానుక్రమ్మరవచ్చెత్వరితమార్గమున॥ వనము
లోసంచారమొనరించుచున్నట్టి। శతముఖునిబొడగాంచెసంయమీంద్రుం
డు॥ ఈదుష్టరాక్షసుండేతెంచిమునిబాధ। లేమిగావించెనోయనుచుభీతి
లుచు॥ పర్ణశాలకుజేరిపసిబాలకుడుకావు। కావంచునేడ్వంగగాంచిముని
వనుడు॥ ఇదియేమివింతనుచునెంచిదగ్గిరరాగ। మానవతివిమలాంగిపీను

గ్గ ముకుందా॥ యాతుధానులెల్ల ఘోరముగ శోకించి। తనరవాయుసుతుఁడు
సారథియుం దెలసియుండి॥ కదురోషమున నాసుగ్రీవుం డగ్గరకు వచ్చి। పరిహర్తా
స్తుఁడై ప్రహస్తు॥ నాదనములో వచ్చి నా పెంపుమాతుఁడనె। కడిఁది బలి
మిని భట్టి కటకటా యనఁగ॥ మానభంగము చేసి ప్రాణముల్గొన్నాఁడు। పలు
జవై స్త్రీహాస్యంబులిడి చేసితివి॥ కొద్దిరోజుల లోను క్రూరుఁడా యుద్ధమున।
స్త్రీ చేత మూలుసేయబడి యున్నాఁడవు॥ శిరములన్నియును మోపి మరణము నొం
దెదవంచు। శాపంబు వచించె నా తపోమూర్తియుఁడు॥ ఆశాపబలముప్పుడను
భూలోకమైయున్న। యీ ఘోరరాక్షసుఁడీప్రభుఁ గూలుటకుఁగ॥ తాపసుని శాపం
బుతప్పరాదన్నటికి। నామూలనిజముగా నమ్ము రఘురామ॥ ఆదివరంజ్యో
తి యయిపుత్రజానకి। చేరికూర్మి రణరంబు చేరుమని వేళ॥ గాన నాలస్యంబుగాకిం
డపురికోల్పు। తరుణిసీతాదేవి జనుజాబడగూల్చు॥ కలవిషమ్ముదివికి నేఁజనిమె
దనుక్రమ్మరి నని చెప్పిన శరదంపరిగెవర్తి॥ మునివరుఁడు తనకుఁ జెప్పినమా
టలన్నియును। తనదేవితోఁ జెప్పె మహితుఁ డా రఘువరుఁడు॥ శతముఖుఁడు దెగ
టాడునంతే హామిక లేదు। అని సీతతోఁ జెప్పియఖిలేశ్వరుండు॥ ప్రాణనాయ
కుఁడిట్లు పలుమారు దెలుపఁగ। తరుణిసీతాదేవి ధైర్యమున వెలసె॥ శతము
ఖుఁడు గాలుంటయు సకలము కుదెలియంగ। ఉత్పాతములు పుట్టె నొక్కవిచి
త్రముగ॥ రాక్షసుని రథముపై రక్తవరము కురిసె। నిలవున నువింతగాని
లిచె మేఘములు॥ అశ్వశాలలయందు నసలంబు లేచె। ఘోరముగ న
క్కలును గూయుచో చ్చెనుగ॥ పెనుగాలి దనుజుపై జడిదంబుగా విసరె॥ తా
రకలు బెడిదముగా దనుజుపై బడెను। పిడుగులు నుములు వచ్చి బెడిదంబుగా
బడెను। గుడ్లగూబలు వచ్చి గూయుచాగనుగ॥ కంకాదిఖగములు నాకాక
లును గ్రద్దలును। అసుర నాయకుని మీఁద నాడగాగనుగ॥ ఇకనుమీర కొం
బునికి వేళ దప్పదని। అక్కజంబుగ బలికె నాకాశవాణి॥ ప్రాణవల్లభు నాజ్ఞ
బూని సీతాదేవి। ధనువు తూపులు దాల్చి తన హస్తములను॥ ఘనభుజాదం

ద్రుమునగల శాస్త్రమునబట్టి । గుణమున్ కూర్చి గాటించె ఘోరశరావళుల । క్రూ
ప్రోంద శాంతములుక గిరిబిటలు వారి । పాపహింసవారణములుగా లైఁ లై ల

సీత దశముఖుని శిరములు ఖండించుట.

ములు॥ తరుణిజానకిభయంకరముదీపింపంగ । నారిపై నంకించె ఘోరబా
ణములు। కనులెఱ్ఱగా జేసిదనుజేశుపై వేసె । సింహనాదము జేసిసీతావ
ధూటి॥ దానవునిబలురధముదగ్గమైపడిపోలె। నశ్వసముదాయంబులవ
నిపైనూలె॥ రధహయంబులుగూల్చిరాక్షసునిపూత్తుపై । చటులాస్త్ర
ములు వేసెజానకీరమణి॥ చటులాస్త్రములుకోకిక్కటకటాయనినేల । నసు
రసారధిగూలెహాహాయనుచు ॥ అతివసారధిగూల్చి అతివక్రమ్మరది
వ్య॥ బాణములుసంధించిబరువడిని వేసె॥ శరమేగిరాక్షసేశ్వరునిరధచక్ర
ములు। కీలవంబులుగూల్చెభీతినొందగను ॥ బరువడినిశరక్షురభల్లవిశిఖా
వళులు। గురిబట్టిరాక్షసేశ్వరునిపై వేసె॥ అవిదానవునిమేనవన్నిదిక్కుల
వాలు। బలుమేనరక్తంబుజలజలనుధారగా॥ పృథ్వితిసీతాదేవిపట్టతరంబు

గబాణ। దనుజాళిఫాలముగిట్టితాముష్టివేసె॥ ఫాలభాగముసోకబలుదుత్తా
స్త్మసిలి। చంచలత్వముసొందుసమయంబునందు॥ ఖలుడుగూలుటకొర
కు తెలియంగనారద। మాని చెప్పినరీతిమగువతానపుడు॥ ఆగ్నేయబాణం
బులందిదనుజునినాభి। గురిబట్టివేసెనిర్భరముష్టివెలయ॥ ఘృతము వేల్చిన
యగ్నిగతిమంటలొలుకుచును। దనుజనాభితలముదాకిబాణములు॥ సిం
హాధాటిచేసిసీతామహాదేవి। మరిమరియునవలములశరవృష్టిగురిసె॥ ధీర
తలువెలయంగ తెరిపిలేకుండంగ। సురవైరినాభిపై జొనిపెబాణములు॥ పా
గలుమంటలుమింట భగులుకొనిబాణములు। దనుజనాభితలము దాకి
పోరముగ॥ ఆదనుజనాభితలమందునున్నట్టియా। యమృతంబులునా
ర్చెనవలబాణమున॥ తెరలిరాక్షసునాభిదివ్యౌషధము లెల్ల। కాలిభస్మం
బాయెఘడియలోపలను॥ తిరిగివేగమువచ్చితరుణిసీతాదేవి। పాదిలో
నుమూరెనెమ్మదిగానుశరము॥ అవుషధములన్నియునుహతమాఇపోవుట
కు। సంతోషమునుబొందిజానకీరమణి॥ అర్ధచంద్రాస్త్రంబులవివింటసం
ధించి। దనుజాకరశిరము లెల్లనుదూలనేసె॥ పరగ నెప్పటిరీతిబాహువులు
శిరములును। దనుజేశునకుబుట్టెతత్క్షణంబునను॥ అవి యెప్పటిగబుట్టనం
తలోదునుమాడ। అతివసీతాదేవియద్భుతంబుగను॥ బోకెతానరీతినూ
టతొమ్మిదిమార్లు। తలలు చేతులుగూల్చెతప్పకుండగను॥ ఘనుడుమునివ
రుడు చెప్పిననిర్ణయంబుగా। బరిమార్చెరాక్షసునికరశిరంబులును॥ దాన
వుడు వెరగందితత్తరంబుమబొంది। జానకీదేవిగనిచాలకోపమున॥ కనుతె
ఱ్రగాజేసిఘనశూలమందుకొని। వినరజానకిపై నివీరముష్టిగను॥ ఘో
రముగనవలములుభోరుననుమిన్నంట। జనుదెంచెశూలంబుజానకీపై కి॥ క
నిజానకీదేవిఘనశరమొకటేసి। శూలంబుఘడియలోచూర్ణముగజేసె॥
శూలంబుదూలుటకుచాలకోపంబాదవి। కదువడినిరాక్షసుడు గదద్రిప్పి
పైచె॥ చండప్రచండమైనయుదుగదగాంచి। చటులాస్త్రమొకటేసిజా

నకీరమణీ॥ ఘనశరమేతెంచిగదదగ్ధముగఁజేసె। సురవైరివరగండిచూ
చుచుండెనుగ॥ గదనుగ్గుగాపుటకుమదివికలమునుబొంది। తల్లిచెప్పిన
మాటలతగనిజంబనుచు॥ తనచాపుసిద్ధమనిఘనుడుశతముఖుండు। యేపు
మీరుచుబూననల్లశస్త్రములు॥ భానుకిరణములవలెబాసిల్లుబాణము
లు। ధరణిసుతపై వేసె తెరిపిలేకుండ॥ రవిమండలముగానరాకుండగావ
చ్చు। బాణములుబొడగాంచిజానకీరమణి॥ మేఘజలధారలనమేరైనబా
ణములు। వేలకొలదిగబరపెవెలదికానపుడు॥ దానవునిబాణములుదగ్ధం
బుగావించె। తిరిగిశ్రీరఘురాముదేవిబాణములు॥ తనశరంబులుయిట్లుతు
నియలై పోవుటకు। చింతించియొకకొంతసేపుదానవుడు॥ ప్రళయకాలము
నాటిపెనుభూతమోకాక। ముజ్జగంబులుమ్రింగుమృత్యుదేవతయో॥ కా
కనసుగడతేర్చుకాలమృత్యువునిజము। కాకున్ననిటుపోరగానవరితరము॥

శతముఖుడు రామునాక్షేపించుట.

అనిరాముబొడగాంచిఅసురనాథుండనియె। చేబాసురానరుడచాలునీప్రతి
జ్ఞ॥ కణగినాతోనీవుగణముసేయగలేక। భీతిల్లిమదిజెంగబెట్టుకన్నావు।

[illegible]

భయమున్నదిగుంబెుదుపాటికిపో వగ ఘాత ।. [illegible] నవమశరణము గై [illegible] నసకా
దా॥ ఇంతపని కేసితివిపేదవత్సలనువేయి వెలదికందిచ్చితివిసల్లు బాణములు॥
అసక్త [illegible] సంపాదమైన బ్రతుకెల్ల యింతవాలు వాదవేలవచ్చితివి॥ తగ
దు [illegible] గడులు నరసాధులుండగు నవ్వరా నిన్ను॥ లల
న [illegible] నీకేలముదిలజ్జలేకపో నైనగ ॥ తనువు
[illegible] గాదు। [illegible] బ్రతుకెల బ్రతుకు॥ పా
రుషహీనమై బ్రతికియుండుటకంటె! [illegible] బడిన [illegible] ॥ పి
[illegible] ముచుపొందిపురుషుడవాన్న ॥ సింతులకు విల్లమ్ము లివ్వ [illegible] గల
దా॥ నంగరమును జేయుమునిపతివెనుకదాగేటి ॥ [illegible] నవి
[illegible] గలద॥ ప్రాణమువకాసింపహీనబుద్ధులుదలచి ॥ భానుకులమువా
ల్లపాసిదిచ్చితివి॥ తగదుసీకిది [illegible] గతస్సంబడగాదు ॥ వెలదిచేబాణములు
విల్లందుకొనుము॥ విల్లుబాణములంది వెలదివెనుకకద్రోచి॥ పోరునాతో
నీదుధీరత [illegible] గనపడివచ్చె ॥ తరుణికందిచ్చితి
విధనువు [illegible] విల్లుబాణములంది ॥ [illegible] ర్యంబుదె
చ్చుకొని [illegible] అనిరాక్షసుడుబలుకవినిరాఘవేంద్రుండు॥ త
న [illegible] విని॥ దనుజాధముడా [illegible] రిజెప్పె
దను॥ [illegible] మెంతమా [illegible] స్త్రీలకిస్సారంబు [illegible] పరమే
ష్టిచే॥ [illegible] ముందు ॥ నిస్సార [illegible] దా
ఖలపడగ॥ [illegible] తువిన్ను ॥ [illegible]
దిచ్చితి [illegible] ॥ [illegible] నల్పునవ
లతసీ [illegible] ॥ [illegible] ॥ [illegible] లు
సిక్కుండగా॥ [illegible] చెప్పదగునా ॥ అదిగాక [illegible]
రుడాని వేగి॥ [illegible] ॥ [illegible]

నఖంగోయుచేసి తనమనసులోఁ బెంచి స్త్రీహత్యగాఁటి! యాగంబుగాఁ బెంచెగా
వసం(ప్రమదుగా)తు। స్త్రీ చేతకుఁ గోటబేరడితియుంటయుటకై। అశ్వాదయముల౦డి
కనుకూలకొరుయుండె! తాపసిశాపంబుతప్పించెరాయా। తాపసిశాపభయము
ద్ప్రపోవుండంగ! సీతామహాదేవి చేతగూలె దేవు। అజగాశసుత్రుడదెదోషజా
లకాలిన౧। విప్రపీడుచునుండు పెల్లశాపత్యముచ। బలశాలితనమెల్ల జెలి
యుంగనీరాజ! బాలిచేగూలితే దాపులొం దునని। రాముసానోకశాస్త్రీయం బె
లదెలి మును। సీతో టిపోరాడనియతిగాదికను! జానకీదేవితో చాలరేగియు
ద్ధంబు! నలిపి బ్రహ్మాస్త్రబల మెల్లజావు॥ నెలతపురాణకదేవిగెలుపతేకుంటె
పా। శరటుగ్గికొనుమిన్న శర గాజాచదను॥ ఆట్లునీకుసహింపకాత్తులా
నుండినను! భామశరముసగూలిప్రాణముల్బొంచెను॥ నెలతభిలుబోనము
లునేనందుటికలేదా। అసురనీతోడపోరాడదిలేను॥ జానకితోపోరజాల
లేకరీతి! నేలనాకనుశౌర్యమెన్నజొచ్చెదవు॥ ఖాయువాడివిసీకుపూర్గ
మెనెనుగుడును! చాలునీమాటలకుసంతసంబాయ్య॥ బలుపోతకదసితో
భాషించపాపంబు। కనరాదునీమాగమునసుధబుండ॥ అనిరాఘవే
శ్వరుండమునితో బుతబలికి। సరవపెలుగుచుండున్నానకనిదాచి॥ రఘుదె
బాలంబేలతా సనునిబతిమూరచ్చు। మఘలలోకంబులకునానతిదొందపుక
దుమరాత్మ దర్పంపతదపునేయుగరాదు। అప్పాగరబువిపువాలు అలస్య
మైన॥ అనిప్రాణనాథుకుడు రనతోడదెలుకంగ। పాదారవిందములబడె
ప్రమొక్కె తేచి॥ శ్రీరాముకలవందిసీతామహాదేవి భాగ్యతిమూరగవల్లు చేత

సీత శతముఖుని యోకముఖునిగ జేయుట.

ధరియించి॥ కోటిసుతశ్శఖంగీ కొంత్త్యాపాలుగుడును। పోవిలోబ్రహ్మ
స్త్రీచబుపాంచుగాదీ। వాదిలోబ్రహ్మాస్త్రయిం దాగాచేబట్టి। అథ
మంత్రముచరించి తీవయిట్లనియె॥ జగతిలోశ్రీరాముసత్యవాక్యధురత
ధగాడన్నమాటలనుసత్యస్థితేను॥ వసుధలోనేపతివ్రతధర్మమహిమచే।

దాకుచుండినదూటులెవ్వరయ్యుండైనె॥ తలయొకటిరెండుచేతులుదక్కఁగ
నుజనకు॥ కొడుపకరశిరములనుగూలుగాకనుచు॥ దివ్యశరముకుకెప్పిధీ
రతలుదీకింపఁ భామయుశివడివేసెబ్రహ్మాస్త్రమపుడు॥ ప్రళయకాలాగ్ని
ఘోరాకారవయుగ్మమోఁ ముజ్జగంబులభ్రమింగఁమృత్యువోయనగ॥ ఘూన
భోంతరములమధాదవృచుమండుచును। సురవైరివరగంధ శరమేగుదెం
చ॥ తిరిగెభూచక్రంబుబరిగెఁగులశైలములు॥ కడుతారకలుడుల్లెగగనంబు
వణకె॥ సూర్యుండుగతిదప్పెశోకించెరాక్షసులు। చిట్టచీకటిక్రమ్మెదిట్టము
గనపుడు॥ చిచ్చులొలుకుచునేగిశరముశతకంధరునీ। బాహువులుశిరము
లునుబడగూలనేసె॥ తలయొకటిరెండుచేతులుదక్కఁగాజేసి॥ కొడుపకర
శిరములనుగూల్చెబాణంబు ॥ దనుజకరశిరములను తత్క్షణంబునుగూ
ల్చి। శరముతూణీరంబుజేరవేగమున ॥ అష్టదిక్పాలకులు అమరాదిదేవ
తులు। వినువీథిజయజయధ్వనులుజేసిరిగ ॥ తలయొక్కటియునిలచిధను
జనాథుండపుడు। చాపునిశమనుయొంచెసాహసంబునను॥ తలయూచిశ్రీరా
ముతరుణిపైకోపంబు। జెనగొనుచురాక్షసుడుఘనశరములందె ॥ ఘనశ
రంబులుబూనివనితసీతాపతిని। గనికోపమునబలికెఘనుడుశతముఖుడు॥
నీవిభుడునాతోనుఁనటనిర్వహింపగలేక। విల్లుబాణములిచ్చి పెలదిరోనీకు॥
మగనివెనుకకుద్రోచి తగుదునని నాతోడ। కయ్యానకెదురించితాలుద్రు
వ్వతివి॥ నీమగనిమగతనము నేలపాలైపోయె। బలవిహీనుడువానిబ్రతుకే
మిబ్రతుకు॥ ఇదుగోగూల్చెదనిన్ను నీఘోరశరమునను॥ యని ఘో
రశరములనువనితపైవేసె ॥ దనుజశరములుగాంచితరుణిజానకీదేవి। ఒ
క్కశరమునగూల్చెవానిబాణములు। మరియొకశరమందితమవడినిరాక్షు
స। వరునిశిరమొకటిబరిమార్చివేసె ॥ ఒకచెయ్యిగూలిరాసొకచేతి
తోకత్తిబట్టివడివడివచ్చెబలురక్కసుండు॥ బలుబాణమొకటందిభామ
సీతాదేవి। దనుజరెండోచెయ్యమనుమాడెనపుడు॥ రెండుచేతులుగూలి

మొండిదైయెబలుతాటి। బొందవలెరాక్షసుడుభూరికోపమున॥ ఘోరంబు
గాతనదునోరుదెరచుచువచ్చి। మెలతసీతాసతినిమ్రింగబోవుచును॥ నో
రుదెరచుచువచ్చు ఘోరదనుజునిజూచి। సీతామహాదేవి చిరునవ్వువెల
యు॥ చండప్రతాపమాచక్రబాణమువింట। సంధించియానిశాచరునిపై
వేసె॥ పటువిక్రమంబుగనుబలుమంటలెగయుచును। నెలమిగాసూర్యమం
డలముబోలుచును॥ కాలదండముబోలికాలానలముఃబోలి। వజ్రాయుధ
ముబోలివాడిమీరుచును॥ అలసుదర్శనచక్రములువేయిబోలుచును।ఫా
లలోచనుచేతిశూలంబువలెను॥ హరుడుబ్రహ్మయుసురలు నాకాశవీధి
పై। నందరుసంతోషమందిచూడగను॥ భూనభోంతరములనుబాదవు
చుమండుచును। పటుశరంబేతెంచెబ్రహ్మాండమదర॥ వసుధకుమ్మరిసానవ
లెదిర్గిరందిరిగె। వేయిశిరసులనాగవిభుడుతలవంచె॥ జగముతల్లడమందె
శైలముల్ మొగ్గతిలె! సప్తసముద్రములొక్కసరణిఘోషించె॥

సీతాదేవిచే శతకంఠుడు చచ్చుట.



అఖిలదానవకోటిఅంధకారంబనగ। శరమేగిశతకంఠు యురపై
గాడ॥ ఉరముభేదించిసత్వరగతిసిదేహంబు। చించిదనుజునిశిరముద్రుం

చివేగమున॥ పూనిదివ్యశరంబువానిప్రాణముగ్రోలి। ధరణిభేదించిపాతా
ళంబుజొచ్చె॥ అచటఁమునమునిల్చిఅతివేగజానకీ। తూఁశీరమునుజేర
బాణమవ్వేళ॥ శ్రీరాఘవులదేవిసితశరంబులమూలి। కొండవలెరాక్షసుడు
గూలెరణమందు॥ తద్భరముకోర్వకనుతల్లడంబునుబొందె। ఫణిరాజుత
లవంచెపాతాళమునకు॥ గరుడకిన్నరయక్షగంధర్వచారణ। సురసిద్ధులా
నందభరితులైరపుడు॥ పొలుపొందమకరందపుష్పవర్షముగురిసి। రావ
ధూవరులపైయమరాదిసురలు॥ వాయుదేవుడువిసరెవసుధచల్లనిగాలి।త
రుచుగాదుందుభిధ్వానంబుచెలఁగె॥ అంతవిభీషణుడుహనుమంతుజాంబ
వుడు। చాలసంతోషములనోలలాడిరిగ॥ అప్సరాంగనలెల్లనాడిరతిము
దమునను। విమలమైవిలసిల్లెవెలయంగదిశలు॥ వలనొప్పకార్యనిర్వాహ
కంబాయెనని। సంతోషమునుజెందిజానకీరమణి॥ శ్రీరామచంద్రుండుత్రి
తలోకపాలుండు। అధికబ్రహ్మానందుడాయెనవ్వేళ॥ విలుబాణములునేల
విడిచిసీతాదేవి। పతిపాదపద్మములప్రణమిల్లెనపుడు॥ ప్రణమిల్లియున్నట్టి
భామినీమణిజూచి। తనయక్కునను జేర్చెవనజలోచనుడు॥ ముదితచెక్కి
లిబట్టిముద్దాడిపలుమారు। పరమపురుషుడురాముపలికెమోదమున॥ సీక
తంబునగాదెనేడుయీవైరంబు। గెలువసమకూడెనోజలజాతనేత్రి॥ అఖి
లజగములమెచ్చనసురుడునుమాడితివి। ముల్లోకములవారుముచ్చటించ
గను॥ వెలదిదనుజునిదర్పంపవిపరీతచందంబు। గలుగజేసితివియీకాలం
బునందు॥ నగుబాటుగాకుండనాప్రజ్ఞనిల్పితివి। వసుధలోపలనాకువన్నెదె
చ్చితివి॥ అనిరాఘవేశ్వరుడుతనసుందరీమణిని। వినతులొనరించుచునువెల
యునంతటను॥ వాసిష్ఠనారదవాలఖిల్యమహామ। సేంద్రసంఘములెల్లనే
తెంచిరపుడు॥ ప్రమథగణములుగొల్వపార్వతీనాథుండు। జానకీప్రియుజూ
డజనుదెంచెనపుడు॥ బ్రహ్మపట్టమునుంచిభారతీనాథుండు। శంకరునితో
గూడజనుదెంచెనపుడు॥ అమరావతీనాథుడతిసుగుణశీలుండు। వేయుకన్నుఁ

బ్రహ్మేంద్రాదులు రామునిజూడవచ్చుట.

లుగల్గు వేల్పుజనుదెంచె॥ అమరాదిదేవతలుఅష్టదిక్పాలకులు।సర్వగీర్వా
ణులునుజనుదెంచిరపుడు॥ భోరుననుదివినుండిచేరిరారఘువరుని। కనుల
పండువుగానుఘనులువారంత॥ శంకయేమియులేకశారదానాథుండు।జా

వకీసతిజూచిసంతోషమునను॥ పలువిధంబులచేతప్రార్థనలుగావించి।వో
తల్లి జానకీవోలోకమాత॥ ముజ్జగంబులకెల్లముదమొందజేసితివి। పరగ
సత్కీర్తులనుబరగితివితల్లి॥ కంటకుండైనశతకంఠునిబరిమార్చి। జగము
ద్ధరించితివిసఖియమాతల్లి॥ నిండాలోకములెల్లనీదుఘనకీర్తులను। ఆపద
ల్గడతేరెనఖిలజీవులకు॥ అష్టదిక్పాలకులుఅఖిలమునిసంఘములు। నమరా
దిదేవతలుయానందులైరి॥ నీబాణసారముననిలగూలెశతముఖుడు।అఖి
లలోకంబులకుఆపదల్దొలగె॥ దశకంఠుబరిమార్చిధరణీతలముబ్రోచె।
నీప్రాణనాయకుడునీరజేక్షణుడు॥ శతకంఠుబరిమార్చిజగముద్ధరించితివి।
నిఖిలంబుబ్రోచితివినీవుమాతల్లి॥ సతిపతులుమీరొక్కసమముగామము
ల్లోక। కంటకులనిద్దరినిమంటగలిపితిరి॥ ఇకలోకులకుబాధయేకాలమున
లేదు। కడుక్రూరులిద్దరునుగడతేరినారు॥ నీకువరమిచ్చెదమునీవుకోరినరీ
తి। దయజూచికోరుమాతల్లిరోనీవు॥ అనిబ్రహ్మదేవుండుతనతోడబలుకం
గ। పతిమోమువీక్షించిపరమకల్యాణి॥ జీవితేశునియాజ్ఞజెందిపరమేష్ఠి
తో। పలికెసీతాదేవివరమహర్షమున॥ చెప్పన్నదేశాధిజనవరులుయావ
త్తు। మానిమిత్తమువచ్చిమడసిరిచోటు॥ మమునమ్మిసుగ్రీవుమర్కటబల
మెల్ల। రక్కసునిచేతనీరణములోజచ్చె॥ మూలబలములువచ్చిముప్పద
క్షోహిణులు। కడురాక్షసునిచేతమడసిపోయిరిగ॥ ద్వాదశాక్షోహిణులు
దనుజబలములువచ్చి। దనుజతోబోరాడిధరణిగూలిరిగ॥ మరిదిలక్ష్మణ
వరుడుభరతశత్రుఘ్నులును। కొమరులగుకుశలవులుకూలిపోయిరిగ॥ అతి
ధైర్యగాంభీర్యుడైనట్టివిజయుండు। దనుజుచేతనుగూలిధరణిబ్రావాలెనుగ॥
రణరంగముననిందరునునేలపాలైరి। సాకేతపురమునకుజనుదెంతుమెట్లు॥
వారుజీవస్థులైవర్ధిల్లియుండుటకు। వనజసంభవనాకువరమియ్యవయ్య॥
పూర్ణాయువులజెంది పొలుపొందియుండుటకు। కరుణించవయ్యోకమల
సంభవుడ॥ ఇతరమేమైనమాకివ్వనక్కరలేదు। బలములన్నియుమాకు

బ్రతుకుటలుచాలు॥ అనుచుసీతాదేవిఆబ్రహ్మతో బలుక। పరమహర్షము
నొందిభారతీవిభుడు॥ అమరాదులకుజెప్పిఅఖిలబలములపైని। కనకవర్ష
ముముందుగాగురియజేసి॥ తరువాతతానమృతవరషంబుగురిపించె। కల
కలంబులుబొందెబలములన్నియును॥ కత్తిగురుతులుమేనగానరాకుండం
గ। సకలసేనలులేచెక్షణములోపలను॥ అమృతవర్షపుమహాత్యంబెట్టిదో
గాని। అఖిలబలములుబ్రతికిరాక్షణంబునను॥ వారియానందంబువర్ణన
చేయంగ। వశమెవ్వరికినానువసుధలోపలను॥ సకలసేనలుమహాసంతో
షభరితులై। యెలమిబెంపొందిరియింకనేమిచెప్పుదుము॥ శతముఖుఁబరి
మార్చిజగములనురక్షించ। కలకాలమునురామునకీర్తినిండె॥ ఆటలం
దునైనపాటలందునైన। పరగరామునికథలుపాపహరణములు॥ చదు
వులందునైనశాస్త్రములయందైన। పరగరామునికథలుపాపహరణ
ములు॥ ఏకథలలోరామయోగ్యతలుగలుగునో। ఆకథలుపుణ్యకథలవి
మానవులకు॥ మానవజన్మంబుమహానెత్తినందులకు। వినవలెనుశ్రీరామ
విభునిచరితములు॥ కలదుజీవన్ముక్తికడుభోగభాగ్యములు। సకలసుఖము
లుగలుగుసర్వజీవులకు॥ పనసజంబూద్రాక్షఫలరసంబులకన్న। మధురం
బుశ్రీరామకథలులోకులకు॥ కదళికామకరందఖర్జూరములకన్న। మధు
రంబుశ్రీరామకథలులోకులకు॥ మధుశర్కరాక్షీరదధిఘృతంబులకన్న।
మధురంబుశ్రీరామకథలులోకులకు॥ నవసుధాపరమాన్ననవనీతములక
న్న। మధురంబుశ్రీరామకథలులోకులకు॥ ఇంతమధురంబైనయేపదా
ర్థములేదు। నారాయణునిదివ్యనామామృతంబు॥ నారాయణునిదివ్యనా
మామృతముగ్రోలి। మోక్షదాయకులైరిమునిగణంబెల్ల॥ సర్వజనముల
కెల్లసాయుజ్యపదమబ్బు। నారాయణునిదివ్యనామామృతమున॥ భవరో
గహారణంబుపరమపదవాసంబు। సరసిజాక్షునికథలుసర్వజీవులకు॥ వనితా
సీతాదేవిఘనశరంబులుసోకి। బలుకొండవలెనేలబడియెశతముఖుడు॥ ర

ణములో శతకంఠుఁ బ్రాలనిట్లుప్రతాప। లంకాపురమునందు రాక్షస స్త్రీలు। శతముఖుడుకొండవలెనమరమునదూలెనని। వార్తలువిన్నారువారలవ్వే ళ॥ అంతఃపురములోనుఆచిత్రగంధియును। దనుజభార్యలెల్లతగమూర్ఛబొంది॥ భామలందరుమహాపరవశంబునుబొంది। కొంతసేపుకుదెలసి ఘోరదుఃఖమునను॥ పరమసాధువుదనుజభార్యమొదలైనట్టి। వెలదు లందరులంకవెడలివచ్చిరిగ॥ పదయుగంబులుదొట్రుపడకొనులల్లాడ। వరరత్నభూషణావళులెల్లఁ బ్రాల॥

శతకంఠుని భార్యలు విలపించుట,

జడలుమడిమెలపైనిచలగినటియింపంగ। బాష్పపూరముల చేతపయ్యెదలుదడియ॥ మొగములునురములును మోదుకొనిపొరలుచును। ఘోరశోకమునగగ్గోలుపెట్టుచును॥ దారిగానకరాళ్లు దగిలిపడిలేచుచును। హానాథయనిమూర్ఛనవనిఁ బ్రాలుచును॥ రణభూమికరుదెంచిరాక్షసస్త్రీలంత। రణనిద్రఁ జెన్నొందు రాక్షసునిగనిరి॥ రఘువరునిదేవిచే రాక్షసుడు వెసదూలి। విరిపాన్పుబొరలాడువిధి నేలనుండ॥ రథకేతనంబులునురథచక్రములుగూలి। హంసతూలికపాన్పులమరినట్లుండ॥ కనకమణితొడ

పులుకరయుగంబులగూడి। దనుజనాథునికమరెతలగడలరీతి॥ గాయము
లితనమేనగారురక్తమురక్త। చందనాకృతిబోలిఅందమరియుండె॥ ధర
ణీపరాగంబుతనమేనుపై బరగి। శాలుగప్పినరీతిజెందియుండెనుగ॥ కాక
ఘూకంబులునుకంకాదిఖగములును। పరిచారకులరీతిబరిఢవిల్లెనుగ॥ తెలి
వేమియును లేకదీర్ఘనిద్దురబొంది। ధరణిబడియున్నట్టిదనుజుబొడగనిరి॥ మ
దగజముబడగూల్చుప్రమాలుపై టలుబారి। యున్నతీగెలరీతినువిదలంద
రును॥ శోకములుబెనగొనగలోకకంటకుడైన। శతముఖునిపై బడిరిసఖి
యలందరును॥ పడిమోముపై మోముపలుమారుజేర్చుచును। బలుమే
నుకౌంగిటనుబట్టిరందరును॥ బలుమేనుకౌంగిళ్లబట్టిసతులందరును। పలు
విధంబులచాలవిలపించిరిట్లు॥ హానాథశతకంఠహానీదుశూరత్వ। మెచ్చో
టుకేగెనింకెచ్చోటగలిసె॥ సురవర్గములనెల్లచెరలుబట్టినయట్టి। నీదుది
వ్యాజ్ఞయేయేటగలసెనుగ॥ అష్టదిక్పాలకులహతమార్చునీబలిమి। శౌ
ర్యమంతయునుయేజలధిగలసెనుగా॥ త్రిపురసంహారుడైనతెరచినీమొగ
మెత్తి। వెరపించులావుయేవీటగలసెనుగా॥ తపమహత్వంబునకుతగబ్ర
హ్మనీకిచ్చు। వరములన్నియునుయేవనటగలసెనుగ॥ నీరూపునీరేఖనీసొం
పునీపెంపు। నెల్లప్రాభవమిపుడుయెందుగలసెనుగ॥ నిలుచునాప్రాణము
లునిముషంబునినుబాసి। పిలచినాయొకమారుపలుకవేమయ్య॥ తప్పేమి
యునులేదుదయజూచిమాపైని। ఘనుడనీవొకమారుకనులెత్తిచూడు॥
భయమెవ్వరికినైనభయమనగనీకేమి। వీరుడవుజగదేకశూరుడవునీవు॥
అసమానబలశాలివానందపూర్ణుడవు। గవికోటితేజుడవురాజితుండవుగ॥
తొలగినీశిరముయీధూళిభ్రమంగుండగా। శయనింపధర్మమాజగదేకవీర॥
మమ్మువిడనాడుటకుమనసునీకెటుతాళె। ధవుడమమ్మొడబాయధర్మమానీ
కు॥ ఎన్నెన్నిజన్మంబులెత్తిపుట్టినగాని। బలశాలినీవంటిపతిమాకుగలడ॥
ఎట్లుభరియింతుమింకేతాళుదుము। నినుబాసిప్రాణములునిలుచునామా

క॥ ప్రాణేశనినుయడబాసి తాళగలేము । సెలవిమ్మునీవెంటజనుదెంతుమి
పుడు ॥ ఏదిగతియేదిక్కృతియేదిదిక్కు కమాకు । నేదారియే తెరవుయేమిజే
ప్పవుగ॥ అలగితివో మామీాదనధికబలసంపన్న । పిలచితేపలుకవుప్రియ
మెందుబోయె ॥ కలనైనమేమునీశలవుదప్పగలేదు । యింతకఠినవుబుద్ధి
యేమిప్రాణేశ॥ అనిపెక్కుభంగులనుయతివలందరుచాల । పతిమీాదబడి
విలాపమునొందిరపుడు॥ తనదుకోడళ్లిట్లుతపయుశతకంఠుపై । బడిప్రమో
ప్రలిడిరిట్లుపలువిధంబులను॥

చిత్రగంధికుమారునికై దుఃఖించుట.

తగచిత్రగంధినయ్యనపుత్రుదరిజేరి। అతనిపై బడియిట్లునని మొశో
కమున॥ హాశతాస్యకుమారహాశౌర్యగంభీర । హాసుందరాకారహామేరు
ధీర॥ శతకోటిమన్మథులసరిబోలునీరూపు । పొలసెనాజానకీబలుశరంబు
లను ॥ వనజసంభవుడిచ్చువరమహాత్వముఎల్ల । నిర్మాలమాయెనానేటి
తోనీకు ॥ దిగ్గజంబులగెలచిడీకొన్ననీబలిమి । కటకటాభువిలోనగలసె
నానేడు॥ ఎంతగతివచ్చెరాహీనబుద్ధిదలంచి। శతముఖనామాటచెవిబెట్ట
వైతి ॥ వెలయరాఘవుడాదివిష్ణుడనిచెప్పితిని । సుదతిజానకిపరంజ్యోతి
యంటినిగ॥ కపులుసురవరులంటికడుజయముగాదంటి। కలనైనవైరంబు
దలపవద్దంటి॥ నామాటచెవిబెట్టినావుగావెంతైన। వినకనీవీగతినియిట్టు
పొందవలసె॥ రాఘవేంద్రునిజంపిరమణిజానకిదెత్తు । ననిపల్కితివినీవున
న్యాయముగను॥ ఆమాటయేనీకులాంగనలకేవత్తు । సహాజవైధవ్యమీా
క్షణములోగలిగె॥ అగ్నికొంగునముడువనాపేక్షపడ్డావు । ముందువచ్చె
టట్టిమోసమెరుగకను॥ వద్దువద్దనియెంతవాదించిచెప్పితిని। వినకనీవీకతం
బునబొందినావు॥ అరగడియనీనుబాయనదినాకుయుగమాయె। నినుబా
యనాగుండెసెలచునేరీతి॥ సీతండ్రివిశ్వావసునీరజాప్తునిగోరి। తపముజేసిన
మెచ్చితనయనిచ్చె॥ వరమహత్వమునసీవరయనాగర్భమున । జనన

పొందితీవిగా శతకంఠములను॥ శతకంఠములనీవుజననపొందినవల్ల। శత
కంఠనాశంబుజేన్నారెనీకు॥ సీతామహాదేవిసితశరంబులనిన్ను। కనికర
ములేకుండగడతేర్చివేసె॥ ఆదినారాయణుండారాఘవుండైన। దయని
న్నుజూడగాదలపడాయెనుగ॥ వారిననబనియేమిక్రూరబుద్ధివినీవు। క
య్యమునకెదిరించికాలుద్రువ్వితివి॥ దుర్మార్గములనీవుతులదూగుచుండం
గ। కనికారబుద్ధిట్లుగలుగువారలకు॥ తాజేయకుండంగతనకులభ్యము
గాదు। క్రీడైనమేలైనకేవలంబుగను॥ తనకునిర్మలవృత్తిదనరంగగలిగి
తే। సిద్ధింపదెన్నడునుచేటుమార్గంబు॥ కడుఘోరపాపములకొడిగట్టినం
దునను। గలిగెనీమరణంబుకడుయుద్ధమందు॥ ఏమిసేయుదునునేనేలాగు
భరియింతు। దిక్కేదితేరవేదితెన్నేదియికను॥ పొంకమైనప్రతాపలం
కాపురంజెల్ల। బలుపీడపేటాదునలువీధులందు॥ నీవుగూలకముందెనిఖిల
బలములదెచ్చి। సమరంబుగావించిజలధిగలిపితివి॥ వినలేనువిధవలవీర
శోకారవము। నొకరిద్దరనుగారువారించుటకును॥ కడుపురంబందరునుగ
గ్గోలుజెట్టుదురు। నిందుసేయగనాకుగుండెతాళదుగ॥ ఒక్కపురుషుండై
ననూరలేకుండంగ। మొనసిపురస్త్రీలుముండమోసిరిగ॥ గతియేదివార
లకుధృతియేదిమాకికను। దయజూచిచెప్పరాధైర్యపుత్రుండ॥ చలమున
వారింపజాలనైతినినేను। ఇంతగతిగలుగగానేలతాళుదును॥ ధాతవ్రాలీ
లాగుతధ్యమైయుండగా। నీవేలవినియెదవునేజెప్పినట్లు॥ నుదుటవ్రాసిన
వ్రాతనులిమితేచెడిపోదు। అనుభవించకతీరదనుభవంబెల్ల॥ అసియెదురు
గానున్నఆరాఘవులగాంచి। కరయుగంబులుమోడ్చికాంతయిట్లనియె॥

చిత్రగంధి రాముని నిష్ఠురోక్తులాడుట.

శ్రీరామరఘురామశ్రీజానకీరామ। చారుసుగుణోద్ధామసంగ్రామభీమ॥ త
నయుడగుశతముఖుదయమాలిచంపితివి। దైనరాయానీకుధర్మమాయి
ట్లు॥ తనజ్ఞాతులైనరావణకుంభకర్ణులను। బరిమార్చినారన్నశాంతముననీ

డు॥ పడుచుబుద్ధినిమీాతోఁపగబూనియున్నాఁడు। గద్దరింపుచునీడుబుద్ధిహీ
నతను॥ అవతారపురుషుండవని నిన్నెఱుఁగకను। మాఱుకొనినతోడమ
త్సరంబునను॥ గర్వవంతుడునీనిగర్వంబుతూలంగ। తిరిచేతులుతీటదీ
ర్పంగరాదా॥ తలయొకటిచేతులును రెండుదక్కఁగఁజేసి। కోఁపువకరశిరము
లనుగూల్చంగరాదా॥ అటుమీాఁదబలుగర్వమూఁగివిమీాఁపాదములు। మఱుఁగు
చొరఁడాబుద్ధిమంతుఁడై యీడు॥ ప్రాణములువరివిుచ్చిపడగూలవేసితిరి। వై
వతాయామీాఁరుధర్మంబువిడచి॥ అతులప్రతాపలంకాపట్నవాసులకు।
ప్రాపకంబిక నేదిబ్రతికియుండుటకు॥ వాడుదుష్టుండై తేవాసి జెందినయట్టి
జీవకోటులుయేమిజేసెపాపములు॥ ప్రాపకంబెడదూలిబ్రతుకుమార్గము
లేక। వానిపురమునయెట్లువర్తిల్లగలము॥ పురవాసులందరికిఁ బరిమార్చివే
సితిరిఁతరుణులందరికివైధవ్యంబుగలిగె॥ వాడిసహవాసమునవడిబలంబు
లుగూలె। వనితలందరుశోకవనినుండగలిగె॥ పురవాసులందరికి తెరవేది
దిక్కేది। గతియేదిధృతియేదిమతిదలంపగను॥ తలయొకటిరెండుచేతుల
తోఁడదానవుని। విడువరాదాజ్ఞానవిధినుండుమనుచు॥ గర్వమెంతయుదూ
లికదుబుద్ధిమంతుఁడై। మెలఁగడామీాపద్దమిగులభక్తిగను॥ కొండవలెర
ణమందుగూలంగజేసితిరి। కటకటాయొక్కింతకనికరము లేక॥ భరియింతు
మెట్లుయీపురములోపలమేము। అతివలందరముమాకాధారమేది॥ నీవె
యాధారంబునీదెమాభారంబు। నీవెతల్లివిమాకునీవెతండ్రివిగ॥ ఎట్లుర
క్షింతువోయెదరినిజేర్తువో। ఎల్లభారంబునీదేరామచంద్ర॥ భువనంబు
లోనీవుపాలుపారజెలగుదువు। భువనములునీయందుబూనియుండెదవు॥ క
పటనాటకసూత్రనిపుణుండవైనీవు। మాయాప్రపంచంబుజేయుచున్నా
వు॥ మమ్మునందరిని యేమార్గమునదయచేసి। కాపాడిబ్రోతువోశమలలో
చనుడ॥ నీదివ్యపదయుగముసెరనమ్మియున్నాము। సకలలోకేశ్వరాజాన
కీరమణ॥ అనిపాదపద్మములవసెతలాప్రాలంగ। కనికరంబునరామజనవ

శ్రీరాములు చిత్రగంధినూరడించుట.

రుండవుడు॥ పాదములపై బడ్డపణతి లేవగనెత్తి। దయచెనంగగబలికెదా
శరధియపుడు॥ ఓసతీవగువంగవలదుశోకంబుడుగు। అసమానవిక్రముం
డైనసీసుతుడు॥ ధరణిబడినందాకతగనొక్కరీతిగా। పోరినాతోనొక్క
యార్ష్యకలనతండు॥ ఈరేడులోకములనెవ్వరైననుగాని। వీనితోసరిజో
డువీరుండు లేడు॥ వీరుండుగదేకశూరుండురణరంగ। ధీరుండునీరండుధీ
రసాహసుడు॥ ఇతడుధీరుండనుచునెల్లలోకమునందు। దలచుమాటలు
మాకుదాఖలాపడెను॥ మర్కటబలమెల్లమదమణచినరిపుచ్చె। దేశాధి
రాజులను తేజంబులణచె॥ మూలబలములనెల్ల నేలగలయగగొట్టె। కదు
విభీషణుబలముకడతేర్చివైచె॥ అనుజాలనుకుశలవుల నావిజయులనుబ
ట్టి। యేపెల్లదూలించియిలగూలవైచె॥ నాకుసాధ్యముగాకనాపైనిబలు
వేడి। శరములుగ్రతవేసిశక్తిగనపర్చె॥ అంతలోజానకీయడ్డంబుగావచ్చి।
దనుపుత్రులుబట్టిదనుజతోబోరె॥ అతనిదోర్గర్వంబుడగపర్చికాంత
తో। రణముజేసెనుపరాక్రమవిక్రమముగ॥ కరములునుశిరములునుఖం
డించినాగాని। వదలకుండగధైర్యవశుడగుచుబోరె॥ తలయొకటిరెండు
చేతులుదక్కగాజేసి। కాంతసీతాదేవిగనుగొనుచునిలచె॥తనుగావుబ్రో
వుమని। అణుమాత్రమైననుతననోటరాదాయెదనుజవీరునకు॥ అంతకంత
కుకోపమధికమైపోరంగ। కోపమునజానకీగూల్చెదానవుని॥ తనుగావుమ
నిపల్కతననోటరాదాయె। మము నేలనిష్టూర్యమాటలాడెదవు॥ అతని
పరమాయువయుయాసన్నమైయుండ। నతడేలమాశరణుకాశించివచ్చు॥
ఏలవిలపించేవు యెంతవారలకైన। యిలజయాపజయములెవ్వరికిగలు
గు॥ దేహమనిత్యమనితెలియదెవ్వారలకు। మరణమొందుచునుండమా
నుదురుయెవరు॥ సీతామహాదేవిచేతనీకొమరుండు। ఘోరరణరంగము
నగూలియున్నాడు॥ ఘోరరణరంగమునగూలువీరులునెల్ల। వైకుంఠ

వాసులై వర్తిల్లఁగలరు ॥ సుదతి నీవాతనికి శోకింపఁబనిలేదు । వైకుంఠపుర
మందు వర్తించునతఁడు॥ ధరలోనుజీవులకు మరణములు దప్పవు। యెంతకా
లముకైన నెన్నాళ్లకైన॥ మాచేత నాతండు మడసినాఁడిచ్చోట । సారది
వైకుంఠంబుఁజేరఁగొన్నాఁడు॥ స్థిరముగా వైకుంఠపురమునందున్నాఁడు। వ
గవంగఁబనిలేదు వానికై నీవు। హనుమంతుఁ దెలిపినాఁడతివ నీవర్తనలు। బ
హుయోగ్యురాలవటంచు పలువిధంబులను ॥ మాతోడ కలహంబు మానుమ
ని నీసుతుని। వారించుటలు నాకు వాయుజుఁడు జెప్పె ॥ వనిత నీవెంత జెప్పినవి
నక నాతోడ। చలమునను యుద్ధమునకుఁజనుదెంచెనతఁడు॥ కరములు శిరము
లును కండలై కూలెను। తెరిపేమిలేకుండ ధీరుండపోలె ॥ అతని భుజబలిమి
యును ఆమహిమ శౌర్యంబు। వర్ణింపఁగాదరమె వసుధనెవ్వరికి ॥ తనుఁగావు
మనిపల్కు తననోటరాదాయె। యేమిజెప్పుదు వాని తామసంబెల్ల । దైవ
యత్నంబెవరు తప్పింపఁగాలేరు । అతనికాయుర్దాయమెంతయున్నదియొ॥
ఆయువేమియులేని యతనికై నీవిట్లు। విలపించ మర్యాదయిది గాదుసుమ్మీ॥
నీతికోవిదురాల నీమదిని భావించు। గతమునకు దుఃఖింపఁగారాదు యెవరు॥
దిక్కులేదని నీవు దీనతనుబొందేవు। బలువుగా శోకింపఁబనిలేదు నీకు॥ నీయొ
క్కబుద్ధికి నీభక్తియుక్తికిని। కలికిరో నామదికికనికరంబాదవె॥ ఇటుమీఁ
ద నీభాగ్యమేమి చెడిపోకుండ। దయమాకు బెనఁగొని యెతలఁపులోపలను॥ నీ
పురము చెడకుండ నీకుమాఁకునీసుతుఁడు। కడుబుద్ధిశాలొకఁడు కలఁడంచువిం
టి॥ బాలకుఁడు నిజముగా ప్రహ్లాదునింబోలి। హరిభక్తినుండుటయు నన్ని వే
ళలను॥ వానిపై నాకిపుడు వాత్సల్యతయుఁబాడమె । తప్పకరక్షింతు తరుణి
రో వినవె॥ బాలకునిపై నీకుబహుముద్దుగలుగునట। కట్టింతుపట్నంబుక
రుణనాతనికి॥ ఘనముగాపురము శృంగారంబుగావింతు। వేగనగరికి బొమ్ము
వెలదిరో నీవు॥ అలవిభీషణుఁబోలియాతండు వర్ధిల్లు । మీకెల్లదిక్కనుమి
మ్ముబ్రోచునుగ ॥ బలుగుణవతి నీవు విలపింపకిటుమీఁద । నీలకేతుని జూడు

నీసుతునిరీతి॥ సందేహామికమానిసంతోషమునసీవు। పురముశృంగారింప
బొమ్ము వేగముగ॥ అనిరాఘవేశ్వరుడుకనికరంబునబలుక। బలుదుఃఖమం
తయునుబాసెనాతరుణి॥ సీతామహాదేవిశ్రీరామచంద్రునకు । సాష్టాంగ
దండములుసమర్పెనపుడు॥ ఆవధూవరులచేఅతివశలవందుకొని। తన
దుఃఖములుబాసెతసుశీలలామ॥ తనదుకోడళ్లనందరినప్పుడోదార్చి।తన
వెంటదోడుకొనితనపురికిజనియె॥ తనపురికినేతెంచితరుణీలలామంబు। దా
సీలరప్పించితనసముఖమునకు॥ ఆదినారాయణుండారాఘవేశ్వరుడు। నీ
లకేతునిబ్రోవనిర్ణయించెనుగ॥ అన్నమాటలుదప్పడాపుణ్యవంతుండు। స
త్యవాక్యమురామజగతీవరుండు॥ మనకోర్కెలీడేరుమగువలారామీరు।
ఘనముగాపురముశృంగారించిరండి ॥ అనిచిత్రగంధిచయ్యనవారలకుజె
ప్ప। పురమునలుదిక్కులనుబరగిరాస్త్రీలు॥ గంధకస్తూరికాకర్పూరము
లుకూర్చి। పన్నీటకల్లాపుబట్టివేసరిగ ॥ కస్తూరిఘనసారకలితోదకంబుల
ను । అలికిరావేదికలనన్నిదిక్కులను॥ చొక్కాటమ్ముత్యములుసొగసైన
ముగ్గులను। ప్రతియింటవేదికలబెట్టిరాస్త్రీలు ॥ పరగవీధులయందుప్ర
తియింటద్వారముల। పచ్చతోరణములేర్పడగట్టిరపుడు॥ కనకశోభితము
గాఘనరత్నమయముగా। పూర్ణవైభవమొప్పిపురముజెన్నొందె॥ ఘుమ
ఘుమారావఘునకొమరొందెపురమెల్ల। పరిమళద్రవ్యసంభరితమార్గము
న॥ వీణకిన్నరమురజభేరమృదంగములు। వరుసమంగళఘోషవాద్యము
లెల్లలసె॥ పురమిట్లుశృంగారపరిచిదాసీజనము। లావధూమణిజేరిరానం
దులగుచు॥ అచటరణభూమిలోనారాఘవేశ్వరుడు।ప్రేమవిభీషణునిబిల

విభీషణుడు శతకంఠునకు అగ్నిసంస్కారము జేయుట.

చియిట్లనియె॥ నీకుపరమజ్ఞాతినిజముగాశతముఖుడు।కొండకైవడినేలగూ
లియుండెనుగ॥ అగ్నిసంస్కారంబులవినీవుగావించి। కర్మాదిక్రియలన్నిక
డతేర్చవయ్యా॥ నీకుకొమరుండౌనునీలకేతుడువాని। అధిపతినిజేయించు

యూపట్టణముకు॥ అనిరాఘవేశ్వరుఁడుతనతోఁడబలుకంగ । హస్తములు
జోడించియువిభీషణుఁడు॥ అఖిలేశమీశలవుకడ్డుచెప్పఁగజాల। గానినామ
నివాకటిగలదుచెప్పెదను॥ అఖిలలోకంబులకునాపదలుగావించు। బలు
దురాత్ముఁడువీఁడుపరమద్రోహుండు॥ అగ్నిసంస్కారములకర్హనీయుఁడుగా
డు। కర్మాదిక్రియలేలకదుదురాత్మునకు ॥ ఎట్టిసోదరుఁడునాకీదుష్టచరితుం
డు। పరమచండాలుండుబలుపాతకుండు॥ దానవుండీతఁడునాతలద్రుంచ
నోయనుచు। తారకాచలగుహాలదాగినేనుండు॥ వీనిమార్గములెల్లవిశ్వ
సించకపోతె । పరమశత్రువుడునాపాలింటవీఁడు ॥ నిన్నయుద్ధములోనను న
న్నుబడగూల్చెను। పరమాత్మనీకరుణబ్రతికితినినేను ॥ కర్మాదిక్రియలన్ని
గావించుటకునాకు । అర్హనీయుఁడుగాఁడుఅఖిలేశవీఁడు ॥ అగ్నిసంస్కారం
బులసురునకుజేయంగ। మనసుపుట్టదునాకుమానవేశ్వరుఁడ॥ శత్రువునకు
నయగ్నిసంస్కారములుజేయ। శలవిచ్చెదరునాకుజానకీరమణ ॥ అనివి
భీషణుఁడిట్లుతనతోఁడబలుకంగ। సర్వజ్ఞుడారామచంద్రుఁడిట్లనియె॥ ఓవిభీ
షణనీవుఊహించునీమదినీ। శతముఖుఁడునాచేతసమరమునఁగూలె॥ మా
చేతశతముఖుఁడుమడయుచుండంబున। కడతేరెనాతనికికలుషజాలములు॥
పాపములనెడబాసిపరమపుణ్యుండయ్యె। దనుజుదోషములెన్నబనిలేదు
యికను॥ అనివీరులకుగల్గునమరవైకుంఠంబు। అదిగాకమాచేతనణగెశ
తముఖుఁడు॥ వైకుంఠవాసుఁడైవర్తిల్లెనిజముగా। నతఁడుపుణ్యుండయ్యెనతి
సుకృతమబ్బె॥ అతనుడుశ్చేష్టుఁడైననుపాపుఁడైనను। జ్ఞాతిగాఁడానీకుకర్మం
బుసలుప॥ దిక్కుమాలినవానితెరవుగాశతముఖుని। విడిచిపెట్టఁగరాదువీ
రరణమునను॥ నీలకేతుండుపసిబాలకుఁడుయేకర్మ। చేయుటెరుగఁడుయత
నిచేతగాదేమి॥ అతనికిపినతండ్రివితనికితమ్ముఁడవు। నీవుదప్పనటంపనిందవ
చ్చునుగ॥ ఇతఁడుసామాన్యుఁడాయెల్లలోకములందు। నేకచక్రత్వముననే
లియున్నాఁడు॥ కూలినాడనివానికొంచింపగాతగదు। ఇలజయాపజయంబు

లెవ్వరికిగలవు॥ ఘనముగానీతనికిక ర్మాదిక్రియలన్ని । గావించుటకునీకుఁగ
ర్తవ్యమొదవు॥ సంశయింపకనీవుజని వేగయాతనికి। కర్మాదిక్రియలన్ని గా
వించవయ్య॥ అనిరాఘవేశ్వరుడుతనకిట్లుజెప్పంగ। మూరుజగదీశునకు మ
రిజెప్పలేక॥ భవదాజ్ఞతప్పనాతలచాలునాయనుచు । నతనియాజ్ఞాబద్ధు
డై విభీషణుడు॥ మాల్యవంతప్రముఖమంత్రికోవిదులొప్ప। జనెవిభీషణు
డుశతకంధరునిదరికి॥ మేనువిస్తారముగమేరుశైలమురీతి । ఘోరాంగు
డై ధాత్రిగూలియుండెనుగ॥ అతనిగొనిపోవంగనసురవీరులబిలచి। కనక
శిబికొకటితాగట్టించుమనియె ॥ నవరత్నజాలములునలుదిశలజెన్నొందు।
చెలువైనబంగారుశిబికగట్టిరిగ ॥ తూర్యనాదములెల్లతోడీబడుచుమ్రో
యంగ। శాస్త్రిచోదితవిప్రజనములేతేర॥ శిబికపైశతముఖునిజేర్చిదను
జావళులు। గొనిపోయిరాశిబికకొంతదూరముకు ॥ కొంతదూరంబునకు
గొనిపోయియచ్చోట। నిలిపిశాస్త్రిక్రియానిర్ణయంబునను ॥ బ్రాహ్మణో
త్తములుమంత్రములుచ్చరింపంగ। కర్మాదిక్రియలన్ని గావించిరపుడు॥ గం
ధతరువులుదెచ్చిగగనంబుపొడవుగా । జితిబేర్చిశతముఖునిజేర్చిరందున
ను॥ అనలంబుసమకొల్పిరాకాష్టమంతయును। వినువీధినంటంగ పెనుమం
టలెగసె॥ శతకంఠుదేహంబుసర్వంబుసాంగమై। దందహ్యమానమైతగ
మంటగలసె॥ అచ్చోటవీడుకొనిఆవిభీషణుడపుడు। సరయూనదీయందు
స్నానములుజేసె ॥ వచ్చిశ్రీరాములకువందనంబులుజేసి । కడుభక్తివిస్తా
రంగఘనవిభీషణుడు॥ కడుమోదమునబల్కె-ఘనుడుశ్రీరాములతో। శ
లవుప్రకారంబుశతకంఠునకును॥ పరలోకకర్మనేభక్తితోజరిగిస్తి। పర
మాత్మనేజేయుపనిశలవులిమ్ము ॥ అనినలక్ష్మణుతోడనారాఘవేంద్రుండు।
రావోయితమ్ముడారమ్మివేగమున॥ నీవువిభీషణుడునెమ్మితోడప్రతాపు। లం
కాపురముకేగిలావణ్యముగను॥ నీలకేతుండనెడిబాలునకువేగమున। ఘ
నతకోపట్నంబుగట్టిరండిటకు ॥ అనిరాముబలుకంగనతనిశలవందుకొని।

లక్ష్మణవిభీషణులుతక్షణంబునను॥ పొంకమైనప్రతాపలంకాపురము కేగి। కెల్లరాక్షసవర్గముల్లాసమొంద॥ అలకాపురముకంటెనమరావతియుకంటె। నందమైవిలసిల్లెనామహాపురము॥ వెలయునగరముచుట్టువినువీధినంటుచును। గలవుతొమ్మిదికోట లెలమిబొందుచును॥

నీలకేతను పట్టాభిషేకము.

పదహారువన్నెమేల్పసిడికాంతులు వెలయ। భాసిల్లుచునునవప్రాకారములును॥ తారాపథంబంటితళతళల్మీరుచును। మేలైనబంగారుమేడలునుగలవు॥ ఘనరథంబులుగంధకరితురంగంబులును । బరిఢవింపుచునుండెపురమునిండగను॥ ఏదిక్కుజూచినా యేవీధిజూచినా। హేమమయమైయుండెనెల్లచోటులను॥ కడువింతపురమెల్లగనివిభీషణుగూడి। ఆస్థానమునకేగెనపుడులక్ష్మణుడు॥ ఆస్థానమునకేగిఅచ్చటికిబాలకుని। కడువేగదెప్పించికరుణమీరగను॥ వెలయనానాతీర్థములుపుణ్యజలములను। అసురవీరులబంపిఅపుడుదెప్పించి॥ పుణ్యజలములుయిట్లుపొలుపార దెప్పించి। అఖిలభూసురగణములాశీర్వచింప ॥ మణికనకమంటపముమధ్యసంతోషమున। భద్రమంటపముపై బాలుణ్ని జేర్చి॥ ఘనతూర్యనాదములుకడువింతరంజిల్ల । పంచమహావాద్యములుమించిమ్రోయగను ॥ సకలజనములుచాలసంతోషమునుబొంద । సూతమాగధులెల్లస్తుతులుజేయగను॥ నీలకేతుడుసార్వకాలంబువర్ధిల్ల । నభిషేకమొనరించిరాపుణ్యవరులు ॥ అష్టదిక్పాలకులునమరాదిదేవతులు। జలనిధులుకూర్మంబుచంద్రభాస్కరులు॥ యుగములోరాముకథయున్నంతకాలంబు। వర్ధిల్లుమనుచుదీవనలిచ్చిరపుడు॥ అతులప్రతాపలంకాపట్టణేశుడై । నీలకేతుడు వెలసెనిఖిలభాగ్యమున॥ పురవాసులందరునుపరమసంతోషమున । నెలమిబొందిరికోర్కెలీడేరెననుచు॥ అంతఃపురములోపలాచిత్రగంధియును । తనదుకోడళ్లంతతనివినుండిరిగ॥ తనకుపట్టముగట్టిరనినీలకేతుండు। సంతోష

మునుభూందెచాలగానపుడు॥ రామానుజుండై నలక్ష్మణవీరునకు। సాష్టాం
గదండములుసమకొల్పెనపుడు॥ శాశ్వతంబుగవిభీషణుబోలివర్ధిల్లు। మని
దీవనలునిచ్చెఘనుడులక్ష్మణుడు॥ పినతండ్రియగువిభీషణునకుమ్రొక్కం
గ। నతడుదీవించెదీర్ఘాయువులుగలుగ॥ అంతఃపురముకేగిఅవ్వగారికిమ్రొ
క్కి। తల్లులందరికితాతగుమ్రొక్కులిడియె॥ దేవులందరుగూడిదీవనలుగా
వించి। ఆరాముపదభక్తిఅతనికినిగలుగ॥ పట్టణాధీశుడైబాలుండువెలసె
నని। పతిబాయుదుఃఖములుబాసిరందరును॥ నీలకేతనుడపుడునీరజాక్షు
నిపాద। దర్శనముగావింపదలచెవేడుకను॥ మాణిక్యములుమంచిమౌక్తి
కహారములు। కనకనిర్మితమైనమణిభూషణములు॥ పసిడివస్త్రంబులు
నుపట్టుపీతాంబరములు। పరిమళద్రవ్యసంభరితజాలములు॥ ఘనవస్తుజా
లములుకానుకలుగాగొనుచు। తనయీడుబాలకులుతనవెంటగొలువ॥

నీలకేతనుడు రాముని స్తుతిసేయుట.

భానుకులదీపకుని పదదర్శనముజేయ। బాలకుడుజనుదెంచె పాదచారగు
చు॥ అల్లంతదూరముననఖిలేశుబొడగాంచి। నేత్రపర్వంబొందినీలకేత
నుడు॥ పాణితలములురెండుఫాలమునజేర్చుకొని। పాహిరామప్రభోపర

మూర్తి యనుచు॥ తానుదెచ్చినయట్టికానుకలుదరినుంచి। పాదారవింద ములబడి మ్రొక్కులిడియు॥ పలుమారు మ్రొక్కులిడిబత్తి జొత్తిల్లంగ। బా లుండువినుతించెబహువిధంబులను ॥ శ్రీభానుకులసోమ సింధుగర్వవిరా మ। సరససద్గుణధామసంగ్రామభీమ ॥ నీతత్వమహిమంబు నీ మహాచరితం బు। వర్ణింపవశమా నెవసుధ నెవ్వరికి॥ నీవుచిద్రూపమై నీవు పెంజీకటై। నీవు సమస్తమైనెగడుచుందువుగ॥ నిఖిలభువనంబులును నీకుక్షిలోనుండు। నీవు లోకంబులనునిండియుందువుగ ॥ విశ్వంబునకు నీకు వేరు లేదేమియును । వి శ్వసాక్షివినీవువిశ్వమూర్తివిగ ॥ నినుదలంచినవాడునినుభజించినవాడు। పుణ్యుండుభవ్యుండుపుండరీకాక్ష ॥ సర్వభువనంబులును సప్తసంద్రంబులు ను। గాతమిజావ్హాపీకావేరినదులు ॥ జంతుజాలంబులును శైలసంఘంబు లును। పక్షిజాతంబులును పన్నగంబులును॥ గీర్వాణయక్షులునుకిన్నరులు సిద్ధులును। అష్టదిక్పాలకులుఅమరాదిసురలు॥ నరవానరులునిశాచరవం శవర్గములు। నారదాదిమునీంద్రతాపసోత్తములు ॥ సర్వప్రపంచములు సర్వమంత్రార్థములు। సకలభూతపిశాచసంఘాతములును ॥ ద్వాదశాది త్యులునుతగయష్టవసువులును । జలజాతసంభవులు చంద్రభాస్కరులు॥ గ్రహతారకంబులునుగగనంబుధరణియును। సప్తమహోరుషులుసకలజం తువులు॥ కొమరుమిగులనసంతకోటిబ్రహ్మాండంబు। లన్నినీకుక్షియందమ రియుండెనుగ॥ పరమయోగులయందుభక్తకోటులయందు । నెడబాయ కుండేవుయేవేళనీవు ॥ అజ్ఞానబంధంబుల చాయగాలేక । నీమహాతత్వం బునిజమెరుంగరుగ॥ పరతత్వమార్గంబుపరికింపగాలేక । నిలలోనుజన్మం బులెత్తవలసెనుగ॥ మూఢజన్మములెత్తిమోసబుద్ధులుదలచి। జీవకోటు లుయమునిజెందవలసెనుగ॥ మిమ్మునెరిగినవాడుమిమ్ముగొలచినవాడు।య మునిపురికెన్నటికియేగబనిలేదు॥ అపరాధినైననాయందుకృపజేసితిరి। క నికరంబాదవిమోకమలలోచనుడ ॥ నాతపంబులుపండెనాకోరికలునిం

డ। నీపాదదర్శనము నేడు ప్రాప్తించె॥ పరసుయినుమునుసోకి బంగారమైన ట్లు॥ పరమాత్మ నాజన్మ పావనంబయ్యె॥ ఎంతపుణ్యుండనో యెంతధన్యుం డనో। కలిగె మీపదపద్మ కరుణ నాయందు॥ నీవు మానవుడనుచు నిజమెరుం గగ లేక। పలికి చెడిపోదురిల పాపిష్టిజనులు॥ దుష్టులను దునుమాడ సిష్టులను కాపాడ। అవతారమెత్తినావయ్య సర్వేశ॥ నీదుహృదయము బ్రహ్మ నీజిహ్వ భారతి। నీసత్యవాక్యములు నిఖిలవేదములు॥ నీశిరము గగనంబు నీరోమము నలుండు। నీనేత్రయుగ్మంబు యిందుభాస్కరులు॥ నీదుచూపులు దివము నీ హస్తములు దిశలు। దనరంగ నీప్రసాదము సుధావార్ధి॥ పవనుడు శ్వాసంబు ప దతలంబులు ధరణి। నీరోమసంఘములు నిర్ఝరావళులు॥ నీశయ్య శేషుండు నీ సఖుండీశ్వరుడు। నీమూర్తి భువనములు నీవె సర్వంబు॥ మచ్ఛమై యంబోధి జొచ్చి సోమకు ద్రుంచి। పరమాత్మ వేదములు బ్రహ్మ కిచ్చితివి॥ కూర్మావ తారమై కొండ వీపునదాల్చి। అమృతమిచ్చితివి వీవు యమరకోటులకు॥ వారా హరూపంబు వరుసతో ధరియించి। కనకాక్షు జంపితివి కమలాక్ష నీవు॥ కంబ మునను దయించి కనకకశిపుని గూల్చి। ప్రహ్లాదు గాచితివి పరమాత్మ నీవు॥ అవని మూడడుగులిమ్మని బలీంద్రుని వేడి। బలిని గెల్చితివి ఓయి పరమాత్మ నీ వు॥ పరశురాముండవై ధరణీశులను బట్టి। దురము జేసితివి గా యిరువదొక మారు॥ దశరథమహారాజతనయుడవై బుట్టి। దశకంఠు గూల్చితివి ధరణీశ నీవు॥ శరణు జేరిన విభీషణునకభయంబొసగి। పరగ లంకారాజ్యపద విచ్చి నావు॥ నాతండ్రి శతముఖుని నాతి సీతాదేవి। చేత గూల్పించితివి సిద్ధముగ నీవు॥ రిపునిపుత్రుడ నన్ను నపరాధమెన్నకను। కఠినముంచక నన్ను కరుణ జూచితివి॥ నాపై నికరుణించి నన్ను రక్షించితివి॥ రాజ్యములకన్నిటికి రా జు జేసితివి॥ శతకంఠుసుతుడన నీసందేహముంచకను। రక్షించితివి నన్ను న క్షయంబుగను॥ కామునిగతి నన్ను కృపజూచి బ్రోచితివి। దీనరక్షకుడవై దేవ సర్వేశ॥ నాతండ్రి క్రూరుడని నీ తలపుంచకను। నన్ను రక్షించితివి నా

రాయణుండ॥ అనివేయిసాష్టాంగములుసమర్పించంగ। నీలకేతునిజూచి నీలవర్ణుఁడు। అతనిబుద్ధికి మెచ్చిఅత్యంతకృపజూచి। బాలునకుఁ నజే



నీలకేతుడ నీవునిజమార్గశీలుడవు। సంతోషమయ్యెనీ సద్గుణంబుల కు॥ నీవుయోగ్యుడవంచునిర్ణయించినమాట। తప్పకుండగమాకుదాఖలాపడెను॥ జనకుండుగూలెననిశంకయార్థంబేమి। నీబుద్ధినుంచకుమినీల కేతనుడ॥ దేవమానులబాధగావించునే వేళ। కడుపాపచిత్తుండుకఠినమానసుడు॥ భూభారమణగుటకుపారివుచ్చితిమివాని। సకలలోకంబులకు సంతోషమయ్యె॥ ఇసుకలోబంగారమొలమిబుట్టినరీతి। బురదలోపద్మంబు బుట్టుచందమున॥ ఆలచిప్పనుముత్తియంబుబుట్టినరీతి। మణికరపరాళ్లం దుజనియించురీతి॥ కడుపాపకర్మకునిగర్భవాసమునందు। నీవుజన్మించితివి

నీలకేతనుడ॥ వానివంశము కెల్లవన్నె నీవు దెచ్చితివి॥ తలపంగ రాక్షసకుల
శిరోమణివి॥ అవ్విభీషణుబోలియివ్వసుధను ప్రతాప। లంకాపురంబునకు
రాజవై యుండి॥ చంద్రతారార్కముగ సర్వజనులును మెచ్చ। క్రమము
గా రాజరికమ్మేలుకొమ్ము ॥ మమువిలోకింపుచును మముభక్తిదలపుచును।
వర్ధిల్లుమీలోకవైభవంబునను॥ అరయ నేదలపంగ నయోధ్యాపురిరమ్ము।
ఆవిభీషణురీతినాదరించెదను ॥ కాంతామణీ చిత్రగంధియనుమతముగా।
నీవువర్తించుమీ నీలకేతనుడ॥ నీతండ్రిశతముఖుడు నెలతమాటలువినక।
మాతోటిపోరాడిమహినిగూలెనుగ ॥ కాంతముందరిఅనాగతమెరుంగు
నుయామె। నీతికోవిదురాలునీయవ్వగారు॥ అతిబుద్ధిశాలినీయవ్వజెప్పిన
రీతి। మనులుమీకలనైనమారుజెప్పకుమీ॥ తల్లికంటెభువినిదైవంబుమ
రిలేదు। తల్లియాజ్ఞకునీవుతప్పకనుయుండు ॥ పరిపాలనములోనపాపంబు
లేకుండ। సత్యశీలుండవై జగమేలుకొనుము॥ ధర్మమార్గముతెల్లతగనీకు
దెలుసును। నీతికోవిదుడవునిర్మలుండవుగా॥ కొడుకులిద్దరుమాకు కొదువ
మూడవవాడ। వీవుగా భావింతుమెపుడుమామదిని ॥ దేవబ్రాహ్మణభక్తి
భావమునమరువకను। దయతోడగూడుకొనిధరణిపాలించు॥ అరయమా
ర్కండేయుయాయువనువర్ధిల్లి। భోగభాగ్యంబులనుభువినివర్ధిల్లు॥ సంతో
షముననీవుజనునీపురంబునకు। జనకుండుకూలుటకుసంశయముపడకు॥ధ
ర్మంబునాల్గుపాదములవర్తిల్లంగ। నేలుకోలోకంబుతెలమిబొందుచును॥
అనిరాఘవేశ్వరుండసురవల్లభుసుతుని। జనుమనుచుశలవిచ్చె సంతోష
మునను॥ బాలకుడురఘురాముపదయుగంబులవ్రాలి। ముమ్మాటుశలవం
దిమోదాత్ముడగుచు॥ పరమసంతోషసంభరితచిత్తుండగుచు। తనపురం
బునకేగెదనుజేశసుతుడు॥ దశరథరాముండుదయజూచువిధమెల్ల। తన
యవ్వతోజెప్పితావినొందుచును॥ ధర్మంబునాల్గుపాదములుదప్పకయుం
డ। నేలెతనరాజ్యంబునీలకేతనుడు॥ పురవాసులందరునుపరమవేడుకనొం

ధ॥ పురమెల్లరాఘవునివదనచందనుంచు॥ శతకంఠుపుత్రునీగతిసంతసిల జేసి॥
రఘురామచంద్రుండుమిగుల వేడుకను॥ మనమునంతసమందిహనుమంతు
నించిలచి॥ ప్రేమతోడుతబలికె రామభూవరుడు॥

ఆంజనేయుఁ లోకచే సముద్రములుదాటుట.

అంజనీనందనా అసమానవిక్రమ। శౌర్యధురంధరాజగదేకవీర॥
కార్యసఫలంబాయెకదుజయంబులుగలిగె। మనమువచ్చినపనులుమాట
దక్కెనుగ॥ అఖిలలోకంబులకానందకరమాయె। తేటతెల్లంబాయె
మాటిమీరగను॥ తిరిగిమనమయోధ్యాపురమునకు జనవలెను। యిచ్చో
టనుండుపనులేవు లేవికను॥ అనుచుశ్రీరఘువరుడుతనతోడబలుకంగ। పర
మసంతోషమునపవననందనుడు॥ భానుకులుడగు రాముపదములకుప్రణ
మిల్లి। తనమహోన్నతరూపుదాల్చెహనుమంతు॥ కమలబంధుదుభ్రొడ్డు
ఘంటరాయెవిలసిల్లె। మొలపూసలగుచుచుక్కలుచుట్టువెలసె॥ అఖిలలో

కంబులకు నానందము పొంగ। పెరిగె బ్రహ్మాండములు పిక్కటిల్లగను॥ తన
దీర్ఘవాలంబు తగ నాల్గు వారధులు। దాటిపోవగ బెంచె మేటిరూపమున॥
వారధుల నాల్గిటిని వక్కమారే దాట। తన వాలము మరించె తరుచరవరుం
డు॥ నాల్గులక్షల యోజనముల పొడవును గలిగి। నిలువు నూరామడై వెడలె
వాలంబు॥ అట్లు వాలము పెంచి అంజనీనందనుడు। పంకజాక్షునితోడ పలి
కె మోదమున॥ సకలలోకేశ్వరా జానకీనాయకా। దీనసంరక్షణా దేవాధి
దేవ॥ నాలుగు సంద్రములు నయముగా దాటంగ। బరపితి వాలంబు భవదీ
యకృపను॥ సకలసేనలు మీరు సంతోషము పొంగ। వాలంబుపై నడువ
వచ్చు రఘువర్య॥ సకలసేనలు మీరు జనిన పిమ్మట నేను। వొక్కలఘువున
దాటివత్తును బలికె॥ భవదీయకృపనాకు ప్రాప్తమై యుండంగ। యీవా
రధులు దాట యెంతపని నాకు॥ మరిమరియు వారగులు మనకడ్డుగాకుండ।
అంతటికి నా వాలము మరించితి ఇపుడు॥ జగదేకనాయకా జను డెందు మీరను
చు। పలికె హనుమంతుండు పరమభక్తిగను॥ హనుమంతు వాక్యములకా
నందభరితుడై। శ్రీరామచంద్రుండు సీతతో ననియె॥ మగువరో హనుమం
తు మహిమ ప్రభావంబు। కంటివా మనకిట్టి ఘనుడెందు గలడు॥ ఇతడ జేయుం
డగుచు నెల్ల లోకంబులకు। యీశ్వరసమానుండు యీ మహాత్ముండు॥ ఇత
ని మహిమల నెంచ నెవ్వరితరమౌను। బలపరాక్రమశాలి భవ్యమానసుడు॥
ఈ సంగరాంబుధికి నితడొక్క నావగా। మనకు సాహాయంబుగ నపరుచుచుం
డు॥ పవనతనయుడు వంటి బలపరాక్రమశాలి। యీరేడులోకముల నెంచి
ననుగలడ॥ ఎన్నివిధములనైన నసీమహాత్ముని ఋణము। తెరువతో మనమిక
నుదీర్పజాలముగ॥ వర్ధిల్లుమనుచు దీవనలీయవలెగాని। యేమియిచ్చిన దీ
రుసీమహాత్ముని ఋణము॥ అని కాంత చెయి కేల నమరించి ముందుగా। నడచె వా
లముపై నినారాయణుండు॥ ఘోరంబుగా మ్రోగె తూర్యాది నాదములు।
వనచరులు జయజయధ్వనులు జేసిరిగ॥ ఆరాఘవుల వెనుక యాలక్ష్మణస్వా

ది॥ భరతశత్రుఘ్నులును బారుగానడువ॥ లవకుశులును మరియు లావణ్య
మొప్పంగ॥ విజయుడు విభీషణుడు వెనుకనడచిరిగ ॥ చప్పన్నదేశాధిజనవ
రులు యావత్తు। నడచిరా వెనుక నానందములు వెలయ ॥ వానరభల్లూక
మానవదానవ। బలములన్నియు వెంటబలసినడచిరిగ ॥ రథతురంగంబు
లును రాణించు గజములును। వేలసంఖ్యలు కోట్లు వెంటనడచెనుగ॥ చాల
సంతోషమున శతకంఠు యుద్ధంబు । చెప్పుకొనుచును నడచె శ్రీరాముబల
ము॥ సౌమిత్రియును భరతశత్రుఘ్న ముఖ్యులును। సీతయుద్ధపుమహిమ చె
ప్పుకొనినడచె ॥ లవకుశాఖ్యులు తల్లి లాలిత్యమంతయును । బొగడుచును
సంతసము బొందినడచిరిగ॥ విజయుడు దేవాదివీరులు యావత్తు। సీతయుద్ధము
లెంచి చెప్పుకొనినడచె ॥ అంగదసుగ్రీవ అలవిభీషణులెల్ల । సీతపరాక్రమ
ము జెప్పుకొనినడచె॥ సీతగనినీవల్ల జెలగె ప్రఖ్యాతులనీ। కడు పేద్కరంజిల్ల
నడచె రాఘవుడు॥ సకలజనములు వెంటజనుదేర హనుమంతు । వాలంబు
పై నడచె వనజలోచనుడు॥ వాలంబుపై నడచి వారధులు నాలుగును। దా
టునవలీలగా దాశరథులప్రుడు ॥ తమ్ములును పుత్రులును తనపౌత్రులును హి
తులు। తన వెంటనడువగా దర్లె రఘువరుడు ॥ సకలబలములు వెంటజనుదే
ర రాఘవులు । నయమొప్పగా దాటునాల్గువారధులు॥ సురదధిక్షీరఘృ
తశరధులన్నియు దాటి। వాలంబు దిగినిలిచె వనజలోచనుడు ॥ వనజలో
చను గూడివచ్చిరా భరతాది । సోదరులు కుశలవసుతులు పౌత్రులును॥ స
కలరాజన్యులును సకలదానవభటులు । భల్లూకవనచర బలములన్నియు
ను॥ వాలంబు దిగివచ్చి వనజనాభుని చుట్టు । వేలాముదీర్చిరా వీరులందరు
ను॥ సకలసేనలమధ్య జానకీరమణుండు । చుక్కలలో చంద్రుసొబగుగా
నుండె॥ తనతోక పై సేనతర్లిపోవుట జూచి । ఆనందుడై పొంగెనంజనీసు
తుడు ॥ అవలీలతనవాలమంతకూడగదీసి । తనలోను తనమహిమదలచు
కొనినవ్వి॥ అసమానబలశాలి అంబుధులు నాలుగును । ప్రాక్కలఘువ్రు

దాటనూహించెనపుడు॥ ఆసమీపముగల్గునట్టిశైలంబెక్కి । అంబరము
పొడవుగాహనుమంతునిలచె ॥ సరిపాదములునిల్పిచాలతనమొగమెత్తి।
సింహనాదముజేసెశ్రీరాముబంటు॥ వాలమొయ్యనద్రిప్పివడినిమోముబి
గించి। బాహులొయ్యననూపెపవననందనుడు ॥ ఒడలూపిలంఘించివా
రధులునాలుగును। మిడివింటమంటుండమీటుచందమున॥ లంఘించిహ
నుమంతులావణ్యవంతుడై। నాకవాసులుమెచ్చనాల్గువారధులు ॥ సార
దిరెక్కలుగలుగుసురపర్వతమురీతి । నెగసెనాలుగువార్థులేకముగదా
టె'। చతురువారధులొక్కక్షణములోలంఘించి। వచ్చిశ్రీరాములకువం
దనముజేసి॥ వారధులులంఘించివచ్చినిలచినయట్టి। అంజనీసుతుజూచె
నారాఘవుండు॥ అలసటలుదీరంగహనుమంతయొకచోట । గురుతరము
మీరంగగూర్చుండవయ్య ॥ అనిరామచంద్రులు దనుజలోప్పగగొల్వ।
పదిలముగగూర్చుండెభద్రపీఠమున॥శతకంఠుపురినుంచిసాకేతనగరంబు।
యినకులాధీశ్వరుండేగెంచెనప్పుడు ॥ అతనిగనుగొనవచ్చిరఖిలమునివరు

మునులు రాముని గాంచుట.



లెల్ల । జడలుతూలాడంగసన్నద్ధులగుచు ॥ జనుదెంచుమునివరులగనిప్రే
మరంజిల్ల । దండములుగావించెదాశరథులపుడు ॥ దండములుగావించ

నిండువేడుకనొంది। దీవనలుగావించిధీరులిట్లనిరి॥ అఖిలకంటకుఁడైన ఆ
రావణునిద్రుంచి। జగముసంతోషింపజేసితివిముందు॥ ఇపుడుశతకంధరు
నియింతిసీతాదేవి। చేతగూల్పించితివిశ్రీరామచంద్ర॥ కంటకులిద్దఱును
గడతేరెమాకెల్ల। సేమమైయున్నదీజగతిలోపలను॥ ఇంకమాకాపదలు
యేకాలమునకులేవు। కంటకులిద్దఱునుమంటగలసిరిగ॥ అఖిలలోకంబుల
కునానందకరమాయె। తేటతెల్లంబయ్యెదిక్కులన్నియును॥ కొదువలేది
కమాకుసదయమీధర్మమున। సకలబాధలణంగెసంతోషమొదవె॥ అని
రాఘవునిబాగడిఆసీతబాడగాంచి। మునివరానీకములుముదమునిట్లనిరి॥
ఓతల్లిజానకీఓలోకములమాత। ఘనతరక్షించితివికమలాక్షినీవు॥ దశరథ
రాముండుదశకంఠుదనుమాడె। శతకంధరునినీవుహతముజేసితివి॥ కడు
దీక్షతోలోకకంటకులనిద్దరి। సతిపతులుమీరొక్కసరణిజంపితిరి॥ మీ
మహిమదెల్పంగమిమ్మువర్ణింపంగ। అనలచతుర్ముఖబ్రహ్మకైనశక్యంబా॥
అఖిలమునిగణములకునభయమిచ్చినయట్టి। మాటదక్కినదయ్యావమా
నీంద్రులార॥ శతకంఠుతో మేముసమరంబుజేయుటకు। అరుగుసమయ
మునందుఅమరులందరును॥ క్షుధతృష్ణబాధలునుబాదవిరాకుండంగ। వ
రములిచ్చిరిసురలుమొక్కయేడాది॥ వరమునిన్నటితోటివాయిదాకడ
తేరె। బలములకుయేడాదిపరిపూర్ణమయ్యె॥ ఎల్లబలములక్షుడీవేళక్షు
ద్బాధ। ఆరంభమైయున్నదయ్యమునులార॥ ఇష్టసిద్ధిగసేనలెల్లభక్షింపం
గ। కామధేనువవచ్చిగావించవలెను॥ తాపసోత్తములారదయజూడవలె
నంచు। మరిమరియుపల్కెనామనుజనాథుండు॥ మనుజవరుండాడుమాట
లకుమునులెల్ల। సమ్మదంబునుబొందిసంతోషపడిరి॥ సంతోషమునుబొం
దిసకలమునివరులప్పు। డమరావతీనగరుకరుగుదెంచిరిగ॥ స్వర్గలోకంబు
నకుజనినమునులనుజూచి। పరమసంతోషమునపాకశాసనుడు॥ దండప్ర
ణామములునిండారగాజేసి। అర్ఘ్యపాద్యాదివిధులనుపూజజేయు॥ సంతు

ష్టచిత్తులై సన్మునీశ్వరులెల్ల। వేయికన్నులుగలవేల్పుకిట్లనిరి ॥ జగముసం
తోషింపశతకంఠుబరిమార్చి। సీతామహాలక్ష్మిశ్రీరామమూర్తి॥ తిరిగినే
డయోధ్యాపురవాసులైనారు । బలములన్నియుగొల్వప్రౌఢిమీరగను॥
బలములన్నియుగుడువతలపుజేసెనునేడు । దశరథరాముండుదయబెనం
గొనగ॥ వర్షధారలనుసంబరవీథిచుక్కలను। యిసుకనైననులెక్కనెన్న
గావచ్చు ॥ అట్టిబలములకెల్లనారామచంద్రుండు। భక్ష్యాన్నములుజేయ
భావమునదలచె॥ పాకంబుజేయనేబలులశక్యంబౌను । వర్ణింపఁగానెవరివ
శముదేవేంద్ర॥ కరుణించినీవునీకామధేనువనిచ్చి। బలములనుసంతృప్తి
పరచంగవలెను ॥ ఆబలంబులకెల్లహారములుసమకూర్ప । కామధేనువ
గాకకలదెయొండైన॥ పరమాత్ముడగురామభద్రునికిప్రీతిగా। కరుణింపవ
య్యనీకామధేనువను॥ తిరిగిరేపటిరోజువరకునీధేనువను। నీవూరికిపంపెద
మునిర్జరాధిపుడ ॥ అనిమునులువేడంగనపుడుదేవేంద్రుండు । మోదాత్ము
డై సర్వమునులకిట్లనియె॥ బలములాకలిదీర్పపరమవేడుకనాకు । స్వామి
కార్యముసకలసంతోషకరము॥

ఆలస్యమేలనాయడ్డమేమియులేదు। ధేనువునుగొనిపొండిమునీం
ద్రులార॥ అనివేలుపులగిడ్డినమరాధిపుండిచ్చె। పరమర్షిగణములకుభక్తి
తోడుతను॥ రాముకార్యంబెల్లరంజిల్లజేతుమని । వెడలెసంతోషమునవే
లుపులగిడ్డి॥ వేలుపులెల్లావువెనువెంటదోడుకొని। స్వామిసన్నిధికేగిరా
మహాఋషులు॥ పరమాత్మమేమంతభవదాజ్ఞతలనుంచి। ఘనముగాదె
స్తిమిటుకామధేనువను॥ బలములందరికిపుడుపరితృప్తిగాజేసి । షడ్రసా
న్నములెల్లజరిగించవచ్చు॥ సెలవుమాకొసగుమాజానకీనాయకా । అని
రామువినుతించెనఖిలమునివరులు ॥ వినుతించిరామభూవరునిశెలవందు
కొని। తమతమాశ్రమములకేతర్లిరామునులు॥ కరుణమీరగవిశ్వకర్మను
బిలిపించి। పలికెనాతనితోడపరమాత్ముడపుడు ॥ బలములన్నియుపంచభ

కామధేనువు సకలసేనల సంతృప్తుల జేయుట.

తుష్ట్యాన్నములుగుడువ। నఖిలబలములకుసీడమరియుండుటకు ॥ పదినూర్లు
యోమడబారుగాపందిళ్లు। వినువీథినంటంగ వేయించుమనెను॥ పల్లవంబు
లువింతపరిఢవింపగజేసి। యెండగనరాకంత నెల్లదిక్కులను ॥ నింగిము
ట్టునపాడవునిల్పెవెయ్యామడ। కల్పించెపందిరలుకనులపండువుగ ॥ బల
ములన్నిటినపుడుపంక్తిగానుండుడని చాటించెనావేళజానకీవరుడు॥ జా
నకీవరుశలవుసంతోషమునబొంది। బంతులేసాగిరిబలములన్నియును॥ అ
న్నిపంక్తులనడుమనావేలుపులగిడ్డి। నిలిచిబలములగాంచిపలికెనిటులవు

డు॥ శ్రీరాఘవేశ్వరుని సేనలారా మీరు। అతిక్షుధాతురులగుచుఅంతయు
న్నారు॥ మీక్షుధలుతీరంగ మీరుభుజియింపవలె। నిష్టాన్నములుగోరు
డింపుమీరగను॥ అనిపం_క్తిపం_క్తులనునా వేలుపులగిడ్డి॥కడుప్రీతిరంజిల్లన
డువంగదొణగె॥ వెలిమొదవనడువంగ వెంట్లనేసిద్ధించె। ఘనబలంబులకె
ల్లకామితార్థములు॥ కోరినపదార్థములుకొరతలేకుండంగ। వెలయబల
ములకెల్లవి_స్తళ్లనిండె॥ అనుభవించేవ_స్తువలుకొరతలేకుండ। గలిగెబల
ములకెల్లకామించినట్లు॥ సంతోషములువెలయసకలసేనావళులు। ఆర
గింపులుజేసిరానందమునను॥ ఇట్లుసర్వబలంబులేపారభుజియించి। కరత
లంబులునీళ్లగడిగిరందరును॥ సురభికర్పూరాదిపరిమళద్రవ్యములు। అఖి
లబలములమేననలరించెనపుడు॥ అపరంజిమణితొడవులఘనముగనొప్పిం
చి। బలములన్నిటికిచ్చెపరమాత్ముడపుడు॥ సకలబలములిట్లుసంతోష
మొసరించి। గారవంబులుజేసెకమలనాభుండు॥ సేనలన్నిటికినిసెలవిచ్చె
నవ్వేళ। సంతోషభరితుడై శ్రీరాములపుడు॥ రామచంద్రుండంతలక్ష్మ
ణుండాదిగా। తమ్ములుబాంధవులుతగినమంత్రులును॥ పుత్రులుపౌత్రులు
నుపురజనంబేవత్తు। గొలువంగనగరులోపలబ్రవేశించె॥ పరివారజనము
లనుబంధుకోటులనెల్ల। పురవీధిలోనిల్పివరనాయకుండు॥ తనపుత్రపౌ
త్రులునుతమ్ములునుజానకియు। తనవెంటజనుదేరదశరథాత్మజుడు॥ అంతః
పురంబులోకరిగికౌసల్యాది। మొదలైనతల్లులకుమ్రొక్కులొనరించె॥ ప
తితోనుతామ్రొక్కెభామసీతాదేవి। వెలదులందరికపుడువేడ్కరంజిల్ల॥
తనపుత్రపౌత్రులునుతమ్ములునుయావత్తు। తనరీతిమ్రొక్కిరాతల్లులందరి
కి॥ సీతామహాదేవిసేయుమహిమంతయును। తనతల్లులకుజెప్పెదాశరథి
యపుడు॥ తల్లులందరుమహోయుల్లాసమందుచును। ముదితలందరుబట్టి
ముద్దుగొనియిరిగ॥ ముద్దాడిపలుమారుమోముమోమునజేర్చి। కడుగా
రవింపుచునుకాంతలిట్లనిరి॥

అంతఃపుర స్త్రీలు సీతను కొనియాడుట.

ఓతల్లి జానకీఓలోకమాతనీ । వేలాగుశతకంఠు కెదురొనర్చితివి॥ హనుమంతుభుజములందమరితివినీవెట్లు । బలుచాపమేరీతిబట్టిబూనితివి॥ పటుదురార్భటివృత్తికెటునీవునిల్చితివి । నారిఝాంకృతులెట్లుబోరుకొల్పితివి॥ దివ్యస్వరూపమునతేజరిల్లితివెట్లు । కోపానలస్ఫూర్తిగొనియుంటివెట్లు॥ పలుదివ్యశరవృష్టిబరపితివినీవెట్లు। సింహధ్వనులుమీరిచెలగితివియెట్లు ॥ ఎట్లునిల్చితివినీవీవిక్రమస్ఫూర్తి । ఆశ్చర్యకరమాయెనఖిలజగములకు ॥ సాటివారలుమెత్సశతముఖునిదునుమాడి । వలనొప్పనీపతికివ

న్నెదెచ్చితివి ॥ మునివరులకభయమిచ్చినమాటనీపతికి । దక్కజేసితివి
మాతల్లిరో నీవు॥ ఇంతులెక్కడనైననేకాలమందైన। దనుజకోటులదృం
పధరలోనుగలరా॥ వెలసిదనుజులదృంపవిపరీతవాక్యంబు। గలుగజేసితి
వియీకాలమునసీవు॥ నీకీర్తిలోకములనిర్వటిలియుండుటకు । శతకంఠ
రునిబట్టిసంహరించితివి॥ నీవంటియిల్లాలునీవంటిగుణశీల । పడినాల్గులో
కముల వెదకినాగలర॥ వసుధలోపలుమారువాడికలురంజిల్లె। చాలకీర్తు
లువెలసెనఖియనీవలన॥ నీవాదిశక్తివినీవాదిలక్ష్మివి। మూడుమూర్తు
లజగన్మూలంబునీవు॥ ఎల్లలోకంబులునుయెల్లబ్రహ్మాండములు। నీవల్లజ
నియించునీవల్లనణగు॥ నిన్నుదెలియగలేకనీమాయగనలేక । నిన్నుభా
వించెదమునెలతచందమున॥ మావంశములకెల్లపావనంబులుగల్గు। నవ
తారమెత్తినావతివమాతల్లి॥ అనివేయుదెరగులనాదేవులందరునుసన్ను
తులుజేసిరాజానకీసతిని॥ సీతనచ్చటవిడచిశ్రీరామచంద్రుండు । తమ్ములు
పుత్రులునుతనవెంటగొలువ ॥ అఖిలభూసురగణము లాశీర్వచింపంగ।
సూతమాగధులెల్లస్తుతులుజేయగను ॥ మంగళపాఠక సంగీతములువెల
య। పంచమహావాద్యములుమించిమ్రోయగను॥ అత్యనర్ఘళసంభ్రమా
యత్తచిత్తులై । కనకసింహాసనంబునదేజరిల్లె ॥ కరుణాకటాక్షంబుకడుదీ
నులందునన। పరమతాత్పర్యంబుబ్రాహ్మణులయందు ॥ శౌర్యంబుకఠినం
బుశత్రుకోటులయందు। జెలగశ్రీరాముండుజగతిపాలించె॥ రశికులానం
దింపనగాడసన్యాసి। యనువాడనీపాటనెలమిగూర్చితిని ॥ వెలయంగ
నీపాటవిన్నవారలకబ్బు। సంపదలుసౌఖ్యములుసకలభాగ్యములు॥ *

శతకంఠరామా[illegible]

సంపూ[illegible]ము.

10991